
MBOIN301 @92

పరిశోధనా వాఙ్మయం

కొత్త-పాత

ప్రచురణ
కళాకృష్ణులు అండ్ ప్రోడైని
హైదరాబాద్


C I

N BOIN 301

4:-83
N:- 5.4

వాఙ్మయ మహోధ్యమని
పరిశోధనా వాఙ్మయం
మార్గ - దేశి

రచన :

వాఙ్మయ మహోధ్యాయ

డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

"కళా-ప్రపూర్ణ"

తొలికూర్పు
వెయ్యిప్రతులు
1974

ముద్రణ :
నాట్యకళ ప్రెస్
ఖైరతాబాదు
హైదరాబాదు.

వెల రు. **15/-**

హక్కులు రచయితవి

For Copies
KALA KRISHNULU & PROGENY
C/o SRI V. CH. D. PRASAD, M. Sc.
C—155 S. D. P. COLONY
HYDERABAD - A. P.
INDIA

విషయసూచిక

	పేజీ
1. మనవి మాటలు	V
2. అంకితం	VII
3. కృతజ్ఞత	XIV
4. గ్రంథప్రారంభం	1
5. నన్నెచోడుని నిర్వచనం	2
6. దేశి-మార్గాలైన నృత్తనాట్యాలకు నృత్యశబ్దంపర్యాయ పదమా?	23
7. భాష-నృత్య సంగీతాలు	40
8. ఈశ్వరసృష్టి అయిన నృత్తం	63
9. భాషా చ్ఛందస్సులకున్న స్థానం	70
10. వృత్తి ప్రవృత్తులు-ఉపరూపకాలు	71
11. నన్నెచోడుని మార్గ-దేశి కవితలు	75
12. సంస్కృతంముందా? ప్రాకృతం ముందా?	83
13. సంస్కృతచ్ఛందం-దేశీయత	103
14. సంస్కృత పదాలు-దేశీయత	105
15. కన్నడంలో.....	111
16. దేశికి ప్రత్యేకమైన స్వతంత్ర వ్యవస్థ ఉన్నదా?	114

17. వివిధ దేశిచ్ఛందస్సులను అంతర్లీనం చేసుకోగల అనంతకోటి సంస్కృతచ్ఛందోరీతులు 115

18. అక్షరచ్ఛందస్సులు-మాత్రా చ్ఛందస్సులు 117

19. గీతం అంటే 123

20. పద కవిత 125

21. వృత్తాఖ్యవృత్తత్వం సార్వత్రికం 138

22. పదవిజ్ఞానాంధులు 145

23. పదమంటే శృగారపదం మాత్రమేనా ? 147

24. పాదం - చరణం 153

25. విషమవృత్తాలు 164

26. భాషాపరంగా "దేశి" కి స్వతంత్ర వ్యవస్థ ఉన్నదా ? 178

27. సంగీత పరంగా "దేశి" కి స్వతంత్రప్రతిపత్తి కలదా ? 193

28. రసాలంకారాదులలో దేశీయతకు స్థానం ఉన్నదా ? 207

29 నిర్వచనం 215

30. ముఖ్యమైన ఉదాహృత గ్రంథాలు 217

31. అభినందనము 218

32. పుత్రాదిచ్ఛేత్పరాజయమ్ 220

33. భవిష్యద్వాణి 222

మనవి మాటలు

1960–1961 సంవత్సరాలలో 'ఆంధ్రభూమి' దినపత్రికలో ఆదివారం సంచికలలో "జాను తెనుగు" నిర్వచనం గురించి ధారా వాహికంగా వ్యాసావళి రచించాను. "జాను తెనుగు" అంటే "దేశి" తెనుగు అని నేను సత్యసమ్మతంగా పరిశోధించి నిరూపించడంలో తప్పనిసరిగా "మార్గ-దేశి" వ్యవస్థలగురించికూడా పరిశోధించి చర్చించవలసి వచ్చింది. ప్రస్తుతం ప్రచురిస్తున్న "మార్గ-దేశి" గ్రంథంలో 102 వ పేజీ వరకూవున్న విషయమంతా ఆంధ్రభూమిలో ప్రచురితమైనదే. మిగిలిన భాగంతో అప్పటి "జాను తెనుగు" నిర్వచనాచర్చకు పనిలేదు కాబట్టి అనావిష్కృతంగానే ఉంచవలసివచ్చింది. "జాను తెనుగు" గ్రంథం రెండు సంవత్సరాల క్రిందట ప్రచురించడం జరిగింది. ఇప్పుడు "మార్గ-దేశి" స్వరూపస్వభావ నిర్వచనాపరమైన పరిశోధనను "మార్గ-దేశి" అన్న పేరుతో ఈ గ్రంథ రూపంలో వెలువరిస్తున్నాను. ఈ రచనలో మార్గ కవిత అంటే సంస్కృత కవిత అనీ, దేశి కవిత అంటే తమిళాంధ్ర కర్ణాట మళయాళ హిందూస్తానీ బెంగాలీ ఒడ్ర కాశ్మీరాది వివిధ దేశభాషల కవితలు అనీ నిరూపించడం జరిగింది. చందఃపరంగా, భాషాపరంగా. సంగీతపరంగా, సాహిత్య శాస్త్ర గతాలైన నవరస భావరీతి గుణాలంకారాల పరంగా దేశికి స్వతంత్ర వ్యవస్థ లేదని నిరూపించాను. భాషాపరంగా "దేశి" కి స్వతంత్ర వ్యవస్థలేదని ఈ గ్రంథంలో సూత్రంలో మోతుమన్నట్లుగా నిరూపించటం జరిగింది. ఈ నిరూపణకు సంబంధించిన సమగ్ర బృహత్తర పరిశోధనా రచన ప్రత్యేక గ్రంథంగా ముద్రితం కావలసి ఉన్నది.

ఈ "మార్గ-దేశి" గ్రంథాన్ని నేను డిక్టేట్ చేయ. వ్రాయ డంలో నా అర్ధాంగి శ్రీమతి శశికళ, నా జ్యేష్ఠ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి కుమారి జయశ్రీ, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఓరి యంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ తెలుగు పండిట్ చిరంజీవి కె. విఠల్ రెడ్డి సహకరించారు. అందుకు వీరికి నా హృదయపూర్వకమైన అభినందనలు. ఆశీస్సులు. "జాను తెనుగు" రచనకు ఈ "మార్గ-దేశి" రచనకూ ముఖపత్రం వ్రాసిన మదీయ ఆత్మీయానుయాయి అక్షర శిల్పి శ్రీ శీలావీర్రాజుకు శుభా కాంక్షలు. నేను కొంత అశ్రద్ధవహించినా దీని ముద్రణలో శ్రద్ధవహిం చిన నాట్యకళ ప్రెస్ ఉద్యోగులకు నా అభినందనలు.

హైదరాబాదు
తొలి ఏకాదశి

వడ్లమూడి గోపాలకృష్ణయ్య
30–6–1974

ప్రేమతో...

దైవ భక్తి పతిభక్తి మేళవించిన సుగుణవతి మేల్మివనిత శ్రీమతి లక్ష్మీకాంతమ్మతో కూడిన 'కూర్మి నెచ్చెలికాడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికి "మార్గ-దేశి" మహత్తర పరిశోధనా రచననుఈ అక్షరాంకిత గద్యలతో-అక్షరాంచిత గద్యలతో అంకితం యిస్తున్నాను. అంకితం యిస్తున్నాను. ఇతరులకంతగా తెలియని ఇంగితజ్ఞానంతో కూడిన ఇరవై నాలుగు సంవత్సరాల స్నేహానికి చిహ్నంగా ఈఅంకితం యిస్తున్నాను—

1953 లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండి ఆ చేతి మీదుగా ఆచేతిమీదుగా అంచెలంచెలుగా అందిన కేతన కృతమైన ఆంధ్ర భాషాభూషణానికి కేతనంవలె నేను వ్రాసిన పీఠిక చదివి నివ్వెరపోయి వర్ధుల్లను సాధికారంగా త్రోసిరాజన్న వడ్లమూడిని చూడాలని నిండుమనస్సుతో తహతహలాడిన సాహిత్య తత్వజ్ఞుడైన గోపాలరెడ్డికి —

అనుకున్న తరువాత అయిదు వారాలయినా కాకుండా ఏదో కాకితో కబురుపంపడం కాదు — రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి కల్లూరి చంద్రమౌళిగారి ద్వారా కబురుపంపి పాతికేళ్ళ ప్రాయంలో ఉన్న నన్ను తెనాలిలో చూచి "ఇంత యువకులా!" అని ఎంత గానో ఉబ్బి తబ్బిబ్బై ఏ దేశ భాషా రాజకీయ విషయాలు మనసారా మాట్లాడి కాంగ్రెసు పార్టీలో నన్ను కాలుపెట్టించిన రాజకీయ మంత్ర తంత్రజ్ఞుడు గోపాలరెడ్డికి —

విజయవాడను పరపరిపాలకులు బెజవాడగా మార్చారని తిరిగి విజయవాడగా మార్చే ప్రతిపాదన వచ్చినపుడు "బెజవాడా? విజయవాడా? ఏది ప్రాచీనం?" అని చాలా చర్చ జరిగింది. తుదకు భారత విజయుని స్థల పురాణ కథ మూలమై బెజవాడ

విజయవాడగా మారింది. ఈ మార్పును దృష్టిలో పెట్టుకుని ఏదో సరదాకి " బెజవాడ గోపాలరెడ్డిగారు విజయవాడ గోపాలరెడ్డిగా మారాలి " అని ఛలోక్తిగా విజయవాడలో మిత్రులొకసారి హాస్యం పట్టిస్తే " బెజవాడ పేరు పర పరిపాలకులు పెట్టిందికాదు. తెలుగునాటి తెలుగు వెలుగు పరిపాలకులు, పుష్కర శతాబ్దాలకు పూర్వమే పెట్టారని మా గోపాలకృష్ణయ్య- రు శాసనాధారాలతో నిరూపించారు. " బెజవాడ బెజవాడే " అని హాస్యాన్ని లాస్యంగా హృత్తుకు హత్తించిన గోపాలరెడ్డికి —

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవితోపాటు ఆంధ్ర హిందీపరిషత్తు అధ్యక్ష పదవిని నిర్వహిస్తూ ఒకవంక తత్పరిషత్సహాన జరిగిన ఆంధ్ర వాఙ్మయ చరిత్ర హిందీ రచనలో నాకు భాగస్వామ్యం కల్పించి మరోవంక చావో బ్రతుకో అన్నట్లు కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీల మధ్య హోరా హోరీగా జరిగిన చారిత్రాత్మకమైన 1955 మధ్యంతర ఎన్నికల పోరాటానికి తాను నాయకత్వం వహించి " గోపాల కృష్ణయ్యగారూ ! మీ పెదనాన్నగారి కొడుకు వడ్లమూడి కుటుంబ రావట దివితాలూకాలో కాంగ్రెసుకు వ్యతిరేకంగా బరితెగించి ఆగడాలు చేస్తున్నాడు మీరక్కడకు వెళ్ళండి " అని దివి సీమ ఎన్నికల కదనరంగంలోకి నన్నురికించడమేకాక — మేధావుల దృక్పథంనుంచి ఆంధ్రప్రభ ఎడిటర్ 'నార్ల' -" నేను కమ్యూనిజాన్ని యెందుకు వ్యతిరేకిస్తున్నాను ! " అంటూ యెత్తిన విజయధ్వజా ఘంటికాషట్కంలో ఆరవ ఘంటికను నా ఉల్లేఖనితో అమరింపించిన మహిమాన్విత విజయాభిమాని గోపాలరెడ్డికి —

1956లో ముఖ్యమంత్రిగా మా స్వగ్రామం కవుతరం వచ్చి శ్రీ ఎమ్.ఆర్. అప్పారావు ప్రభృతులు కూర్చొని మాట్లాడుతుంటే ఆంధ్ర విశ్వకళాపరిషత్తు విషయాలువచ్చి " ఏం గోపాలకృష్ణయ్యగారూ !

యూనివర్సిటీ అంటే సెనేట్ అంటే మీకిష్టంలేదా! మీరు సెనేట్ లోకి రాకూడదా! ఛాన్సలర్ - గవర్నర్ త్రివేదితో మాట్లాడి నామినేట్ చేయిస్తాను " అని నాచేత సరేననిపించి అప్పటి రాజకీయాలలో శ్రీ అప్పారావు అనుకూలమే అయినా " అప్పారావు గారూ ! మీరు గుర్తుచేయండి నేను మర్చిపోతానేమో గోపాల కృష్ణయ్యగారిని సెనేట్‌కి నామినేట్ చేద్దాము " అని మూదలించి నామినేట్ చేసి సెనేట్‌లో తెలుగులో కార్యకలాపాలు సాగించడానికి బీజాలు వేసిన ఉచితజ్ఞుడు గోపాలరెడ్డికి —

"సెనేట్‌కు గోపాలకృష్ణయ్య గారిని నామినేట్ చెయ్యాలి ప్రపోజల్సు పెట్టండి "అని వైస్ ఛాన్సలర్ శ్రీ వి.ఎన్. కృష్ణకు చెపితే "వయోవృద్ధుడూ దాత అయిన గుడివాడ తాలూకా కమ్మవారిని మరొకరిని నామినేట్ చెయ్యబోతున్నాము. ఒకే తాలూకానుంచి యిద్దరు కమ్మవారిని అందులో మరీ యిరవై యెనిమిదేళ్ళ యువ కుణ్ణి నామినేట్ చెయ్యడమా ?" అంటూ ఆయన నీళ్ళు నమిలి నాను స్తుంటే ఒక జిల్లాకాదు ఒక తాలూకా కాదు ఒక్క వూరైనా చెయ్యాల్సిందే వయస్సులో చిన్నవాడు కావచ్చు వర్ధులవారిని మించినవాడు వడ్డమూడి. కావాలంటే యూనివర్సిటీలో ఉన్న వ్యాకరణ పండితులను ఇతరులను అడగండి అంటూ అనవలసిన నాలుగూ అని ముఖ్యమంత్రిగా కాదు - ప్రో ఛాన్సలర్‌గా తాను ఆజ్ఞాపించి వైస్ ఛాన్సలర్ చేత ప్రపోజల్ పెట్టించి తాను రికమెండ్ చేసి ఛాన్సలర్, గవర్నర్ త్రివేదిచేత నామినేట్ చేయించడంలో విజ్ఞానపు విలువలు గుర్తించిన గోపాలరెడ్డికి —

1956 లో కర్నూలులో నన్ను గౌరవించడానికిజరిగిన ఒకసమ్మాన సభలో ముఖ్యమంత్రిగా ప్రారంభకుడుగా పాల్గొని తనకు ఎంతటి గ్రాంధిక భాషాభిమానం - అభినివేశం ఉన్నా ధ్వని - లిపి - పరిణామ

రీతులలో ప్రాచీన వాఙ్మయంలోని వ్యావహారిక భాషా వైఖరుల గురించి సూత్రపద్ధతిని నిరూపించిన నా వాదనా పటిమను గుర్తించి సత్యాన్వేషిగా "శిష్ట వ్యావహారిక భాషను ఆమోదించవలసిందే - పరిగ్రహించవలసిందే" అని బహిరంగంగా ప్రకటిస్తూనే భాషా విషయంలో కృష్ణా గుంటూరు గోదావరి జిల్లాల ఇంపీరియలిజం పోవాలని అవగా - " మాండలికాలకుంపు పెంపులూ - మరుగుబాటు విరుగుబాట్లూ జరగడం కొత్తవింతకాదు పాతపుంతే " అని నేను నిరూపిస్తే 'అవు'నంటూ తలవూపి సహృదయత్వంతో స్వీకరించిన గోపాలరెడ్డికి —

ఆంధ్రరాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌గా అవతరించినపుడు సమైక్య రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి హోరా హోరీగా జరిగిన పోరాటంవంటి ఎన్నిక పోటీలో శ్రీ నీలం సంజీవ రెడ్డి ఎన్నికయ్యారు. అప్పటివరకూ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన శ్రీ సంజీవరెడ్డి పార్టీ సమైక్యత దృష్ట్యా మంత్రివర్గంలో చేరవలసిందని ఆహ్వానిస్తే సరేనని మాజీ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రదేశ్ మంత్రిమండలిలో సభ్యులయ్యారు. కార్టూనులతో రకరకాల శీర్షికలున్న వార్తలతో భాధ పడినవారంతామరింతగా కళవళపడ్డారు. మానసికంగామధనపడ్డారు. " గోపాలరెడ్డిగారూ! మీ అనుయాయుల పరిస్థితి మరీ అన్యాయంగా తయారయింది. మీరీ మంత్రివర్గంలో కొనసాగడంగురించి ఆలోచించండి" అని ఒక మంచి మిత్రుడుగా నేను సలహా యిస్తే " అవును నాకు చాలాబాధగా ఉంది. ఈ అపసవ్య స్థితినుంచి త్వరలో తప్పుకుంటాను. "అని నాకు మాటయిచ్చి మర్నాడే విమానంలో ఢిల్లీ వెళ్ళి పండిట్ గోవిందవల్లభపంత్‌తో మాట్లాడి ప్రధాని నెహ్రూ అభిమానంతో కేంద్ర మంత్రిమండలిలో సభ్యులై స్నేహితుల మర్యాద కాపాడి తన గౌరవం నిలుపుకున్న ఆత్మాభిమాని గోపాలరెడ్డికి —

వీమండీ! వర్ధుల శాస్త్రిలవారూ! మీరేమో పెద్ద పెద్ద భాషా వ్యాకరణ గ్రంధాలు వ్రాస్తున్నారు. లక్షలు ఖర్చుపెట్టి యూనివర్సిటీ పక్షాన అచ్చు వేస్తున్నాము. మరి వడ్లమూడివారు మీ వాదాలలో పసలేదని అవి నిలవనేరవని నిరూపిస్తున్నారు. వారు వ్రాసిన విమర్శలు మేమూ చూచాము. వారి వాడాలు సమంజసాలు మాకూ తోస్తున్నాయి. మీ శిష్యులూ ప్రశిష్యులుకూడా గోపాలకృష్ణయ్యగారి వాదాలలో సత్యం ఉన్నదంటున్నారు. మీరే మంటారు?" అని వర్ధులవారిని 1958 లో విశాఖలో వైస్ ఛాన్సలర్ లాడ్జిలో శ్రీ వి. ఎస్. కృష్ణ మరికొందరు ప్రొఫెసర్ల సమక్షంలో సూటిగా అడిగి "అవును అతను చాలా యువకుడని విన్నాను. ఈ చివరి దశలో నన్ను గట్టిగా పట్టి ఊపివేశాడు. నే నత నికి సమాధానాలు వ్రాయలేను. ఏమైనా అతను ఘటికుడు" అని ప్రత్యుత్తరం పొందిన గీటురాయి గోపాలరెడ్డికి —

నాకు తెలియకుండానే - కావాలనకుండా - అనపేక్షగా తమకై తాము శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు ప్రభృతులు వర్ధుల సజీవులై ఉండగానే వడ్లమూడికి కళాప్రపూర్ణ యివ్వాలని ప్రయత్నాలు మొదలు పెడితే ఆప్యాయంగా విందుకు రమ్మని ఆహ్వానించి "నేను వి. సి. గా ఉండగా మీకు కళాప్రపూర్ణ యిస్తే ఏదో కమ్మవారు కాబట్టి యిచ్చారన్నమాటవస్తుంది. మీకు ఎప్పుడో ఒకప్పుడు యివ్వక తప్పదు. నా హయాంలో ఎందుకు?" అని ఒకవంక శ్రీ వి. ఎస్. కృష్ణ నన్ను అనునయించగా "వయోవృద్ధులై నవారికే వాయిదాలు పడుతున్నాయి. వర్ధులవారికీ కళాప్రపూర్ణ యిచ్చారు. భాషా వివాదంలో వారిని కాదని త్రోసిపుచ్చి వారిచేతనే అవుననిపించుకున్న మీకూ కళాప్రపూర్ణ యివ్వడంలో గొప్పలేదు" అంటూ నన్ను మిన్నులకెక్కించి కళాప్రపూర్ణ నాకిప్పించాలని ప్రయత్నిస్తున్న వారి ప్రయత్నాన్ని నిరుత్సాహపరచిన సమయజ్ఞుడు గోపాలరెడ్డికి —

కేంద్ర మంత్రిగా ఉండగా ఢిల్లీలో తన యింటిలో నేను అడుగుపెట్టగానే "రండి! రండి! గోపాలకృష్ణయ్య గారూ! సరిగ్గా సమయానికి వచ్చారు. అకారణంగా ఆవాకులూ చవాకులూ వ్రాసి అవహేళనచేసిన పెద్దమనిషి ఏదో కమిటీలో వేయించమని తన అవసరంకోసం ఆశ్రయించారు. రాక రాక యివాళే వచ్చి వెళ్ళారు. మొదట ఆయన చేసినదానికి నేనెందుకు సహాయం చెయ్యాలనుకున్నాను. నావల్లకాదన్నాను. కాని తిరిగి బాగా ఆలోచించాను. మనం రవీంద్రనాథ్ ఠాగూర్ శిష్యులం. హుందాగా వ్యవహరించాలి. కీడుచేసినవారికి మేలుచెయ్యాలి అదే వారికి శాస్తి అనిఅనుకున్నాను. గతాన్ని విస్మరించాను. విద్యామంత్రి శ్రీమాలితో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణతో యిప్పుడే మాట్లాడి వచ్చాను" అంటూ తన ఔదార్యాన్నీ హుందాతనాన్నీ ఆచరణలో వెల్లడించి మాటను మించిన బాటగా నేను నాలుగు పద్యాలల్లేట్లు చేసిన గోపాలరెడ్డికి —

ఒక్క ప్రభుత్వరంగంనుంచే కాదు తెలుగు భాషా సమితి మొదలు జ్ఞానపీఠంవరకూ అధికార అనధికార సంస్థలన్నిటా 'సోఽహం'గా నిలిచినవారు మొదలు దాసోఽహం అన్నవారివరకూ అందరినీ రకరకాల బహూకృతులతో సమాదరించి శివభారత-నవరస గంగాధరాది మంచి కృతులకు మించు విమర్శ రచనలకు - రహితౌచిత్య విచారచర్చతో - నామమాత్రపు వేయిపడగల ఛాయను అనాదృతం చేసికూడా-దోషాయణ కల్పవృక్షంగా దోబూచులాడి రామాయణంగా కాదు కామాయణంగా వెలసిన గ్రంథానికి నైతం "జ్ఞానపీఠపు అవార్డు నిప్పించడంలో గోపాలరెడ్డిగారు చాలా సహాయపడ్డా" రని అసలు కవిపుంగవులే ప్రకటించే స్థితిలో ఉంచిన ఆశ్రిత భూతలానల్ప కల్పవృక్షం గోపాలరెడ్డికి —

ఒకసారి మూడవతరగతి రైలుపెట్టెలో ఉన్న నన్ను మంత్రి ఎస్ బి. పి. పట్టాభిరామారావుగారి "కూపే" లో ఎక్కించి మంత్రి తిమ్మారెడ్డిగారు నా సరదాకోసం. తన "కూపే" వదలి అందులోనే యెక్కారు. సికింద్రాబాదు మొదలు వరంగల్లువరకూ పట్టాభి

రామాయణ పురాణ కాలక్షేపంతో - పట్టాభిరామారావుగారికి కొంచెం యిబ్బందిగానే ఉన్నా-నవ్విస్తూ కవ్విస్తూ తిమ్మారెడ్డి గారు మంచి ప్రభ్యాపన చేశారు." గోపాలకృష్ణయ్య, గోపాలరెడ్డి పేరుకు గోపాలుడు. అసలు గోపాలుడు పట్టాభిరామారావు. ఆ పురాణం నన్ను చెప్పమను నేను చెపుతాను" అంటూ శ్రీ తిమ్మారెడ్డి గారు చెప్పిన పురాణం విని మధ్య మధ్య పగలబడి నవ్వుతూ అంతా విని చివరికి "హరి! రామచంద్రా" అనుకున్నాను. అయినా యిది చిత్రాతిచిత్రమైన సృష్టి. ఈ సృష్టిలో మంచి చెడుల్ని యెంచడం మహర్షికేతప్ప మనిషికి సాధ్యంకాదు. మనీషికీ సాధ్యం కాదు. చెయ్యని పాపం గురించి పాపం మూటకట్టుకుంటున్నారను కొనడం - పాపం - ఒక శాపం కాబోలు! పాపం గోపాలరెడ్డి ఏం పాపంచేశారు! అని అప్పుడు నామడ్డిలో మెదిలిన యే పాపమూ యెరుగని గోపాలరెడ్డికి —

"మార్గ-దేశి" పరిశోధనారచన మన మైత్రికి చిహ్నంగా మీకు అంకితం యివ్వాలనుకుంటున్నాను అని 1971 లో శాసన మండలి అధ్యక్షులైన శ్రీ పిడతల రంగారెడ్డి గారికి వ్రాస్తే "అది పరిశోధనారచన నాకంకితం యీయవద్దు. డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డివంటివారికివ్వండి నేను గిద్దలూరులో అంకితోత్సవసభ యేర్పాటు చేయిస్తాను అంటూ వారు సమాధానం వ్రాసేంతగా రాజకీయ, సాహిత్య, సౌజన్యాలను తోటి రాజకీయనాయకులలో కూడా నెల కొల్పుకున్న మంచిమనిషి గోపాల రెడ్డికి —

నా పరిశోధనారచన మార్గ-దేశి అచ్చుకాబోతున్నది. దీన్ని మీకు అంకితం యీయవలసిందిగా మిత్రులు పిడతల రంగారెడ్డి గారు సూచించారు. మీ దంపతులకు అంకితం ఇస్తాను. ఆమోదించండి. అని నేను ఉత్తరం వ్రాస్తే "రంగారెడ్డిగారు యిమ్మన్నారు కాబట్టి యిస్తామంటున్నారు. మీకై మీ రివ్వాలనుకోలేదుగా" అంటూ ఎత్తిపొడుస్తూ నిష్ఠూరంగానే ఆమోదం తెల్పుతూ లకోన్నుంచి లేఖ వ్రాసి - కావ్యనాటకాదు లెన్నెన్ని అంకితం పుచ్చుకున్నా:

అంకితాలపట్ల అనాసక్తత ఏర్పడలేదనీ ప్రత్యేకించి నా "గవేషణా ఫలిత"మైన పరిశోధనారచన అంకితం తీసుకోవాలని అభిలషించి అకల్మష అమేయ అభిమానం చూపిన గోపాలరెడ్డికి —

మనం చాలాకాలంగా మిత్రులం ఇది ఏ కొద్దిమందికో తప్ప తెలియని విషయం. ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీని ప్రభుత్వం స్థాపించాలని తొట్టతొలుత ప్రకటించినవాడిని నేనే. అయితే కొన్ని పిచ్చి వారిరాజకీయాలు కారణంగా దాని అవతరణ దగ్గరనుంచి నన్ను అవతలకు నెట్టివేశారు. స్నేహచిహ్నంగా గోపాలరెడ్డికి ఏదైనా అంకితం ఇద్దామనుకుంటే ఏదో ప్రతిఫలాన్ని ఆశించి అంకితం యిచ్చానునుకుంటారు. అంటారు. అని వెనకడుగు వేశాను. అచ్చు ఖర్చులకయినా ఆశపడి అంకితంయిచ్చే ఈరోజులలో నిరపేక్షగా నిష్కల్మషంగా అంకితం యిచ్చి నిందపాలు ఎందుకవ్వాలా అని యివ్వదలుచుకోలేదు. ఆకాలంలో అనభిలషితంగా - అతి సహజంగా కురిసి హాయిసూర్చే హర్షవర్షంవలె గౌరవాలన్నింటినీ అసాధారణమైన వయస్సులో అందుకుంటున్న నేను నిర్వికల్పమైన నిరపేక్షతో - ప్రేమతో అంకితం యిస్తున్నాను. గతంలో ఎందరెందరో ఎన్నెన్నో గోపాలరెడ్డికి మాత్రమే అంకితమిచ్చారు. "నలుగురితో నారాయణా" కాకుండా నలుగుర్లో ఒక్కణ్ణికాకుండా - అన్నింటిలోనూ ఈ రచన ఒకటి కాకుండా రచన అపూర్వమైనట్లు అంకితంకూడా అపూర్వంగానే ఉండాలని" లక్ష్మీకాంతమ్మ గోపాలరెడ్డి దంపతులకు ప్రేమతో అంకితం యిస్తున్నా" నని వ్రాసే అవకాశం కల్పించిన గోపాలరెడ్డికి —

దివ్యభక్తి పత్రిభక్తి మేళవించిన సుగుణవతి మేల్మివనిత శ్రీమతి లక్ష్మీకాంతమ్మతో కూడిన కూర్మి నెచ్చెలికాడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికి "మార్గ-దేశి" మహత్తర పరిశోధనారచనను ఈ అక్షరాంకిత గద్యాలతో-అక్షరాంచిత గద్యాలతో అంకితం యిస్తున్నాను. అంకితం యిస్తున్నాను. ఇతరులకంతగా తెలియని ఇంగితజ్ఞానంతో కూడిన ఇరవై నాలుగు సంవత్సరాల స్నేహానికి చిహ్నంగా ఈ అంకితం యిస్తున్నాను—

మణిప్రభ

"మార్గ" - కుమార్గం కాదు—
అమారం కాదసలె "దేశి"—
మహిమాన్విత త
న్మార్గాంతర్గత మిది - నా
దుర్గమ పరిశోధనల
కదుర్గమ ఫలమో —

ఇది "మార్గ - దేశి" గ్రంథం
పృథుల గవేషణ సుకృతి —
వివిధ శాస్త్రాల్లో
పదిలంగా ఋషివర్యులు
పదిల పరచిన విషయాలు
ప్రవచించేదే !

గాష్టి కాంగ్రెసు మహారథ సారధిగ ఉండి

కాంగ్రెసులో నన్ను కలిపి నిలిపి —

భాషా వివాదాలు పరిశీలనం చేసి

నా సాధువాదాల నాణ్యమెంచి —

మొదటి గ్రాంథిక మన్న మోజు ఉన్నాగాని

వాడుక భాషలో ప్రగతి నెన్ని —

కులమత భేదాల గోడలు లేకుండ

మేరలేని కళల గౌరవించి —

వెలుగు గోపాల రెడ్డికి —

ప్రేమతోడ

దైవ భక్తితో పతిభక్తి

నేవ మెరిగి

మెలగు లక్ష్మీకాంతమ్మకు—

మేల్మి నెంచి

మైత్రితో కృతి యిచ్చాను

"మార్గ - దేశి" —

xvii

శంకితం

ఆప్తమిత్రులు

కళా - సాహిత్య - రాజకీయ

రంగాంతరంగులు

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ

దంపతులకు

ప్రేమతో

ఒక్క గృహస్థ జీవితంలోనే కాదు-

నా సంపూర్ణ జీవితయాత్రలోనే సుఖసంతోషాలే కావు

యెన్నెన్ని ఒడుదుడుకులు వచ్చినా

కష్టనష్టాలు వచ్చినా, అన్నిటా - తోడు నీడగా -

అర్ధాంగిగా - భాగస్వామిని అవుతూ

నా బహుముఖమైన సాహిత్య శాస్త్ర పరిశోధనలలో

కవితా రచనలో - గ్రంథాన్వేషణ -

విషయావలోడనల దగ్గర నుంచి సాఫుబ్రాయడం బ్రూపులుచూచి

గ్రంథరూపం తాల్చేవరకూ కూడా

సర్వవిధాలా సహకరిస్తున్న - నా సార్ధక అర్ధాంగి

శ్రీమతి శశికళకు అభినందనలు - కృతజ్ఞతలు

అర్ధాంగికి అభినందనలా ? కృతజ్ఞతలా ?

అవును ఆత్మ బ్రదక్షిణం వలె

ఆత్మాభినందనం - ఆత్మ కృతజ్ఞత - ఆత్మ నమస్కారం కూడా

అవశ్యాచరణీయాలే.

—రచయిత

పూర్ణ బోధ

XX

రచన :

వాఙ్మయ మహోధ్యక్షు

డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

"కళా - ప్రపూర్ణ"

మార్గ - దేశి

మార్గరచన అంటే సంస్కృత భాషాకవిత్వమనీ దేశిరచన అంటే తెలుగు మొదలైన దేశభాషా కవిత్వమనీ శ్రీ కందుకూరి వీరేశలింగంగారు మొదలైన వారు భావించగా ఇటీవలి భాషావేత్తలు కొందరు అసలు తెలుగు రచనలలోనే మార్గ-దేశభేదాలున్నాయనీ మార్గ కవిత అంటే సంస్కృత ఛాయిష్ఠమైన రచన అనీ దేశికవిత అంటే కేవల దేశీయమైన ద్విపదాది చ్ఛందస్సులతో అత్యధికమైన దేశి పదజాలంతో కూడిన కవిత అనీ అకారణంగా నిరాధారంగా చారిత్రకమైన శాస్త్రీయమైన పరిశీలన చెయ్యకుండా నిర్ణయించుకున్నారు. ఇటువంటి నిర్ణయం-నిర్వచనం చేయడానికి ముందు "మార్గకవిత అంటే యేమిటి? దేశికవిత అంటే యేమిటి? వాటికి ప్రాచీను లెవరైనా నిర్వచనాలు చెప్పి యేమైనా స్వరూపా లిచ్చారా? యిస్తే వారి నిర్వచనాల ప్రకారం తెలుగు రచననే మార్గ - దేశి భేదాలతో రెండుగా చీల్చడానికి అవకాశం ఉందా? ఆధారాలున్నాయా? లేవా? అసలు మార్గ - దేశి విభాషా శబ్దాల నెవరెవరు ఉపయోగించారు? వాటి నేయే అర్థాలలో ఉపయోగించారు?" అదిగిత్యాది ప్రశ్నలతో శాస్త్రీయంగా చారిత్రకంగా పరిశీలన చేసి ఉంటే ప్రకరణీయంగా ఉండేది. ఎటువంటి పరిశీలనా చెయ్యకుండా నిరాధారంగా వెలువరించబడిన యిటీవలి భాషావేత్తల భావాలనే తెలుగు రచనే మార్గ - దేశి భేదాలతో ఉన్నదన్న విషయాన్నే పరామర్శ చేయకుండా "అదిగో పులి అంటే యిదిగో తోక" అన్నట్లుగా ఒక విమర్శకులు ఈ క్రింది విధంగా ఉటంకించారు.

—"సోమనాథునికి ముందునుంచే మార్గ - దేశి అని రెండు భేదాలతో తెలుగురచన ఉంది. మార్గరచనే అధికంగా ఆదరింపబడుతూ ఉండేది. అయితే మార్గరచన అధికంగా సమాసాలతో సమ పదాలతో నిండి అందరికీ సుబోధకంగా సర్వసామాన్యంగా ఉండేదికాదు. అందుకని సోమనాథుడు కావ్యరచనోద్దేశ్యానికి అనుకూలంగా సంస్కృత ఛాయ స్వంలేని తెనుగును-

జానుతెనుగునూ - దేశీయమై మిక్కిలి పరిచితమై గానయోగ్యమైన ద్విపద ఛందస్సునూ స్వీకరించి దేశీ రచనా పద్ధతిని పెంపొందించాడు. మార్గ రచనా పద్ధతికి ఆదరం ఉన్న కాలంలో దాన్ని త్రోసిరాజని దేశిని అవలంబిస్తున్నాడు కాబట్టి సంస్కృత భూయిష్టం కాకట్టి జానుతెనుగునూ దేశీయమైన ద్విపదనూ ఇంతగా సమర్థించుకోవలసిన అవసరం సోమనాథునికి కలిగింది."-

డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు ఒకే ఒకరు తప్ప యింత వరకూ మార్గ - దేశి కవిత్వాలనుగురించి లోతుగా పరిశీలించి చర్చ చేసిన వారే లేరు. వాటి స్వరూప స్వభావాలను సవిమర్శకంగా గ్రహించుదామని ప్రయత్నం చేసినవారే లేరు. అత్యధిక సమాసాలతో సమపదాలతో సర్వ సామాన్యం కాకుండా ఉండే తెలుగు రచనే మార్గ కవిత్వమనీ అందరికీ సర్వ సామాన్యంగా అర్థమయ్యే తెలుగులో - జానుతెలుగులో - దేశీయమైన ఛందస్సులలో అధిక దేశిపదయుక్తంగా వెలువడిన రచనలే దేశికవిత్వమనీ యీ దేశికవిత్వమే జానుతెనుగు కవిత అనికదా పై విమర్శల ఫలం. యిది యెంతవరకూ సత్య సమ్మతమైన భావమో గ్రహించడానికి మార్గదేశికవితా స్వరూపాల ప్రాచీన స్థితిగతు లేమిటో తత్తత్పరిణామా లెటువంటివో పరిశీలించవలసిన అవసరం ఉన్నది. అసలు "జానుతెనుగు" కవిత అంటే యే కవితయో నిర్వచిస్తూ వేరొక పరిశోధనా గ్రంథం రచించాను.

నన్నెచోడుని నిర్వచనం

ఇప్పటికి లభ్యాలైన తెలుగు గ్రంథాలనుబట్టి మార్గ - దేశికవితా శబ్దాలను తొలుదొల్త ప్రయోగించినవాడు నన్నెచోడుడు. ఈ నన్నెచోడుడు తన కుమార సంభవంలో యీ క్రింది పద్యాలలో మార్గదేశి శబ్దాలనుప్రయోగించాడు.

"మునుమార్గ కవితలోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గున నిలిపి రంధ్రవిషయం
బునఁ జనఁ జాళుక్యరాజు మొదలుగఁ బలువుర్"

-సురవరులం ప్రేమంబున వచోమణిసంహతిఁ బూజచేసి మ
ద్గురు చరణార విందములకుం దగ సమ్మతిఁజేసి కొల్చివి
స్తరమతులం బురాణకవి సంఘము నుత్తమమార్గసత్కవీ
శ్వరులను దేశిసత్కవుల సంస్తుతిఁజేసి మనోముదంబునన్" ॥

—మార్గకు మార్గము దేశియ
మారము వగవంగఁదమకు మతివదలక దు
ర్మార్గ పదవర్తు లనఁదగు
మార్గవులండఁగప నలఁతి మహి సుకవులకున్" ॥

—మృదురీతి సూక్తులింపొదవింపమే లిల్లు
భావమ్మునెలమి క్రీడావహముగఁ
మెఱుఁగులఁ గన్నులు మిఱుమిట్లు వోవంగ
గాంతి సుధాసూతి కాంతిఁజెనయ

వర్ణనలెల్ల చో వర్ణనకెక్కంగ
రసములు దళుకొత్తి రాలువాఱ
దేశిమార్గంబుల దేశీయములుగా న
లంకారములఁగా నలంకరింప

(1 ఆ. 23-24-28-36 పద్యాలు)

నన్నెచోడుని కుమార సంభవంలోని పై పద్యాలలోని మునుమార్గ కవిత ఇత్యాది పద్యంలో ప్రయోగింపబడిన మార్గ - దేశి శబ్దాల అర్థ స్వరూపం గురించి మొదట శ్రీ కందుకూరి వీరేశలింగంగారు తమ కవుల చరిత్రలో రెండు సందర్భాలలో యీ క్రింది విధంగా వేర్కొన్నారు.

—"ఇక్కడ మార్గకవిత యనగా సంస్కృత కవిత్వమని యర్థము.
మార్గదేశి విభాగేన సంగీతం ద్వివిధం మతం
ద్రుహిణేన యదుద్దిష్టం యదుక్తం భరతేనచ
తద్దేశిహి యయా రీత్యా యత్సాన్య ల్లోకానురంజనం
దేశే దేశేను సంగీతం తద్దేశీత్యభిధీయతే

అని సంగీత దర్పణమునం దుదాహరింపబడినది. బ్రహ్మచేత భరతుని చేత సంస్కృతమున విధింపబడినది మార్గకవిత యనియు కర్ణాటాది దేశముల యందు నాయా దేశభాషలలో నేర్పఱుపఁబడినది దేశికవిత యనియు పయి దాని తాత్పర్యము"— (35-36 పుటలు - ప్రథమ భాగం).

—"మునుమార్గకవిత యను పద్యములో మార్గకవిత యనగా సంస్కృత కవిత్వ మనియు, దేశికవిత యనగా దేశభాషా కవిత్వమనియు అర్థము. సంగీత రత్నాకరములోని యీ క్రింది శ్లోకము లీ యర్థమును స్పష్ట పరుచుచున్నవి.

గీతం వాద్యం తథా నృత్తం త్రయమం సంగీత ముచ్యతే
మార్గోదేశీతి తద్ద్వేధా తత్ర మార్గస్య ఉచ్యతే
యో మార్గితో విరించాద్యైః ప్రయుక్తో భరతాదిభిః
దేవస్య పురత శ్శంభోః నియతోభ్యుదయ ప్రదః
దేశేదేశే జనానాం యద్రుచ్యా హృదయరంజకం
గీతంచవాదనం నృత్తం తద్దేశీత్యభిధీయతే-

(188 పుట. ప్రథమ భాగం)

శ్రీ వీరేశలింగంగారు చేర్కొన్నట్లు పై సంగీత రత్నాకరంలోని నిర్వచనానుసారంగా పరిశీలిస్తే మార్గకవిత్వమంటే సంస్కృత కవిత్వమేననీ దేశి కవిత్వమంటే ఆంధ్రాది భాషల కవిత్వమేననీ తేటతెల్ల మవుతుంది.

నన్నె చోడుడు నన్నయ కంటే పూర్వుడేనని కొందరు, నన్నయ్యకు సమకాలికుడని మరికొందరూ, యిఁకా తర్వాతి వాడేనని వేరు కొందరూ భావిస్తున్నారు సంగీత రత్నాకరం రచియించిన శార్ఙ్గదేవుడు క్రీస్తుశకం 1230 ప్రాంతంవాడు. 10-11-12 శతాబ్దాలలో ఉన్నాడని భావింపబడు తున్న నన్నెచోడుడు వెల్లడించిన మార్గ-దేశికవితా స్వరూపాలను గురించి అతనికి తర్వాతివాడైన శార్ఙ్గదేవుని నిర్వచనాలను మాత్రమే ఆధారంగా గ్రహించి తెలుసుకొనడంకంటే అతనికి పూర్వకాలంలో యేమైనా నిర్వచ నాలు చెప్పబడినాయేమో పరిశీలించి తద్రూపంగా మొదట ప్రాచీన మార్గ

దేశి కవితా వ్యవస్థలను గ్రహించడం ముఖ్యం. తొల్త ప్రాచీనకాలంలో మార్గ దేశి కవితల వ్యవస్థ లెటువంటిదో గ్రహించి ఆ వ్యవస్థలకూ సంగీత రత్నాకరకర్త చెప్పిన వ్యవస్థకూ ఉన్న ఐకమత్యాన్ని లేదా అనైకమత్యాన్ని గుర్తించి తద్రూపంగా యీ రెండు వ్యవస్థలకూ మధ్య నన్నెచోడుడు ప్రయోగించిన మార్గదేశి శబ్దార్థాల స్వరూపాన్ని నిర్ణయించుకొనడం సమంజసంగా వుంటుంది. కాబట్టి తొట్టతొల్త నన్నెచోడునికి పూర్వకాలంలో మార్గ దేశి కవిత్వాలను గురించి యెవరైనా యేమైనా చెప్పారేమో పరిశీలించి ఆ తర్వాత శార్ఙ్గదేవ లక్షణ పరిశీలన చేశాము.

క్రీస్తుశకం 750కి పూర్వం వున్నాడని యెంచబడుతున్న మతంగుడు తన బృహద్దేశి గ్రంథంలో దేశిరచనల స్వరూప స్వభావాలను గురించి వివరంగా వేరొక్కన్నాడు. తద్రచనా స్వరూప స్వభావ, వివరణను శ్లోకాల రూపంగా మతంగుడు వేరొక్కన్న తీరిది.

దేశికార ప్రబంధోయం హరవక్త్రాభి నిర్గతః
అసంఖ్యాకాస్తు కథితాః నజ్ఞాయంతేఽల్పబుద్ధిభిః
తేషాం మధ్యాత్ సముద్ధృత్య యుక్తలక్షణ లక్షితాన్
శ్రీమతఙ్గో మునిః ప్రాహాముసీనుద్దిశ్య తద్యథా
ఆద్య, ప్రబంధః కనాఖ్యో వృత్తానా మద్వితీయకః
గద్యరూప స్తృతీయస్స్యాత్ దండక స్సాచ్చతుర్థకః
పంచమో వర్ణకః ఖ్యాత, షష్ట ఆర్యాభిధాయకః
సప్తమీ కథితా గాథా తతో ద్విపదకోష్టమః

వర్ధతీ-ఆర్ధితా-చతుష్పదిః-తోధకః -తోటకః - వస్త్వాఖ్య- ప్రబంధః-క్రౌంచపద-హంస-శుకసారికః-ఆ శ్మవీలా-త్రిపదీ-షట్పదీ- బంధకర-పాటక రణ-ద్విపదీ-వర్తనీ-ఏలా-

అష్టత్రింశత్తమాత్వేలా బహుభేద ప్రవిస్తరా
ఢేంకీ ద్వ్యధేకాచైక తాళకా.....
ఏతేషా మధికః ఖ్యాతః ప్రబన్ధో మాతృకాహ్వాయః
ప్రబంధోయం స్వరార్ధస్స్యాత్ జ్ఞేయోసౌ గీతవేదిభిః

తాలశూన్యాదియఃపాశై ర్విడుదైశ్చ సమన్వితః
స కన్దఇతి కర్ణాటభాషాపదమిశ్రితః

కన్దాది ప్రబన్ధాలఙ్కృతః ప్రసిద్ధాపవ గీయతే
యత్ తదత్రాహుర్గద్యంగీతవిశారదాః

తాలయుక్తం స్వరోపేతం మధ్యేపాట విరాజితం
దేశీగీతేపి వస్తుస్యాన్నాటకే పి ప్రయుజ్యతే

గీతేతుప్రతితాలేన పదస్వరసమాయతః
మతః ప్రకొంచపిదోవాము సతుగాంధర్వవేదినాం

సంస్కృతం పాదమేకంతు ద్వితీయం దేశసంయుతం
నప్రాసంగీయతేయత్ర గీతంహంసపదంవిదుః

యస్తు తాలద్వయోపేత పదపాటవిరాజితః
యాస్యాత్కరణ తాంశేన ద్విపదీ వృత్తసంగతా
సాభవేత్ ద్విపదీనాము ప్రోక్తా వస్తువిచక్షణైః

ఆద్యం పాదద్వయం యత్రస్యా దనుప్రాసవివర్జితం
అనుప్రాస స్తృతీయేపి చతుర్థాం ధ గీయతే
చతత్రొగీయతే యత్ర పాదే పాదే భవంతిచ
గీత్యా తదీయ పాదార్ధ మనుప్రాసో విధీయతే
త్యాగ సౌభాగ్య సౌందర్య శౌర్య ధైర్యాది వర్ణనా
యస్యాం భవతి గీతజ్ఞా స్తామేలాం సంప్రచక్షతే
మట్టేనాథ ద్వితీయేన కంకాతేన తథైవచ
సంయుక్తా ప్రతితాలేన కర్తవ్యేలా మనీషిభిః
వర్ణనీయస్య గాతుశ్చ సాతునామాంకితాభవేత్
ఆదౌ నాదవతీపోక్తా తతోహంసావతీమతా
నందావతీ తృతీయాచ తుర్యా భద్రావతీ స్మృతా
ఇత్యేలా గణమార్గేణ బుధైరుక్తా చతుర్విధా
ఏలానామవతీరమ్యా వర్ణాలంకార శోభితా

గీయతే మట్టతాలేన నాదయుక్తా పదేపదే
శ్వేతోవర్ణశ్చ విజ్ఞేయః శృంగారః కథితో రసః

కైశికీ వృత్తిరాఖ్యాతా పాంచాలీతి రిష్యతే
యత్రచంద్రగణాః పంచ స్వర్గతైకేన సంయుతా

ఏలానాదవతీ నామ సాస్మృతావూర్వసూరిభిః
హంసస్యేవగతిం కాసా నాదేన చ పదేనచ

నమం ప్రవర్తతే యస్మాత్ తతోహంసావతీ స్మృతా
తాలోద్వితీయకస్తత్ర హిందోళేనతు గీయతే

రక్తోవర్ణః సమాఖ్యాత శ్చండికా దేవతా భవేత్
యత్రానలగణాః పంచ షష్టో వాయుగణస్తథా

ఏలాపం సావతీనామ సాస్మృతా గీతపారగైః
లఘుభిర్గమకై ర్యుక్తా రాగోమాళవ కైశికీ

ఏలానందావతీ నామ ప్రతితాళేన గీయతే
యత్రాంబరగణాః పంచ మార్తాండ గణసంయుతాః

ఏలానందావతీ సాతు విజ్ఞేయా గీతివేదిభిః
ఏకైక పదసంయుక్తా మూర్ఛనాధ్వని సంకులాక్తా

టంకాలసంబద్ధా కకుభేన ప్రగీయతే
ఏలా భద్రావతీనామ శూద్రజాతి సముద్భవా

యత్రభూమి గణాః పంచషష్టో జలగణస్తథా
త్రిపదంపాద సంఖ్యానం మూర్ఛనా బిందు సంకులం

యత్స్థితం గమకం కుర్యా దేతదేలాసు లక్షణం-
తృతీయ పాదవత్ పాద శ్చతుర్థోయది వర్తతే

ఏలా సంకీర్ణతామేతి మతంగమని భాషితం
రతిలేఖా కామలేఖా బాణలేఖా తథైవచ

కథ్యతే చంద్ర లేఖాచ మాత్రైలామావా వల్లభః
యస్యామంఘ్రివ్యయే మాత్రా రుద్ర సంఖ్యాస్తృతీయకే

రుద్రహస్త సమాశ్చైవ రత్యాఖ్యగణ సమ్మితాః
కథితా గీతిశాస్త్రజ్ఞై రతిలేఖాపి నామతః—

దేశీయాలైన ప్రబంధా లనేకం ఉన్నట్లు ఏలా భేదములే వెక్కు లున్నట్లు యీ భాగంలో మతంగుడు వివరించాడు. గణబద్ధాలైన ఏలలు మాత్రాబద్ధాలైన ఏలలుకూడా అనేకం ఉన్నట్లు మతంగుని శ్లోకాలవల్ల విస్పష్ట మవుతున్నది. క్రీ. శ. 1250 ప్రాంతంలో ఉన్న శార్ఙ్గదేవుడు తన సంగీతరత్నాకరంలో దేశి రచనలగూర్చి చెప్పుతూ మతంగుని రచనలవలెనే యీ క్రింది శ్లోకాలను రచియించాడు.

ప్రబంధో రూపజం వస్తు నిబద్ధస్యాభిదాయకం
చతుర్భిర్ధాతుభిః షడ్భి శ్చాంగైర్య స్స్యాత్ ప్రబధ్యతే
తస్మాత్ ప్రబంధః కథితో గీతలక్షణ కోవిదైః
ఉద్గాహశ్చ మేలాపః ధ్రువ ఆభోగ ఏవచ
ఏలాయాం ఢాంకికాయాంచ స్యాదన్తే నియమాదివమౌ
అంగానితు ప్రబంధనాం వదామః సాప్రతం క్రమాత్
పాదతేనౌ విరుద పాటోతాల స్వరేతథా
సందేహో వాద్యవరానాం పాటలస్తాలానుగో భవేత్
తేన్న తేన్నేతి యేవర్ణా గీతే సౌతేన్న కోమపః
అంగ మాత్రేణ విహితా అనిర్యుక్తా ఇతీరితాః
ఛందస్తాలాది నియమాన్నిర్యుక్తాస్తే నిరూపితాః
ధవళశ్చర్చరీ చైవ వదనం ఝుంపట స్తథా
చరిజాత్రిపదీచైన సింహపాద స్తథైవచ
పదంతాల సమాయుక్తా మంగళం స్తవమంజరీ
అమీ సర్వ ప్రబంధాశ్చ నిర్యుక్తాః పరికీర్తితాః
హరిర్విజయ సంజ్ఞస్యా దేకతాళీ తథైవచ
ఉద్గాహో ధ్రువాభోగ ప్రాన్తైః ప్రతిపాదం గణాశ్చషట్
పాదస్యాంతే ప్రయోగస్యాత్ శ్లోకాఖ్యం పదం తతః

పల్లపాఖ్యే పదేనాస్తి నియమో గణవర్ణయోః
ఆనేనైవ ప్రకారేణ ద్వితీయాంఘ్రేః ప్రకల్పనా

గీత్వావతస్మృతీ యాంఘ్రిం దేయోమేలోపకో భవేత్
తదా పాదత్రయే గీత మేకమేవ విధీయతే

సప్రాసోధ్రువేగేయో గాతుర్నామ్నా విరాజితః
ధ్రువంగీత్వా తతోన్యాసః సర్వ్యాలాసుప్రశస్యతే
అపాదః పదసందోహో గద్యం షోఢా తదిష్యతే

వృత్తగంధి తధాచూర్ణం మాన్యదుత్కలికాభిదం
నలితంచ తథా ఖండం చిత్రం తల్లక్ష్మకధ్యతే

పద్యభాగాన్వితం గద్యం వృత్తగంధి నిగద్యతే
అసమైస్సమ స్తైర్వా ద్విత్రైస్తుచతురైః పదైః

రచితం చూర్ణ మాఖ్యాతం గద్యం గద్య విశారదైః
గౌడరీత్యాయుతం గద్యం ప్రోక్తముత్కలికాభిదం

సమస్తైః పంచభి ర్బద్ధం పదైర్లలిత మీరితం
ప్రకాంతరీతి భంగేన బృహల్లఘుపదైర్యుతం

గద్యం ఖండమితి ప్రాహుః గద్యభేద విశారదాః
గద్యచిత్రమితి ప్రోక్తం నానారీతి సమన్వితం

ప్రణవాద్యం భవేద్గద్యం గేయం తాలవివర్జితం
మిథః సయమకైష్షడ్భి రష్టభిర్వా సమన్వితం

పదాన్యేతాని మేధావీ గాయేత్ గీతానుసారతః
ద్విరుద్గ్రాహంధ్రువంద్విశ్చ గీత్వాభోగం సకృత్ పునః

ధ్రువం గీత్వాతతః కార్యో న్యాసో గీతవిశారదైః
ఘనద్రుతా ఘనప్రాసా యత్యాచ ఘనయాయుతా

ఏకతాళాన్వితాతాలేన గేయాస్యాదేకతూలికా
ఆలాపా నిర్మితః కైశ్చ దస్యా ఉద్గ్రాహ ఇష్యతే

కందం. ద్విపది, త్రిపది, చతుష్పది, షట్పది, ఏల, పదం, పాట, గద్యం, కళిక, ఉత్కళిక, ఏకతాళి, ధవళం, మంజరి, మంగళం, ఢేంకా, ఝూంబడకం, వర్తనీ, ముక్తావళీ, ఇత్యాది పెక్కులగు ఆంధ్ర-కర్నాటక మహారాష్ట్రాది దేశిచ్ఛందోరీతులకు లక్షణాలు కల్పించాలనే ప్రయత్నాలు జరిగినట్లు మతంగ శార్ఙదేవుల రచనలవల్ల స్పష్టపడుతుంది.

అత్యంత ప్రాచీనంగా మన మనుకుంటున్న భరతుని నాట్యశాస్త్రంలో సైతం దాదాపుగా మన దేశిచ్ఛందోరీతుల్లో ఒకటైన సీసపద్యానికి అత్యంత సన్నిహితమై ఉన్న శీర్షకానికి తదితర మాత్రాగణ బద్ధగీతాలకు లక్షణాలు వక్కాణించ బడినాయి. (నిజానికి దేశిగీతాల్లో శీర్షిత తాళం వేస్తూ పాడబడి శీర్షక మన్న సార్థక నామం పొందిన గీతమే మన తెలుగు ఛందస్సులోని సీసంగా రూపొందింది. ఈ విషయాన్ని వివరిస్తూ జానుతెనుగు అన్న వేరుగలవేరొక గ్రంథంలోకొంత వివరించాను.) భరతుని నాట్యశాస్త్రం లోని తక్కిన భాగాలవలె సంగీతశాస్త్రాది విషయాలతో కూడిన భాగాలు పరిశుద్ధంగా లభ్యం కాలేదు. లభ్యమైన భాగాలైనా సరైన సవ్యమైన పాఠాలతో సుబోధకాలుగా ముద్రితాలు కాలేదు. నిర్ణయ సాగర్ ప్రెస్ వారు ముద్రించిన నాట్యశాస్త్ర ప్రతిలో శీర్షకాదుల లక్షణాలు యీక్రింది విధంగా రూపొంది ఉన్నాయి.

ఏతాస్తుజాతయః ప్రోక్తాః చతుర్ధా వివర్ధితాః
అతఊర్ధ్వం ప్రవక్ష్యామి గణమాత్రా వికల్పనం
త్ర్యస్రాయస్తు గణాపంచ సంనిపాతో విధీయతే
అష్టౌచ చతురస్రాయాః సంనిపాతో భవేత్తథా
ద్వౌపాదౌ సంనిపాతశ్చ ధ్రువాణాం పరికీర్తితః
హ్యు(ద్రు) తంచ శీర్షకంచైవ హిత్వాత్వభి భవంతివై
త్ర్యస్రేత్వతుర పిండః పంచాది ర్నప పరశ్చ విజ్ఞేయః
సర్వగురుశ్చ పాదిస్త్రయో చశపరశ్చ సర్వలఘుః

ఏషత్వశుర పిండో విజ్ఞేయా వైద్రుతో (వా) విధానజ్ఞైః
గణమో (మా) క్రాంశ వికల్పం వ్యాఖ్యాస్యామిహ్యుతాయాస్తు
అర్ధషష్టగణైఃపాదః సంనిపాతో ద్రుతా (ద్రువా) స్తథా
మాత్రాద్యావింశతిశ్చైవ గురులఘ్వ శురాన్వితైః
శీర్ష కాణా మనియమో భవే త్పాఠ విధానతః
నానావృత్త వినిష్పన్నం కుర్యాద్వై శీర్షకం బుధః

గుర్యాది రథ లఘ్వాది ర్యగ్మస్సర్వలఘు స్స్మృతః
చతుర్మాత్రా గణో జ్ఞేయః పూర్వచ్ఛందో వికల్పనాః

అర్ధా ష్ట మగణాః పాదః శీర్షకస్య భవ న్తివై
చతుర్మాత్రస్తువిజ్ఞేయా యుగ్మా జాశురికైః పదైః
శీర్షకస్యైక వింశత్యా షడ్వింశతి పర స్తథా
అశురాణాం భవే త్పిండః పాదా వేక్యక్రనిశ్చయాత్

యుగ్మా ఓ జామిత్రా ఆదౌ కార్యా గణాస్తు చత్వారః
నియతం శీర్ష విధానం పశ్చాల్లఘు సంచయః కార్యః

త్రీణిగణాయ (న) న్యముఖే త్రీణ్యవహిత్థస్యవాద (వ) సానాని
మధ్యేచేద్గురుణీ (ద్వే) తచ్ఛపలం శీర్షకం భవతి

పూర్వార్ధేథ చతుర్ష్వాస్వా మిత్రాగణాస్తుచత్వారః
పాదే భవంతి నియతం పశ్చాల్లఘు సంచయం శేషాః

(నాట్యశాస్త్రం 32 వ అధ్యాయం)

ఇంతేకాక దురోధంగా ఉన్న శ్లోకాలు మరికొన్ని లక్షణా ప్రోక్తాలై వున్నాయి. ఇందులో కేవల శీర్షక లక్షణమే కాక శీర్షక భేదాలు సైతం అనేకం వున్నట్లు పేర్కొనబడింది. భరతుని నాట్యశాస్త్రం లోనే వేరొక ముద్రణ ప్రతిలో పైశ్లోకాలకు భిన్నంగా యీక్రింది విధంగా శీర్షక లక్షణం చెప్పబడింది. ఈ పాఠం నిర్ణయ సాగర్ ప్రెస్ వారి ప్రతిలో ఉన్నపాఠం కంటె సమంజంగానూ సుబోధకంగానూ ఉన్నదని చెప్పవచ్చు.

మార్గ - దేశి

శీర్షకం సాతు విజ్ఞేయా శీర్షితేన విభూషితా
ఏకపాదా వసానస్తు యస్యాస్యాదర్థ వర్ణతః
ఏతావసా నేన బుధైః సాజ్ఞేయాతు చతుష్పదా
పూర్వపాదేన తస్య స్యాత్ సర్వత్ర గురులాఘవః
పాదేపాదావసానేచ సాజ్ఞేయా నియతాక్షరా
శీర్షకంచ ప్రకర్తవ్యం గురుప్రాయాక్షరాన్వితం
తతశ్చ శీర్షకం కార్యం ప్రయుక్తం పంచపాణినా
శీర్షకోనామ నియమో భవేత్పాద విధానతః
నామ్నావృత్త వినిష్పన్నం కుర్యాద్వై శీర్షకం బుధః
గురుర్గురాది స్తథాలాఘాది ర్యుగ్మైః సతుఘుస్తథా
చతుర్మానాక్షరోజ్ఞేయో పూర్వచ్ఛందో వికల్పకః
అర్థా ష్టమగణాః పాదాః శీర్షకస్య భవంతి హి
త్రింశన్మాత్రాశ్చ విజ్ఞేయా యుగ్మైజాక్షరజైః పదైః
శీర్షకేప్యేక వింశత్యాః షడ్వింశతి పరస్తథా
అక్షరాణాం భవేండః పాదేప్యేకత్ర నిర్దిశః
యుగ్మైజమిశ్రకాః ఖలు పాదే.....

క్రీస్తు పూర్వం 500 ప్రాంతం వాడనబడుతున్న భరతుని కాలంలోను క్రీస్తుశకం 750కి పూర్వుషనబడుతున్న బృహద్దేశిక ర్త మతంగుని కాలంలోనూ ఉన్న దేశి భాషా రచనా వ్యవస్థల స్వరూపాలను గ్రహించడానికి ముందు మార్గదేశి శబ్దాలకున్న నిర్వచనాన్ని వాటి ప్రయోగాల స్థితిగతులను తెల్సు కోవలసి ఉన్నది.

క్రీ॥ శ॥ 950 ప్రాంతంలో ఉన్న ధనంజయుడు తన దశ రూపకంలో నృత్తనృత్య లక్షణాలను గురించి చేర్కొంటూ

అన్యద్భావాశ్రయం నృత్యం నృత్తంతాలలయాశ్రయమ్
ఆద్యం పదార్థాభినయో మార్గోదేశీ తధాపరమ్

మార్గ - దేశి

మధురోద్ధత భేదేన తద్ద్వయం ద్వివిధం పునః
లాస్యతాండవ రూపేణ నాటకాద్యుపకారకమ్॥

అని ఉల్లేఖించాడు. భావాశ్రయ మైనది నృత్యం - తాలలయాశ్రయ మైనది నృత్తం - పదార్థాభినయమైన నృత్యాన్ని మార్గమంటారనీ నృత్తాన్ని దేశి అంటారనీ పై శ్లోకాలలో ధనంజయుడు వచించాడు. మార్గ మనబడు తున్న నృత్యం మధుర ఉద్ధత భేదాలతో రెండు విధాలనీ దేశి అనబడే నృత్తం నైతం మధురోద్ధత భేదాలతో రెండువిధాలనీ పైన ధనంజయుడు పేర్కొన్నాడు. నృత్య నృత్తాలను మార్గదేశి శబ్దాలతో తొలుత నిర్దేశించిన వాడు ధనంజయుడుగానే కనిపిస్తున్నాడు. 7౮0 ప్రాంతంలో ఉన్న మతం గుడు క్రీ॥ శ॥ పవ తాబ్దిలో ఉన్న నందికేశ్వరుడు క్రీస్తుకు పూర్వం 300 ప్రాంతంలో ఉన్న భరతుడు దేశి శబ్దాన్ని కొన్నిచోట్ల ప్రయోగించారు. కాని మార్గ శబ్దాన్ని ధనంజయుడు వాడిన విధంగా వాడలేదు. కాని ఆతి ప్రాచీను డైన నాట్య శాస్త్రకర్త మరికొన్ని సందర్భాలలో వేరు విధంగా మార్గ శబ్దాన్ని ప్రయోగించక పోలేదు కేవలం నాట్య సంగీత శాస్త్రగతాలైన మార్గ-దేశి శబ్దాలు రెండూ కవితాపరంగా యెప్పుడెలా వ్యవహరింప బడ్డాయో గ్రహించడానికి ముందు ఆ శబ్దాలు నాట్య సంగీత శాస్త్రాలలో యే రూపంగా ప్రయోగింపబడ్డాయో శాస్త్రీయంగా పరిశీలించడం అవసర●. ఈ యవసరం మేరకు భరతుడు నాట్యశాస్త్రంలో మార్గశబ్దాన్ని యేయే సందర్భాలలో ప్రయోగించాడో దేశ శబ్దా న్నెలా ప్రయోగించాడో సంపూ ర్ణంగా గ్రహించాలి. ఈ రూపంగా పరిశీలన చెయ్యడంలో భరతుని నాట్య శాస్త్రం నూటి నూరపాళ్ళూ ఉపయోగపడుతుందన్న విశ్వాసం నాకు మాత్రం లేదు. అంటే బొత్తిగా ఉపయోగించదని కాదు. వాస్తవానికి నాట్యశాస్త్రం సమగ్రమైన సుసంస్కృతమైన గ్రంథమే లభించిఉంటే మార్గ దేశుల నిర్ణయంలో యెంతయినా ఉపయోగించి ఉండేది. డాక్టర్. పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు పేర్కొన్నట్లు అతి గహనమైన నాట్యశాస్త్రానికి నేటివరకూ సరియైన ప్రతి ప్రచురింపబడక పోవడం శోచనీయం. ముద్రిత ప్రతులు అయోమయంగా ఉన్నాయి. అభినవ భారతిని సరిచూచి ముద్రించ దలచిన బరోడావారు పూర్వాపరముల వాక్యక్రమముల పరిగణించక యీ

అమూల్యమైన వివృత్తిని అత్యంతం క్లిష్టం కావించారు. ఈ విధంగా యేదాడంచే కోదాడన్న వ్యవస్థలో ఉన్న మూలగ్రంధాన్ని సమగ్రంగా అనువదించడం నేటి దేశవ్యవస్థలో సాధ్యమే కాదు. సంస్కృతంలో ఉన్నతమైన పాండిత్య ముండాలి. సంగీత నాట్యశాస్త్రాలలో పరిణతిచందిన పరిజ్ఞాన ముండాలి. ఈ రెండింటిలోనూ ప్రత్యక్షంగా అనుభవపూర్వకమైన ముఖ్యంగా స్వానుభవ పూర్వకమైన ప్రాపీణ్యం ఉండాలి. అప్పుడుగాని నాట్యశాస్త్రాన్ని అనువదించడం మంచి చెడ్డలను యెన్నుకొనడం సాధ్యంకాదు. అసలు నాట్యశాస్త్రం మూలగ్రంథమే సుపరిష్కృతమై మనకు లభ్యం కానప్పుడు వాటి అనువాద గ్రంథా లెంత క్లిష్ట స్థితిలో అవతరిస్తామో యెలా రూపొందుతాయో చెప్పడం అనవసర మనుకుంటాను.

అసలు భరతుని నాట్యశాస్త్రమే సువ్యవస్థతో లేనట్లు డాక్టర్. పోణంగి శ్రీరామ అప్పారావుగారి నాట్యశాస్త్రంలో ఒటవ అనుబంధంగా ముద్రిత మైన నాట్య శాస్త్రకర్తలు వ్యాఖ్యాతలు అన్న వ్యాసంలో డాక్టర్ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ప్రాసిన యీ క్రింది వాక్యాల వల్ల స్పష్టమవుతుంది.

"షట్త్రింశకం భరతసూత్ర మిదం" అని నాట్యశాస్త్రమును అభినవగుప్తుడు ప్రస్తుతించినాడు. "కలానామాని సూత్ర కృదుక్తాని యథా" అని భరత భాష్యమున నాన్యదేవుడనినాడు. "సూత్రాణాం సకలాంకానాం శ్లోకేయ మంకముఖం బుధైః ఇతిపట్సహస్రీకారః" అని దశరూప వ్యాఖ్యాసవ సరమున బహురూప మిశ్రుడనినాడు. భరతనాట్య శాస్త్రము ఆరువేల సూత్రములతో నిండియున్నదట. కాని బహురూప మిశ్రుడే "సమాప్యతేహి నాట్యశ్లోకైరంకావతార ఇష్యతే ఇతిద్వాదశ సహస్రీకారః" అని పలికినపుడు పండ్రెండువేల సూత్రములతో ఇంతకన్న ప్రాచీనకాలమున ఈ శాస్త్ర మున్నదని తెలియుచున్నది.

నాట్యవేదాశ్చ భరతః సారముద్ధృత్య సర్వతః
సంగ్రహం సుప్రయోగార్హం మనునా ప్రార్థితావ్యధుః

ఏకం ద్వాదశ సాహస్రైః శ్లోకైర్లోకం తదర్థితః
పఠ్యతే శ్లోక సహస్రైర్యో నాట్య వేదస్య సంగ్రహః

అని శారదాతనయుడు కూడ పల్కినాడు. పూర్వము పండ్రెండువేల శ్లోకములతోనున్న ఈ నాట్యశాస్త్రమును ప్రయోగసౌకర్యమునకై ఆరు వేలకు సంక్షేపించినారట. యామలోష్టక తంత్రము ననుసరించి అతి ప్రాచీన నాట్యశాస్త్రమున 36,000 శ్లోకములున్నవి. దీనిని 12,000 శ్లోకములకు సంక్షేపించిరని, ఆ పైన 6,000 శ్లోకములతో సంగ్రహావరచిరని చెప్పవలెను. సనాతివుడు, బ్రహ్మ, భరతుడు అను మువ్వురు నాట్య శాస్త్రకర్తలు కలరని ఈ మతత్రయమును విచేచించి బ్రహ్మమతమును ప్రతిపాదింపదలచి భరతుడీ నాట్యశాస్త్రమును నిర్మించెనని అభినవగుప్తు డనినాడు. దీనినిబట్టి సదాశివ భరతమున 36,000 శ్లోకములు కలవని బ్రహ్మ భరతమున 12,000 శ్లోకములు కలవని భరతనాట్య శాస్త్రమున 6,000 శ్లోకములు కలవని చెప్పవచ్చును. కాని మనకు లభించు నాట్యశాస్త్రమును మతత్రయమున లెక్కించు వీలులేదని చెప్పుట కాధారము లున్నవి" (874-75 పుటలు).

శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రిగారు పేర్కొన్న మొదట భరతశాస్త్రంలో 36000 శ్లోకాలున్నవని తర్వాత వానిని 12,000 సంగ్రహించారనీ ఆ తర్వాత 6000 సంక్షిప్తపరిచారన్న భావంతో నేనేకీభవిస్తాను. కాని సదాశివుడు, బ్రహ్మ, భరతుల నాట్యశాస్త్ర శ్లోకాల విషయమై వ్రాసినదానితో ఏకీభవించలేను కారణం తర్వాత వివరిస్తాను. మొత్తం మీద భరతనాట్యశాస్త్రం కాలక్రమేణా సంక్షిప్త పరచబడిందన్న మాట సుస్పష్టం. అసలు తొలి గ్రంథమునే ప్రాచీనులు తిన్నగా ఉంచలేదు సరిగదా క్రమక్రమంగా అస్తవ్యస్తమైన గ్రంథం మనకు లభ్యమయ్యేట్లు సంగ్రహించి పెట్టారు. ఈ సంగ్రహం శాస్త్రీయమైన కొన్ని విషయాల సందర్భంలో మూలవిచ్ఛేదకంగా పరిణమించిదనీ చెప్పవచ్చు. దశరూపకకర్త ధనంజయుడు నృత్యాన్ని మార్గమంటారని నృత్తాన్ని దేశి అంటారని పేర్కొన్నాడు గదా! అయితే భరతుడు నృత్యాన్ని మార్గమన్నాడో లేదో పరిశీలించుదామా అంటే అసలు భరతుడు నృత్త నాట్య శబ్దాలను తప్ప నృత్యశబ్దాన్ని వాడనే లేదనీ సంస్కృతముద్రిత ప్రతుల్లో ఉన్న నృత్య శబ్దం అసంస్కృత పాఠమనీ కొందరు భావిస్తున్నారు.

మార్గ - దేశి

"నాట్యశాస్త్రమందు నృత్యమను పదములేదు. అభినవ గుప్తుడు కూడ దీనిని వాడినట్లు కన్పట్టదు. (మూలమందు కన్పట్టు నృత్యమనెడి పాఠములు సరికావు. అట్లు కన్పట్టు ప్రతి పదమునకు క్రింద నృత్తమను పాఠాంతరము లుండుట గమనించ వలెను) ఇంక నాట్య శాస్త్రమందు నృత్తనాట్య పద ములే కలవు" అని శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు గారు వ్రాశారు.

"నృత్తము నందలి అంగవిన్యాసమును నాట్యమందలి అభినయమును కలిసినచో నృత్యమగును భరతుడే ఈ సమ్మేళనము చేసినట్లు కన్పట్టుచున్నది." అనికూడా శ్రీ అప్పారావుగారు పేర్కొన్నారు. (చూ నాట్యశాస్త్రం-20వుట) ఆ తర్వాత మరికొన్ని చోట్ల కూడా నృత్త-నాట్యాలను మేళనం చేసినవాడు భరతుడేనని శ్రీ అప్పారావుగారు అంగీకరిస్తూ నృత్యశబ్దాన్ని భరతుడు ప్రయోగించలేదని సైతం ఉక్కాణించారు. నృత్తాన్ని నాట్యాన్ని సమ్మేళ నం చేసిన భరతుడు నృత్తనాట్యాలు కాని దానికి ఒకపేరు పెట్టకుండా యే విధంగా దాన్ని యేమని నిర్దేశించి ఉంటాడని యీ విమర్శకులు భావించారో తెలియదు. నృత్తం-నాట్యం ఈ రెండూ సమ్మేళనమై రూపొందిన దానిని నృత్తం అనిగాని నాట్యం అనిగాని పేర్కొనడానికి వీలులేదుగదా! సంకీర్ణ నృత్తమనో సంకీర్ణ నాట్యమనో లేదా సంకీర్ణ నృత్తనాట్యమనో లేదా మరొక పేరుతోనే భరతుడు పేర్కొని ఉండాలిగదా! నృత్త నాట్యాలను సంకీర్ణం చేసిన భరతుడు ఆ సంకీర్ణ స్వరూపానికి పేరు పెట్టకుండా దాన్ని యేమని నిర్దేశించి ఉండాలి? వీటి నిలా సంకీర్ణం చేస్తే యీ పేరుతో పేర్కొనాలి అని యేమీచెప్పకుండా భరతుడు వంటివాడు నామరహితమైన నృత్య స్వరూపాన్ని సృష్టించాడనవలసిందేనా? యిది వాస్తవికతను ప్రతిబింబించే భావం కాదను కుంటాను.

నృత్త-నాట్య-నృత్యాల గురించి పేర్కొంటూ సందికేశ్వరుడు తన అభినయ దర్పణంలో ఈ క్రింది శ్లోకాలు రచియించాడు.

నాట్యం నృత్తం నృత్యమితి మునిభి ర్భరతాదిభిః॥
నాట్యం తన్నాటకం చైవ పూజ్యం పూర్వకథాయుతమ్॥
భావాభినయహీనంతు నృత్తమిత్యభిధీయతే
రసభావ వ్యంజనాది యుక్తం నృత్తమితీర్యతే" ॥

• ఇందులో స్పష్టంగా భరతముని ప్రభృతులు నాట్యం-నృత్తం - నృత్యం అని మూడు భేదాలను చెప్పినట్లు నందికేశ్వరుడు పేర్కొంటున్నాడు. నందికేశ్వరుడు క్రీస్తుశకం లేవ శతాబ్దివాడు. భరతుని నాట్యశాస్త్రం తర్వాత ప్రాచీన గ్రంథాలలో వేలుముడిచి మొదట చెప్పదగిన గ్రంథం యీ అభినయ దర్పణమే గాని దీనికి పూర్వం మరోగ్రంథం లేనేలేదు. భరతునికి తర్వాత వెలసిన గ్రంథం లభించినంతవరకూ చారిత్రకంగా నిరూపిత మైనంతవరకూ ఈ నందికేశ్వరుడు రచించిన అభినయ దర్పణమే గాని వేరొకటి లేవన్నమాట. భరతునిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు నందికేశ్వరుణ్ణిమించి ప్రామాణికంగా నిలవ తగ్గవాడు మరొకడు దివిటీ పెట్టి వెతికినా కనిపించడు. కాగా భరత ముని ప్రభృతులు నృత్త-నాట్య-నృత్యములను మూడు భేదాలుగా పేర్కొన్నారని వాచ్యంగా స్పష్టంగా పేరెత్తి మరీ వక్కాణిస్తున్న నందికేశ్వరుని వాక్యం అప్రామాణిక మని అనడానికి అవకాశమే లేదు. అయినప్పుడు అస్తవ్యస్తంగా లభించిన భరత శాస్త్రములూల గ్రంథంపై అధారపడి "భరతుడు నృత్యశబ్దాన్ని ప్రయోగించలేదు" అని నిర్ణయించడం సాహసమనుకుంటాను.

ఈ సందర్భంలో లేవిన సారాంశమేమిటంటే భరతునికి మనకంటే సన్నిహితుడుగా ఉండి భరతుని నాట్యశాస్త్రాన్ని మనకంటే యెన్నో రెట్లు సత్వాభాలతో సమగ్రంగా అధ్యయనం చేసి అభినయ దర్పణం రచించిన నందికేశ్వరుడు భరతుడు నృత్యశబ్దాన్ని ప్రయోగించినట్లు పేర్కొనగా-భరతానికి రెండువేల సంవత్సరాలు పైగా తర్వాత వారైన ఆధునిక విమర్శకులు, దాదీ దినమ్నాలేని అ త్వాభాలతో అసమగ్రంగా లభ్యమైన నాట్యశాస్త్రాన్ని చూచి భరతుడు నృత్యశబ్దాన్ని ప్రయోగించలేదంటున్నామని గదా! అయినప్పుడు భరతుని నాట్యశాస్త్రం యెంత అపరిపూర్ణ పాఠాలతో మనకు లభ్యమైనదో చెప్పవలసిన పనిలేదనుకుంటాను. అటు నృత్యశబ్దమే ప్రయోగింపబడలేని చెప్పనలసి వచ్చిన దుస్థితిలో లభ్యమైన నాట్యశాస్త్రంలో నృత్య పర్యాయ పదమైన మార్గశబ్దం ప్రయోగించబడిందో లేదో తెల్చి చెప్పడం సాధ్యమైన విషయం కాదు. నందికేశ్వరుడు పుణ్యమా అని నృత్య శబ్దాన్ని భరతుడు ప్రయోగించాడని గ్రహించాం కాని తత్పర్యాయవాచకంగా మార్గ శబ్దాన్ని ప్రయోగించాడని యెలా చెప్పగలం? సంపూర్ణంగా లభ్యం కాని భరతుని

నాట్యం వాస్త్రం గురించి విచారించి ప్రయోజనం లేదు. కాబట్టి లభ్యమై నంతలో ఉన్నంతలో సంస్కృత నాట్యశాస్త్రంవల్ల మార్గ - దేశి భేదాల మార్గాలేమో యేకొంతైనా అందుబాటులోకి వస్తాయేమో పరిశీలించుదాము.

నృత్యపర్యాయ పదంగా మార్గశబ్దాన్ని భరతుడు వాడినవి మనకు నృత్యశబ్ద పాఠాలతో పాటే మార్గశబ్దపాఠాలు (నృత్యపర్యాయ పదంగానే) లభ్యం కాకపోయినా భిన్న భిన్న సందర్భాలలో భిన్నార్థాల్లో ఆ పదాన్ని వాడినవి దొరక్కపోలేదు.

గాంధర్వ వేదసంగ్రహ నిర్వచనాల సందర్భంలో తాళాత్మకాలైన ఆవాపాది ఇరవై గాంధర్వ విభాగాలను భరతుడీవిధంగా వేర్కొన్నాడు.

గీత యోవయవామార్గా పాదభాగాః పాణయః
ఇత్యేవంవింశకోజ్ఞేయో విధిస్తాలగతోబుధైః (28. అధ్యా)

ఆవాపం-నిష్క్రామం-విక్షేపం-ప్రవేశకం - శమ్య-తాళం - సన్ని పాతం-పరివర్తం-వస్తుపు-మాత్ర-విదారి-అంగం-లయ- యతి - ప్రకరణం -గీతాలు-అవయవాలు - మార్గాలు - పాదభాగాలు-పాణులు అని తాళ గాంధర్వభేదాలలో తాళం పరంగా మార్గశబ్దాన్ని ప్రయోగించాడు. ముప్పై నాల్గవ అధ్యాయంలో అవనద్ధ వాద్యాలను గురించి చెప్పుతూ

షోడశాతుర సంపన్నం చతుర్మార్గంతథైవచ
విలేవనం షట్కరణం త్రియతిత్రిలయంతథా

ఆని నాల్గు మార్గాలను వక్కాణించి వాటి వివరాలను

"ఆలిప్తాడిత గోముఖ విపస్తాల్పత్వాని చత్వారో మార్గాః" (అలిప్త మార్గం-గోముఖ మార్గం-వితస్తమార్గం, అల్పమార్గం) అని వేర్కొన్నాడు. అడ్డితాదులు నాలుగూ ప్రహార కరణాశ్రయాలని యీ శ్లోకంలో వేర్కొంటూ ఆ తర్వాత అడ్డితాది మార్గాల లక్షణ లక్ష్యాలను వివరించాడు.

అడ్డితాలిప్త మార్గోల్ప వితస్తాగోముఖీతథా
మార్గాశ్చత్వార ఏవైతే ప్రహారకరణాశ్రయాః

మార్గ - దేశి

అనంతరం అడ్డితాది మార్గాలకు శృంగారాదిరసాలకు ఉన్నసం బంధాన్ని అంటే యేయే రసాలలో వాద్యములను యేయే మార్గాలలో ప్రయోగించాలో నప్పటపరచాడు.

పీటివల్ల భరతుడు మార్గశబ్దాన్ని గాంధర్వంలో తాళత్మకంగాను వాచ్యాలలో దరువుల విశేషవాచకం గాను ప్రయోగించినట్లు తెలుస్తున్నది. ఇంతకు మించి వేరు రూపంగా భరతుడు మార్గశబ్దాన్ని ప్రయోగించి నట్లు కనపడదు.

క్రీస్తుశకం 230 ప్రాంతంలో ఉన్న శార్ఙ్గదేవుడు తన సంగీతరత్నా కరంలో మార్గశబ్దానికి పర్యాయంగా గాంధర్వ శబ్దాన్ని ప్రయోగించాడు.

"గాంధర్వంగాన మిత్యస్య భేదద్వయ ముదీరితమ్"

మార్గసంగీతమును గాంధర్వ మంటారనీ దేశి సంగీతమును గానమంటా రనీ పేర్కొన్న పై శ్లోకభాగానికి తత్సంబంధంలో కల్లినాథుడు "గాంధర్వం మార్గః, గానంతు దేశ్యవగంతవ్యమ్" అని వ్యాఖ్యానించాడు. సంగీతంలో మార్గ-దేశిభేదాలను వివరిస్తూ శార్ఙ్గదేవుడీ క్రింది శ్లోకాలు రచించాడు.

గీతం వాద్యం తథా నృత్తం త్రయం సంగీతముచ్యతే
మార్గోదేశీతి తద్భేదా తత్రమార్గస్య ఉచ్యతే
యోమార్గితో విరించాద్యైః ప్రయుక్తో భరతాదిభిః
దేవర్షిపురతశ్శంభో ర్నియతోఽభ్యుదయ ప్రదః
దేశేదేశే జనానాం యద్రుచ్యాహ్లాదయ రంజకం
గీతంచ వాదనం నృత్తం తద్దేశేతద్విధీయతే

గీతం వాద్యం నృత్తం యీ మూడూ సంగీత మనబడతాయనీ ఆ సంగీతం మార్గ-దేశి భేదాలతో ద్వివిధ మనీ మార్గం బ్రహ్మాదులచేత సృష్టింప బడి పరమేశ్వరుని సముఖంలో భరతాదులచేత ప్రయుక్తమైనదనీ ఆ యా దేశీయులైన ప్రజలకు రుచికరమై హృదయ రంజకమై ఉండేది దేశి అనీ శార్ఙ్గదేవుడు పేర్కొన్నాడు. ఇతడు వివరంగా పేర్కొన్న యీమార్గాన్నే

గాంధర్వమంటారని లోగడ ఉదాహరించిన శ్లోకభాగంలో చేర్చినాడు. గాంధర్వ సంగీత పరంగా మార్గశబ్దాన్ని భరతుడు ప్రయోగించక పోయినా నాట్యశాస్త్ర సంగీతాధ్యాయాలలో గాంధర్వ శబ్దాన్ని ప్రయోగించి ఆ గాంధర్వ సంగీతానికి లక్షణాలు లక్ష్యాలు చేర్చినాడు.

తతంచైవావనద్ధంచ ఘనంసుషిరమేవచ
చతుర్విధంతు విజ్ఞేయ మాతోద్యం లక్షణాన్వితమ్
తతంతంత్రీకృతంజ్ఞేయ మవనద్ధంతు పౌష్కరమ్
ఘనంతాలస్తు విజ్ఞేయః సుషిరోవంశఏవచ
ప్రయోగస్త్రివిధోహ్యేషాం విజ్ఞేయో నాటకాశ్రయః
తతంచైవావనద్ధంచ తథానాట్యకృతశ్చయః
తలేకుతపవిన్యాసో గాయస్సపరిగ్రహాః
వైపంచికో వైణికశ్చ వంశపాద స్థథైవచ
మార్దంగికః పాణవిక ప్రథాదార్దురికోబుధైః
అపనద్ధ విధానేషః కుతపస్సముదాహృతః
ఉత్తమాధమమధ్యాభి స్తథాప్రకృతి భిర్యుతః
కుతపోనాట్యయోగేతు నానాదేశసమాశ్రయః
ఏవంగానంచ వాద్యంచ నాట్యంచ వివిధాశ్రయం
అలాతచక్రప్రతీమం కర్తవ్యం నాట్యయోక్తృభిః
యత్తుతంత్రీకృతం పోక్తం నానాతోద్య సమాశ్రయం
గాంధర్వమితి విజ్ఞేయం స్వరతాల పదాశ్రయం

లక్షణాన్వితాలైన ఆతోద్యములు తత, ఆపనద్ధం, ఘనం, సుషిరం, అని నాల్గు విధములు. అలాతచక్ర వలె త్రివిధాలైన గాన నాట్యవాద్యాలు అవిచ్ఛేద ప్రయోగయోగ్యాలు కావాలి. వివిధాలైన ఆతోద్యాలతో సమాశ్రయమైన గానం గాంధర్వ మనబడుతుంది. ఈ గాంధర్వం గానాశ్రయం తాళాశ్రయం, పదాశ్రయం అని మూడు విధాలు అని పై భరతుని శ్లోకాల వల్ల స్పష్టపడుతున్నది. ఆతోద్యాలలో ఉత్తమ మధ్య మాధమభేదాలున్నట్లు సహజాలైన ఆతోద్యాలున్నట్లు కూడా ఉత్తమాధమ

ఇత్యాది శ్లోకంవల్ల తెలుస్తున్నది. కాని వీటి వివరం మరెక్కడా కనిపించదు. ఈ వివరం కలశ్లోకాలు పిలుప్రభాగాలలో ఉండి ఉండవచ్చును) ఈ గాంధర్వం దేవతలకు చాలా ప్రియకరమైనదనీ ముఖ్యంగా గంధర్వులకు మరింతగా ప్రీతికరమైనదనీ కాబట్టే దీనిని గాంధర్వ మన్నారనీ ఈ క్రింది శ్లోకంలో పేర్కొన బడింది. ఇటువంటి పవిత్రమైన గాంధర్వమును నాట్యమును యెవరైతే బాగా పరిపాలిస్తారో వారు బ్రహ్మర్షులతో సమానమైన పద్ధతిని పుణ్యాన్ని పొందుతారు అనికూడా వేరొక శ్లోకంలో పేర్కొన్నాడు.

అతశ్చంత మిష్టం దేవానాం తథా ప్రీతి కరం వ్రుణ
గంధర్వానాంచ యస్మాద్ధి తస్మా ద్గాంధర్వ ముచ్యతే

(23-అధ్యా-శ్లో)

గాంధర్వం చేహనాట్యంచ యస్మిన్య క్పరిపాలయేత్
లభతేగ్గతిం పుణ్యాం సమబ్రహ్మర్షిభిర్నరః

(37-అధ్యా-31శ్లో)

నానాతోద్య సమాశ్రమై స్వర తాళపదాశ్రయమైన గానం గాంధర్వ మనబడుతుందని గదా యీ పరిశీలన వల్ల మనకు తేలింది.

లోగడ ఉదాహరించబడిన శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరంలోని గాంధర్వంగా "సమిత్యభిధేయ్వయ ముదీరితమ్" అన్న శ్లోకాన్ననుసరించి మార్గసంగీతం గాంధర్వ మనబడుతుందనీ దేశి సంగీతంగాన మనబడుతుందనీ మనం గ్రహించాము. నానాతోద్యసమాశ్రయమైన గానాన్ని గాంధర్వ మంటూగని పై భరతుని శ్లోకాలవల్ల తెలుస్తున్నది గదా! అయితే శార్ఙ్గదేవుని దృష్టిలో గాన మనబడిన దేశి సంగీతంలో ఆతోద్యాలుండవా అని సందేహం రావచ్చును. దేశి సంగీతంలోసైతం ఆతోద్యాలుంటాయి. కాని గాంధర్వాతోద్యాలకు దేశ్యాతోద్యాలకు భేదం ఉన్నది. ఈభేదాన్నే భరతుడు

తంత్రీ వానద్ధంచ ఘనం సుషిరమేవచ
చతుర్విధంతు విజ్ఞేయ మాతోద్యం లక్షణాన్వితం

మార్గ - దేశి

అన్న శ్లోకంలో అతోద్య శబ్దానికి లక్షణాన్విత శబ్దాన్ని విశేషణంగా ప్రయోగించడం ద్వారా సూచించాడు. (అలాతక్షణికాలైన ఆతోద్యాలెన్ని విధాలో యేమో భరతుడు యెక్కడా సూచించలేదు.) ఈ సూచన ప్రకారం స్వర తాళ పదాశ్రయమై లక్షణాన్వితాలైన ఆతోద్యాలతో కూడిన సంగీతం గాంధర్వమనబడుతుందని అసలు లక్షణం మనకు తేలగలదు. స్వర తాళ పదాశ్రయమై అలాతక్షణికాతోద్యాలతో కూడిన సంగీతం దేశి అనబడుతుంది. శార్ఙ్గదేవుని దృష్టిలో దీన్నే గాన మంటారు.

అస్యయోనిర్భవేద్గాత్రం వీణావంశస్థథైవచ
ఏతేషాం చైవవక్ష్యామి విధింస్వరసముత్థితమ్
గాంధర్వం త్రివిధం విద్యాత్ స్వరతాల పదాత్మకమ్
త్రివిధస్యాపి వక్ష్యామి లక్షణం కర్మ చైవహి
(28 అధ్యా. 10. 11)

అంటూ గాత్రం-వీణ-వేణువు ఈ మూడూ గాంధర్వానికి ఉద్భవ స్థానాలనీ స్వరతాళపదాత్మకమైన గాంధర్వాన్ని వివరిస్తాననీ చెప్పి భరతుడు గాంధర్వవేదాన్ని సంగ్రహంగా చెప్పాడు. అందులో మొఎట స్వరాత్మక గాంధర్వ భేదాలు చెప్పి తరువాత తాళాత్మకగాంధర్వవిభాగాలు పేర్కొని అ పిదప పదాత్మక గాంధర్వ విభేదాలు వివరించాడు. ఆ విభేదాల వివృతి గల శ్లోకాలివి.

స్వరాశ్చ శ్రుతయోగ్రామా మూర్ఛనాః సాధనసంయుతాః
స్థానం సాధారణీచైవ జాతయోఽష్టాదశైవచ
వర్ణాశ్చత్వార ఏవస్యు రలంకారాశ్చ ధాతవః
అలంకారాశ్చ వర్ణాశ్చ గీతయశ్చ శరీరజాః
అ వాప స్త్వథ నిష్క్రామో విక్షేపశ్చ ప్రవేశకః
శమ్యాతాలః సన్నిపాతః పరివర్తస్స వస్తుకః
మాత్రావిదార్యాంగలయా యతిః ప్రకరణంతథా
గీతయోవయవోమార్గా పాదభాగాః సపాణయః

మార్గ - దేశి

ఇత్యేకవింశోవిష్టేయో విధిస్తాలగతో బుధైః
వ్యంజనాతి స్వరావర్ణాః నంధయోథ విభక్తయః
నామాఖ్యాతోప సర్గాశ్చ నిపాతానర్థితాఃకృతాః
ఛందో వృత్తాన్ని జాత్యశ్చ నిత్యం పదగతాత్మకాః
గాంధర్వ సంగ్రహోహ్యేష విస్తారంచ నిబోధత
(23 అధ్యా, 431 పుట)

వీటిల్లో "స్వరాశ్చ" ఇత్యాది శ్లోకం మొదలు "శరీరజాఃః" అన్నపదం కల శ్లోకం వరకూ స్వరాత్మక గాంధర్వంలో ఉన్న స్వర-గ్రామాది దశవిధ భేదాలు చేర్కొనబడినాయి. ఆవాప ఇత్యాదిశ్లోకం మొదలు "బుధైఃః" అన్న పదంఉన్న శ్లోకం వరకూ ఆవాపాది వింశద్విధ తాళాత్మక గాంధర్వ భేదాలు చెప్ప బడినాయి. తర్వాత వ్యంజనేత్యాదిశ్లోకం మొదలు తుదివరకూ ఉన్నవాటిలో 1. వ్యంజనాలు 2. స్వరాలు. 3. వర్ణాలు, 4. సంధులు 5. విభక్తులు, 6. నామములు, 7. ఆఖ్యాతములు, 8. ఉపసర్గలు, 9. నిపాతములు, 10. తద్ధితములు, 11. కృదంతములు, 12. ఛందస్సు 13. వృత్తములు 14. జాతులు అని 14 విధాలైన పదాత్మక గాంధర్వ భేదాలు చేర్కొనబడినాయి. వీటినే క్రమంగా పూర్వపు అధ్యాయాలలో వివరించాడు.

గాంధర్వంలో పదాత్మక గాంధర్వ భేదాలకు సంబంధించిన భాషా ఛందో విషయ విశేషాలను గ్రహించడానికి ముందు నృత్య నృత్తాలను మార్గ దేశి భేదాలుగా చేర్కొన్న వారి భావాలేమో నృత్య-నృత్తాలకు మార్గదేశులకు తద్రూపంగా గాంధర్వానికి ఉన్న సంబంధమేమో పరిశీలించడం కొంత అవసర మనుకొంటాను.

క్రీ. శ. 950 ప్రాంతంలో ఉన్న ధనంజయుడు తన దశ రూపకంలో నృత్త నృత్య లక్షణాలను గురించి చేర్కొంటూ

అస్థ్యాశ్రయం నృత్యం నృత్తం తాలలయాశ్రయం
ఆద్యం పదార్థాభినయో మార్గోదేశీ తథాపరం

మార్గ - దేశి

మధురోద్ధత భేదేన తద్వయం ద్వివిధం పునః
లాస్యతాండవ రూపేణ నాటకా ద్యుపకారకమ్॥

అని ఉల్లేఖించాడని లోగడే గ్రహించాము. మార్గ మనిపించుకొన్న నృత్యం యేవిధంగా అవతరించిందో దేశి అనిపించుకొన్న నృత్త మే విధంగా అవతరించిందో గ్రహించితేనేగాని వీటి మార్గత్వం దేశీత్వం బోధపడదు. కాబట్టి నృత్యో (నృత్త-నాట్యాల) త్పత్తికి సంబంధించిన సత్యాన్ని గుర్తించడం అవసరం

దేశి - మార్గాలైన నృత్త - నాట్యాలకు నృత్య శబ్దం పర్యాయపదమా ?

నాట్యావతరణానికి సంబంధించి భరతుని నాట్యశాస్త్రంలో యీ క్రిందివిధంగా పేర్కొనబడింది : •

ప్రణమ్య శిరసా దేవౌ పితామహ మహేశ్వరౌ
నాట్యశాస్త్రం ప్రవక్ష్యామి బ్రహ్మణా యదుదాహృతం
సమాప్త జప్యం ప్రథినం స్వసుతైః పరివారితం
అధ్యాయే కదాచిత్తం భరతం నాట్యకోవిదం
మునయః పర్యుపాస్యైన మాత్రేయ ప్రముఖాః పురా
ప ప్రచ్ఛుస్తే మహాత్మానో నియతేంద్రియ బుద్ధయః
యోయం భగవతా సమ్యగ్ గ్రథితో వేదసంమితః
నాట్యవేదః కథం బ్రహ్మన్ సూత్పన్నః కస్యవాకృతే
కత్యంగః కిం ప్రమాణశ్చ ప్రయోగశ్చాస్య కీదృశః
సర్వమేతద్యథా తత్త్వం భగవన్ వక్తుమర్హ సి
తేషాంతద్వచనం శ్రుత్వా మునీనాం భరతో మునిః
ప్రత్యువాచ తతో వాక్యం నాట్యవేదా కథాంప్రతి
భవద్భిః ఋషిభిర్యూత్వా తధావహిత మానసైః
శ్రూయతాం నాట్య వేదస్య సంభవో బ్రహ్మనిర్మితః
పూర్వం కృతయుగే విప్రావృత్తే స్వాయంభువేస్తదే
త్రేతాయుగే సంప్రవృత్తే మనోర్వైవస్వతస్యచ
గ్రామ్యధర్మే ప్రవృత్తేతు కామలోభవశంగతే

మార్గ - దేశి

ఈర్ష్యాక్రోధాదిసంమూఢే లోకే సుఖిత దుఃఖితే
దేవదానవ గంధర్వై రక్షోయక్ష మహోరగైః
జంబోద్వీపే సమా క్రాంతే లోక పాల ప్రతిష్ఠితే
మహేంద్ర ప్రముఖై రేవై రుక్తః కిల పితామహః
క్రీడనీయక మిచ్ఛామో దృశ్యం శ్రవ్యంచ యద్భవేత్
నవేదవ్యవహారోయం సంశ్రావ్యః శూద్రజాతిషు
తస్మాత్ సృజా పరంవేదం పంచమం సర్వవర్ణికం
ఏవమస్త్వితితానుక్త్వా దేవరాజం విసృజ్యచ
సస్మార చతురోవేదాన్ యోగమాసాయ తత్త్వవిత్
ధర్మ్యమర్థ్యం యశస్యంచ సోపదేశంస సంగ్రహం
భవిష్య తస్యలోకస్య సర్వ కర్మానువర్ణకం
సర్వశాస్త్రార్థ సంపన్నం సర్వశిల్ప ప్రవర్తకం
నాట్యాఖ్యం పంచమం వేదం సేతిహాసం కరోమ్యహం
సంకల్ప్య భగవానేవం సర్వాన్ వేదాను స్మరాన్
నాట్యవేదం తతశ్చక్రే చతుర్వేదాంగ సంభవం
జగ్రాహ పాఠ్యమృగ్వేదాత్ సామభ్యోగీత మేవచ
యజుర్వేదాదభినయాన్ రసానథర్వణాదపి
వేదోపవేదై స్సంసృష్టో నాట్యవేదో మహాత్మనా
ఏవం భగవతా సృష్టో బ్రహ్మణాసర్వవేదినా
ఉత్థాప్య నాట్యవేదంతు బ్రహ్మోవాచ సురేశ్వరమ్
ఇతిహాసో మయా సృష్టః ససురేషు నియుజ్యతాం
కుశలా యే విదగ్ధాశ్చ ప్రగల్భాశ్చ జితశ్రమాః
తేప్వయం నాట్యసంజ్ఞోహి వేదః సంప్రయుజ్యతాం త్వయా
తచ్ఛ్రుత్వా భగవాన్ శక్రో బ్రహ్మణా యదుదాహృతం
ప్రాంజలిః ప్రణతోభూత్వా ప్రత్యువాచ పితామహమ్
గ్రహణే ధారణే జ్ఞానే ప్రయోగే చాప్యనుత్తమ
అశక్తా భగవన్ దేవా అయోగ్యా నాట్యకర్మణి
య ఇమే వేద గుహ్యజ్ఞా ఋషయః సంశితవ్రతాః
ఏతేస్య గ్రహణే శక్తాః ప్రయోగే ధారణే తథా
శ్రుత్వాతు శక్రవచనం మామావోంబుజ సంభవః

త్వం పుత్ర శత సంయుక్తః ప్రయోక్తా స్వభవాసఘ
ఆజ్ఞాపితో విధిత్వాపం నాట్యవేదం పితామహాత్
పుత్రా నధ్యాపయామాస ప్రయోగం చాపి తత్వతః
శాండిల్యం చైవ వాత్స్యంచ కోహలం దత్తిలంతథా
జటిలాంబష్టకా చైవ తండుమగ్ని శిఖంతథా
సైంధవం సప్తలో మానం శాండ్వలిం వివులంతథా
కపింజలిం బాదిరంచ యమధూమ్రాయణౌతథా
జంబుధ్వజం కాక సంఘం స్వర్ణకం తాపసం తథా
కైదారిం శాలికరంచ దీర్ఘగాత్రంచ శాలికం
కౌత్సం తాండాయనీంచైవ పింగళం చిత్రకం తథా
బంధులం భల్లకం చైవ ముష్టిం సైంధవాయనం
తైతిలం భార్గవం చైవ శుచిం బహ్వలమేవచ
అబుధం బుధసేనంచ పాండుకర్ణం సుకేసలం
బుజుకం మండకం చైవ శబరం వంజులంతథా
మాగధం సరలం చైవ కర్ణాం చోగ్రమేవచ
తుషారం పార్షపం చైవ గౌతమం బావరాయణం
విశాలం శబలం చైవ సునాభం మేషమేవచ
కాలియం భ్రమరం చైవ తథా పీత ముఖం మునిం
నఖ కుటాశ్మ కులేచ షట్పదం సోత్తమంతథా
పాదుకోపానహా చైవ కిరీంబాష స్వరంతథా
అగ్నికుండాజ్య కుండౌచ విదుష్ణ తాండ్యమేవచ
కర్తరాక్షం హిరణ్యాక్షం కుశలం దుస్సహం తథా
లాజం భయానకం చైవ పీఠస్సం సవిచపణం
పుంక్షాక్షం పుండ్రనాసంచ అసితం సితమేవచ
విద్యుజ్జిహ్వాం మహాజిహ్వాం శాలంకాయనమేవచ
శ్యామాయనం మాతరంచ లోహితాంగం తథైవచ
సంవర్తకం పంచశిఖం త్రిశిఖం శిఖమేవచ
శంఖవర్ణ ముఖం షండం శంకుకర్ణమథాపిచ

పితామహోజ్ఞయాస్మాభి రోకస్యచగుణోప్సయా
ప్రయోజితం పుత్రశతం యథాభూమివిభాగశః
మోయస్మిన్ కర్మణి యథా యోగ్యస్తస్మిన్ సయోజతః
భారతీం సాత్వతీం చైవ వృత్తిమారభటీం తథా
సమాశ్రితః ప్రయోగస్తు ప్రయుక్తో వైమయాద్విజాః
పరిగృహ్య ప్రణామాభ్యాం బ్రహ్మ విజ్ఞాపితోమయా
అథాహమాం సురగురుః కైశికీ మపియోజయ
యచ్చతస్యాః క్షమంద్రవ్యం తద్భూహిద్విజసత్తమ
ఏవంతేనా స్యభిహితః ప్రయుక్తశ్చ మయాప్రభుః
దీయతాం భగవన్ ద్రవ్యం కైశికాయాః సంప్రయోజకం
నృత్తాంగహార సంపన్నా రసభావక్రియాత్మికా
దృష్టామయా భగవతో నీలకంఠస్య నృత్యతః
కైశికీశ్రిత్య నైపథ్య శృంగార రససంభవా
అశక్యాపురుషైస్సాధు ప్రయోక్తుం స్త్రీ జనాదృతే
తతోస్మాన్ మహాతేజా మనసాస్మరసో విభుః
నాట్యాలంకార చతురాః ప్రాదాన్మహ్యం ప్రయోగతః
మంజుకేశీం సుకేశీం చ మిశ్రకేశీం సులోచనాం
సౌదామినీం దేవదత్తాం దేవసేనాం మనోరమాం
సుదతీం సుందరీం చైవ విదగ్ధాం విపులాం తథా
సుమాలాం సరితాంతీం చైవ సరలాం కేరలాం ధృతిం
నందాం సుపర్ణలాం చైవ కలభాం చైవ మే దదౌ
స్వాతిర్బాండ నియుక్తస్తు హాహాశిష్యో స్వయంభువా
నారదాద్యశ్చ గంధర్వా గానయోగే నియోజితాః

(నాట్యశాస్త్రం – 1 ఆధ్యా. 1-81)

నాట్యోత్పత్తి - నాట్యాన్ని బ్రహ్మ భరతునికి యివ్వటం కైశికీవృత్తు లకు సంబంధించి ఉన్న పై శ్లోకాల సారాంశాన్ని యీ క్రింద వ్రాస్తు న్నాను

మార్గ - దేశి

సృష్టికర్త అయిన పితామహునికి నటరాజు అయిన మహేశ్వరుడికి తలవంచి నమస్కరించి బ్రహ్మ ప్రోక్తమైన నాట్యశాస్త్రాన్ని ప్రవచిస్తున్నాను. మహాత్ములు, జితేంద్రియులు ధీమంతులు అయిన అత్రేయుడు మొదలైన మునీశ్వరులు పూర్వం ఒకప్పుడు నాట్యకోవిదుడైన భరతముని వద్దకు వచ్చారు. ఆరోజు అనధ్యాయనం. అప్పుడే వ్రతి అయిన భరతుడు జపాన్ని ముగించాడు. అతనిచుట్టూ పుత్రులందరూ కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో ముమలీ క్రిందివిధంగా కోరినారు భరతుణ్ని.

బ్రహ్మ స్వరూపా! మీచే సమకూర్చబడిన యీ నాట్యవేదం యే విధంగా అవతరించింది? దీనిని గ్రహించడానికి అధికారు లెవ్వరు? దీనికి అంగాలెన్ని? ప్రమాణ మేమిటి? ప్రయోగ విధానం యెటువంటిది? వీటి నన్నిటినీ మాకు వివరించవలసిందిగా కోరుతున్నాము.

•

ఈ మునుల ప్రశ్నలు విన్న భరతుడు నాట్య వేద బోధనోత్సాహంతో ఈ క్రింది విధంగా వివరించాడు.

విప్రులారా! మీరు అవహితమైన మనస్సుతో శుచిర్భూతులై బ్రహ్మ సృష్టించిన నాట్య వేదోత్పత్తిని వినండి.

స్వాయంభువ మన్వంతరం మొదలు వైవస్వత మన్వంతరం వరకూ ఏడు మన్వంతరా లున్నాయి. ప్రతి మన్వంతరంలోనూ కృతయుగం పరిపూర్ణమై త్రేతాయుగం ప్రారంభమయ్యే కాలంలో ప్రజలు కామానికి లోభానికి ఈర్ష్య క్రోధాలకు లోనైపోయి గ్రామ్యధర్మాన్ని అవలంబించి సుఖదుఃఖాలతో నిండిన జీవితాన్ను గడుపుతూ ఉంటారు. ఇటువంటి స్థితి కృత త్రేతాయుగాల సంధికాలంలో ప్రతి మన్వంతరంలోనూ సంభవిస్తూఉంటుంది. త్రేతాయుగారంభ కాలంలో పూర్వం యీ స్థితే సంభవించింది. అప్పుడు జంబూద్వీపాన్ని దేవతలు, గంధర్వులు, యక్షులు, రక్షోగణాలు, మహోరగులు ఆక్రమించుకొని ఉన్నారు. లోకపాలకులు ధర్మ ప్రతిష్ఠాపనాపరులై ప్రజలను స్వధర్మనిరతులనుగా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనినంతా చూచి మహేంద్రాది దేవతలందరూ ఒకరోజున పితామహుని సన్నిధానానికి

వచ్చి "దృశ్యం - శ్రవ్యం - క్రీడనీయకం అయిన వస్తువును మేము కోరు తున్నాము. శూద్రజాతులకు వేదంమీద అధికారం లేదు కాబట్టి సార్వ వర్ణికమైన మరొక వేదాన్ని సృష్టించు" అని ప్రార్థించారు. దేవతల ప్రార్థ నను విని వారిని పంపి తత్వవేత్త అయిన బ్రహ్మ సమాధిగతుడై చతుర్వేదా లను స్మరించి "ధర్మాన్ని ప్రతిపాదించేది, చతుర్విధ పురుషార్థాలను సాధిం చేది, యశస్సు నిచ్చేది, ఉపదేశ్యంతో కూడినది, మంచి జ్ఞానాన్ని యిచ్చేది భావితరాలవారి సత్కర్మ మార్గాన్ని ప్రదర్శించేది, సర్వశాస్త్రార్థసంపన్న మైనదీ, సర్వశిల్ప ప్రవర్తకమైనదీ ఇతిహాసయుక్త మైనదీ అయిన నాట్య మనే పంచమవేదాన్ని నిర్మిస్తాను"అని బ్రహ్మ సంకల్పించి చతుర్వేదాలనుంచి చతుర్నాట్యాంగాలను గ్రహించి నాట్యవేదాన్ని నిర్మించాడు. పాఠ్యాన్ని ఋగ్వేదంనుంచి. గీతాన్ని సామవేదంనుంచి, అభినయాన్ని యజుర్వేదంనుంచి రసాలను ఆథర్వణ వేదంనుంచి గ్రహించి బ్రహ్మ లలితాత్మకమైన నాట్య వేదాన్ని వేదోపవేదాలకు సంబంధించినదై ఉండేట్లు సృజించాడు. ఆ తర్వాత బ్రహ్మ ఇంద్రుణ్ణి రప్పించి "నేను దశరూపకాన్ని సృష్టించాను. దీన్ని కుశ లులు, విదగ్ధులు, ప్రగల్భులు జితశ్రములు అయిన దేవతలకు సంక్రమింప చెయ్యి" అని చెప్పాడు. అప్పుడింద్రుడు అంజలి బంధించి "ఈ నాట్యం గ్రహణధారణ జ్ఞాన ప్రయోగాల్లో దేవతలు అశక్తులు, అయోగ్యులు. వేద రహస్యజ్ఞులు సంశితవ్రతులు అయిన ఈ ఋషులు భరతుడు ఇతని సంతానము నాట్యవేదాన్ని గ్రహించడానికి ధారణ చెయ్యడానికి ప్రయోగించడానికి సమర్థులు దీనిని వీరికే యివ్వు" అని ప్రార్థించాడు. ఆ తర్వాత బ్రహ్మ నన్ను (భరతుణ్ణి) పిల్చి "నూర్గురు పుత్రులతో కూడిన" నీవు ఈ నాట్యానికి ప్రయోక్తవు కావలసిందిగా ఆజ్ఞాపించి నాకు నాట్యవేదాన్ని బోధించాడు. ఆ తర్వాత యోగ్యులైన నా సుతులు శాండిల్యాది నూటనల్గురికీ నాట్య వేదాన్ని సాకల్యంగా నేర్పి ప్రయోగ విధానంకూడా బోధించాను. లోక హితాన్ని అపేక్షించి యెపరి యోగ్యతలకు తగినట్లు వారిని ఆయా భూమిక లను ధరించవలసిందిగా నియోగించాను. ఆ తర్వాత భారతి, సాత్వతి, ఆర భటి అనే వృత్తులతో కూడిన ప్రయోగాన్ని ఒకసారి ప్రదర్శించి ఆ విష యాన్ని ప్రణామపూర్వకంగా బ్రహ్మకు విన్నవించాను. అప్పుడు బ్రహ్మ

"భారతి మొదలైన వృత్తులతో కైశికీ వృత్తిని కూడా మేళవించు మరి దానికి కావలసిన సరంజామా యేమిటో చెప్పు" అని ఆజ్ఞాపించాడు. అప్పుడు "కైశికీవృత్తి ప్రదర్శించడానికి తగిన సాధనాలను యివ్వు. ఇదివరకు భగవంతుడైన నీలకంఠుడు ఆనందనృత్తం చేస్తూ ఉండగా అంగహార సంపన్నం, రసభావ క్రియాత్మకం అయిన కైశికీ ప్రయోగాన్ని చూచాను. మధురమైన వేషరచనతో ఈ కైశికిని నాట్యంలో ప్రయోగిస్తే శృంగార రసాభివ్యక్తికి కారణ మవుతుంది. కాని స్త్రీల సహాయం లేకుండా పురుషుడు కైశికి ప్రయోగం చెయ్యలేడు. కాబట్టి స్త్రీలను మాకు యిమ్ము" అని నేను కోరాను. అప్పుడు తేజోమూర్తి అయిన బ్రహ్మ తన సంకల్ప మాత్రంతో అప్సరసలను సృష్టించి మంజు కేశీ ప్రభృతులు యిరవైనల్గురను నాకు ఒగి నాడు. స్వాతి అనే ఋషిని అతని శిష్యునితోసహా ప్రణవ మృదంగ కాంస్యాది భాండ వాద్యాలను వాయించడంలో నియోగించి నారదాదులను గంధర్వులను గానక్రియకు నియమించాడు."

భరతుడు తానై స్వయంగా చెప్పినట్లున్న యీ కథలవల్ల నాట్యాన్ని మొట్టమొదట బ్రహ్మసృష్టించాడనీ ఆ బ్రహ్మ మొట్ట మొదట మహేంద్రుణ్ణి పిలిచి నాట్యాన్ని దేవతలకు నేర్పేట్లు చెయ్యాలనీ ఆజ్ఞాపించి తుదకు మహేంద్రుని సలహా ననుసరించి భరతునికి బోధించగా అతడు తన శతాధిక సుతులకు నేర్పినట్లు స్పష్టపడుతున్నది. భరతుడు తన పుత్రులకు నేర్పిన తర్వాత ఆ నాట్య ప్రదర్శనాన్ని మొట్టమొదట భారత్యాది ప్రవృత్తులతో చూపించగా దానికి కైశికీవృత్తిని సైతం చేర్చవలసిందని బ్రహ్మ ఆజ్ఞాపించాడు. తదాజ్ఞానుసారంగా కైశిని అనుసంధించడానికి గాను కావలసిన స్త్రీలను సమకూర్చవలసిందని బ్రహ్మను భరతుడే ప్రార్థించి తత్ఫలితంగా బ్రహ్మ సృష్టించిన అప్సరసలను నాట్య వినియోగార్థం స్వీకరిస్తాడు. ఈ కైశికీ వృత్తి సందర్భంలోనే బ్రహ్మతో భరతుడు మాట్లాడుతూ ఇదివరకు మహేశ్వరుడు కైశికీ వృత్తితో నృత్తం చెయ్యగా చూచానని చెప్తాడు. ఈశ్వరుడు కైశికీవృత్తితో నృత్తం చెయ్యడం చూచానని భరతుడు బ్రహ్మ సమక్షంలో చెప్పడం చూస్తే బ్రహ్మ నాట్యాన్ని సృష్టించడానికి పూర్వమే మహేశ్వరుడు నృత్తం సృష్టించాడనీ అది తానై స్వయంగా మహేశ్వరుడుప్రయో

గంచేశాడనీ బోధపడ్తున్నది. బ్రహ్మ నిర్మితమైన నాట్యానికి భిన్నంగా మరొక నృత్యవిశేషం మహేశ్వరసృష్టిలో కలదన్న విషయాన్ని మరింత విస్పష్టంగా నాల్గవ అధ్యాయంలో భరతుడే పేర్కొన్నాడు. ఆ విషయం కల శ్లోకాలివి.

కస్యచిత్వథకాలస్య మామాహాంబుజ సంభవ
నాట్యం సంధ్యయాపైవ్య త్రినేత్రాయ మహాత్మనే
తతస్తార్థం సురైర్గత్వా వృషభాంక నిషేశనం
సమభ్యర్చ శివం పశ్చా దువాచేదం పితామహా
మయాసమవకాస్తు యోయం స్పష్టః సురోత్తమ
శ్రవణో దిగ్మనే చాస్య ప్రసాదం కర్తుమర్హసి
పశ్యామ ఇతిదేవేశో ద్రుహిణం వాక్య మబ్రవీత్
తతోమామాహ భగవాన్ సర్జోథవ మహామతే
తతో కామవతః సృష్టిః నానారగ: మాకులే
బహుచూత ద్రుమాకీర్ణే రమ్య కాననసన్నిభే
పూర్వరంగే కృతేపూర్వం తత్రాయం ద్విజోత్తమా
తథాత్రిపుర దాహాఖ్య డిమసంజ్ఞ ప్రయోజిత
తతోభూగణా హృష్టాః కర్మభావాను కీర్తనాత్
మహాదేవశ్చ సుప్రీత పితామహా మధాబ్రవీత్
అహోనాట్యమిదం సమ్యక్ త్వయాసృష్టం మహామతే
యశస్యం చ శుభాస్యంచ పుణ్యం బుద్ధివివర్ధనం
మయాపీదం స్మృతం నృత్యం సంధ్యాకాలేషు నృత్యతా
నానాకరణ సంయుక్తై రంగహారై ర్విభూషితం
పూర్వరంగ విధానాఖ్యం స్తయా సమ్యక్ ప్రయోజ్యతాం
వర్ధమానక యోగేన గీతేష్వా సారితేషుచ
మహాగీతేషు చైవార్థాన్ సమ్మగేవాభినేష్యసి
యశ్చాయం పూర్వరంగస్తు త్వయాశుద్ధ ప్రయోజిత
ఏతద్విమిశ్రితశ్చాయం చిత్రోనామ భవిష్యతి
శ్రుత్వా మహేశ్వరవచ ప్రత్యుక్తంచ స్వయంభువా

ప్రయోగమంగహారాణా మాచక్ష్వసురస త్తమ
తత స్తండుం సమాహూయ ప్రోక్తవాన్ భువనేశ్వరః
ప్రయోగమంగహారాణా మాచక్ష్వభరతాయవై
తతో యే తండునా ప్రోక్తా స్త్వంగహారా మహాత్మనా
నానాకరణ సంయుక్తాన్ వ్యాఖ్యాస్యామి సరేచకాన్
(నాట్య. 4. అధ్యా)

ఈ శ్లోకాల భావం సంగ్రహంగా యిది. బ్రహ్మ ఒకనాడు నన్ను (భరతుణ్ని) పిల్చి మహాత్ముడైన మహేశ్వరుడికి ఇప్పుడు మన నాట్యం చూపించుదాము అని చెప్పి దేవతలతోనూ మాతోనూ కలసి కైలాసం వెళ్ళి మహేశ్వరుణ్ని పూజించి "సురోత్తమా! నేనొక సమవకారాన్ని సృజించాను. మీరు దానిని వినాలి-చూడాలి అని ప్రార్థిస్తున్నాను" అని త్రినేత్రుణ్ని కోరాడు. శివుడు చూస్తానని ఆమోదం తెలియజెయ్యగా బ్రహ్మ నాట్యప్రదర్శనకై నన్ను సిద్ధంకమ్మని ఆజ్ఞాపించాడు. పలువిధాలైన పర్వతాలతో మనోహరాలైన గుహలతో సెలయేళ్ళతో భూతగణాలతో అలరారుతున్న ఆ హిమవత్పర్వతం వెనుకభాగాన మేము నాట్యప్రదర్శన యివ్వడం ప్రారంభించాము. మొట్టమొదట పూర్వరంగం నిర్వర్తించి ఆ తర్వాత అమృత మథనమనే సమవకారాన్ని త్రిపురదాహ మనే డిమాన్ని ప్రదర్శించాము. కర్మభావానుకీర్తనాలైన ఆ ప్రదర్శనలను చూచి యెంతో సంతోషించింది భూతగణం. మహేశ్వరుడుకూడా సంతోషించి "మహామతీ! కీర్తిని పుణ్యాన్ని శుభాన్ని సమకూర్చేది, బుద్ధిని అభివృద్ధిపరచేది అయిన నాట్యాన్ని నీవు చాలా చక్కగా సృష్టించావు, సాయంవేళలో నృత్తం చేస్తున్నప్పుడు నేనుకూడా యీ విషయాలను ఆలోచించాను. కరణాంగహార సంపన్నమైన నా నృత్తాన్ని నీవు పూర్వరంగంలో చక్కగా సమకూర్చు..అందువల్ల వర్ధమానకాన్ని అనుసరించే ఆసారితగీత - మహా గీతాలలోని అర్థాలు చక్కగా అభినయింప బడతాయి. నీవు పూర్వరంగాన్ని నృత్త రహితంగా సృష్టించావు. ఈ అంగహారాలతో కూడితే అది "చిత్రం" కాగలదు". అని బ్రహ్మతో అన్నాడు. అప్పుడు బ్రహ్మ "ఆ అంగహారాల

ప్రయోగాన్ని తెలుపపలసింది"గా మహేశ్వరుణ్ని ప్రార్థించగా శివుడు తండువునుపిల్చి "యీ భరతునకు అంగహారాల ప్రయోగపద్ధతి తెలియజెయ్యవలసిం"దని ఆజ్ఞాపిస్తే ఆ తండువు నాకు (భరతునకు) నేర్పిన రేచక సహితాలైన అంగహారాలను ఇప్పుడు వివరిస్తున్నాను.

ఇదీ పై శ్లోకాల భావం. దీనివల్ల మొట్టమొదట బ్రహ్మ సృష్టించిన నాట్యాన్ని భరతునిద్వారా తత్ బృందానికి నేర్పించి ఆ నాట్యం మహేశ్వరునికి చూపించినట్లు, దాన్ని మహేశ్వరుడు మాచిన తర్వాత పూర్వరంగంలో తాను పూర్వమే సృష్టించిన నృత్తాన్ని చేర్చి దానికి పరిపూర్ణత్వాన్ని యివ్వవలసిందని బ్రహ్మ నాజ్ఞాపింపగా బ్రహ్మ ప్రార్థనపై మహేశ్వరుని ఆజ్ఞాను సారంగా తండువు భరతునికి నృత్తాన్ని బోధించినట్లు ఆ తర్వాత నృత్తాన్ని నాట్యంలో భరతుడు మేళనం చేసినట్లు స్పష్టమవుతున్నది.

లోగడ ఉదాహరించిన ప్రథమాధ్యాయ శ్లోకాలలోనే భరతుడు బ్రహ్మతో మాట్లాడుతూ శివుడు కైశికీవృత్తి ప్రయోగం చెయ్యగా చూచానడం వల్లనే స్పష్టపడినది. బ్రహ్మ సృష్టించిన నాట్యంకంటే ముందు ఈశ్వరుడు నృత్తాన్ని సృష్టించాడన్న విషయం నాల్గవ అధ్యాయంలో ఈశ్వరుడు పూర్వరంగంలో తన నృత్తాన్ని మేళనం చెయ్యమనడంతోను బ్రహ్మ మహాప్రసాదంగా స్వీకరించడంతోను మరింత స్పష్టపడింది. కాగా దేశి అనిపించుకొన్న నృత్తం మొట్టమొదటిదిగా విస్పష్టపడింది. అయితే భరతాదుల నాట్యప్రయోగాన్ని మహేశ్వరుడు చూడడం యిది మొదటిసారిమాత్రం కాదు. అమృత మథన - త్రిపురదాహ ప్రదర్శనాలను చూడడం మాత్రం మొదటిసారే. భరతాదులు మహేశ్వరుని వద్ద యిచ్చిన నాట్యప్రదర్శనం మూడవదని నాట్యశాస్త్రాన్ని బట్టే చెప్పవచ్చు. మొదటిసారి భరతుడు తన పుత్రులకు నాట్యాన్ని నేర్పి భారతి, సాత్వతి-ఆరభటి అనే త్రివృత్తులతో కూడినప్రయోగాన్ని ఒకసారి ప్రదర్శించి ఆ విషయం బ్రహ్మకు విన్నవిస్తే అందులో కైశికీవృత్తిని సైతం చేర్చమన్నాడు బ్రహ్మ. ఈ ప్రదర్శనాన్ని బ్రహ్మ తిలకించాడోలేదో తెలియదుగాని "సమాశితః ప్రయోగస్తు ప్రయుక్తో వైమయా" అని భరతుడు (నాట్య. 1. అధ్యా-41 శ్లో) పేర్కొనడంవల్ల మొదట కైశికీ

వృత్తి రహితంగా ఒక ప్రదర్శనం జరిగినట్లు తెలుస్తున్నది. ఇంక రెండవది. దానవులను జయించిన మహేంద్రుని ధ్వజోత్సవ సందర్భంలో "వేద సమ్మితం-ఆశీర్వచస సంయుక్తం-అష్టాంగ పదయుక్తమై-విచిత్రమైన నాందిని ప్రయోగించి తర్వాత దేవతలు రాక్షసులను జయించిన విధానాన్ని అనుసరిస్తూ భరతబృందం నాట్యప్రదర్శన యిచ్చినట్లు (1 అధ్యా-54, 59 శ్లో) భరతుడే చెప్పాడు. ఇది సమస్తదేవతల సమక్షంలోనూ జరిగిన తొలి ప్రదర్శనం. ఈ ప్రదర్శనానికి మహేశ్వరుడు స్వతం వచ్చిచూచినట్లు ప్రదర్శనాన్ని చూచి మెచ్చుకొని భరతబృందానికి దేవతలు బహుమతులు ప్రసాదించారని పేర్కొన్న ఘట్టంలో

బ్రహ్మా కుటిలకంచైవ భృంగారం వరుణ స్తథా
సూర్యశ్ఛత్రం శివః సిద్ధిం వాయుర్వ్య జనమేవచ

(నాట్య. 1. అధ్యా. 60 శ్లో)

మహేశ్వరుడు సిద్ధినిచ్చినట్లు పేర్కొనడం చూడగా తెలుస్తున్నది. ఇంక మూడవ ప్రదర్శన ప్రత్యేకంగా హిమవత్పర్వత పృష్ఠభాగంలో మహేశ్వరుని సమక్షంలో జరిగినదే. కాబట్టి మహేశ్వరుడు బ్రహ్మనిర్మితమై భరత ప్రవర్తితమై ప్రదర్శితమైన నాట్యాన్ని చూడడం అదే ప్రథమం కాదన్నమాట. [భరతబృందం మొట్టమొదటే మహేశ్వరుని వద్ద ప్రదర్శనం యిచ్చినట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు గాని యీ పరిశీలనవల్ల అది సరికాదని స్పష్టమవుతుంది.]

అయితే ఈశ్వరుడు మొట్టమొదట మహేంద్ర ధ్వజోత్సవ సమయంలో భరతాదులిచ్చిన నాట్య ప్రదర్శన సందర్భంలోనే అప్పుడే నృత్యవిషయమై పూర్వరంగ పరిపూర్ణత్వానికి సంబంధించినతన సలహా నెందుకివ్వలేదని యెవ రైనా ప్రశ్నించవచ్చు. అది మహేంద్రవిజయ మహోత్సవ సంరంభ సమయ మన్న కారణంచేత ఊరుకొనివుండవచ్చు. లేదా కేవలం రాక్షసుల ఓటమిని ప్రదర్శించే ఆ నాట్యంలో ప్రశంసించవలసిందేతప్ప అంతగా పట్టించుకొని సూచనలుచెయ్యనవలసిన అవసరంలేనని భావించి మిన్నకుండవచ్చును.

ఈ పరిశీలన వల్లనే కాక తదితర శారదాతనయాదుల నాట్యోత్పత్తి గాథలవల్లనే గాక క్రీ॥ శ॥ 300 ప్రాంతంవాడైన నందికేశ్వరుని నాట్యావతరణ కథవల్ల సైతం ఈశ్వరుని నృత్తమే మొదటిదనీ బ్రహ్మ నిర్మితమైన నాట్యం తర్వాతిదనీ భరతుడే ఈశ్వర నిర్మితమైన నృత్తాన్ని బ్రహ్మనిర్మితమైన నాట్యాన్ని సమ్మేళనం చేశాడని తెలుస్తున్నది.

"కరణాంగహార సంపన్నమైనది నృత్తము. ఇది అర్థములను బోధించదు...నృత్తమునందలి అంగ విన్యాసమును నాట్యముసందలి అభినయమును కలిపినచో నృత్యమగును. భరతుడే ఈ సమ్మేళనము చేసినట్లు కనపడుచున్నది. అట్టిదానికి నృత్యమను పేరు తరువాత వాడుకలోనికి వచ్చినది. కాగా నృత్తము మొదట జనించినది. తరువాతిది నాట్యము. ఈ రెంటి సమ్మేళనమే నృత్యము. భరతుడు మాత్రము దానిని నృత్యమనలేదు. క్రీ॥ శ॥ 15వ శతాబ్ది వాడగు విప్రదాసుడు తన సంగీతచంద్రములో నాట్యమును నృత్యమునకు పర్యాయపదముగా కన్పట్టుచున్న డనినాడు". (నాట్యశాస్త్రం. 20. పుట)

అని శ్రీ అప్పారావుగారు వ్రాశారు. నృత్త నాట్యాల సమ్మేళనం చేతనే నృత్యం యేర్పడిందన్న విషయం సత్యమే. కాని నృత్య శబ్దం నిర్వచనాన్ని శ్రీ అప్పారావుగారేకాదు ప్రాచీన విమర్శకులతోసహా కొందరు లాక్షణికులు సైతం గమనించినట్లు కన్పడదు. నిజానికి నృత్తంవేరు - నాట్యంవేరు. వేరువేరైన యీనృత్తనాట్యాలను మేళనంచేసి రూపొందించిన ప్రకర్షనాన్ని నృత్యమంటారు. అంటే నృత్య శబ్దంచేత నృత్తమూ వాచ్యమై నాట్యమూ వాచ్యమవుతుందన్న మాట. నృత్యం అని నృత్తాన్ని నిర్దేశించడానికీ అవకాశం ఉన్నది. నృత్యం అని నాట్యాన్ని నిర్దేశించడానికీ అవకాశం ఉన్నది. కాబట్టి-ఉభయత్రా తత్ప్రయోగానికి స్థానం ఉండడంవల్ల నృత్తనాట్యాలను సమ్మేళనంచేసి రూపొందించిన నాట్య లేదా నృత్త విశేషాన్ని నృత్యశబ్దం చేత పేర్కొనడానికి అవకాశం లభించింది. నృత్త శబ్దంవల్ల నాట్యంగ్రాహ్యం కాదు. నాట్య శబ్దంవల్ల నృత్తం గ్రాహ్యంకాదు. కాని నృత్య శబ్దంవల్ల అటు నృత్తమూ ఇటు నాట్యమూ ఈ రెండూ గ్రాహ్యాలుకాగా నృత్త నాట్యద్వయ సమ్మేళనంతో రూపొందినది సైతం గ్రాహ్య మవుతుంది. సంద

ర్థానుగుణంగా నృత్య శబ్దార్థాన్ని పరిగ్రహించాలి. నృత్త నాట్యపరమైన యీ నృత్యశబ్దం ప్రయోగ వైశిష్ట్యాన్ని యీ ఉభయాన్వయాన్ని అంగీకరించనప్పుడు ధనంజయుడు దశరూపక ప్రథమ ప్రకాశంలో రచియించిన

అన్యదాశ్రవాశ్రయం నృత్యం నృత్తం తాలలయాశ్రయం
అవ్యం పదార్థాభినయో మార్గోదేశీతథాపరమ్ (శి. శ్లో)

అన్న యీ శ్లోకానికి ఆర్థమే చెప్పలేరు. ఈ శ్లోకంలో ధనంజయుడు స్పష్టంగా నృత్య శబ్దాన్ని నాట్య పర్యాయవాచకంగా ప్రయోగించాడు. "ఆవ్యం పదార్థాభినయో మార్గో దేశీ తథాపరం" అన్నప్పుడు నృత్యాన్ని మార్గంగా పేర్కొని వృత్తాన్ని దేశిగా పేర్కొన్నాడంటే యిక్కడ నృత్త శబ్దంచేత నాట్యం ఒక్కటే పరిగ్రాహ్య మవుతుంది గాని నృత్త-నాట్యాలు సమ్మిళితమైన నృత్యం గ్రాహ్యం కాదు. ఇక్కడ నృత్య శబ్దంచేత నృత్త నాట్యాలు సమ్మిళిత మైనదే గ్రహిస్తే నృత్తంకూడా మార్గమే అవుతుంది. కాబట్టి నృత్తాన్ని దేశిగా పేర్కొనడంలో అనౌచిత్యం యేర్పడుతుంది. ముందు నృత్తాన్ని దేశిగా విశేషంగా పేర్కొనబోతున్నాడు కాబట్టి నృత్తం కాని నృత్యాన్ని అంటే నాట్యాన్ని మార్గంగా వక్కాణించడంలో నృత్య శబ్దాన్ని వినియోగించడం దోషంగా ధనంజయుడు భావించలేదు. నృత్య శబ్దంచేత కేవలం నృత్త నాట్యాలు సమ్మేళనమైన రూపం మాత్రమే పరిగ్రహించాలనేట్లయితే నృత్యాన్ని మార్గంగా ధనంజయుడు పేర్కొనడం, "నృత్యంలో దేశి అయిన నృత్తం అంతర్భూతం" కావడంవల్ల పెద్ద దోషంగా పరిణమించుతుంది సరిగదా! అతని శ్లోకానికి అన్వయమే కుదరదు. కాబట్టే నృత్యశబ్దంచేత నృత్తమూ-నాట్యమూ-నృత్త నాట్యాలు రెండూ మిళితమైన నృత్యమూవ్యస్తంగానూ మిశ్రమంగానూ పరిగ్రాహ్యాలవుతాయనీ సందర్భాను సారంగా ఆ నృత్యశబ్దాని అర్థం చెప్పుకోవాలనీ నే ననడం జరుగుతున్నది. ఈ నిర్వచనాన్నే అనుసరించకపోతే ధనంజయుడు దశరూపకంలో నృత్యాన్ని మార్గపదంగా పేర్కొనడం పొరపాటే అవుతుంది మరి. శ్రీ అప్పారావుగారు భరతుడు నృత్యశబ్దాన్ని ప్రయోగించలేదన్న భావంతో ప్రతికోటా నృత్త శబ్దాన్నే తమ అనువాదంలో భరతప్రోక్తంగా వాడారుగాని నేనిచ్చిన నిర్వచ

నానుగుణంగా నాట్యశాస్త్రంలోని నృత్యశబ్ద ప్రయోగాలను చూస్తే యే విధమైన యిబ్బందులూ రావు. "మయూ పీఠ స్థలం నృత్యం సంధ్యా కాలేషు నృత్యతా" ఇత్యాది వాక్యాలలో "నృత్యతా"వంటి చోట నృత్త పాఠాంతరం యే ప్రతుల్లోనూ కనపడడం లేదు. అయినప్పుడు ప్రతిచోటా నృత్తశబ్దం పాఠాంతరంగా ఉంటున్నదని శ్రీ అప్పారావుగారు యెలా ప్రవాహారో బోధపడదు.

శార్ఙ్గదేవుడు తన సంగీత రత్నాకరంలో మార్గ-దేశి భేదాలను(గాంధర్వగీతాల) గురించి వేరొక్కంటూ.

గీతం వాద్యం తథానృత్యం త్రయం సంగీత ముచ్యతే
మార్గోదేశీతి తద్ద్వేధా తత్రమార్గ స్స ఉచ్యతే
యోమార్గితో విరించాద్యై: ప్రయుక్తో భరతాదిభి:
దేవస్య పురతశ్శంభో ర్నియతోభ్యుదయ ప్రద:
దేశేదేశే జనానాం య ద్రుచ్యా హృదయరంజకం
గీతంచ వాదనం నృత్తం తద్దేశీ త్యభిధీయతే

అని నిర్వచించాడు.

ఈసందర్భంలో బ్రహ్మాదులచేత మార్గితమై ఈశ్వరుని సమక్షంలో భరతాదులచేత ప్రవర్తితమైనది మార్గమనీ, అయా దేశాల్లో జనరంజకమైనది దేశి అనీ వేరొక్కనబడింది. "గీతం వాద్యం తథా నృత్తం" అన్నప్పుడు సంగీత రత్నాకరం మూల ముద్రణ గ్రంథంలో "నృత్త" శబ్దమే ముద్రింపబడగా శ్రీ విరేశలింగంగారు తమ కవుల చరిత్రలోనూ శ్రీ వేంకటావధానిగారు తమ పాఞ్చన్నయ యుగంలోనూ నృత్తశబ్దాన్నే పరిగ్రహించి ఉదాహరించారు. (ఆం క. చరిత్ర. ప్రా. యు 36వ పు) వాస్తవానికి యిక్కడ మొదటి పాదంలో నృత్యశబ్దం శార్ఙ్గదేవ ప్రయుక్తమై ఉంటుంది. గీతం-వాద్యం-నృత్యం యీ మూడూ సంగీత మనబడతాయి. మార్గం-దేశి-అని యీ మూడూ రెండు విధాలు - బ్రహ్మ సృష్టింపగా భరతాదులు ప్రదర్శించిన గీతం - వాద్యం - నృత్యం - (నాట్యం) మారం కాగా జనరంజకమై ఆయా దేశాల్లో ఉన్న గీతం - వాద్యం - నృత్యం - (నృత్తం) దేశి

మార్గ - దేశి

అవుతాయి అని శార్ఙ్గదేవుడు తన శాస్త్రాన్ని వెల్లడించడలచి "గీతం వాద్యం తథా నృత్యం" అని నృత్త నాట్య పరాలుగా రెండు విధములుగానూ అన్వయించేటట్లు నృత్యశబ్దాన్ని ప్రయోగించగా యీ ప్రత్యేకతను గమనించని వారు నృత్తశబ్ద అవపాఠాన్ని పరిగ్రహించారు. "గీతం వాద్యం తథా నృత్యం" అన్న యీ శార్ఙ్గదేవుని ప్రయోగంలో నైతం ఒకప్పుడు అంటే దేశి అర్థంలో నృత్య శబ్దంచేత నృత్తమే గ్రాహ్యంకాగా మరొకప్పుడు అంటే మార్గార్థంలో నాట్యమే గ్రాహ్యమవుతుంది. నృత్యమంటే నృత్య నాట్యాలు కలిసిన స్వరూపం మాత్రమే కాదు. నృత్యమంటే ఒకప్పుడు కేవల నృత్తమే గ్రాహ్యమై మరొకప్పుడు కేవల నాట్యమే గ్రాహ్యమవుతుంది కూడా. అందువల్లనే నృత్యాన్ని మార్గ-దేశి భేదాలుగా రెండు విధాలుగా పేర్కొన్నాడు శార్ఙ్గదేవుడు. ఆ రెండింటిలోనూ మార్గనృత్యం అంటే నాట్యం ఒకటి-దేశి నృత్యం అంటే నృత్తం మరొకటి - మార్గదేశి సమన్వయాల కనుగుణంగా ద్వ్యర్థంగా నృత్య శబ్దాన్ని ఒకప్పుడు నృత్తపరంగాను వేరొకప్పుడు నాట్య పరంగాను అన్వయించేట్లు శార్ఙ్గదేవుడు ప్రయోగించాడంటే పైన నేను నృత్య శబ్దానికి చెప్పిన నిర్వచనానుగుణమైన భావమే [ధనంజయుని కున్నట్లే] శార్ఙ్గదేవునికి నైతం ఉన్నదన్న మాటేగా—

శ్రీ పిఠేశలింగంగారు మొదలైనవారు పేర్కొన్న ముద్రిత పాఠాన్నే గ్రహిస్తే "గీతం వాద్యం తథా నృత్తం" అన్నదాని ననుసరించి ఉత్తరపాదాల సమన్వయంతో నృత్తమే మార్గ-దేశి భేదాలతో రెండువిధాలని చెప్పవలసి వస్తుంది. ఈ రూపంగా చేస్తేనే అనర్థం అంటే మూలశాస్త్ర విధ్వస్త పరమై మరింత అయోమయంగా తయారవుతుంది.

ఎప్పుడైతే నృత్త నాట్యాలను భరతుడు వేఱనంచేసి నృత్య నామం పెట్టాడో అప్పుడే నృత్యశబ్దం విడివిడిగా నృత్తవాచకమూ అయింది- నాట్య వాచకమూ అయింది. కాగా యీ పరిశీలనతో నృత్యం మార్గ-దేశి భేదాలతో రెండు విధాలనీ మార్గ నృత్యాన్ని ప్రత్యేకంగా నాట్యమంటారనీ దేశి నృత్యాన్ని ప్రత్యేకంగా నృత్తమంటారనీ స్పష్టపడింది.

మార్గ - దేశి

దేశి-మార్గాల్లో యేదైతే నేమిగాని నృత్యానికి సంగీతానికి అవినాభావ సంబంధ మున్నది. ఇది యెటువంటి సంబంధమంటే "మా నాట్యశాస్త్రంలో అంతర్భూతమైనది సంగీతం" అని నాట్యశాస్త్ర కర్తలంటే "మా సంగీత శాస్త్రంలో అంతర్భూత మైనదే నాట్యశాస్త్రం" అని సంగీత శాస్త్ర కర్తలు ప్రకటించుకునే పరిస్థితికి తెచ్చిపెట్టి నటువంటిది.

గీతం వాద్యం తథా నృత్యం త్రయం సంగీత ముచ్యతే

అని సంగీతంలో నృత్యాన్ని అంతర్భూతంచేసి క్రీ॥శ॥ 1230 ప్రాంతంలో శార్ఙ్గదేవుడు చెప్పాడేగాని యేనాడో భరతుడు తన నాట్యశాస్త్రంలో

రసాభావాహ్యభినయా ధర్మీ వృత్తిప్రవృత్తయః
సిద్ధిస్స్వరాః తథాతోద్యం గానంరంగశ్చ సంగ్రహాః

(నాట్య. 6. అధ్యా. 10. శ్లో)

అంటూనాట్యమే భాగాలను పేర్కొని ఆతోద్యంలో గాంధర్వ వేదాన్ని సంగ్రహించి ధ్రువలకు సంబంధించిన గానాన్నైతం అంతర్భూతంచేసి సంగీతం నాట్యశాస్త్రంలో ఒక భాగమే నన్నాడు. అయితే యెవరి శాస్త్రాన్ని వారు ఉత్తమ స్థాయి నేర్పరచుకోవడంలో యెవరూ వెనుకాడలేదు. సామవేదం లోంచి పుట్టిన ఉపవేదం మా గాంధర్వ వేదమని సంగీత శాస్త్రజ్ఞులంటే "ఋగ్యజుస్సామాథర్వవేదాలు నాలిగిటినీ ఆధారం చేసుకొని ఉద్భవించింది ఉపవేదంకాదు. మా నాట్య వేదం పంచమ వేదం అన్నారు భరతులు. హెమ్మ లొచ్చులు మనబోటివారు పరిగణించరు గాని సంగీతానికి నాట్యానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని మాత్రం అవినాభావంతోనే గుర్తిస్తారు.

సంగీతరత్నాకరంలో శార్ఙ్గదేవుడు మార్గసంగీతాన్ని గాంధర్వ మంటారనీ దేశి సంగీతాన్ని గానమంటారనీ పేర్కొన్న తీరుచూస్తే భరతుడు చెప్పిన గాంధర్వమునకే ఆ తర్వాత మార్గ సంగీతమని పేరు వచ్చినట్లు స్పష్టపడుతున్నది. ఇదే విధంగా దశరూపకంలో ధనంజయుడు నృత్త భిన్నమైన నృత్యాన్ని అంటే నాట్యాన్ని మార్గనృత్య మంటారనీ నృత్తాన్ని దేశి నృత్య

మంటూరనీ వచించాడంటే బ్రహ్మనిర్మించినట్లుగా భరతుడు చెప్పిన నాట్యాన్ని మార్గ మన్నారనీ మహేశ్వరకృతమై బ్రహ్మ కోరికమీద తండువు ద్వారా భరతునికి బోధితమైన నృత్తమును దేశి నృత్యమన్నారనీ తెల్లమవుతున్నది. యెక్కడో తాళాత్మక గాంధర్వ విభాగాలలోనూ, వాద్యసంగ్రహంలోనూ విశేషవాచకంగా భరతుడు వాడిన మార్గశబ్దం ఆ తర్వాత క్రమంగా బ్రహ్మ నిర్మితమైన-నాట్యానికి గాంధర్వానికి సంజ్ఞావాచకమైనట్లు యీ పరిశీలనవల్ల తేటపడుతున్నది

భరతుడు పేర్కొనక పోయినా ఆ తర్వాతి వారు వక్కాణించిన మార్గనృత్యానికి మార్గసంగీతానికి ఉంటే భరతుని దృష్టిలో నాట్యానికి గాంధర్వానికి భాషావిషయకంగా ఉన్న సంబంధం యేమిటో తత్స్వరూప మేమిటో గ్రహించవలసి ఉన్నది

"భాష - నృత్యసంగీతాలు"

లోగడ నేను పేర్కొన్నట్లు నృత్య సంగీతాలకు పరస్పరం యెటువంటి అవినాభావ సంబంధమున్నదో అటువంటి అవినాభావ సంబంధమే నృత్యానికీ భాషకూ, సంగీతానికీ భాషకూ ఉన్నది. నిజానికి ఒక్క నృత్య సంగీత శాస్త్రాలతోనే కాదు. సమస్త శాస్త్రాలతోనూ భాషకు అవినాభావ సంబంధమున్నది. వాక్ స్వరూపం తెలుండా శాస్త్రమేలేదు ఒక్క శాస్త్రమే కాదు-వాక్కులేనిదే మానవ జీవితమే లేదనవచ్చు. ఇంతగా జీవితాలలో ఇణుకుణం పెనవేసుకొన్న వాక్కుకి నృత్యసంగీతాలతో అవినాభావ సంబంధ మున్నదనడంలో ఆశ్చర్యకర మైన విషయంలేదు. ఈ సత్యాన్ని యెన్నడో తెల్సుకున్నభరతుడు నాట్యంతో భాషకున్న సంబంధాన్ని గుర్తించి భాషాలక్షణాలను నైతం తన నాట్య శాస్త్రంలో వివరించాడు.

నాట్యధర్మీ ప్రవృత్తంహి సదానాట్యం ప్రయోజయేత్
సహ్యాంగాభినయాత్మకశ్చి దృతే నాట్యం ప్రవర్తతే
సర్వన్య సహజో భావః సర్వోహ్యాభి నయోత్థితః
అంగాలంకార చేష్టాతు నాట్య ధర్మీ ప్రకీర్తితా
ఏవం కవ్యా విభాగస్తు ధర్మీయుక్తయపవచ
విజ్ఞేయా నాట్యతత్త్వజ్ఞైః ప్రయోక్తవ్యాశ్చ యత్నతః

(నాట్య. 13-అధ్యా. 76-77-73 లో)

మార్గ - దేశి

-"నాట్యధర్మి సహితంగానే నాట్యం యెప్పుడూ ప్రయుక్తం కావాలి. అంగాభినయాలు లేకపోయినట్లయితే అంటే గీతం, ఆతోద్యం మొదలైనవి హస్త విన్యాసాదులు లేకపోతే సామాజికులకు యిష్టం కలుగదు. నాట్య గతమూ అలంకార నిష్ఠమూ నాట్యధర్మి రూపమూ అయిన వాక్కు అర్థాన్ని అపేక్షించే ప్రయుక్త మవుతుంది. ఆ విధంగానే అభినయం కూడా అర్థాను సారి అయివుంటుంది.

ఆ కారణంచేత సహజార్థ సంయుక్తమై ఉండే నాట్యధర్మికి సమస్తార్థాలకూ సంబంధించిన లోక స్వభావమే మూలం. ఈ విధంగా కవ్యా విభాగాన్ని ధర్మిని ప్రవృత్తిని తిన్నగా గ్రహించి నాట్య తత్త్వవేత్తలు చక్కగా ప్రయోగించాలి." అని 13 వ ఆధ్యాయం చివర అర్థాపేక్షగల వాక్సంబంధం నాట్యానికి యెంత సార్థకంగా ఉన్నదో పేర్కొన్న భరతుడు పధ్నాలుగవ ఆధ్యాయంలో వ్యాకరణ విషయాలు పేర్కొనడానికి ముందు నృత్యంలో వాచికాభినయానికి ఉన్న ప్రాధాన్యాన్ని యీ క్రింది విధంగా వివరించాడు.

వాచియత్నస్తు కర్తవ్యో నాట్యస్యేయం తనుస్స్మృతా
అంగనేపథ్య సత్త్వాని వాక్యార్థం వ్యంజయంతిహి
వాఙ్మయానీహ శాస్త్రాణి వాఙ్నిష్ఠాని తథైవచ
తస్మాదాచః పరంనాస్తి వాగ్హిసర్వస్య కారణమ్"

(నాట్య. 14. అ. 2-3 శ్లో)

"నాట్యానికి వాక్కు శరీరం కాబట్టి వాక్కును గురించి చాలా శ్రద్ధ తీసుకోవాలి. ఆంగికాహార్య సాత్త్వికాభినయాలు మూడూ వాక్యార్థాన్నే అభివ్యక్తం చేస్తాయి. శాస్త్రాలన్నీ కూడా వాక్ స్వరూపాలే. వాఙ్నిష్ఠాలే. కాబట్టి వాక్కుకు అతీతమైనది మరొకటిలేదు. సర్వస్వానికి కారణమేవాక్కు" అని వై శ్లోకాలలో భాషా ప్రాధాన్యాన్ని వివరించాడు భరతుడు.

ఈ విధంగానే లోగడ ప్రవాసినట్లు గాంధర్వానికి భాషకు యెటువంటి సంబంధం ఉన్నదో యిరవై యెనిమిదవ అధ్యాయంలో భరతుడు స్పష్టంగానే చెప్పాడు.

యత్తు తంత్రీకృతం ప్రోక్తం నానాతోద్య సమాశ్రయం
గాంధర్వమితి తద్ జ్ఞేయం స్వరతాల పదాశ్రయమ్"

(నాట్య. 28 అ. 8 శ్లో)

నానాతోద్య సమాశ్రయమైన గానం గాంధర్వ మనబడుతుంది. ఈ గాంధర్వమే స్వరాశ్రయం-తాళాశ్రయం-పదాశ్రయం అని మూడు విధాలు అని చేర్కొని పదాశ్రయమైన పద్ధాలుగు భేదాలను

వ్యంజనాతి స్వరా వర్ణాః సంధయోథవిభక్తయః
నామాఖ్యాతోపసర్గాశ్చ నిపాతా స్తద్ధితాః కృతాః
ఛందోవృత్తానిజాత్యశ్చ నిత్యంపదగతాత్మకాః
గాంధర్వ సంగ్రహోహ్యేష విస్తారంచ నిబోధత.

(నాట్య. 23. అ.)

అంటూ వివరించి సంగీతానికి భాషకు యెటువంటిసంబంధమున్నదో గాంధర్వంలో పదాత్మక భేదాన్ని వక్కాణించడంద్వారానే చేర్కొన్నాడు. పై "వ్యంజనానీ" త్యాది శ్లోకాల చివర "గాంధర్వ సంగ్రహోహ్యేష విస్తారంచ నిబోధత" అంటూ "ఇది గాంధర్వ సంగ్రహం. విస్తారంగా బోధించుతాను" అని చేర్కొనబడింది. కాని ఈ శ్లోకాలున్న 28వ అధ్యాయం తర్వాత మరే అధ్యాయంలోనూ పదాత్మక గాంధర్వ భేదాల వివరం నేటి నాట్య శాస్త్రంలో కనిపించదు. ఈ సందర్భంలో (23వ అధ్యాయంలో) భరతుడు చేర్కొన్న పద్ధాలుగు పదాత్మక భేదాలలోనూ వ్యంజనాలు - స్వరములు వర్ణములు-సంధులు-విభక్తులు-నామములు- ఆఖ్యాతములు - ఉపసర్గములు-నిపాతలు-తద్ధితములు-కృదంతములు-అన్న భాషా విషయకాలైన పదకొండు భేదాలను పద్ధాల్గవ అధ్యాయంలో ఇంత సూక్ష్మంగా వివరించాడు. ఈ అధ్యాయంలో లోగడ చేర్కొన్నట్లు వాచికాభినయ ప్రాధాన్యాన్ని స్పష్టపరచిన తర్వాత

నామాఖ్యాతనిపాతై రుపసర్గ సమాన తద్ధితై ర్యుక్తః
సంధి విభక్తిషు యుక్తో విజ్ఞేయో వాచికాభినయః

(నాట్య. 14. అ. 4 శ్లో.)

అంటూ నామములు అఖ్యాతములు-నిపాతలు-ఉపవర్గలు-తద్ధితలు సమాసములు-సంధులు. విభక్తులు అన్నవాటి పరిజ్ఞానం వాచికాభినయంలో అవసరమున్నదని భరతుడు ఆ తర్వాత ఆరేడు శ్లోకాలలో

వ్యంజనానిస్వరాశ్చైవ. సంధయోశ్చ విభక్తయః
నామాఖ్యాతోపసర్గాశ్చ నిపాత స్తద్ధితా స్తథా
ఏతే రంగ విధానైస్తు నానాధాతు సమాశ్రయం
విజ్ఞేయం సంస్కృతం పాఠ్యం తద్వక్ష్యామి సమాసతః"
(నాట్య. 14 అ. 6-7 శ్లో)

అని వ్యంజన-స్వర-సంధి-విభక్తి-నామ-ఆఖ్యాతం-ఉపసర్గ - నిపాత-తద్ధితములనే అంగాలతోను సమాసాలలోను వివిధ ధాతువులతోను కూడిఉన్న సంస్కృత పాఠ్యాన్ని వివరిస్తానన్నాడు. నాల్గవ శ్లోకానికి ఆరవశ్లోకానికి మధ్య అసలు పాఠ్యభేదాలు చెప్పుతూ "పాఠ్యం సంస్కృతం పాకృతం అని రెండు విధాలనీ వాటి విభాగాలను క్రమంగా పేర్కొంటా" ననీ ఈ క్రింది శ్లోక రూపంగా చెప్పాడు.

ద్వివిధం హి స్మృతం పాఠ్యం సంస్కృతం ప్రాకృతం తథా
తయోర్విభాగం వక్ష్యామి యథావ దనుపూర్వశః

వీటిలో సంస్కృత పాఠ్యాన్ని వివరిస్తూ పధ్నాల్గవ అధ్యాయంలో స్వర వ్యంజనేత్యాది భాషా విభాగాలను వాటి స్వరూపాన్ని అతి సంగ్రహంగా పేర్కొన్నాడు. యిరవైయైదు శ్లోకాలలో - ఆ తర్వాత ఛందస్సును వృత్తాలను పేర్కొని కావ్య లక్షణాలను వివరించి పదిహేడవ అధ్యాయంలో గాని ప్రాకృత పాఠ్యాన్ని వివరించలేదు - భరతుడు పేర్కొన్న సంస్కృత ప్రాకృత భాషల మార్గ-దేశీ తత్వాన్ని గ్రహించడానికి ముందు అతడు దేశి పదాన్ని ప్రయోగించిన పద్ధతి యేమో కొంత గ్రహించడం అవసరం.

నాట్య శాస్త్రం 34వ అధ్యాయంలో భరతుడు పద్దెనిమిది విధాలైన వాద్య జాతులను పేర్కొంటూ "దేశానురూపజాతి" అని ఒక జాతిని "దేశాపేత రూపజాతి" అని వేరొక జాతిని పేర్కొన్నాడు.

"సమస్త ప్రకృతులకూ తగిన విధంగా స్థిత-ద్రుత- మధ్యలయల్లో దేశ-కాల - అవస్థలకు అనుగుణంగా వినియోగింపబడే వాద్య జాతి దేశానురూపజాతి. అడ్డిత మార్గంలో సంభోగ శృంగార:లో స్థితలయ యుక్తంగా

మార్గ - దేశి

యీ దేశానురూప జాతిని ప్రయోగించాలి. ఈ దేశానురూపజాతినే ఉత్తమ స్త్రీ శృంగారంలో కూడా ఉపయోగించాలి. వామోర్ధ్వక వేధలచేత ప్రవృత్తమై ఉత్క్షిప్త - అపకృష్ట లయయుతమైన "జాతి దేశావేత రూపజాతి" అనబడుతుంది. ఈ దేశావేతరూపజాతిని కరుణరసంలో ఉపయోగించాలి" అని దేశాను రూప-దేశావేత రూపజాతి వాద్యాలను యీ క్రిందివిధంగా వివరించాడు భరతుడు-

దేశకాల మవస్థాం జ్ఞాత్వా మధ్యేఽపివినియోజ్యా
సర్వాతోద్యాని యత్రైకం కారణంభావయంతిచ
మృదంగ వాద్యానుగమా దేకదు·పాతు సా స్మృతా
అడ్డిత మార్గ విభక్తా సంభోగ కృతే భవతి శృంగారే
దేశానురూపజాతి శృంగారే చోత్త మే స్త్రీణాం
వామోర్ధ్వగ ప్రవృత్త బోధా ఉత్క్షిప్తాపకృష్టలయయుక్తా
ఉపదేశాదు వేతరూపా కరుణరసే సా భవేజ్జాతిః
ఘ్రేద్రజ ఘ్రేద్రాజ ఘ్రేభి ర్జాత్యుత్తై స్సమాయుక్తా
దేశాద వేతరూపాసా కార్యావాద్యయోగేషు-

(నాట్య. 34. అధ్యా. 650 పుట)

ఈ ప్రయోగాలు రసాద్యనుగుణాలై వివరింపబడినందున యిక్కడి దేశశబ్దంచేత గ్రాహ్యమయ్యేది అతి సంకుచితమైన ప్రదేశమే అంటే స్థలమే గాని విస్తృతమైన దేశంమాత్రం కాదు. ఇంక భరతుడు భాషాపరంగా దేశి శబ్దాన్ని ప్రయోగించింది ప్రాకృత పాఠ్య వివరణ సందర్భంలోనే-

సంస్కార గుణ వర్జితమైన భాషే ప్రాకృతమని చెప్తూ భరతుడు ప్రాకృతభాష సమాన-విభ్రష్ట-దేశీ భేదాలతో మూడు విధాలని వివరిస్తూ

ఏత దేవవిపర్యస్తం సంస్కారగుణ వర్జితం
విజ్ఞేయం ప్రాకృతం పాఠ్యం నానావస్థాంతరాత్మకం
త్రివిధం తచ్చ విజ్ఞేయం నాట్యయోగే సమానతః
సమాన శబ్దై ర్విభ్రష్టం దేశీగత మథాపివా

అని పేర్కొని అనంతరం సమాన (తత్సమ) విశిష్ట (తద్భవ) దేశిభేదాలను వాటి స్వరూపాన్ని కొంత పేర్కొన్నాడు.

> ద్వివిధంహి స్మృతం పాఠ్యం సంస్కృతం పాకృతం తథా
> తయోర్విభాగం వక్ష్యామి యథావదనుపూర్వశః
>
> (నాట్య. 14 అధ్యా. 5 శ్లో)

అని 14వ అధ్యాయం ప్రారంభంలోనే అనగా సంస్కృత పాఠ్యమును వివరించడానికి పూర్వమే పేర్కొన్న భరతుడు ఆతర్వాత సంస్కృతపాఠ్యాన్ని వివరించాడు. స్వర-వ్యంజన-స్థాన-నామ-ఆఖ్యాత-ఉపసర్గ-నిపాత-ప్రత్యయ విభక్తి-సంధి - సమాస భేదాలను పేర్కొంటూ సంస్కృత పాఠ్యాన్ని వివరించి అనంతరం ఆ 14వ అధ్యాయంలోనే సంస్కృత ఛందస్సు గురించి వివరించి పిదప 15వ అధ్యాయంలో ఉక్తాది ఛందస్సులలో గాయత్రీ ఛందం మొదలుకొని కొన్ని సంస్కృత వృత్తాలను లక్షణ లక్ష్య యుక్తంగా విరచించాడు. అనంతరం 16వ అధ్యాయంలో కావ్య లక్షణాలంకార గుణదోషాలను వివరించాడు. ఇన్ని వివరించిన తర్వాత పదిహేడవ అధ్యాయంలో గాని ప్రాకృత పాఠ్యాన్ని వివరించలేదు. సంస్కృత ప్రాకృత భేదాలతో పాఠ్యం ద్వివిధమన్న భరతుడు భాషా విషయికమైన సంస్కృత పాఠ్యాన్ని వివరించగానే భాషా విషయికమైన ప్రాకృత పాఠ్యాన్ని వివరించకుండా సంస్కృత పాఠ్యం తర్వాత ఛందస్సును కావ్య లక్షణాలంకార గుణదోషాలను వివరించడం చూస్తే సంస్కృత ఛందస్సుతోపాటు కావ్యలక్షణాలంకార గుణదోషాలు సైతం సంస్కృత పాఠ్యానికి సంబంధించినవిగానే భావించినట్లు కనిపిస్తున్నది. కేవలం కనిపించడమే కాదు. పదిహేడవ అధ్యాయం ప్రారంభంలో ప్రాకృత పాఠ్యాన్ని వివరించేముందు

> ఏవంతు సంస్కృతం పాఠ్యం మయాప్రోక్తం సమాసతః
> ప్రాకృతస్యతు పాఠ్యస్య సంప్రవక్ష్యామి లక్షణమ్॥
>
> (నాట్య. 17 అధ్యా. 1 శ్లో)

"ఇంతవరకూ సంస్కృత పాఠ్యాన్ని చెప్పాను సంగ్రహంగా. ఇక ముందు ప్రాకృత పాఠ్యాన్ని చెప్పుతాను" అని పేర్కొనడం చూస్తే

ఛందస్సుతోపాటు కావ్య లక్షణాలంకార గుణదోషాలన్నీ సంస్కృత పాశ్చాత్యానికి సంబంధించినవేనని భరతుడు కంఠోక్తంగానే చెప్పినట్లు స్పష్టపడుతుంది. అంటే సంస్కృత భాష, సంస్కృత ఛందస్సు, కావ్య లక్షణాలంకార గుణదోషాలు అన్నీ మార్గ పద్ధతికి చెందినవన్న మాట.

నృత్యానికి సంగీతానికి యెటువంటి అవినాభావ సంబంధ మున్నదో నృత్య సంగీతాలకూ భాషకూ యెటువంటి అవినాభావ సంబంధమున్నదో అటువంటి అవినాభావ సంబంధమే భాషకూ ఛందస్సుకూ ఉన్నది. వాస్తవానికి భాష లేనిదే ఛందస్సు లేదు. ఛందస్సు లేనిదే భాషలేదు. మామూలుగా మానవులంతా మాట్లాడేది పద్యంలోకాదు. వచనంలోనే. మాటల్లోనే. అయినా ఆ మాటల్లో సైతం ఛందస్సున్నది. రాముడువస్తున్నాడు. అన్నామంటే చాలు మొదటిది భగణమై తర్వాతిది మగణలఘువై కూర్చుంటుంది. ఛందశ్శాస్త్ర రీత్యా - అక్షరాల కేనాడు గురులఘుతత్వం పట్టించామో ఆనాడే అక్షర రూపమైన భాష ఛందస్స్వరూపం దాల్చింది. రా - అన్నా పో, అన్నా అది గురువై కూర్చుంటుంది. పెదవి కదిపి "మ్ము" అన్నాచాలు లేదా పెదవి సైతం కదవకుండా "హు" అన్నా చాలు అది లఘువై కూర్చుంటుంది. కాగా మనం మాట్లాడేది రేపే రూపంలో ఉన్నా గురు లఘ్వక్షర రూపమైన ప్రతి శబ్దమూ యేదో ఒక గణమై లేదా గురు లఘు రూపమై ఛందమై తీరుతుంది. ఈ రూపంగా భాషకూ ఛందస్సుకూ ఉన్న సంబంధం చంద్రుడికీ చంద్రికకూ ఉన్న సంబంధం వంటిది. హ్రస్వమో దీర్ఘమో అర్ధమాత్రాకమో యే అక్షరమూలేకుండా అయా అక్షరగురుపమైన శబ్దమన్నదే లేకుండా గురు లఘు నిర్దేశంగాని గణ నిర్దేశంగాని చెయ్యడానికే వీలులేదుగదా! కాగా గురు లఘురూపమైన గణాలకు భాషతో యెటువంటి సంబంధ మున్నదో హ్రస్వ దీర్ఘాది అక్షర రూపమైన భాషకు గురు లఘు స్వరూపమైన ఛందస్సుతో అటువంటి సంబంధ మున్నదని స్పష్టపడ్తున్నది గదా!

ఈ నగ్నసత్యాన్ని యేనాడో గుర్తించిన భరతుడు నాట్యశాస్త్రం 14వ. అధ్యాయంలో ఛందస్సును వివరించేముందు

ఛందోహీనో న శబ్దోస్తి నఛందశ్శబ్ద వర్జితః

(40. శ్లోకం)

"ఛందస్సు లేకుండా శబ్దం లేదు. శబ్దం లేకుండా ఛందస్సు లేదు" అని పేర్కొన్నాడు. ఇట్లాగే తిరిగి ముప్పైనాల్గవ అధ్యాయంలో అవనద్ధ వాద్యాల వివరణ సందర్భంలో వాద్యచ్ఛందస్సును వివరిస్తూ

వాగాత్మకో భవేచ్ఛందః స వాపి ద్వివిధస్స్మృతః
స్వరవాంశ్చైవ విజ్ఞేయ స్తథావాభిధానవాన్॥
తత్రాభిధానవాన్నామ నానాభావసమాశ్రయః
స్వరవానపి విజ్ఞేయో నానాతోద్యసమాశ్రయః॥

(33-39 శ్లో)

"వాగాత్మకమైన ఛందస్సు సర్వవత్తు అభిమానవత్తు అని రెండు విధాలు. భావాశ్రయమైనది అభిదానవత్తు కాగా అతోద్యాశ్రయ మైనది స్వరవత్తు."

అని పేర్కొని ఛందస్సు వాగాత్మక మనడం రూపంగా ఛందస్సుకూ భాషకూ ఉన్న అవినాభావ సంబంధాన్ని పేర్కొన్నాడు.

భరతునికి తర్వాత మార్గ సంగీత మనబడి భరతునిచేత గాంధర్వంగా పేర్కొనబడిన సంగీతం దేవతలకు అందులోను ముఖ్యంగా గంధర్వులకు చాలా ప్రీతికరమైనదని చెప్తూ నాట్య శాస్త్రంలో భరతుడు

అత్యర్థ మిష్టం దేవానాం తథా ప్రీతికరం పునః
గంధర్వానాంచ యస్మాద్ధి తస్మాద్గాంధర్వ ముచ్యతే।

(28. అధ్యా. 9. శ్లో)

అని పేర్కొన్నాడు. అట్లాగే ఛందః ప్రమాణమైన గానం దేవతలకు ప్రీతికరమైన దంటూ యీ క్రింది శ్లోకంలో వివరించాడు.

ఛందః ప్రమాణ సంయుక్తం దివ్యానాం గాన మిష్యతే
పుణ్యాశ్రయంచ తత్కార్యం కర్మ సంకీర్తనా దపి

(32. అధ్యా. 394 శ్లో)

నృత్య గాంధర్వాల్లో భరతునిచేత విశేష వాచకంగా వాడబడిన మార్గ శబ్దం ఆ తర్వాతి వారిచేత బ్రహ్మ నిర్మితమైన నాట్య గాంధర్వాలకు సామాన్య సంజ్ఞావాచకంగా రూపొందిందని లోగడే గ్రహించాము.

మార్గ - దేశి

సంగీతానికి నృత్యానికి యెటువంటి అవినాభావ సంబంధమున్నదో ఆ రెండింటి తోనూ భాషకూ-భాషతో అవినాభావ సంబంధంకల ఛందస్సుకూ-అటువంటి అవినాభావ సంబంధమే ఉన్నది. కాగా నృత్య సంగీతాల సరమైన మార్గ-దేశి శబ్దాలు భాషా ఛందోపరాలు కూడా అయి తద్రూపంగా కవితాపరా లైనా యన్నమాట - అంటే సంస్కృతం మార్గభాషగానూ సంస్కృత ఛందస్సు మార్గఛందస్సుగానూ భావింపబడి సంస్కృత భాషేతరాలైన ప్రాకృతాది భాషలు దేశ భాషలుగాను - అంటే దేశిగాను సంస్కృత ఛందోరీతులకు భిన్నములైన దేశీయ ఛందస్సులు దేశి ఛందస్సుగానూ భావింపబడిందన్న మాట. ఈ రూపంగా యేర్పడిన మార్గ-దేశి కవితా స్వరూపాలను గుర్తించ డానికి ముందు భరతుడు చెప్పిన సంస్కృత భిన్నమైన ప్రాకృత పాఠ్యం గురించి పరిశీలించుదాము.

వాక్ప్రాధాన్యాన్ని వక్కాణించి సంస్కృత పాఠ్యం గురించి వివ రించడానికి ముందుగా .4వ అధ్యాయం ఆదిలో భరతుడు

ద్వివిధం హి స్మృతం పాఠ్యం సంస్కృతం ప్రాకృతం తథా
తయో ర్విభాగం వక్ష్యామి యథావ దనుపూర్వశః
(5. శ్లో.)

అని పేర్కొన్నాడు. దీన్నిబట్టి భరతుడు సంస్కృత ప్రాకృత భాష లను రెండింటినే పేర్కొని ఆ రెండింటిలోనూ ఉన్న భేదాలను క్రమంగా చెప్పుతాను అన్నట్లు తెలుస్తున్నది. "తయోర్విభాగం" అనడంచేత సంస్కృ తంలోనూ ప్రాకృతంలోనూ భేదా లున్నాయనికూడా బోధపడ్తున్నది. సంస్కృతంలో భేదాలున్నవని యిక్కడ చెప్పిన భరతుడు సంస్కృత పాఠ్య భాగంలో ఆ భేదాలను పేర్కొనలేదు. కాని ప్రాకృత భేదాలను చెప్పే సందర్భంలో యీ సంస్కృత భేదాలను సైతం వివరించాడు.

సంస్కృతమే విపర్యస్తమై సంస్కార గుణవర్జితమైన ప్రాకృత భాషగా రూపొందిందనీ ఆ ప్రాకృతం సమాన - విభ్రష్ట - దేశీ భేదాలతో మూడు విధాలనీ వివరంగా యీ క్రింది శ్లోకాలలో భరతుడు వివరించాడు.

ఏవంతు సంస్కృతం పాఠ్యం మయా ప్రోక్తం సమానతః
ప్రాకృతస్యతు పాఠ్యస్య సంప్రవక్ష్యామి లక్షణమ్॥

మార్గ - దేశి

ఏత దేవ విపర్యస్తం సంస్కార గుణ వర్జితం
విజ్ఞేయం ప్రాకృతం పాఠ్యం నానావస్థాంతరాత్మకమ్॥
త్రివిధం తచ్చ విజ్ఞేయం నాట్యయోగే సమానతః
సమాన శబ్దై ర్విభ్రష్టం దేశీ గత మథాపివా॥

(నాట్య. 17 అధ్యా. 1-3 శ్లో)

సమానమంటే సంస్కృత సమం - విభ్రష్టమంటే సంస్కృత భవం - దేశీ గతమంటే భరతుని దృష్టిలో సమాన విభ్రష్టాలకు భిన్నమైన పదజాలం అని మనం ఊహించాలి. ఫలానా దాన్ని దేశీగత మంటారని సమాన విభ్రష్టాలను వివరించిన తీరుగా స్పష్టంగా భరతు డెక్కడా వివరించలేదు. ఈ దేశీ గతాన్ని ముందు మరికొంత గ్రహించుదాము. సమాన భాషను అంటే ప్రాకృతంలో ఉన్న తత్సమ (సంస్కృతసమ) పద స్వరూపాన్ని "కమలామలరేణు తరంగలోల" ఇత్యాది (4 శ్లో) శ్లోకంలో పేర్కొని అ తర్వాతి శ్లోకంలో

యే వర్ణాః సంయుక్తా స్వరవర్ణా స్యస్తవన్యానతాంవాపి
గచ్ఛంతి పదన్యస్తా స్తే విభ్రష్టా ఇతిజ్ఞేయాః (5శ్లో)

అని స్వరవర్ణ వ్యత్యస్తాలతో లోపాగమాదేశాది కార్యాలతో మారు రూపం దాల్చిన సంస్కృతం - అనగా భ్రష్టమైన సంస్కృత పదజాలమే విభ్రష్టం అనబడుతుందని వివరించాడు. ఆ తర్వాత సంస్కృత పదాలు విభ్రష్టాలుగా రూపొందడంలోనే వచ్చే మార్పులను వివరించాడు. ఆ వివరణలో "యజ్ఞశ్చ భవతి జఘ్నో భీష్మో భిమ్మోత్తి విజ్ఞేయః" అన్న పద్ధతిలో సంస్కృతపద స్వరూపాలను వాటి విభ్రష్ట ప్రాకృతపద స్వరూపాలను పేర్కొన్నాడు. అందువల్లనే విభ్రష్టానికి మూలమైన సంస్కృతాన్ని సంస్కృత విభ్రష్టమైన ప్రాకృత పద స్వరూపాన్ని ఒకదానితో ఒకటి జోడించి యీ విధంగా గ్రహించాలని ఉద్బోధించే రీతిగా "ఏవ మేతత్తు విజ్ఞేయం సంస్కృతం ప్రాకృతం తథా" అని పేర్కొన్నాడు. కాని ఆ తర్వాత ప్రాకృతంలో మూడవ భేదమైన దేశీగత స్వరూపాన్ని భరతుడు వివరించినట్లే కనపడదు. ప్రాకృత భాషా భాగమైన విభ్రష్ట పద (సంస్కృతభవ)

స్వరూప వివరణం తర్వాత ఉన్న ఈ క్రింది శ్లోకాలు కేవలం దేశీగతాలైనా భాషా విషయికాలైనట్లు కొందరు భావిస్తున్నారు కాని అది సరికాదు.

ఏవమేవత్తు విజ్ఞేయం ప్రాకృతం సంస్కృతం తథా
అతఊర్ధ్వం ప్రవక్ష్యామి దేశభాషా వికల్పనమ్॥

భాషా చతుర్విధా జ్ఞేయా దేశరూప ప్రయోగతః
సంస్కృతం ప్రాకృతం చైవ యత్ర పాఠ్యం ప్రయుజ్యతే ॥2
అతి భాషార్య భాషా చ జాతిభాషా తథైవ చ
తథా యోన్యంతరీ (జాత్యంతరీ) చైవ భాషా నాట్యే ప్రకీర్తితా ॥3

అతిభాషా తు దేవానా సూర్యభాషా తు భూభుజాం
సంస్కారపాఠ్య సంయుక్తా సమ్యగ్గామి ప్రతిష్ఠితా ॥4
విధా జాతిభాషా చ ప్రయోగే సముదాహృతా
మ్లేచ్ఛ శబ్దోపచారా చ భారతం వర్ష మాశ్రితా ॥5
అథయాయో న్యం (జాత్యం)తరీ భాషా గ్రామారణ్యపభూదభవా
నానా విహంగజా చైవ నాట్యధర్మి ప్రయోగతః ॥6
జాతి భాషాశ్రయం పాఠ్యం వివిధం సముదాహృతం
ప్రాకృతం సంస్కృతం చైవ చాతుర్వర్ణ్య సమాశ్రయమ్ ॥7
ధీరోద్ధతే ధీరలలితే ధీరోదాత్తే తథైవచ
ధీర ప్రశాంతేచ తథాపాఠ్యం యోజ్యంతు సంస్కృతమ్ ॥8

ఏషామేవతు సర్వేషాం నాయకానాం ప్రయోగతః
కారణ వ్యపదేశేన ప్రాకృతంతు ప్రయోజయేత్ ॥9

(నాట్య - 17 అధ్యా 24–32 శ్లో)

సంసర్గాద్దేశతానాంవై తద్ధిలోకోనువర్తతే
ఛందతః ప్రాకృతం పాఠ్యం స్మ వితమప్సర సాంభువి ॥10

మాగుపిణాంచ కర్తవ్యం కారణార్థ వ్యపేక్షయా
నజర్బరకిరాతాంధ్ర ద్రవిడాద్యాసు జాతిషు ॥ 11

నాట్యయోగేతు కర్తవ్యం కావ్యం భాషా సమాశ్రయం
జాతిష్వితాసు సర్వాసు శుద్ధాసు చ ద్విజోత్తమాః ॥ 12
సౌరసేనం సమాశ్రిత్య భాషాకార్యాతు నాటకే
అథవా ఛందతః కార్యా దేశభాషా ప్రయోక్తృభిః ॥ 13

(15 - 16)

మాగధ్యవంతిజా ప్రాచ్యా సూరసేన్యర్ధమాగధీ
బాహ్లికా దాక్షిణాత్యాచ సప్తభాషా ప్రకీర్తితాః ॥ 14
శకారా భీర చండాల శబర ద్రవిడాంధ్రజాః
హీనావనేచరాణాంచ విభాషా నాటకే స్మృతాః ॥ 15

(48-49 శ్లోకాలు)

(ఈ శ్లోకాలకు వేసిన ఒకటి రెండు ఇత్యాది సంఖ్యలు నేను పాఠకుల సౌకర్యార్థం వేశాను. మూల శ్లోక సంఖ్యలనుబట్టి వేరే నిర్దేశించాను. నేను వేరే సంఖ్యలను ప్రత్యేకంగా వెయ్యడం ఈ క్రింద వ్రాయబోయే తాత్పర్యం పాఠకులు సరిచూచుకొనడానికే గాని వేరు కారణంచేత కాదు)

(1) ఈ విధంగానే ప్రాకృత సంస్కృతాలను గ్రహించవలెను. (ఈ శ్లోకానికి పూర్వం ప్రాకృత భాషాభేదమైన విభ్రష్ట శబ్దస్వరూప పద్ధతిని విపరించాడు) అనంతరం దేశభాషల-అనగా వివిధ ప్రాకృత భాషల వికల్పనం వివరించుతాను.

(2) సంస్కృత ప్రాకృత పాఠ్యం యెక్కడ ఉపయోగించబడుతుందో అక్కడ దేశరూప ప్రయోగాన్నిబట్టి - అంటే ప్రయోగ సామంజస్యాన్నిబట్టి- అనగా న్యాయమైన లేదా అర్హమైన వాడుకనుబట్టి యెవరెవరు ఏయే భాష ప్రయోగించడానికి అర్హులో దాని అర్హతా వ్యవస్థనుబట్టి (దేశరూప - న్యాయం — సమంజస - ప్రశస్త దేశం అని అర్థాలు) భాష నాలుగు విధాలు. అనగా సంస్కృతం ప్రాకృతం రెండు భాషలూ నాలుగు విధాలని భావం. ఇంకా వివరంగా చెప్పాలంటే సంస్కృతం రెండు విధాలు ప్రాకృతం రెండు విధాలు అని తాత్పర్య మన్నమాట.

(3) అతి భాష - ఆర్య భాష - జాతి భాష - యోన్యంతరీ భాష లేదా జాత్యంతరీ భాష - ఈ నాలుగూ నాట్యంలో కీర్తించ బడినవి. అతి భాష - ఆర్య భాషలు సంస్కృత భేదాలు - జాతి భాష, యోన్యంతరీభాష, లేదా జాత్యంతరీ భాషలు రెండూ ప్రాకృత భేదాలు.

(4) సంస్కార పూర్ణమైన అతిభాష దేవతలకు ఆర్యభాష ఋత్రియులకు ప్రయోగింపబడుతుంది. (అతిభాష - ఆర్యభాషలంటే "వైదిక శబ్ద బాహుళ్యంకల స్వరభేదాది పూర్ణ సంస్కారోపేతమైన సంస్కృతం అతి భాష అనబడుతుంది. వైదిక శబ్దప్రయోగాలు అతి విరళాలుగా స్వర భేదాది పూర్ణ సంస్కారోపేతమైన సంస్కృతం ఆర్యభాష అనబడుతుంది." అని అభినవ భారతి (2 సం 372 పుట) వివరించాడు....)

(5) భారతదేశ గతమైన్లేచ్ఛ శబ్దంచేత వ్యవహృతమయ్యే జాతి భాష అనేక విధానాలు. భిన్నములైన ఆ యా జాతి భాషలు మాగధి సౌరసేని మొదలైన సప్తభాషలు ప్రయోగంలో ఉదాహరించ బడినాయి.

(6) నాట్య ధర్మిచేత రూపకాల్లో ప్రయుక్తమయ్యే గ్రామోద్భవం-అరణ్యోద్భవం-పశూద్భవం-నానావిహంగజోద్భవం అయినది. యోన్యం పరిభాష లేదా జాత్యంతరీభాష అనబడుతుంది. (శకారాభీరచండాలాదిభాషలన్నీ) (ఇవి సప్తవిధభాషలు యోన్యం (జాత్యం) తరీ భాషలు. ఈభాషలను గ్రామ్యజనులకు ఆటవికజనులకు ప్రయోగించాలి. నాట్యప్రయోగంలో పశుపక్ష్యాదులు మాట్లాడ వలపివచ్చినా వీటినే ఉపయోగించాలి. ...

(7) జాతిభాషాశ్రయమైన పాఠ్యం వివిధ భేదాలుగా (మాగధి-సౌరసేని ఇత్యాధి సప్తభేధాలుగా) ఉదాహృతమైనది-ప్రాకృతం సంస్కృతం యీ రెండు భాషలూ నాలుగువర్ణాల వారినీ ఆశ్రయించి ఉంటాయి. అనగా నాలుగువర్ణాలవారూ యీ సంస్కృత ప్రాకృతాలను రెండింటినీ వాడవచ్చునని తాత్పర్యం. అయితే నాలుగు వర్ణాలవారూ సామాన్యంగా సంస్కృతమే వాడాలనీ అయితే అవసర మైనప్పుడు ప్రత్యేక పరిస్థితిలో ప్రాకృతాన్ని ప్రయోగించాలనీ తర్వాతి శ్లోకాలలో వివరించాడు (8-9)ధీరోద్ధత-ధీరలలిత - ధీరోదాత్త - ధీరప్రశాంతులు సంస్కృత పాఠ్యాన్ని ప్రయోగిం

చాలి. ఈ విధంగానే యీ నాయకులు నలుగురూ కారణవ్యపదేశంచేత అవసరాన్నిబట్టి ప్రాకృతమును ప్రయోగించాలి.

(10) దేవతల సంసర్గంవల్ల అవ్యవసలకు సంస్కృతాన్నే వాడాలి కాని అవసరాన్ని బట్టి ప్రాకృతం కూడా ప్రయోగించవలసి వున్నది.

(11) మనుష్యులు కూడా కారణాంతరాలచేత అవసర మైనప్పుడు ప్రాకృతమును - అనగా మాగధ్యాది సప్తవిధప్రాకృతాలను-ప్రయోగించ వచ్చును కాని యీ మానవుల్లో బర్బర-కిరాత-ఆంధ్ర-ద్రావిడాది జాతుల వారు మాత్రం మాగధ్యాది సప్త విధ ప్రాకృతాలను (సప్తభాషలను) ప్రయోగించరాదు. అనగా సప్తవిధ భాషలనే శకారాది భాషలనే బర్బరాది భాషలనే బర్బరాది జాతి మానవులు ప్రయోగించవలెనని తాత్పర్యం.

(12-13) నాట్యంలో శుద్ధజాతుల వారందరూ ప్రాకృతభాషనే ప్రయోగించాలి. సౌరసేనినిగాని లేదా తక్కిన మాగధ్యాది పద్ధతులైన ప్రాకృతాలనుగాని వారు ప్రయోగించవలెను.

(14) మాగధి-ఆవంతి-ప్రాచ్య-సూరసేని-అర్ధమాగధి-బాహ్లీక-దాక్షిణాత్య భాషలు ఏడూ సప్తభాషలనబడి నాయి. (ఇవే జాతిభాషలు-)

(15) శకారి, ఖశీరి, చాండాలి, శాంబరి. ద్రావిడి, ఆంధ్రి, హీనులైన వనచరులు వాడేభాష (దీన్ని వనౌకసి అంటారు.) ఇవీ యేసు విభాషలు. (ఇవే యోధ్యంతరీ లేదా జాత్యంతరీ భాషలు)

అలు నాట్యశాస్త్రమే సుదీర్ఘంగా విషయాపపోడసంతో ప్రచురితమే కాబట్టి ఎడు శ్లోకాలలో నెక్కొన్న దోషమును గరించి చెప్పవలసిన అవసరమేమి ఉంటుంది? "సమానశబ్దైర్ విభ్రష్టం దేశీ మ తమథాపివా" అంటూ ప్రాకృ భాషా భేదాలతో (అంటే ఆంధ్రాదిభాషలు సంస్కృతసమ-తర్భవ-దేశీభేదాలతో యెట్లా మూడువిధాలో అట్లాగే) మూడువిధాలని పేర్కొన్న భరతుడు సమాన పదాలను విభ్రష్టపదాలను వివరించి దేశిపద స్వరూపాన్ని వివరించలేదు. ఒకవేళ భరతుడు వివరించే ఉండవచ్చును.

మార్గ - దేశి

కాని తద్దేశీశబ్ద స్వరూప ప్రవర్తకాలైన శ్లోకాలు విలుప్తాలైనాయని భావించవలసి ఉన్నది. "భాషాచతుర్విధా జ్ఞేయా" అంటూ భరతుడు ఆ తర్వాతిశ్లోకాలలో వివరించింది అత్యార్యభేదాలతోఉన్న సంస్కృతాన్ని వివిధ ప్రాకృత భేదాలైన దేశభాషాభేదాలనేగాని ప్రాకృతంలోని దేశి (ప్రాకృతం లోని భాషావిభాగాన్ని) పరజాలం గురించికాదు మాగధి-ఆవంతి ఆదిగాగల సప్తప్రాకృతాలు తత్సమ తద్భవదేశ్య త్రివిధ పదాత్మకమైన ప్రత్యేక ప్రాకృత భేద భాషలే కాని అవి భరతుడు సమాన విభ్రష్ట దేశీభేదాలతో ప్రాకృతం మూడు విధాలని చెప్పగా ఆ మూటిలోనూ ఉన్న దేశీగతభాగా నికి ఉదాహరణలు కానేవవు విభాగాలనిపించుకొన్న వేరొక విధమైన (యోన్యంతగీ లేదా జాత్యంతరీ) ప్రాకృత భేదాలైన శాకారి ఆభీర్యాది సప్తవిభాషలు భరతుని కాలంలో తద్భవదేశ్య పదాత్మకమైన ప్రత్యేక ప్రాకృత భేదభాషలేకాని అవికూడా ప్రాకృత భాషా విభాగాలైన సమాన విభ్రష్ట-దేశీభాగాలలో దేశికి లక్ష్యభూతాలు కావు. శ్రీ పి. యస్. ఆర్. అప్పారావు తమ నాట్యశాస్త్రానువాదంలో సమాన విభ్రషాలను వివరిం చారు. కాని దేశీగతమును గూర్చి (ప్రాకృతభాషా భాగం, భరతుడు వివ రించని విషయం ప్రస్తావించలేదు. పైగా విభ్రష్ట వివరణం తరువాత భాషా భేదాలు అన్న శీర్షికలో (484. పుట) దేశభాషా భేదములు అన్న ఉప శీర్షిక నుంచి 'ప్రాకృత భిన్నమైన దేశ భాషలను భరతుడు వివరించాడా' అని పాఠ కులకు భ్రమకలిగే విధంగా తమ వివరణ కొనసాగించారు. నిజానికి ఈ వివ రణం కొనసాగించ వలసింది భాషాభేదాల శీర్షికతోనే గాని దేశభాషా భేద ములు అన్న శీర్షికతోకాదు. ఇక్కడ దేశభాషా భేదములు అంటే పరిగ్రాహ్యా లయ్యేవి 14 విధాలైన ప్రాకృతాలే కాని వేరేమీకావు. 17వ అధ్యాయం ప్రారంభంలోనే ఇంతవరకూ సంస్కృతపాఠ్యాన్ని వివరించాను ఇకముందు ప్రాకృతపాఠ్యాన్ని వివరించుతాను. అనిచెప్పి మరో ప్రాకృత పాఠ్యాన్ని వివరించాడుగదా! ప్రాకృతపాఠ్యము అని అధ్యాయాదిలో శీర్షిక పెట్టిన శ్రీ అప్పారావు ప్రాకృత భాషాభాగాలైన సమాన విభ్రష్టములను వివరిస్తూ వాటినే ఉపశీర్షికలుగా ఉంచడం సబోధకానుగుణంగానే ఉన్నది కాని ప్రాకృత భేదాలతోపాటు సంస్కృత భేదాలనుసైతం వివరించే విషయం కల

భాగానికి దేశభాషా భేదములు ఆన్న ఉపశీర్షిక ఉంచడం సమంజసంగాలేదు. "ద్వివిధం హి స్మృతం పార్థ్యం సంస్కృత ప్రాకృతం తథా" అని భాష సంస్కృత ప్రాకృక భేదాలతో రెండు విధాలని 14వ అధ్యాయంలోనే పేర్కొన్నాడు గదా భరతుడు. 17వ అధ్యాయంలో పేర్కొన్నభాషా భేదాలన్నీ యీ సంస్కృత ప్రాకృత భేదాలేకాని వేరుకాదు. అయితే ప్రాకృతభాషా భాగాలైన సమాన విభ్రష్టదేశీ భాగాలలో దేశిశబ్ద స్వరూపాన్ని వివరించిన శ్లోకాలు లభ్యం కాలేదన్న సంగతి మరచిపోరాదు.

భాషా భేదాలను వివరిస్తూ లోగడ ఉదాహరించిన "ఏవమేవత్తు విజ్ఞేయం ప్రాకృతం సంస్కృతం తథా" ఇత్యాది శ్లోకాలకు ఆరింటికి యీ క్రింది విధంగా శ్రీ అప్పారావుగారు తెలుగు వ్రాశారు.

"ఇంక ఇప్పుడు దేశభాషా భేదములను వివరింతును. దశరూపము లందు వక్తృభేదమునుబట్టి ప్రయోగింపబడెడి సంస్కృత ప్రాకృత రూపమగు భాష నాలుగు రూపములుగా ఉండును. 1. అతిభాష, 2. ఆర్యభాష, 3. జాతిభాష, 4. యోన్యంతరీభాష.

( ) అతిభాష స్వరాది భేదాది పూర్ణసంస్కారోపేతమై వైదిక శబ్ద బహుళమగు భాష – "అతిభాష" అనబడును. ఇది దేవతల కుపయోగింప బడును.

(2) ఆర్యభాష-స్వరభేదాది పూర్ణ సంస్కారోపేతమైనను వైదిక శబ్దములు విరళముగా ఉండు భాష "ఆర్యభాష" అనబడును. ఇదికూడ నిత్య వ్యవహృత సంస్కృత భాషకంటె విలక్షణమైనదే. ఇది రాజుల కుప యోగింపబడును.

(3) జాతిభాష–సంస్కార గుణోపేతమును లక్షణసమన్వితమును అగు జాతిభాష రెండు విధములు. ఈ రెండువిధములగు జాతిభాషయే ప్రయోగ ములందు (రూపకములందు) ఉపయోగింపబడును. ఇందు ఒకటి ప్రాకృతము. రెండవది సంస్కృతం మొదటిది మ్లేచ్ఛశబ్దముచేకూడ వ్యవహృతమగు

చుండును. అనగా ప్రాకృతభాష మ్లేచ్ఛ భాష అనియు వ్యవహరింపబడును. ఇంక రెండవది అగు సంస్కృతము భారతవర్షాశ్రితమగు భాష.

(4) యోన్యంతరి భాష–నాట్యధర్మిచే రూపకములందు ప్రయుక్తమగు గ్రామ్యారణ్య పశూద్భవమును, విహంగజమును అగు భాష (అనగా పశు-పక్ష్యాదుల సాంకేతిక భాష) యోన్యంతరీ భాష అనబడును. యోన్యంతరీ భాష ఎట్లుండునో భరతుడు చెప్పలేదు. (ఈ చివరి వాక్యం పుట్ నోట్‌లో వ్రాశారు.) (నాట్య శాస్త్రం 484. పుట)

"జాతి భాషాశ్రయం పాఠ్యం" ఇత్యాది శ్లోకాలకు మూడిటికీ యీ క్రింది విధంగా తెలుగు వ్రాశారు శ్రీ అప్పారావు.

"పైని చెప్పబడిన జాతిభాష సంస్కృత-ప్రాకృత భేదములచే రెండు విధములు కదా! ఆ జాతిభాష చాతుర్వర్ణ్యముచేతను వ్యవహరింప బడును. అందు ధీరోదాత్త-ధీరోద్ధత-ధీరలలిత - ధీరప్రశాంతు లనబడెడి నలుగురు నాయకులును సంస్కృతమును ఉపయోగించవలెను. కాని ప్రచ్ఛన్న రూపమును స్వీకరించుట (ఉదా: అర్జునుని బృహన్నల రూపము) దారిద్ర్యము. అధ్యయనా భావము. యదృచ్ఛ మున్నగు కారణములచే ఈ నామములు కూడా ప్రయోగమునందు ప్రాకృతములు ఉపయోగింపవలెను"

(నాట్య 435. పుట)

నాట్యశాస్త్రం 17వ అధ్యాయంలోని "వివిధా జాతిభాషా చ" ఇత్యాది శ్లోకంలో (28 శ్లో) వివిధా శబ్దానికి మారుగా పాఠాంతరంగా ఉన్న ద్వివిధా శబ్దాన్ని "జాతి భాషాశ్రయం పాఠ్యం ద్వివిధం సముదాహృతం (30 శ్లో) అన్న శ్లోకంలోని ద్వివిధ శబ్ద ప్రయోగాన్నిచూచి జాత్యంతరీభాష సంస్కృత ప్రాకృత భేదాలతో ద్వివిధమని శ్రీ అప్పారావు వ్రాశారు. ఇది సరికాదు. "భాషా చతుర్విధా జ్ఞేయా" ఇత్యాది శ్లోకాలకు సమగ్రమైన తాత్పర్య రూపకల్పన చేద్దామన్న ఆలోచన ప్రాచీన కాలం నుంచి పెక్కుమందికి కలగనే లేదు, సంస్కృతము ప్రాకృతమూ నాలుగు విధాలని భరతుడు పేర్కొని ఆ నాలిగింటికి అతి - ఆర్య - (ఇవి రెండు

సంస్కృత భేదాలు) జాతి - యోన్యంతరీ (ఇవి రెండూ ప్రాకృత భేదాలు - మొత్తం నాల్గు భేదాలు) భేదాలని పేర్కొన్నాడు. ఆ తర్వాత వివరించిన మాగధ్యాదులు సప్త ప్రాకృతాలూ జాతి భాషా భేదాలు. శాకార్యాది సప్త ప్రాకృత విభాషా భేదాలు యోన్యంతర భాషా భేదాలు. జాతి భాషే ప్రాకృత సంస్కృత భేదాలతో రెండు విధాలనడంలో అర్థంలేదు.

"దశరూపములందు వక్తృత్వమునుబట్టి ప్రయోగింపబడెడి సంస్కృత ప్రాకృత రూపమగు భాష నాలుగు రూపములుగా ఉండును." అని శ్రీ అప్పారావు వ్రాశారు. (484. పుట) నాలుగు విధాలంటే యే రూపంగా నాలుగు విధాలన్న విషయం శ్రీ అప్పారావు ఆలోచించలేదు. సంస్కృత ప్రాకృత రూపమైన భాష నాలుగు విధాలన్నామంటే" సంస్కృతం రెండు విధాలు. ప్రాకృతం రెండు విధాలు మొత్తం నాలుగు విధాలు" అనిగాని లేక విడిగా దేనికదే సంస్కృతం నాలుగు విధాలు ప్రాకృతం నాలుగు విధాలు" అనో ఆ భేదాలను వివరించదలచితే యిక్కడఉన్న చిక్కు బోధ పడుతుంది శ్రీ అప్పారావు వివరించిన పద్ధతిచూస్తే సంస్కృత ప్రాకృత భేదాలు చతుర్విధాలుగా రూపొందనేలేదు. 1. అతిభాష-ఆర్యభాష - సంస్కృతభాషా భేదాలేగదా! జాతిభాష సంస్కృత ప్రాకృత భేదాలతో రెండు విధాలనుకొంటే జాతిభాష సంస్కృతంగా ఒకసారి పరిగణనకు రాగా జాతిభాషా ప్రాకృతం ఒకసారి పరిగణనకు వస్తుంది. శ్రీ అప్పారావు దృష్టిలో యోన్యంతరీ భాషను భరతుడు వివరించనేలేదు. కాబట్టి అప్పారావుగారి వివరణ ప్రకారం మూడు విధాలైన సంస్కృత భాషను, (అతి-ఆర్య-జాతి సంస్కృతభాషలు) ఒక ప్రాకృత భాషను, (జాతి ప్రాకృత భాష) వేరే పీటికి భిన్నమైన యోన్యంతరీ భాషనూ మొత్తం అయిదు భాషా భేదాలను వేర్కొన్నట్లు అవుతుంది. ఈఅయిదింటిలో మూడు భేదాలు సంస్కృత భాషకు సంబంధించినవి కాగా ఒకే ఒక్క భేదం ప్రాకృతానికి సంబంధించినది. సంస్కృత ప్రాకృతాలలో దేనికి సంబంధించినదో తెలియనిది వేరొక భేదం యోన్యంతరి—సంస్కృతము ప్రాకృతమూ నాలుగు విధాలన్నాడంటే సంస్కృత ప్రాకృతాలలో ఆ నాలుగు భేదాలు చూపాలిగదా! మూడు విధాలు సంస్కృతమైతే ఒకే విధం ప్రాకృతమైతే ప్రాకృత భేదాలు

చెప్పినట్లు కాదు గదా! జాతిభాష సంస్కృత ప్రాకృతాలతో రెండు విధా లన్నప్పుడు దానికి సంస్కృతంగా పరిగణన చేస్తారా? ప్రాకృతంగా పరిగణన చేస్తారా? రెండు విధాలుగానూ పరిగణించుతారా అసలు పరిగణించరా! జాతి భాషఅంటూ ఒక భేదాన్ని పేర్కొన్నప్పుడు దాన్ని తప్పక పరిగణించ వలసే ఉంటుంది. జాతిభాషగా సంస్కృత ప్రాకృతాలకు రెండిటికీ పరిగణ నగా కాక ఒక్కదానికే గ్రహించవలసి ఉంటుంది. అయినప్పుడు జాతిభాషను సంస్కృతంగా పరిగణిస్తామా ప్రాకృతంగా పరిగణిస్తామా? నిజానికి జాతి భాష ద్వివిధం కాదు. "ద్వివిధా జాతిభాషా చ" అన్న పాఠం గ్రహించ డంతో ఈ చిక్కువస్తుంది. వివిధ శబ్దమే అక్కడ సరైన పాఠం. "జాతి భాషాశ్రయం పాఠ్యం ద్వివిధం సముదాహృతం" అన్నప్పుడు కూడా ద్వివి ధంకాదు. వివిధమే పరిగ్రాహ్యం అయినప్పుడు జాతిభాష ప్రాకృత నిర్దేశ కమై ఆ ప్రాకృతాలు వివిధా లన్నాయనీ అవే మాగధ్యాది సప్తప్రాకృత భాషలనీ ఆ తర్వాతి వివరణంవల్ల తేటతెల్లమవుతుంది. సంస్కృత ప్రాకృత భాషలు నాలుగు విధాలనడంలో సంస్కృతం నాలుగు విధాలు ప్రాకృతం నాలుగు విధాలు అనైనా అర్థం చెప్పుకోవాలి. లేదా సంస్కృతం రెండు విధాలు ప్రాకృతం రెండు విధాలు మొత్తం నాలుగు విధాలు అనైనా అర్థం చెప్పుకోవాలి. సంస్కృతం వాలుగు విధాలు ప్రాకృతం నాలుగు విధా లని భరతుడు చెప్పాడనడానికి అవకాశం బొత్తిగా లేదు. సంస్కృతాన్ని నాలుగు విధాలుగా అతడు ఉపపాదించనే లేదు. పేర్కొననేలేదు. కాబట్టి సంస్కృతం రెండు విధాలు ప్రాకృతం రెండు విధాలు మొత్తం నాలుగు విధాలన్న అర్థాన్ని ఆశ్రయించక తప్పదు. కాగా అతిభాష - ఆర్యభాష- జాతిభాష - యోన్యంతరీ భాషలలో మొదటివి రెండూ సంస్కృత భాషా భేదాలు తర్వాతవి రెండు ప్రాకృత భాషా భేదాలు. అత్యార్యీ భాషల్లో (సంస్కృతానికి సంబంధించి. భేదాలుండే అవకాశం ఉన్నది. జాతియో న్యంతర భాషల్లో (ప్రాకృతాలకు సంబంధించి) భేదాలుంచే చెప్పడానికి అవకాశం ఉన్నది. సంస్కృతం చెప్పడానికి సంబంధించి అటి భాషలోనూ ఆర్యభాషలోనూ ఇతర భేదాలేమి లేవు కాబట్టి వాటి సంగతి భరతుడు ప్రస్తావించలేదు. జాతి భాషల్లో భేదాలున్నవి. యోన్యంతరీ భాషల్లోనూ

భేదాలున్నవి. యోన్యంతరీ భాషలోనూ భేదాలున్నవి. మాగధ్యాది సప్త ప్రాకృత భాషా భేదాలూ జాతి భాషా భేదాలు శాకార్యాది సప్తప్రాకృత విభాషా భేదాలూ యోన్యంతరీభాషాభేదాలు యోగ్యంతరా భాషా భేదాలు భరతుడు గుర్తించ గలిగినంతవరకు సప్తభాషలే కాని అవి సప్త సంఖ్యకే పరిమితంకావు. పెక్కు ప్రాంతాలలో బహ్వారణ్యాలలో భిన్న భిన్న రూపాలలో ప్రత్యేక భాషలనేకం ఉండి ఉండవచ్చును. వాటినన్నింటిని గుర్తించడం లెక్కించడం భరతునికి సాధ్యం కాలేదు. అందుకే భరతుడు "అత్రనోక్తంమయా యచ్చలోకా ద్గ్రాహ్యం బుధై స్తు తత్" (నాట్య 17 అధ్యా. 62 శ్లో.) "ఇక్కడ నేడును చెప్పక విడిచినవాటిని లోకంలోనుంచి బుధులు గ్రహించాలి" అని పేర్కొన్నాడు. ఇంతకు ముందు నేను పోర్కొన్నట్లు జాతి భాషా భేదాన్ని కేవలం ప్రాకృత నిర్దేశంగానే గ్రహించక శ్రీ అప్పారావు చెప్పినట్లు "సంస్కృత ప్రాకృత భేదాలతో జాతి భాష రెండు విధా" లన్న పద్ధతినే గ్రహించినట్లయితే "సంస్కృత ప్రాకృతాలు నాలుగు విధా" లన్న భరతుని వాక్యాని సామంజస్యాన్ని గాని, సార్థక్యాన్ని గాని, సమన్వయాన్నిగాని సమకూర్చలేము. మీమ మిక్కిలి అన్వయం కుదేలు పాలై నిరర్థకం కావడం మాట అటుంచి అపార్థాలు రావడానికి అవకాశం యెంతైనా ఉన్నది. (తెలుగునాట్యశాస్త్రంలో అశాస్త్రీయంగా దోపఁజుట్టాలైన విషయాలు చాలా ఉన్నాయి. మరి ముద్రణలోనైనా విషయపరిమర్శ విచేచనాశక్తి గలవారిచేత పరిష్కరింపించి ముద్రించడం చాలా అవసరం.) కాగా శ్రీ అప్పారావు వ్రాసిన వ్యాఖ్య సరికాదు.

భరతుడు ప్రాకృత పాఠ్యాన్ని వివరించుతూ అవి సమాన విభ్రష్ట దేశీ భేదాలతో భాషాభాగాలు త్రివిధాలుగా పేర్కొన్నాడు కాని సమాన విభ్రష్ట శబ్ద స్వరూపాన్ను వివరించిన పద్ధతిలో దేశీ శబ్ద స్వరూపాన్ని వివరించిన శ్లోకాలు లభ్యం కాలేదు. కాబట్టి భరతునినాటి ప్రాకృతాల్లోని దేశి యెటువంటివో నాట్యశాస్త్రంవల్ల బోధపడడానికి అవకాశం లేదు అని తేలుతున్నది. ఈ పంక్తిలలో "అతి ఊర్ధ్వం ప్రవక్ష్యామి దేశభాషా వికల్పకం" అన్నప్పడున్న దేశభాషా శబ్దం ఆంధ్రం ఒక దేశభాష అరవం ఒక దేశభాష-హిందీ ఒక దేశభాష-కన్నడం ఒక దేశభాష అనుకొన్నట్లు

గానే సామాన్య ప్రాకృత భాషా వాచకంగానే ప్రయోగింపబడింది గాని సమాన విభ్రష్టదేశీ భేదాలలో దేశీ భాషా భాగార్థంతో నిర్దేశింపబడలేదు.

భరతుడు ప్రాకృతభాషలో సమాన విభ్రష్ట దేశీభాషాభాగాలను మూడిటినే పోల్కొన్నా గ్రామ్యాన్ని ప్రత్యేకంగా పేర్కొనకపోయినా అతని దృష్టిలో గ్రామ్యం లేదనడానికి అవకాశంలేదు. ఆంధ్రాది దేశభాషల్లో యేవిధంగా తత్సమ తద్భవ దేశి గ్రామ్యభేదాలున్నాయో ఆ విధంగానే ప్రాకృతాల్లోనూ గామ్యభాషా భాగమున్నది. ప్రాకృతభాషా భాగాలు పేర్కొంటూ భరతుడు చెప్పిన

త్రివిధం తచ్చ విజ్ఞేయం నాట్యయోగే సమాసతః
సమానశబ్దైర్విభ్రష్టః దేశీగం మథాపివా

అన్న శ్లోకానికి శ్రీ అప్పారావుగారు తెలుగుభాష్యం "నాట్యప్రయోగ మందు ప్రాకృతపాఠ్యము సంగ్రహముగా మూడు విధములు-సమానము (తత్సమము) విభ్రష్టము (తద్భవము), దేశీగతము (దేశి లేదా గ్రామ్యము)" అని వ్రాశారు. దేశిభాషా భాగాన్నే గ్రామ్యంగా పేర్కొనడం ఆలోచించ వలసిన విషయం-తత్సమ తద్భవదేశిపదముల స్వరూపాల్ని (తత్సమాన్ని తద్భవ స్వరూపంగా కాక తద్భిన్నంగా) భిన్నంగా ఉచ్చరించితే అవి గ్రామ్యాలవు తాయి. దేశిపదమైనా సహజాకృతి స్వరూపానికి విభిన్నంగా వ్యవహృతమైన ప్పుడే గ్రామ్యమవుతుందిగాని సలక్షణమైన దేశిపదం గ్రామ్యంకాదు. అందుకే ఆంధ్రాది భాషల లాక్షణికులు తత్సమ తద్భవదేశులకు భిన్నమైనది గానే గ్రామ్యాన్ని పేర్కొన్నారు. వాస్తవానికి భరతుడు ప్రాకృతభాషా భాగాలను సమాన విభ్రష్టదేశులు మూడుగానే పేర్కొన్నప్పటికీ తద్భిన్నంగా గ్రామ్యం లేవనడానికి మాత్రం అవకాశంలేదు. పైగా దేశియే గ్రామ్య మన డానికి బొత్తిగా అవకాశంలేదు. భరతుడెక్కడా దేశిని గ్రామ్యంగా పేర్కొన లేదు సరిగదా ఒకానొక సందర్భంలో గ్రామ్యం అపరిగ్రాహ్యమన్న విష యాన్ని ధ్వనింపజేశాడు.

మార్గ - దేశి

నాట్యశాస్త్రం ముప్పై ఆరవ అధ్యాయంలో నాట్యావతరణాన్ని వివరిస్తూ నటులు ఋషులచేత శాపగ్రస్తులవడాన్ని భరతుడు యీ క్రింది శ్లోకాల్లో వర్ణించాడు.

.....చైవమాద్య మేతన్మహీతలే
వక్తవ్యం సర్వమేతద్ధి సశక్యం హినిగూహితమ్॥
సర్వమేత త్తయా సర్వే నాట్యవేద మదాన్వితాః
సర్వలోక ప్రహసనై ర్వాద్యం తేనాద్యసంశ్రయే
కస్యచి త్త్వథ కాలస్య శిల్పకం ।గామ్యధర్మకమ్
ఋషీణాం న్యంగకరణం కుర్వద్భిర్గృహ సంశ్రయమ్॥
అగ్రాహ్యం సుదురాచారం గ్రామ్యధర్మ ప్రవర్తితమ్
నిష్ఠురం చా ప్రశస్తంచ కావ్యం సంసద్వియోజితమ్॥
తచ్ఛ్రుత్వా మునయస్సర్వే భీమరోషం ప్రకంపితాః
ఊచుస్తాన్నరతాక్రుద్ధా నిందయంత ఇవాగ్నయః॥

(27-31. శ్లో)

(ఇక నాట్యం) భూలోకంలో యెట్లా అవతరించిందో వివరిస్తాను. దీనిని మీరు చెప్పకుండా దాచడం సమంజసం కాదు. ఈ నా తనయులందరూ నాట్యవేద మవయుక్తులై నాట్య సంశ్రయాలైన ప్రహసనాలతో సర్వలోకాన్ని బాధించ మొదలు పెట్టారు. ఒకానొకప్పుడు వారు గ్రామ్యధర్మ ప్రవర్తితయూ ఋషులను హేళనం చేసేది అయిన ఒక నాట్యాన్ని నిర్మించారు. అగ్రాహ్యమూ దురాచార యుక్తమూ గ్రామధర్మ ప్రవర్తితమూ నిష్ఠురమూ అప్రశస్తమూ అయిన ఆ కావ్యాన్ని పరిషత్తులో ప్రయోగించారు. ఆ విషయంవిని ఋషులంతా రోషప్రకంపితులై భరతుల నందరినీ దహించి వేయగల అగ్నులవలే క్రుద్ధులై యీ విధంగా పలికారు–అని పైశ్లోకాలభావం.

భరతుని దృష్టిలో దేశిపరిగ్రాహ్యమే!

ఈ సందర్భంలో భరతుడు గ్రామ్య శబ్దాన్ని ప్రయోగించాడు. గ్రామ్యధర్మ ప్రవర్తితమైన నాట్యం తద్రూపంగా గ్రామధర్మ ప్రవర్తిత

పదాత్మక సంగీతాదులన్నీ అగ్రాహ్యాలు అనాచార యుక్తాలు అప్రశస్తాలు అని భరతుడు పేరొక్కన్నాడు. నృత్యం దృష్టితో పరిశీలించినప్పుడు దేశిగా పేరొక్కనబడింది మహేశ్వర ప్రవర్తితమైన నృత్తం - పరమేశ్వరుని ఆజ్ఞ మీద బ్రహ్మప్రార్థనానుసారంగా శివ సూచన ప్రకారం తండువుని ఉపదేశంతో భరతుడు నృత్తాన్ని గ్రహించి ఈశ్వర నిర్మితమైన నృత్తాన్ని బ్రహ్మ నిర్మితమైన నాట్యాన్ని కలిపి నృత్యాన్ని సృష్టించాడు. దేశియైన నృత్తం తద్రూపంగా దేశిసంగీతాదులు పరిగ్రాహ్యాలైనప్పుడు దేశికి అగ్రాహ్యత్వ అశ్రావ్యత్వ దురాచారత్వాదులు లేవుగదా! భరతుని దృష్టిలో దేశిపరిగ్రాహ్యమేగాని అపరిగ్రాహ్యం కాదు. గ్రామ్య ధర్మ ప్రవర్తితమైన దేదైనా అపరిగ్రాహ్యమే. గ్రామజనులకు సంబంధించినది గ్రామ్యమన్నమాట నిజమే. కాని గ్రామములందున్న వారంతా గ్రామ్యధర్మ ప్రవర్తితులుకారు. అగ్రామ్యమైన శిష్టధర్మ ప్రవర్తితులు కూడా ఉండడానికి అవకాశం ఉన్నది. ఈ విషయాన్ని భరతుడు సైతం గమనించక పోలేదు.

అతిభాషాతుదేవానా మార్యభాషాతు భూభుజామ్
సంస్కార సాధ్యసంయుక్తా సమ్యగ్ గ్రామ ప్రతిష్ఠితా॥
వివిధా జాతిభాషాచ ప్రయోగేసముదాహృతా
ప్లేచ్ఛశబ్దోపచారాచ భారతం వ్యవమాశ్రితా॥

(నాట్య 17 అధ్యా 27-23)

అన్న సందర్భంలో భరతుడు ఆర్యభాష సంస్కార పాధ్యసంయుక్తమై సమ్యగ్గ్రామ ప్రతిష్ఠితమైనదన్నాడు. (దీనిని పైనున్న ఆర్యభాషకు సమన్వయించడం కంటే క్రింనవున్న జాతిభాషతో సమన్వయించడం మరింత సామంజస్యాన్ని సమకూర్చుతుంది) అంటే గ్రామాల్లో శిష్టజన ప్రతిష్ఠితమైనదని భావం. కాగా గ్రామంలో శిష్టులకు అశిష్టులకు ఇరువర్గాలవారికీ స్థానమున్నదని స్పష్టపడుతున్నది. అయినప్పుడు సమగ్రామ ప్రతిష్ఠితమైనదే గ్రామ్యం కాదుగదా! యింక దేశియే గ్రామ్యమన్న సంగతికి తావెక్కడ? దేశియైన వృత్తాన్ని పరిగ్రహించి మార్గమైన నాట్యంతో సమ్మేళనం చేసిన భరతుడే అగ్రాహ్యం దురాచార యుక్తమై అశ్రావ్యమై గ్రామ్యమైనదాన్ని దేశిగా

పేర్కొంటూడా? వాస్తవానికి భరతుడెక్కడా దేశికి పర్యాయ పదంగా గ్రామ్యపదాన్ని ప్రయోగించలేదు. కాబట్టి ప్రాకృత భాషా విభాగమైన దేశిని గ్రామ్యంగా పేర్కొనడంలో ఔచిత్యం కనపడదు.

ఈశ్వర సృష్టి అయిన నృత్తం

నాట్యోత్పత్తి కథననుసరించి బ్రహ్మ నిర్మితమైన నాట్యంకంటే ఈశ్వర సృష్టి అయిన నృత్తమే మొదటిదన్న విషయం సుస్పష్టం. బ్రహ్మ సమక్షంలో భారతి-సాత్వతి-ఆరభటి అనే త్రివృత్తులతో సమాశ్రితమైన నాట్య ప్రదర్శనం భరత బృందం చేయగా

అథాహమాంసుర గురుః కైశికీ మపియోజయ॥
యచ్చతస్యాః క్షమం ద్రవ్యం తద్బ్రూహి ద్విజ సత్తమ
(1 అధ్యా. 42-43 శ్లో.)

అని బ్రహ్మ భరతునికి కైశికీవృత్తిని నైతం నాట్యంలో కలపవలసిందని ఆజ్ఞాపించినట్లు ఆ తరవాత భరతుడీ క్రింది విధంగా విజ్ఞాపన చేసినట్లు భరతుడే వివరించాడు.

ఏవంతే నాస్మాభి హితః ప్రయుక్తశ్చమయా ప్రభుః
దీయతాం భగవన్ ద్రవ్యం కైశికాఖ్యః సంప్రయోజకమ్॥
నృత్తాంగహార సంపన్నా రసభావ క్రియాత్మికా
దృష్టామయా భగవతో నీలకంఠస్య నృత్యతః॥
కైశికీవృత్తి నైపథ్యా శృంగార రస సంభవా
అశక్యా వురుషైస్సాధు ప్రయోక్తుంస్త్రీ జనాదృతే॥
(1 అధ్యా. 43-48 శ్లో.)

"ఓ భగవంతుడా! కైశికీ వృత్తి ప్రదర్శించడానికి తగిన సాధనాలను యివ్వు. ఇదివరకు భగవంతుడైన నీలకంఠుడు ఆనంద నృత్తంచేస్తూఉండగా అంగహార సంపన్నం రసభావ క్రియాత్మకం అయిన కైశికీ ప్రయోగాన్ని

చూచాను. మధురమైన వేషరచనతో ఈ కైశికిని నాట్యంలో ప్రయోగిస్తే శృంగార రసాభివ్యక్తికి కారణమవుతుంది. కాని స్త్రీల సహాయం లేకుండా పురుషులు కైశికీ ప్రయోగం చెయ్యలేరు." అని పేర్కొన్నాడు.

ఈ సందర్భంలో మహేశ్వరుడెప్పుడో ఆనంద నృత్తంచేస్తూ కైశికీ ప్రయోగం చేయగా తాను చూచినట్లు భరతుడు చెప్పడంచూస్తే నృత్తమే మొదట సృజింపబడినట్లు స్పష్టపడుతున్నది.

మహేశ్వరుని సమక్షంలో భరత బృందం నాట్యప్రదర్శనం చేసిన తరువాత బ్రహ్మనుద్దేశించి

అహో నాట్య మిదం సమ్యక్ త్వయాసృష్టం మహామతే
యశస్యంచ శుభార్థంచ పుణ్యం బుద్ధివివర్ధనమ్
మయాఽపీదం స్మృతం నృత్యం సంధ్యాకాలేషు నృత్యతా
నానాకరణ సంయుక్తై రంగవారైర్విభూషితమ్
పూర్వరంగ విధావస్మిం స్త్వయానమ్యక్ ప్రయోజ్యతాం
వర్ధమానక యోగేషు గీతేష్వా సారితేమచ
మహాగీతేషు చైవార్థాన్ సమ్యగౌవాభినేష్యసి
యశ్చాయం పూర్వరంగస్తు త్వయాశుద్ధః ప్రయోజితః
పతద్విమిశ్రితశ్చాయం చిత్రోనామ భవిష్యతి—

(4. అధ్యా. 12-16 శ్లో.)

అంటూ మహేశ్వరుడు పలికిన పలుకులు నైతం నాట్యంకంటే యెంతగానో ముందు నృత్తం సృష్టించబడిందని స్పష్టపడుతున్నది. దీనికి భిన్నంగా శార్ఙ్గదేవుడు తన సంగీత రత్నాకరంలో "మార్గగీతం పురైవాసీత్" అని అనాది "సంప్రదాయం గాంధర్వ" మని పేర్కొనడం "అనాది సంప్రదాయ మిత్యనేన గాంధర్వస్య వేదవదపౌరుషేయత్వ మితిసూచితం భవతి" అని కల్లినాథుడు వ్యాఖ్య చేయడం చూస్తే దేశిసంగీతం తర్వాతిదని గాంధర్వం అంటే మార్గసంగీతం అతి ప్రాచీనమైనదని తేలుతున్నది. శార్ఙ్గదేవాదుల

అభిప్రాయం ప్రకారంచూస్తే మార్గ సంగీతం అత్యంతం ప్రాచీనమనుకొన్నప్పుడు మార్గనృత్యం అంటే నాట్యం - నృత్తంకంటే ప్రాచీనమైనదని బోధపడుతుంది. (దేశి-మార్గాలైన నృత్త నాట్యాల ప్రాచీనత అప్రాచీనతలకున్న ప్రాధాన్యం మరొక సందర్భంలో వివరిస్తాను.) దేశి-మార్గాలలో ఏది ప్రాచీనమో యేది అర్వాచీనమో యేదై తేనేమిగాని నాట్యశాస్త్రాన్నిబట్టి తదితర శాస్త్రాలనుబట్టి దేశియైన నృత్తాన్ని మహేశ్వరుడు సృష్టించాడనీ మార్గమైన నాట్యాన్ని బ్రహ్మ సృష్టించాడనీ తేటతెల్లమవుతున్నది. నృత్యానికి సంగీతానికి అవినాభావసంబంధ మున్నది. నృత్య సంగీతాలకు భాషతో అవినాభావసంబంధ మున్నది. నృత్యసంగీత భాషలకు ఛందస్సుతో అవినాభావ సంబంధ మున్నది. కాగా దేశియైన నృత్తాన్ని సృష్టించిన పరమేశ్వరుడే దేశినృత్తానికి సంబంధించి దేశి సంగీతాన్ని దేశిభాషను దేశి ఛందస్సును కూడా సృష్టించాడని చెప్పకతప్పదు. ఇదేవిధంగా మార్గమైన నృత్యాన్ని అంటే నాట్యాన్ని సృష్టించిన బ్రహ్మయే మార్గనృత్యానికి సంబంధించిన మార్గసంగీతాన్ని (గాంధర్వాన్ని) మార్గ (సంస్కృత) భాషను, మార్గ (సంస్కృత) ఛందస్సును కూడా సృష్టించాడని చెప్పక తప్పదు. దేశిభాషయైన తొలిప్రాకృతానికి దేశిఛందస్సుకూ సృష్టికర్త పరమేశ్వరుడు కాగా సంస్కృత భాషకూ సంస్కృతఛందస్సుకూ సృష్టికర్తబ్రహ్మగా గోచరమవుతున్నది. అయితే వ్యాకరణకర్తలు ఛందశ్శాస్త్రకర్తలుచెప్పే భాషాఛందస్సుల ఉత్పత్తికథనం వైవిషయాలకు విభిన్నంగా కానవస్తుంది. పాణినిమహర్షి శిష్యప్రణీతమైన శిక్షలో

యేనాక్షర సమామ్నాయ మధిగమ్య మహేశ్వరాత్
కృత్స్నం వ్యాకరణం ప్రోక్తం తస్మై పాణినయేనమః

అనీ, నందికేశ్వర కృతకాశికలో

నృత్తావసానే నటరాజో ననాదఢక్కాం నవపంచవారమ్
ఉద్ధర్తుకామః సనకాది సిద్ధానేతద్విమర్శే శివసూత్రజాలమ్

అనీ పేర్కొనడం చూచినా అఇఉణ్ ఇత్యాది సూత్రాలతర్వాత "ఇతి మాహేశ్వరాణి సూత్రాణ్యణాది సంజ్ఞార్థాని"అని భట్టోజీదీక్షితులు వ్రాయడం

చూచినా సంస్కృతభాషాశరీరాలను వెలువరించినవాడు మహేశ్వరుడే నని పిస్తుంది.

ఛందోజ్ఞానమిదం పురాత్రిణయనా లేభేశుభం నందిరాట్
తస్మాత్ప్రాప సనత్కుమారకతో స్వ్యన్తనీతో వాకృతిః
తస్మాద్దేవ పతి తతః ఫణిపతి స్తస్యానుజః పింగళ
స్తచ్ఛిష్యైర్మునిభిర్మహోత్మభిరదంభూమౌ ప్రతిష్ఠాపితమ్

ఇత్యాది సాహిత్యరత్నాకరాదుల వాక్యాలనుబట్టి సంస్కృత ఛందస్సును మహేశ్వరసృష్టిగానే రూపొందినట్లు తెలుస్తుంది. పరస్పర విరుద్ధాలుగాఉన్న యీఛందోభాషా సృష్టికర్తలవిషమై యిదిమిత్థమని నిర్ణయంచెయ్యడం సాధ్యమయ్యే విషయంకాదు. వేదాలు అపౌరషేయాలు. చతుర్వేదాలు బ్రహ్మ చతుర్ముఖాలనుండి వెలువడినాయి. అన్న విశ్వాసా న్ననుసరించి సంస్కృత భాషా సృష్టికర్తృత్వంతోపాటు భాషాఛందస్సులకున్న అవినాభావసంబంధాన్ని పురస్కరించుకొని సంస్కృతచ్ఛందస్సృష్టి కర్తృత్వంసైతం బ్రహ్మ పరమై నిలుస్తుంది. నాట్యశాస్త్రాన్నిబట్టి చూస్తేమాత్రం దేశినృత్యానికి దేశి సంగీతానికి దేశి భాషాఛందస్సులకు సృష్టికర్త పరమేశ్వరుడనీ (సంస్కృత) మార్గనృత్య సంగీతాలకు (సంస్కృత) మార్గభాషా ఛందస్సులకు సృష్టికర్త బ్రహ్మయేననీ స్పష్టపడుతుంది. పరమేశ్వరుని సూచనానుసారంగా బ్రహ్మ దేవుని ప్రార్థనపై ఈశ్వరాజ్ఞతో తండువువలన అభ్యసించిన దేశినృత్యాన్ని భరతుడు బ్రహ్మసృష్టించిన మార్గనృత్యంతో (నాట్యంతో) సమ్మేళనం చేసినట్లు నాట్యశాస్త్రంవల్లనే తెలుస్తున్నదిగదా! దీన్నిబట్టి దేశి-మార్గభేదాలతో భిన్న భిన్నాలుగా అవతరించిన నృత్తనాట్యాలు భరతుని హస్తాలలోనే సాంకర్యం చెందినట్లు తెలుస్తుంది. నృత్తనాట్యాలు సాంకర్యంచెందినవంటే వాటితో అవినాభావసంబంధం కలిగిఉన్న దేశి-మార్గాలైన సంగీత ఛ్ఛందోభాషలుసైతం సాంకర్యం చెందినట్లు చెప్పవలసివస్తుంది. కవితాపరంగా మార్గ-దేశికవితా స్వరూపాలనిర్ణయానికి నృత్యగానాలతో మనకు ప్రస్తుతం పనిలేదు. భరతుని నాట్యశాస్త్రంలో దేశినృత్యానికి (నృత్తం) మార్గనృత్యానికి (నాట్యం) సంబంధించిన విషయాలు విడివిడిగానే లభ్యాలైనాయి. కాని సంగీతవిషయకం

మార్గ - దేశి

గానూ ఛందోవిషయకంగానూ దేశి భేదాలు సుస్పష్టంగా వివరంగా లభ్యం కాలేదు. భాషాపరంగా సంస్కృతపాఠ్యమూ కొంతకొంతగా దేశభాషలైన ప్రాకృతపాఠ్యమూ (వివిధాలైన ప్రాకృతభేదాలు భరతుడు పేర్కొన్నవి నామమాత్రాలుగా లభ్యాలైనా నాట్యశాస్త్రంలో భాషాస్వరూపంతో లభ్యం కాలేదు.) లభించాయిగాని ప్రాకృత భాషావిభాగమైన ముఖ్యమైన దేశి స్వరూపం మనకు చేజిక్కనేలేదు. ప్రాకృతం సమాన-విభ్రష్ట-దేశి భేదాలతో త్రివిధాలన్న భరతుడు దేశి భాషాభాగాన్ని వివరించకుండా ఉంటాడనలేము కాబట్టి తత్సంబంధమైన శ్లోకాలు మనకు లభ్యం కాలేదనుకొనవలసి వస్తుంది. భరతుడు ఛందఃపరాలుగా మార్గ (సంస్కృత) ఛ్ఛందస్సుకు సంబంధించి ఉక్తాదిచ్ఛందస్సులను ఆయా వృత్తాలను లక్షణ లక్ష్యాలతో వివరించినట్లు ప్రస్తుతనాట్యశాస్త్రంవల్ల స్పష్టంగానే తెలుస్తున్నది. కాని దేశి ఛ్ఛందస్సులకు సంబంధించిన వివరం బొత్తిగా లభ్యంకాలేదు. నాట్యశాస్త్రం ముప్పైరెండవ అధ్యాయంలో

భాషాది సౌరసేనీంతు ధ్రువాయాం సంప్రయోజయేత
యదాపిమాగధీ యత్ర కర్తవ్యం నర్కుటంతథా

(32 అధ్యా. 390)

ధ్రువల్లో సామాన్యంగా శౌరసేనీభాషనే ప్రయోగించాలి. నర్కుటంలో మాగధీభాషనే ఉపయోగించాలంటూ భరతుడు చేసిన నియమంచూస్తే ధ్రువలన్నీ దేశిచ్ఛందనుల తీరులుగలవే నన్నభావం కలుగుతుంది. ఈ అధ్యాయంలోనే పేర్కొన్న యితర మాత్రాచ్ఛందస్సులు-శీర్షకాదుల ఛేదాలన్నీ దేశీయాలే నన్నభావం వెల్లడించినవారు లేకపోలేదు. నృత్త-నాట్యాల కలయికతో మార్గ-దేశి సంగీతచ్ఛందోరీతులకేకాక భాషలకున్నైతం సాంకర్యం యేర్పడిందా అన్న సందేహం కలగకమానదు. కాగా.

తండులాలు గృహమందు నసంతి తీండికైతె పదిమంది వసంతి

ఇత్యాది మణిప్రవాళకవితా భాషవలెనే సంస్కృత ప్రాకృతభాషా సాంకర్య స్వరూపం సైతం భరతుని కాలానికే యేర్పడిందనిపిస్తుంది.

మార్గ - దేశి

దివ్యానాం సంస్కృతాఙ్గానాం ప్రమాణైస్తు విధీయతే
అర్ధ సంస్కృతమేవంతు మానుషాణాం ప్రయోజయేత్॥
యేత్వాపమ్య కృతాదివ్యా యదితేషాం ప్రయోగసః
ప్రవేశే నాటకపిస్యా చ్ఛ్రుణులేషాం సమాశ్రయమ్

(22. అధ్యా. 391-392)

అంటూ భరతుడు "సంస్కృతాన్ని దివ్యులకు అర్ధసంస్కృతాన్ని మనుష్య స్వరూపంచాల్చిన దివ్యులకు ప్రయోగించాలని వేరొక్కనడం చూస్తే నాటి సంస్కృత ప్రాకృతాలు సాంకర్యంచెందిన మణిప్రవాళ భాషనే అర్ధ సంస్కృతంగా వేరొక్కన్నాడా అనీ అనిపిస్తున్నది. నృత్తనాట్యాల సమ్మేళనంతో దేశి-మార్గ భాషాచ్ఛందస్సుల సమ్మేళనంకూడా జరిగి ఉంటుందనిపించడంలో సందేహంలేదు. నృత్తనాట్యాల సమ్మేళనంచేసి అటు పరమేశ్వర నృత్త శాస్త్రవిషయాలను ఇటు పరమేష్ఠి నాట్యశాస్త్రవిషయాలను కలిపి నాట్య శాస్త్రాన్ని సృష్టించడంతో అదివొక బృహత్తర శాస్త్రంగా రూపొందినవనే చెప్పవచ్చు. అభినవగుప్త బహురూప మిశ్రాదులు నాట్యశాస్త్రం అరువేల శ్లోకములుగల గ్రంథమని వేరొక్కన్నారు.

కాని "బహురూపమిశ్రుడే సమాప్య తేహి నాట్యఞ్జైరంకావతార ఇష్యతో ఇతిద్వావశ సహస్రీకారః" అని పలికినవుడు పంద్రెండువేల సూత్రములతో ఇంతకన్న ప్రాచీనకాలమున ఈ శాస్త్రమున్నదని తెలియుచున్నదని శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు వ్రాసినమాటను త్రోసివేయడానికి వీలులేదు. పూర్వం పంద్రెండువేల శ్లోకాలతో ఉన్న యీ నాట్యశాస్త్రాన్ని ప్రయోగ సౌకర్యార్థం అరువేలకు సంక్షేపించారని శారదాతనయుడు

నాట్యవేదాచ్చ భరతాః సారముద్ధృత్య సర్వశః
సంగ్రహం సుప్రయోగార్హం మనునా ప్రార్థితావ్యధుః
ఏకంచ్వావశ సాహస్రైః శ్లోకైరేకం తదగ్రతః
షడ్భిశ్లోక సహస్రైర్యో నాట్యవేదస్య సంగ్రహః

అని పేరొక్కనడం కూడా నాట్యశాస్త్ర సంక్షిప్తత్వాన్ని పురస్కరించుట చెయ్యడమే. అత్యంత ప్రాచీనమైన నాట్యశాస్త్రంలో 36,000 శ్లోకాలున్నాయనీ, తర్వాత 12,000 కు పిదప 6,000 వేలకు దాన్ని సంగ్రహపరచినట్లు యామలాష్టక తంత్రం చెబుతున్నదని శ్రీ పి. ఎస్. శాస్త్రిగారు వ్రాశారు. "సదాశివుడు, బ్రహ్మ, భరతుడు అని ముప్పురు నాట్యశాస్త్రకర్తలు కలరనీ యీ మతత్రయమును విచేచించి బ్రహ్మమతమును ప్రతిపాదింపదలచి భరతుడీ నాట్యశాస్త్రాన్ని నిర్మించాడు" అని అభినవగుప్తు డనడంలో ఔచిత్యంకాని నాట్యశాస్త్రసృష్ట్యా సామంజస్యంకాని కనిపించదు. ప్రస్తుత భరతనాట్యశాస్త్రం కేవల బ్రహ్మమత వివేచనాయుక్తం కాదు. సదాశివుడే దేశి నృత్యాన్ని బ్రహ్మయే మార్గనృత్యాన్ని సృష్టించాడన్న దృష్టితో చూస్తే ప్రస్తుత నాట్యశాస్త్రం బ్రహ్మమత వివరణాత్మకమే అయితే కేవల మార్గ నృత్య(నాట్య)శాస్త్రంగా మాత్రమే అవతరించవలసి ఉన్నది. కాని ఆ విధంగా యీ గ్రంథం రూపొందనేలేదు. పై అభినవగుప్తుని వాక్యాన్నిబట్టి "సదాశివ భరతంలో 36 వేలు, బ్రహ్మభరతంలో 12 వేలు, భరతుని నాట్యశాస్త్రంలో 6 వేలు శ్లోకాలున్నాయని చెప్పవచ్చు"నని శ్రీ సు బ్రహ్మణ్య శాస్త్రి గారన్నారు. పరమేశ్వర పరమేష్ఠుల నృత్త నాట్యముల సృష్టికి తర్వాతనే అది భరతునికి పిదపనే యీ సదాశివాదుల గ్రంథా లవతరించాయంటే పరవా లేదుగాని యీ సదాశివుడే నృత్తాన్ని సృష్టించిన ఈశ్వరుడని బ్రహ్మ భరత శాస్త్రకర్తయైన బ్రహ్మయే నాట్యాన్ని సృష్టించిన అలు బ్రహ్మయని భావించితే మాత్రం చిక్కురాక తప్పదు మార్గసృష్టియైన (నాట్య) శాస్త్ర పరంగా బ్రహ్మ 12 వేల శ్లోకాలను మాత్రమే సృష్టించాడనీ దేశిసృష్ట్యా (నృత్త) శాస్త్రపరంగా పరమేశ్వరుడు దానికి రెట్టింపుపైగా 36 వేల శ్లోకా లను సృష్టించేశాడనీ పస్పర్ధకు విరుద్ధంగా పేరొక్కనవలసి వస్తుంది. దేశినృత్య శాస్త్రకు చేసే మార్గనృత్యశాస్త్రం సన్నిధాలా బృహత్తరమైనదిఅయినందు వల్ల యీ శ్లోకసంఖ్యలు చిక్కుతెచ్చి పెట్టగలవనడంలో సందేహం లేదు. ఛందోరీతులుచూచినా సంస్కృత ఛందోరీతులకు ఫలానాచోటు హద్దు అని ఒక పరిమితి యేర్పడి ఉన్నా సంస్కృతఛందోరీతులతో దేశి ఛందోరీతులు

సగానికి సగం లొచ్చుపడతాయి. ఏమైతేనేమి పరమేశ్వర నిర్మితమైన నృత్తం–బ్రహ్మసృష్టి అయిన నాట్యం - యీ రెండూ భరతుని చేతులలో ఏకమై విస్తృతంగాంచి బృహత్తరరూపం దాల్చిన నాట్యశాస్త్రం క్రమంగా సంక్షిప్త పరుచబడిందనే విషయం విస్పష్టం. ఆ సంక్షేపరూపం యేర్పరచడం లోనే ఛందోభాషాది విశేషాలకు చెందిన దేశివిషయాలు కొన్ని విలుప్తాలై పోయాయనీ మరి కొన్ని శిథిలాలై ఆసలు లభ్యమే కాలేదనీ మనం భావించ వలసివుంటుంది. అసలు భాషాపరంగా గాని - ఛందఃపరంగా గాని-సంగీత పరంగా గాని - దేశీయతా ముద్రతో (మార్గ) సంస్కృతేతరమైన విశిష్టస్వరూపానికి స్థానం వున్నదా లేదా అన్న విషయం మున్ముందు పరిశీలింపబడుతుంది.

భాషా ఛందస్సులకున్న స్థానం

కవితాపరంగా మనకు మార్గ-దేశి కవితా స్వరూపాల నిర్ణయంలో ప్రస్తుతం నృత్యగానాల దేశి-మార్గ భేదాల ఆవశ్యకతలేదు కాబట్టి మార్గ-దేశిపరంగా భాషాఛందస్సులకున్న స్థానాన్ని పరిశీలించుదాము కేవలం దేశి భాషలో దేశి ఛందోమయంగా నిర్మితమైన కవిత్వమే దేశికవిత అనబడుతుంది. మార్గ (సంస్కృత) భాషలో మార్గచ్ఛందస్సులో నిర్మితమైన కవిత్వమే మార్గ కవిత అనబడుతుంది. తొలుత రూపందాల్చిన యీ దేశి-మార్గకవితా స్వరూపాలున్నవే యివి అచ్చంగా యెంతగా భాషాపరాలో అంతగా ఛందఃపరాలుగా కూడా నిలచాయి. కాని దేశిభాషతో (సంస్కృత) మార్గచ్ఛందస్సులో కవిత నల్లడానికి అవకాశం ఉన్నది. ఇదేవిధంగా సంస్కృత భాషలో దేశి ఛందస్సులో కూడా కవిత నల్లవచ్చు. కాబట్టి దేశి-మార్గ కవితా స్వరూపాల నిర్ణయంచెయ్యడానికి మనం భాషను మాత్రమే ఆశ్రయించవలసిఉన్నది దీన్ని కాదని ఛందఃపరంగానే మార్గ-దేశి కవితా స్వరూపాలను నిర్ణయించవలిస్తే సంస్కృతభాషలో దేశిచందస్సులో సృజించబడిన కవిత దేశికవిత కాగా దేశి భాషల్లో సంస్కృత (మార్గ) ఛందస్సులో అవతరించిన కవిత మార్గకవిత (సంస్కృత కవిత)గా చెల్లుబాటవుతుంది. కాబట్టి మార్గ-దేశి కవితా స్వరూపాల నిర్ణయంలో భాషల నాశ్రయించవలసిన అవసరం తప్పనిసరి కాగలదు.

మార్గ - దేశి

వాస్తవానికి తత్సమ తద్భవేతరమైన కేవల దేశిభాషలో రచియించ బడిన కవితలే దేశకవిత లవుతాయి కాని యిటువంటి కేవల దేశిభాషామయా లైన దేశివిభలు ప్రాకృతభాషా పరాలుగా భరతుని కాలంలోనే అపురూప మైనట్లు కనిపిస్తున్నది. ప్రాకృతభాష తత్సమ తద్భవదేశి భాషాభాగాలతో మూడు విధాలని భరతుడనడం యీ విధంగా మూడు విధాలైన భాషాభా గాలతో కూడిన ప్రాకృతాలను దేశభాషలనడం గమనించితే భరతునికి ప్రాచీన కాలంలోనే శౌరసేనీత్యాది సప్తవిధ ప్రాకృతాలలోను సంస్కృత భాషా పదాలు సమరూపంగా ప్రవేశించాయనీ తత్సమపద యుక్తాలైన ప్రాకృతాలనే దేశభాషలన్నారనీ స్పష్టపడుతుంది. దేశభాషాకవిత అన్నప్పుడు భాషాశబ్దాన్ని పరిత్యజించితే దేశసంబంధమైన కవిత అన్న అర్థంలో "దేశికవిత" అనే శబ్దం రూపొందుతుంది. సంస్కృత ప్రభావం తగలని కేవల దేశిచ్ఛందోభాషా కవితాపరంగా నిలిచిన "దేశికవితా" శబ్దం సంస్కృతభాషా చ్ఛందస్సుల ప్రభావం తగిలిన తర్వాత తత్సమరూపంగా వాటిల్లో కొంత దేశీత్వం ఉన్నం దువల్ల తత్సమ తద్భవాలు సమ్మిశ్రితమైనా సరే అది దేశికవితగానే పేర్కొన బడిందన్నమాట.

వృత్తి ప్రవృత్తులు – ఉపరూపకాలు

భరతుని నాట్యశాస్త్రంలో భాషాపరాలుగా వృత్తి ప్రవృత్తులు పేర్కొనబడినాయి. భారతి, సాత్వతి, ఆరభటి, కైశికీ వృత్తుల్లో భారతీవృత్తి వాగ్వ్యాపార ప్రధానమైనది. పురుషులు మాత్రమే ప్రయోగించదగిన యీ భారతీవృత్తిలో సంస్కృత భాషనే ప్రయోగించాలని భరతుడు చెప్పాడు.

యా వాక్ప్రధానా పురుష ప్రయోజ్యా
స్త్రీవర్జితా సంస్కృత వాక్యయుక్తా
నానామధేయై ర్భరతైః ప్రయుక్తా
సాభారతీనామ భవేత్తు వృత్తిః

(నాట్య. 20. అధ్యా 20)

భూలోకంలో వివిధ దేశాల్లోని వేషభాషాచారవార్తలను స్పష్టంగా తెలియజేసేది కాబట్టి ప్రవృత్తి అనబడిందనీ ఆవంతి, దాక్షిణాత్య, పాంచాలి ఓడ్రమాగధి అన్న నాల్గు విధాలతోఉన్న ప్రవృత్తి దేకవేష భాషాచారాదుల ననుసరించి వైవిధ్యం కలిగి ఉంటుందని భరతుడు ఈ క్రింది విధంగా వివరించాడు.

చతుర్విధా ప్రవృత్తిశ్చ ప్రోక్తానాట్యప్రయోక్తృభిః
అవన్తీదాక్షిణాత్యాచ పాంచాలీచౌడ్రమాగధీ॥

అత్రాహ-ప్రవృత్తి రితికస్మాత్-ఉచ్యతే-పృధివ్యాంనానా దేశవేష-భాషాచారవార్తాః ఖ్యాపయతీతి ప్రవృత్తిః ప్రవృత్తిశ్చనివేవనైః. అతాఽహ-యథా పృధివ్యాం నానా దేశాస్సంతి కథ మాసాంచతుర్విధత్వమున్న న్నమ్, సమానలక్షణశ్చాసాంప్రయోగ ఉచ్యతే-సత్యమేతత్సమాన లక్షణః ప్రయోగః - కింతు నానా దేశవేషభాషాచారోలోక ఇతిఽవృత్యాలోకాను మతేఽనువృత్తి సంక్షిప్తమస్యవయాచతుర్విధత్వ మభిహితం భారత్యారభటీ సాత్వతీ కైశికీచేతి. వృత్తి సంక్షితేష్వమీషు ప్రయోగేష్వభిరతాదేశాయతః ప్రవృత్తి చతుష్టయమభినివృత్తం ప్రయోగశ్రేష్ఠాదితః

(నాట్య. 13. అధ్యా. 316 పుట)

ఈ సందర్భంలో ప్రవృత్తులను భరతుడు వివరించిన దానికి మించి, (పైవచనానికి తర్వాత యేయే దేశస్థులు యేయే వృత్తులనాశయిస్తారో వివరించాడు.) ప్రాకృత భాషాభాగంలో పాత్రోచితమైన భాషగురించి పేర్కొన్న సందర్భంలో వివరించిన దానికి మించి దేశభాషా రచనా స్వరూపం గురించి మరేమి వివరాలు నాట్యశాస్త్రంవల్ల తెలియవు.

అయితే దాదాపు భరతుడు నాటి వాడేనని పించుకొన్న కోహలుడు ఉపరూపకాలను వివరించే సందర్భంలో వాటిల్లో మార్గ-దేశి భేదాలను పేర్కొన్నట్లు శ్రీ మానవల్లి రామకృష్ణ కవిగారు ఒక సందర్భంలో వివరించారు నాటిక, ప్రకరణిక, భాణిక, హాసిక, వ్యాయోగిని, డిమిక, కలోత్సాహవతి, చిత్ర, జుగుప్సిత, చిత్రతాల అనే పది ఉపరూపకాలు మార్గ

మార్గ - దేశి

పద్ధతికి చెందిన ఉపరూపకాలనీ-డోంబిక, భాణం, ప్రస్థానం శిద్గకం, భాణిక ప్రేగణం, రామక్రీడం, రాగకావ్యం, హల్లీసకం, భాణం, అనే పది ఉపరూపకాలు దేశిపద్ధతికి చెందిన ఉపరూపకాలనీ కోహలుడు వేరొక్కన్నట్లుకూడా శ్రీ రామకృష్ణకవిగారు వేరొక్కన్నారు. ఈ ఉపరూపకాలలో మార్గోపరూపకాలు, దేశ్యోపరూపకాలు ప్రత్యేక లక్షణాలతోపాటు ద్వివిధాలైన భాషా భేదాలను సైతం అనగా సంస్కృత-దేశి భేదాలను సైతం కలిగి ఉన్నాయనే చెప్పవలసి ఉన్నది అంటే మార్గపద్ధతికి చెందిన నాటికాదులైన పది ఉపరూపకాలలో తొలుత సంస్కృతభాషనే ప్రయోగించే వారనీ దేశిపద్ధతికి చెందిన డోంబికాది పది ఉపరూపకాలలో తొలుత దేశభాషలనే ప్రయోగించేవారనీ భావించవలసి ఉన్నదన్నమాట. మార్గోపరూపకాలైన నాటికాదుల లక్షణాలను వినియోగించి దేశభాషల్లో ఆయామార్గోపరూపకాలను సృష్టించడానికి అవకాశం ఉన్నది. ఇదేవిధంగా దేశ్యోపరూపకాలైన డోంబికాదుల లక్షణాలను వినియోగించి సంస్కృత (మార్గ) భాషలో ఆయా దేశ్యోపరూపకాలను సృష్టించడానికి అవకాశం ఉన్నది. కాబట్టి మార్గ-దేశి లక్షణ భాషాపరమైన యీ ఉపరూపక వ్యవస్థ సైతం లాక్షణికంగా కోహలని నాటికే తారుమారు చెందినాయని నిస్సందేహంగా చెప్పడానికి అవకాశం ఉన్నది. కాబట్టే తొలుత మార్గపరమై వెలసినదో దేశిపరమై వెలసినదో తెలియని నిఘంగా భాణికఅన్న ఉపరూపం కోహలుని మతంలో మార్గ-దేశి భేదాలలో రెండింటిలోనూ చేరినట్లు కనిపిస్తున్నది. కోహలుడు వేరొక్కన్న దశ మార్గోపరూపకాలలోను దశ దేశ్యోపరూపకాలలోను "భాణిక"కు స్థానం వున్నది. ఈ భాణిక తొలుత దేశ్యోపరూపమై మార్గోపరూపకాలలోకి ఎక్కినో లేక తొట్టతొలుతే మార్గోపరూపమై దేశ్యోపరూపకాలలో చేరిందో చెప్పలేము. దేశ్యోపరూపకాలైన డోంబికాదులు భాషాపరంగా దేశ్యోపరూపకాలైనప్పుడు వాటిలో తత్సమ తద్భవ దేశీయుక్తమైన మామూలు ప్రాకృతభాషలే వినియోగింపబడేవి అనే చెప్పవలసి ఉన్నది. కాబట్టి కోహలునికి పూర్వమూ తర్వాతా కూడా సంస్కృత సమభవ, దేశిప సమ్మిశ్రితమైన మామూలు ప్రాకృతభాషా రచనలే దేశిరచన అనబడినాయన్న సంగతి సుస్పష్టం. అయితే లాక్షణికంగా మార్గ - దేశి భేదాలతోఉన్న ఉపరూపకాలుమార్గ-దేశి భాషా పరాలుగా

మార్గ - దేశి

తార్మ్యైనట్లే భరతుని నాట్యశాస్త్రంలోను నాటక ప్రదర్శనలోను ప్రాముఖ్యం వహించే వృత్తులు సైతం తార్మ్యైనట్లు మనం గుర్తించవచ్చు. వాస్తవానికి కైశికీ వృత్తిదేశిపరమైనది. మొట్టమొదట పార్వతీయుక్తుడైన యీశ్వరుడు ఆనంద తాండవంచేస్తూ కైశికీ వృత్తిని ప్రయోగించినట్లు ఆది భరతుడే బ్రహ్మ సమక్షంలో పేర్కొన్నాడు. బ్రహ్మమార్గపరాలుగా తొలుత సృష్టించిన వృత్తులు భారతీ, ఆరభటి-సాత్వతులు మూడే గదా! భరత బృందం యీ త్రివృత్తులతోను కూడిన ప్రదర్శన బ్రహ్మసమక్షంలో చెయ్యగా కైశికీ వృత్తినిసైతం సమకూర్చి మరీ ప్రయోగించవలసిందిగా బ్రహ్మ ఆజ్ఞాపిస్తాడు. ఆ ఆజ్ఞప్రకారం భరతుడు కైశికీ వృత్తిని సమకూర్చాడు. ఈవిషయాలన్నీ నాట్యోత్పత్తి కథనంలో భరతుడు పేర్కొన్నవేగదా కాగా దేశిపరమైన కైశికీ వృత్తి ఆతర్వాత మార్గపరమైనదన్న విషయం సుస్పష్టం. ఈ కైశికీవృత్తి ప్రయోగదశలో కేవలం స్త్రీ పరమైనది మాత్రమేకాదు. పురుషపాత్రలు సైతం కైశికీ వృత్తిలో పాల్గొంటాయి. కైశికీవృత్తిపరమైన భాషావ్యవస్థ గురించి మార్గ-దేశుల్లో ఏకైక భేదాన్ని పేర్కొనడానికి అవకాశంలేదు. ఈశ్వర ప్రవర్తితమైన దేశి కైశికి దేశభాషాయుక్తంకాగా దాన్ని అనుకరిస్తూ బ్రహ్మజ్ఞానుసారం భరతుడు సృష్టించుకొన్న మార్గకైశికీ వృత్తి సంస్కృత భాషాయుక్తమైనది. కైశికీ వృత్తికి సంబంధించిన భాషా వ్యవస్థను గురించిడాక్టర్ పి. యస్. అర్. అప్పారావుగారు

"భారతీవృత్తి సంస్కృత పాఠ్యమందుండు నని చెప్పుటచే ప్రాకృత పాఠ్యమందలి లాలిత్యము కైశికీ వృత్తిచే ప్రవర్తిల్ల మగునని తెలియవలెను."

(నాట్య. 20 అధ్యా. 21. పుట. పుట్ నోట్-15)

అని వ్రాయడంలో ఔచిత్యం కాని ఔనీసం ఆద్యావ్యక్తీకరణ ప్రయత్నంలో నిర్దిష్టమైన విస్పష్టత కాని గోచరంకాదు. ఇంతకూ యీపరిశీలనలో మనకు మార్గ-దేశి భాషాపరమైన వ్యవస్థ వృత్తులలోను ఉపరూపకాలలోను తార్మ్యైనట్లు స్పష్టమైనది. కాబట్టి కోహలుడు పేర్కొన్న దేశ్యోపరూపకాలు దేశభాషాపరాలని దేశిలక్షణ పరాలని (భాణిక అస్న ఉపరూపకం తప్ప) విస్పష్టంగా తేలుతున్నది. అందువల్ల మార్గ-దేశి కవితా స్వరూపాల నిర్ణ

యోనికి కేవలం భాషను మాత్రమే మనం ఆశ్రయించక తప్పనీ భాషేత రాలైన లక్షణాలను ఆశ్రయించితే ప్రయోజనం లేదనీ నిర్ణయానికి రాక తప్పదు. కాగా సంస్కృత భాషలో వ్రాయబడిన కవిత మార్గకవిత అనీ దేశ భాషల్లో వ్రాయబడిన కవిత దేశికవిత అనీ ఒక స్పష్టమైన నిర్వచనం ఏర్పాందినది. తత్సమతద్భవ దేశివిభాగాలతోఉన్న యీ దేశ భాషలలో కవితలు ఆయా త్రివిధపద పూర్ణమై ఉండవచ్చును. లేదా కేవలతత్సమ, కేవల తద్భవ, కేవల దేశిపదపూర్ణమైఉన్నా ఉండవచ్చును. లేదా యేరెండువిధాలైన పదజాలంతో ఆవిర్భవించినదైనా కావచ్చును. ఇంక ఇప్పుడు నన్నెచోడ కవిరాజ శిఖామణి పేర్కొన్న మార్గదేశికవితల తీరెటువంటిదో పరిశీలించుదాము.

నన్నెచోడుని మార్గ-దేశి కవితలు

ఎక్కడో నాట్యశాస్త్రంలో తొలుత పరిమితార్థంలో ప్రయుక్తమైన మార్గశబ్దం నాట్య గాంధర్వ పరమై తత్సంజ్ఞావాచకంగా రూపొందినది చివరికి భాషా సంజ్ఞావాచకంగా సైతం నాట్యసంగీత శాస్త్రాల ప్రభావంతోనే వ్యవహరింపబడింది. వాస్తవానికి కవిత మార్గదేశిభేదాలతో రుండువిధాలని యే తెలుగుచందో గ్రంథకర్తా పేర్కొనలేదు. ఈ భేదాలు సంస్కృత ఛందస్సులలోగాని ప్రాకృత ఛందస్సులలోగాని యెక్కడా పేర్కొనబడినట్లే కనిపించదు. చతుష్షష్టి కళాప్రపూర్ణుడైన కవిరాజ శిఖామణి నాట్యసంగీత శాస్త్రాల ననుసరించే యీ మార్గ-దేశికవితా భేదాలను పేర్కొన్నట్లు కనిపిస్తున్నది. మార్గ-దేశికవితా శబ్దాలను ప్రయోగిస్తూ యీ క్రింది పద్యాలు రచియించాడు.

మునుమార్గ కవితలోక•
బున వెలయంగ దేశకవిత బుట్టించి తెను
గున నిలిపి రంజింపయం
బున జాళుక్యరాజు మొలుగఁ బలువుర్.

(కు. 1అ 23 ప)

మార్గ - దేశి

సురవరులం గ్రమంబున వచోమణి సంహతిఁబూజచేసి మ
ద్గురు చరణారవిందములకుందగ సమ్మతిఁజేసి కొల్చి వి
స్తరమతులం బురాణకవిసంఘము నుత్తమమార్గ సత్కవీ
శ్వరులను దేశిసత్కవుల సంస్తుతిఁజేసి మనోముదంబునన్

(1 అ. 21 వ)

మార్గకుమార్గము దేశియ
మార్గము వగవంగఁ దమకుమదివదలకదు
ర్మార్గ పదపర్తులనఁదగు
మార్గపులందలఁపనలఁతి మహిసుకవులకున్

(1 అ. 23 ప.)

మృదురీతి సూక్తు వింపొదలింబకులిల్లు
భావమ్మె నెలమిఁగ్రీడావహాముగ
మెఱుఁగులఁ గన్నులు మిఱుమిట్లు పోవంగఁ
గాంతి సుధాసూతి కాంతిఁ జెనయ

వర్ణననెల్లచో వర్ణన కెక్కంగ
రసములు ఒళుకొత్తి రాలువాఱ
దేశిమార్గంబుల దేశీయములుగా న
లంకారముల దానలంకరింప

(1. అ. 33 ప.)

మార్గ-దేశి కవిసలు - మార్గ-దేశి కవులు అన్న శబ్దాలను పైపద్యా
లలో నన్నెచోడుడు యే అర్థాలలో ఉపయోగించాడో ఆయా పద్యాలలో
ఉన్న భావార్థాలేమో పరిశీలించి గ్రహించవలసి ఉన్నది.

"పూర్వకాలంలో మార్గకవిత లోకంలో వెలయగా చాళుక్యరాజు
మొదలైనవారు పెక్కుమంది ఆంధ్ర దేశంలో దేశికవిత పుట్టించి తెలుగులో
నిలిపినారు" అని "మను మార్గకవిత" ఇత్యాది పద్యానికి భావం.

మార్గ - దేశి

ఈ పద్యంలోఉన్న " తెలుంగున " అనే సప్తమ్యంత పాఠంకంటే పాఠాంతరమైన " తెలుంగును " అనే ద్వితీయాంతరూపం అర్థవంతమై ఉంటుంది. అప్పుడు "పూర్వకాలంలో మార్గకవిత అంటే సంస్కృత కవిత్వం లోకంలో వెలయగా ఆ తరువాతి కాలంలో చాళుక్యరాజు ప్రభృతులు తెలుగు దేశి కవిత్వాన్ని సృష్టించి తెలుగు భాషను ఆంధ్ర దేశంలో నిలబెట్టారు" అన్న భావం యీపద్యంవల్ల రూపొందుతుంది. సంస్కృత కవిత్వం చాలా ప్రాచీన మైనదనీ తెలుగు దేశి కవిత్వం చాలా అర్వాచీనమైనదనీ యీ పద్యంవల్ల మనకు స్పష్టమవుతున్నది

ఇంక "సురపరులం ప్రమంబున" ఇత్యాది పద్యార్థం చూడవలసివున్నది. ఈ పద్యంలో కృత్యాదిగా తాను చేసిన దైవప్రార్థనాదికాలను క్రమంగా వివరించాడు. కవిస్తుతిగురించి చేర్కొంటూ చోడుడు "విస్తరమతులం బురాణ కవిసంఘము నుత్తమమార్గ సత్కవీశ్వరులను దేశి సత్కవుల సంస్తుతిఁ జేసి మనోముదంబునన్" అని అన్నాడు. పూర్వకవిస్తుతిలో వాల్మీకి, వ్యాస, కాళిదాస, భారవి, ఉద్భట, బాణులను స్తుతించాడు. అనంతరం దేశికవిత సృష్టించిన చాళుక్యరాజ బృందాన్ని స్మరించాడు. ఈ స్తుతిలో వాల్మీకి మొదలు బాణుడు వరకూ ఉన్న కవులందరూ సంస్కృతభాషా కవులే. అనగా మార్గకవులే అయినా చోడు డందరినీ మార్గకవులుగా చేర్కొనలేదు. కావ్యపురాణ నిర్మాతలైన వాల్మీకి వ్యాసాదికవులను విస్తారమైన బుద్ధులుగల పురాణకవి సంఘంగా చేర్కొన్నాడు. కాళిదాసాది కవులమ ఉత్తమమార్గ సత్కవులుగా చేర్కొన్నాడు. వాల్మీకి మొదలు బాణుడు వరకూవున్న కవుల నందరినీ మార్గకవులనకుండా విస్తరమతులైన పురాణకవి సంఘమనీ ఉత్తమ మార్గ సత్కవీశ్వరులనీ ద్వివిధాలుగా చేర్కొనడంలో అతని కొక ప్రత్యేక మైన ఉద్దేశమున్నట్లు గోచరమవుతుంది. వాల్మీకి వ్యాసుడు మొదలైన విస్తరమతులైన పురాణకవులందరూ పూజ్యులు - ఉత్తములు. ఇక్కడ పురాణ శబ్దానికి "అతి పురాతన" అని కూడా అర్థం చెప్పవచ్చు. పురాణ కవులుకాక తక్కిన కావ్యనాటక గద్య కావ్యగ్రంథ నిర్మాతలైన సంస్కృత కవులలో ఉత్తములు ఉత్తములుకాని వారు వున్నారు. పురాణకవి సంఘా

నికి తర్వాత వెలసిన కవులందరూ సంస్కృతంలో కవితనల్లిన ప్రతికవీ ఉత్తమ మార్గకవిగా పరిగణింపబడడానికి అవకాశం లేదుగదా! అందువల్లనే నన్నె చోడుడు వాల్మీకి వ్యాసాది పురాణ కవిసంఘం విస్తరమతులు కలదవడం చేత ఉత్తమా నుత్తమ భేదమెన్నకుండా వారిని ఆంచరినీ స్తుతించాడు. అనంతరపు సంస్కృత (మార్గ) కవులైన పెక్కుమందిలో తనకు నచ్చిన ఉత్తములైన సత్కవులను కాళిదాసు, భారవి, ఉదభట, బాణులను సంస్తుతించాడు. "పురాణకవి సంఘం పేరుతో మహర్షులైన కవులను వాల్మీకి వ్యాసులను ఇద్దరినే స్తుతించాడు గదా చోడుడు. వారి నిద్దరినే పురాణకవి సంఘమని సంఘ శబ్దప్రయోగంచేసి పరిగణించి ఉంటాడా"అని యెవరైనా సందేహింప వచ్చుమ. కాని చోడుడు స్తుతించడంలో పేరెత్తి పురాణ కవులను వాల్మీకి వ్యాసమహర్షులను మాత్రమే పేర్కొని స్మరించినా అతని దృష్టిలో మరికొందరెవరో పురాణ కపులైన మహర్షులున్నారని అందువల్లనే పురాణ కవి సంఘమని సంఘశబ్ద ప్రయోగం చేశాడని చెప్పవలసి వున్నది. వాల్మీకి వ్యాసులకు భిన్నులైన పురాణకవి మహర్షులెవరో ఇూ రచన సందర్భంలో నన్నెచోడుడు గృహ్టిలో ఉండకపోయినట్లయితే కాళిదాసును స్మరిస్తూ ప్రవాసిన

భాసుకమతి వాల్మీకి
వ్యాసాదులు చనిన బఱతి వరకవితా సిం
హాసనమెక్కి కవీంద్రుల
దాసులఁగానేలెఁ గాళిదాసుఁడు పేర్మిన్॥

అన్న పద్యంలో వాల్మీకి వ్యాసాదులు అని "ఆది" శబ్దాన్ని ప్రయోగించనే ప్రయోగించడు. కాబట్టి వాల్మీకి వ్యాసులకు భిన్నులైన పురాణకవి మహర్షులు కొందరు చోడుని దృష్టిలో ఉన్నారనడం విస్పష్టంకాగా వాల్మీకి వ్యాసులిద్దరు మాత్రమే కాక మరికొందరు మహర్షులుకూడా పురాణ కవులైనవారు అతని దృష్టిలో ఉన్నందున "పురాణకవి సంఘ"మని సార్థక ప్రయోగం చేశాడనే చెప్పవచ్చు. అయితే యింతకూ వాల్మీకి మొదలు బాణుడు వరకూ చోడుడు స్తుతించిన సంస్కృత కవులంతా మార్గకవులేనన్న

విషయం విస్పష్టం. ఇంక దేశి సత్కవులంటే మామూలు నన్నెచోడునిదేశ భాషయైన ఆంధ్ర భాషాకవులనే గాని వేరుకాదు.

నన్నెచోడుడు రచియించిన "మార్గకు మార్గము దేశియ మార్గము" అన్న పద్యానికి అసలు సమన్వయమేమని ఆలోచించినవారే తక్కువ కొంద రాలోచించినా దీని అర్థమేమో మాకు బోధపడడంలేదు అని ప్రకటించినవారే లేరు. కుమార సంభవాన్ని పరిష్కరించి పీఠికలు వ్రాసినవారు ఆకావ్యంపై విమర్శలు వ్రాసినవారు పెక్కుమంది ఉన్నారు. వీరంతా నన్నెచోడుడు చెప్పిన మార్గదేశి కవితలను గురించి జబ్బ చరచినట్లు ప్రస్తావించినవారే. "మార్గకుమార్గము"ఇత్యాది పద్యాన్ని ఒకసారికి రెండుసార్లు ఉదాహరించిన వారే. ఈ పరిశీలకుల కందరికీ యీ పద్యం అర్థమై ఉంటుందా అంటే అనుకూలమైన సమాధానం చెప్పలేము. అయినప్పుడు "ఈ పద్యానికి సమన్వయమేమో తెలియడంలే"దని యెక్కడో ఒకచోట వ్రాయకూడదా? ఆలా యెందుకు వ్రాయలేదు? ఇది అర్థం కావడం లేదంటే "నలుగురూ యేమంటారో! మన పాండిత్య ప్రకర్షకు లోపం యేర్పడుతుందేమో" అని వెనకడుగు వేసినట్లున్నారు. లిఖితపూర్వకంగా యీ పద్య సమన్వయ విషయంలో సందేహం వెల్లడించకపోయినా మరొక రూపంలో వెల్లడించినవారు ఒకరిద్దరులేకపోలేదు. ఒకరోజున సందర్భవశాత్తు 1961 ఏప్రిల్ నెలలో "మీరు ఆంధ్రభూమిలో వ్రాస్తున్న మార్గ-దేశికవితల వ్యాసాలుచూస్తున్నాను. బాగే గాని నన్నెచోడుడు వ్రాసిన పద్యం అదేదీ "మార్గకుమారము" అన్నపద్యం లేదూ ఆపద్యానికి అర్థమేమిటి?" అని నన్నుప్రశ్నించారు శ్రీ గిడుగు వెంకట సీతాపతిగారు - "మానవల్లి రామకృష్ణకవిగారి దగ్గరినుంచి యీనాడున్న విమర్శకులవరకూ యెంతమంది పెద్దలు కుమారసంభవం చదవలేదు? వారం దరికి యీ పద్యం అర్థమైనదంటారా? దీనికి అర్థం కుదరడంలేదని యే ఒక్కరూ యెందుకు వ్రాయలేదు? ఈ పద్యార్థ విషయంలో సంశయం కలి గిందన్న మాట మీ నోటివెంట వింటున్నాను ఈనాడు" అని అన్నాను నేను. "ఒకప్పుడు రామకృష్ణకవిగారిని ఈ పద్యానికి అర్థమేమి"టని అడిగాను. ఆయనకూడా "నాకు తిన్నగా అర్థం కాలే"దన్నారు. ఆతర్వాత మరెవ్వరూ

దీని అర్థం గురించి ఆలోచించినట్లు కనపడదు" అన్నారు సీతాపతిగారు. అ తర్వాత నేను మాట్లాడుతూ "నిజమే. యెవ్వరూ ఆలోచించలేదు. ఎవరి మటుకు వారు సందేహం కలగినా మనకెందుకు లెమ్మని ఊరుకున్నారు. కాని డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు మాత్రం "ప్రాజ్ఞన్నయ యుగం"లో ఈ పద్యాన్ని సమన్వయ పరచడానికి ప్రయత్నించారు." అని అవధానిగారు చెప్పిన అర్థం చెప్పి "అటులు ఈ పద్యంలో నన్నెచోడుడు వెల్లడించిన భావమే వేరు" అని నాకు తోచిన భావం వివరించాను. అంతావిని "చాలా బాగుంది" అన్నారు సీతాపతిగారు. మరి యీపద్యాన్ని సమన్వయ పరచడంలో శ్రీ మానవల్లి వారికే అనుమానాలు వచ్చినట్లు శ్రీ సీతాపతిగారి మాటలవల్ల ద్యోతక మవుతున్నది కదా! అయినప్పుడు అతర్వాత కుమార సంభవం చదివినవారికి గాని "మార్గకుమార్గము" అన్న పద్యం చదివినవారికి గాని యిది పూర్ణంగా అర్థమై ఉంటుందని చెప్పగలమా? అర్థంకాకపోయినా అర్థమైనట్లు యెవరికి వారు మిన్నకున్నారన్నమాట.

మార్గ కుమార్గము దేశియ
మార్గము వగపంగ చనకు మది వదలక దు
ర్మార్గ పదవర్తులనగు
మార్గవు లంచలప సలతి మహిసుకవులకున్

ఈ పద్యంలో మార్గ-మార్గము అన్న శబ్దాలను రెండింటినీ చోడుడు ప్రయోగించటం చూస్తే యీ మార్గ శబ్దం చరిత్రాదులలో చేర్చదగిందన్న విషయం సుస్పష్టం. చరిత్ర-చరిత్రము అన్నట్లే మార్గ-మార్గము అని వైకల్పిక స్త్రీ తుల్యత్వంతో ద్వివిధ రూపాలూ సిద్ధించుతాయి. ద్వితీయపాదంలో ఉన్న "వగవంగ" కు మారుగా "వదలంగ" అని పాఠాంతరం ఉన్నది. శ్రీ మానవల్లి వారు నైతం "వదలంగ" పాఠాన్నే స్వీకరించారు. ఒక దృక్కోణం లోనుంచిచూస్తే ప్రాకృతభాష ప్రకృతి సిద్ధమైనది. సంస్కృత భాష కృతక మైనది. తొలి ప్రాకృత భాషను సంస్కరించే సంస్కృత భాషను సృష్టించారు. అందుకే దాన్ని సంస్కృత మన్నారు. కాగా సంస్కృత భాషాకవితా సృష్టికి మార్గదర్శకమైనది ప్రాకృత భాషా కవిత్వమే. ప్రాకృత భాషను

గాంధీ స్మారక గ్రంథాలయం
అవనిగడ్డ, కృష్ణా

సంస్కరించి సంస్కృత భాషను ఎప్పుడు సృష్టించారో అప్పుడే ప్రాకృత భాషా కవితను చూచి దాన్ని అనుసరించి సంస్కరించి సంస్కృత కవితను సృష్టించారన్న విషయం స్పష్టమవుతుంది. ఏతద్దృష్టికల చారిత్రకమైన యీ విషయం నన్నెచోడుని మనస్సులో దృఢంగా నెలకొన్నట్లు కనిపిస్తున్నది.

ప్రాచీన కాలం నుంచి కూడా దేశిసంస్కృత భాషలను యథాకథంగా మేళనం చేసి కవిత్వం వ్రాయడం ఉన్నది. ఈభాషనే భరతుడు అర్ధసంస్కృత మనగా తరువాతి వారు "మణిప్రవాళ" మన్నారు. ఈ మణిప్రవాళశైలిని సంస్కృత భాషా దురభిమానులైన కొందరు తెలుగువారు నన్నెచోడునికి పూర్వమే చేపట్టినట్లు కనిపిస్తున్నది. ఈ మణిప్రవాళ రచయితలనే మార్గవులుగా చోడుడు పేర్కొన్నాడనిపిస్తున్నది. కాగా పైపద్యానికి "మార్గకు = మార్గకవితకు (సంస్కృత కవితకు లేదా భాషకు) లేదా భాషకు, దేశియ = దేశికవితయే లేదా భాషయే, మార్గము = దారి, మార్గ భాషకు కవితకు మార్గమేర్పరచినది దేశిభాషయే. దేశి కవితయే. అయినప్పటికీ మార్గము వదలంగ మార్గ (సంస్కృత) భాషను కవితను విడిచి పెట్టడానికి, తమకు మది వదలక మనసు పోక-మనసొప్పక, దుర్మార్గ పదవర్తులనదగు = దుష్టమైన మార్గ పదాలతో (సంస్కృత పదాలతో) వర్తించేవారు అనదగిన-అనగా దేశీయం కాకుండా (తత్సమత్వం పొందకుండా) అచ్చ సంస్కృత పదాలతో దేశభాషల్లో రచన సాగించేవారు (దుర్మార్గులు అని ధ్వని) అనదగిన మార్గవులను = సంస్కృతపు పతులను (మార్గ + వి + గు = మారవులు) వేరుకవులను, (మారు + కవులు = మార్గవులు - ప్రథమమీది కకారానికి గకారంవచ్చి అకార=ఉత్వం లోపిస్తే సాధుతేపత్వం వస్తుంది) మరియొకవిధమైన సారాలు అమ్మువారిని, (దేశి సంస్కృత కవితలు అమృతం వంటివి, మణి ప్రవాళ కవిత కల్లు సారాలవంటివని కావచ్చును.) (గవుడు = సారాలు అమ్మువాడు గవులు = సారాలు అమ్మువారు) తలప = తలచగా, మహాసుకవులకు అలతి-వారినిచాలా అలంతివారినిగా సత్కవు లెంచుతారని తాత్పర్యం.

మార్గ కవితకు మార్గం చూపించింది దేశికవితయే, అయినా కేవల దేశికవిత వ్రాయడానికి ఇష్టపడని కేవల సంస్కృత భాషాభిమానులైన

వారు కొందరు మార్గ కవితను విడిచి దేశిభాషలో రచన లల్లడాని కిష్టపడక దేశినిసైతం కాదనలేక సస్కృతాన్నివిడిచి వుచ్చలేక యథాతథంగా ఆ రెండిటిని కలిపి భాషాసాంకర్యంతో సంకరకవిత సృష్టించే వాగు కొందరున్నారు. అటువంటి దుర్మార్గ వర్తులైన మార్గవులను సుకవులు అలతిగా- అంచే-చుల కనగా చూస్తారు." అని పైపద్యానికి భావం.- "మునుమార్గకవిత లోకంబున వెలయగ" అన్న పద్యంలో దేశికవితకంటే మార్గ కవితయే తొలుత వెలసిం దని చోడుడు వేరొక్కన్నాడు గదా! మార్గకు మార్గము అన్న పద్యంలో తద్విరుద్ధంగా "మార్గకవితకు మార్గం చూపించింది దేశికవిత్వమే" నని యెట్లా వేరొక్కంటాడు?- అని యెవరైనా ప్రశ్నించవచ్చును. మునుమార్గ కవిత ఇత్యాది పద్యంలో "దేశికవిత పుట్టించి తెనుంగును నిలిపిరి" అన్నప్పు డున్న దేశికవిత శబ్దంచేత గ్రాహ్యమయ్యేది తెలుగు దేశికవిత్వం మాత్రమే గాని తదితర దేశికవితలు కావు. తెలుగు సంస్కృత కవితల్లో తెలుగు కవిత కంటే సంస్కృత కవిత అతిప్రాచీన మైనదనడం నిర్వివాదమైన విషయం. మునుమార్గకవిత ఇత్యాది పద్యంలో దేశితవిత శబ్దంచేత తెలుగు దేశికవిత మాత్రమే పరిగ్రాహ్యం కాకుండా యితర దేశికవితలు సైతం పరిగ్రాహ్యా లవుతాయని యెవరైనా అంటే అప్పుడు చాళుక్యరాజు మొదలైనవారు పలువురు తెలుగు కవితనేకాక తెలుగుకు భిన్నమైన యితర దేశికవితలను సైతం పుట్టించి తెలుగును నిల్పినారని చెప్పవలసి వస్తుంది. తెలుగు కవిత సృష్టించి తెలుగు భాషను నిల్పినారని చెప్పడంలో ఔచిత్యం ఉంటుందిగాని సమస్త దేశభాషల కవిత్వాలను పుట్టించి తెలుగును నిల్పినారనడంలో ఔచిత్యం యేముంటుంది? పైగా యితర దేశభాషల కవితలన్నిటినీ చాళుక్య రాజులే సృష్టించారనడం యేమాత్రమైనా సత్యసన్నిహిత మవుతుందా? కాదు. కాబట్టి "మునుమార్గకవిత" పద్యంలోని దేశి కవిత శబ్దం బోధించేది తెలుగు దేశికవితను మాత్రమేనని స్పష్టపడుతున్నది. "మార్గకు-మార్గము దేశీయ" అన్నప్పుడున్న దేశి శబ్దం చేత పరిగ్రాహ్యమయ్యేది సంస్కృత భాషకు కవితకు మూలకందమైన దనుకొనబడే తొలిప్రాకృత భాష కవిత మాత్రమే. కాబట్టి చోడుని భావంలో పూర్వాపర వైరుధ్యంకాని, స్వవచన వ్యాఘాతం కాని యేర్పడదు.

సంస్కృతం ముందా? ప్రాకృతం ముందా?

"సంస్కృత భాషామతల్లియే సమస్త భాషలకూ తల్లి" అన్న భావం యిటీవల మనదేశంలో (కేతన నాటినుంచి) పాతుకు పోయిందిగాని ఈ భావానికి ప్రాచీనకాలంలోనే చాలా వ్యతిరేకత ప్రబలిఉన్నది. (సంస్కృత భాషామాతృత్వాన్ని అంగీకరించనంత మాత్రం చేత యితర భాషల భిన్న కుంటుంబత్వాన్ని అంగీకరించినట్లుకాదు) సంస్కృత భాషకు జనని మా ప్రాకృతం అని ఘంటా పథంగా చెప్పుకొన్న ప్రాచీన ప్రాకృత కవు లెందరో ఉన్నారు. కాదు సంస్కృతమేతల్లి - సంస్కృతభాషకు భ్రష్ట రూపయే ప్రాకృతం అన్నవారూ ఉన్నారు పూర్వం.

మహాకవి పరమ ప్రామాణిక పండితుడు అయిన వాక్పతిరాజు తన గౌడవధ కావ్యంలో.

ఉమ్మిల్లయి లావణ్ణం పాయిదచ్ఛాయూయే సక్కిదపయయూణం
సక్కియ సక్కారుక్కరి సణేణ పకిదస్స విపహోవో॥౧॥
ణవమత్థదంసణం సంనివేససిసిరా ఓ బంధరుద్ధీయో
అవిరళమిణమో ఆహువణ బంధమిహణవర పయిదవ్మీ॥౨॥
-సకలాయో ఇమివాయూవిసంతి ఏత్తోయణేంతి వాయూయో
ఏంతి ముద్దం చియ ణేంతి సాయరాయో చ్చియజలాయి౦॥౩॥

సంస్కృతచ్ఛాయ

ఉన్మీల్యతే లావణ్యం పాకృతచ్ఛాయయూ సంస్కృతవచనానాం
సంస్కృత సంస్కారోత్కర్షనేన పాకృతస్యాపి ప్రభావః॥౧॥
నవమర్థ దర్శనం సంనివేశ శిశిరాశ్చబంధ(నం)బుద్ధయః
ఆవిరళమేన దా భువన బంధ మిహ నవరం ప్రాకృతే॥౨॥
సకలాఇమాశ్చవాచః విశంత్యేతస్మిన్నిర్యాంతి వాచః
ఆయాంతి సముద్రమేవ నయంతి నాగరాదేవ జలాని॥౩॥

పాకృతభాష నీడవల్లనే సంస్కృతపు మాటలకు లావణ్యం ఉన్మీలన మవు తుంది. ఇట్లాగే సంస్కృత సంస్కారపు వరపిడివల్ల ప్రాకృతానికి ప్రభావ

మేళ్ళవుతుంది. కొత్తకొత్త అర్థస్ఫూర్తి కూర్పులో చల్లదనాన్ని ఇచ్చే కావ్యబంధసంపదాప్రాకృతంలో ఆభువనబంధంగా కావలసినంత వుందేగాని కొరత యెంత మాత్రమూ లేదు. సంస్కృతాది రూపాలతో కనిపించే యీ మాటలన్నీ దీనిలోనే (ప్రాకృతంలోనే) చేరతాయి. దీనినుండే (ప్రాకృతంనుంచే) వెల్లడి అవుతాయి. జలరాశి అయిన సముద్రంలో సమస్తజలాలూ ప్రవేశించుతాయి. సముద్రంనుంచే నిర్గమించుతాయికదా అని వై ళ్లోకాలభాషం.

వాక్పతిరాజు చెప్పిన దాన్నిబట్టిచూస్తే సమస్తభాషలూ ప్రాకృతంలో చేరినవే అనీ అందులోనుంచే నేటి వివిధ భాషలన్నీ ఏర్పడ్డాయనీ, జలములు సూర్యకిరణాల ద్వారా సముద్రాలలోనుంచి వైకి ఆకర్షింపబడి మేఘ రూపంతో వేరై పోయినట్లే సంస్కరించుకొన్న కారణంచేత ప్రత్యేంగా నాగరక భాషలుగా రూపొందినాయనీ వాటిని ప్రజలు వాడుక చేసినకొలదీ-మేఘరూపంగా ఉండేనీరు భూమిమీద తిరిగి వర్షింపక తప్పనట్లు, వర్షించితే మళ్లీ సముద్రంపాలు కాక తప్పనట్లు, ఆ సంస్కరింపబడిన నాగరకభాషలు కూడా ప్రజలనిరంతర వ్యవహారం చేత మళ్ళీ మళ్ళీ మారి ఎప్పటివిధంగా పాకృతముగా యేర్పడక తప్పవనీ, జీవద్వ్యవహారంలో వుండే భాషల రీతుల్ని యింతేననీ మనకు సుస్పష్టమవుతున్నది. కాగా ప్రాకృతమే మాతృక సంస్కృతం పుత్రిక అని కొందరు భావించినట్లు విశదమవుతున్నది.

యోగశాస్త్ర వ్యాకరణశాస్త్ర వైద్య శాస్త్రాలను సృష్టించడం రూపంగా మానవుల మనోవాక్శరీరాలలో ఉన్న మలాలను మూడింటినీ పోగొట్టిన మహానుభావుడని, మహర్షి ప్రవరుడనీ కీర్తించబడిన పతంజలి తన వ్యాకరణ మహాభాష్యంలో పస్పశాహ్నికంలో సుశబ్దాపశబ్ద విచారణ చేస్తూ

"భూయాం సోపశబ్దాః అల్పీయాంస శ్శబ్దాః ఏకైకస్యాహి శబ్దస్య బహవోఽపభ్రంశాః తద్యథా- గౌరిత్యస్య గావి గోణి గోతా గోపోతలికే త్యేవమాదయోబహవోఽపభ్రంశాః"

అని వేరొక్కన్నాడు. చాలా అపశబ్దాలూ కొద్దిగా సుశబ్దాలూ వున్నాయి. ఒకొక్కక శబ్దానికీ అనేక విధాలైన అపభ్రంశ రూపాలు

యేర్పడ్డాయి గోశబ్దానికి గావి, గోణి, గోతా, గోపోతలికా అని ఇత్యాదిగా చాలా అవభ్రంశ రూపాలున్నాయి. అని పై పతంజలి వాక్యాల సారాంశం. పతంజలి మాటలనుబట్టి చూస్తే ప్రజలు నిత్యం వ్యవహరించడం వల్ల ఒక్కొక్క శబ్దానికి అనేక అపశబ్దాలు యేర్పడినవనీ సంస్కరించిన సుశబ్దాలలో మార్పులేకుండా వున్నవి ఉన్నట్టుగా నిలచి ఉండేవి తక్కువ అనీ భ్రష్టశబ్ద దోష పరిహారార్థమే వ్యాకరణం అవసరమనీ స్పష్టమవుతుంది. పతంజలిభావాన్ని అనుసరించి చూచినా సంస్కృత శబ్దాలన్నీ సుష్ఠుగా సంస్కరింప బడినవని తెలుస్తున్నది. కాగా ప్రాకృతాన్ని సంస్కరించి సంస్కృతాన్ని సృష్టించారనీ ప్రాకృతమే మాతృక సంస్కృతమే పుత్రిక అనీ భావించినట్లు తెలుస్తుంది. ఇంతెందుకు? బాలరామాయణ కర్త ముక్కుకు సూటిగా కుండ బ్రద్దలుకొట్టినట్లుగా స్పష్టంగా సంస్కృతానికి మాతృక ప్రాకృతమేనని గట్టిగా వేరొక్కాన్నాడు. లాటదేశీయుల వేషభాషా స్వరూప వర్ణన సందర్భంగా

యదోష్ఠనిష్ఠిల సంస్కృతస్య సుపృశాం
జిహ్వాసు యన్మోదతే
యత్రత్రోత్ర పభావతారిణికటు
ర్భాషాక్షరాణాం రసః
గద్యం చూర్ణపదం పదంతిపతే
రస్తత్రాపాకృతయద్వచః
తాన్లాటాన్ లలితాంగిపశ్యను తీ
ల్పష్టేర్ని మేషవ్రతమ్॥

అన్నాడు రామాయణంలో రాజశేఖరుడు సంస్కృత భాషకుకూడా మాతృక అయి, లలితములయిన వనితల జిహ్వాగ్రరంగాలలో తాండవిస్తూ, చెవిసోకగానే సంస్కృత భాషా మాధురిమను కూడా వెగటుగా మారుస్తూ మన్మథుని పాదవిన్యాస మనదగిన చూర్ణపదమనే ప్రాకృత వచన రచనను ఉచ్చరించుతూ దృష్టినిమేషవ్రతం కలిగించుతున్న ఆ లాట దేశీయులను కళ్లారా చూడు లతాంగీ అని పైశ్లోకభావం ఈ విధంగా ప్రాచీనకాలంలోనే

పెక్కుమంది సంస్కృతమే పుత్రిక అనీ ప్రాకృతమే మాతృక అనీ పేర్కొన్నారు.

అయితే ప్రాకృతం సంస్కృతభాషా భవమని ప్రాచీనకాలం నుంచీ చెప్పిన వారు మాత్రం లేరా అంటే ఉన్నారు. సంస్కృత భాషా పుత్రిక ప్రాకృతభాష అని విస్పష్టంగానే "ప్రకృతే స్సంస్కృతాయాస్తు వికృతిః ప్రాకృతీ మతా" అని రూపక పరిభాష పేర్కొంటున్నది. ఇంత స్పష్టంగా కాకపోయినా "తదభవా సంస్కృతభవా సిద్ధా సాధ్యేతి సా ద్విధా" అని షడ్భాషా చంద్రిక సూచనా ప్రాయంగా తదభవం పేరుతో సంస్కృతం నుంచి ప్రాకృతం వచ్చినట్లు తెలియ జేసింది. ఇంక దండి కావ్యాదర్శంలో "సంస్కృతం దైవీ వాక్కనీ మహర్షు లనుశాసించారనీ (ప్రాకృతం అటు వంటిది కాదని తాత్పర్యం.) ప్రాకృతభాష తత్సమ తద్భవ దేశ్యాది భేదాలతో అనేక విధాలుగా ఉన్నదనీ

"సంస్కృతం నామదైవీ వా
గన్వాఖ్యాతామహర్షిభిః
తదభవస్తత్సమో దేశీ
త్యనేకః ప్రాకృత క్రమః"

అన్న శ్లోకంలో పేర్కొన్నాను. అంతేకాదు, కావ్యాల్లోను శాస్త్రాల్లోనూ అపభ్రంశ భాషా వ్యవస్థ గురించి పేర్కొంటూ

అభీరాదిగిరః కావ్యే ష్వపభ్రంశ ఇతిస్మృతాః
శాస్త్రేతు సంస్కృతాదన్య దపభ్రంశతయోదితమ్

కావ్యభాషలో అయితే గొల్లలు మొదలైన నీచజాతులవారు మాట్లాడే భాష అపభ్రంశం అనబడుతుందనీ శాస్త్రాల్లో అయితే సంస్కృతం తప్ప తద్భిన్నమైన భాషలన్నీ అపభ్రంశాలుగానే పరిగణింపబడతాయనీ వివరించాడు- రుద్రటుడు కూడా ప్రాకృతాన్ని అపభ్రంశంగా వక్కాణించాడు. ఇక భరతుడు నాట్యశాస్త్రంలో సంస్కార గుణరహితమైన ప్రాకృతమే వ్యత్యయంపొంది నానా వస్థారసాంతరాత్మకం అయ్యిందనీ

ఏవంతు సంస్కృతం పాఠ్యం మయా ప్రోక్తం సమాసతః
ప్రాకృతస్యతు పాఠ్యస్య సంప్రవక్ష్యామి లక్షణం
ఏతదేవ విపర్యస్తం సంస్కారగుణవర్జితం
విజ్ఞేయం ప్రాకృతం పాఠ్యం నానావస్థాంతరాత్మకమ్
అంటూ వర్ణలోప వర్ధ వ్యత్యయ వర్ణాగమాదులచేత ప్రాకృతం సంస్కారపథం నుంచి జారి అపభ్రంశత నొందిందని కూడా సూచిస్తూ

యే వర్ణా స్సంయుక్తా స్వ్వరవర్ణా స్తనుతాంచాపి
గచ్ఛంతి పవస్యస్తాస్తే విభ్రష్టా ఇతిజ్ఞేయాః

అన్నాడు. ఈ అభిప్రాయభేదాల నన్నింటినీ పరిశీలిస్తే సంస్కృత ప్రాకృతాలలో "మాన్యకయేది పుత్రిక యేది" అన్న విషయంలో ప్రాచీన కాలంనుంచీ కూడా ద్వైధీభావం ఉన్నట్లు తేలిపోతుంది.

ఆలంకారికులాఋషికులు అందరూమహర్షి భరతుణ్ణి పరమప్రామాణికుడుగా శిరసావహించుతారు. అంత ప్రామాణికుడైనా భరతుడు సంస్కృత ప్రాకృతభాషల విషయంలో సంస్కృతమేనానారూపాలుగా భ్రష్టమై ప్రాకృతాలుగా రూపొందిందన్నాడు. కాబట్టి సంస్కృతమే మాతృక ప్రాకృతమే పుత్రిక అని ఆమోదించుదామంటే నాట్యోత్పత్తి కథరూపంగా తొంగిచూచే భాషా వ్యవస్థ అడ్డువస్తుంది. బ్రహ్మ నిర్మితమైన నాట్యంకంటే పరమేశ్వర నిర్మితమైన నృత్తం (దేశి) ప్రాచీనమని భరతుడే వేలొక్కన్నాడు. దేశి భాషా చ్ఛందోరాగాదులతో కూడిన (దేశి) నృత్తాన్ని, అంటే ప్రాకృతమైన (ప్రకృతిసిద్ధమైన- మహేశ్వరుని ఆనందతాండవాదులు) నృత్తాన్ని చూచే మార్గ (సంస్కృత) భాషాచ్ఛందో రాగాదులతో కూడిన మార్గ నృత్యాన్ని అంటే సంస్కృతమైన సంస్కార గుణపూర్ణమైన (బ్రహ్మనిర్మితనాట్యం ప్రకృతి సిద్ధమైనది కాదు. ఆలోచనతో బుద్ధిని వినియోగంతో కృతకంగా నిర్మితమైనది) నాట్యాన్ని సృష్టించడం జరిగించని లోగడ పరిశీలనలో గ్రహించాము. కాగా సంస్కృతమే ప్రభ్రష్టమై ప్రాకృతంగా రూపొందిన దన్న భరతుని భావానికి భరతుడే వ్యాఘాతం కలిగించు కొన్నట్లు తేల్తు

మార్గ - దేశి

న్నది. దేశభాషలు సంస్కృత (మార్గ) భాషా భ్రష్టాలై తే దేశి నృత్యాదు లన్నీ మార్గ సంస్కృత నృత్యాది భ్రష్టస్వరూపాలు కావలసినదేగదా! దేశి నృత్యమే మొదట అవతరించిందనీ దానికి సృష్టికర్త మహేశ్వరుడనీ దాన్ని చూచి తర్వాతనే బ్రహ్మ మార్గనృత్యాన్ని సృష్టించాడనీ భరతుడే పేర్కొ న్నాడుగదా! అయినప్పుడు భరతుని దృష్టిలో కూడా మహేశ్వర సృష్టి అయిన దేశభాష (ప్రాకృతం) మొగటిది కావలసిందేగదా సంస్కృతంకంటె తొలుత ఉద్భవించిన దేశభాష (ప్రాకృతం) సంస్కృత విభ్రష్టంయెలా అవు తుంది? భరతుడు భాషా విషయికంగా పేర్కొన్న సంస్కృతం భ్రష్టమవడం చేతనే ప్రాకృతం రూపొందిందన్న భావాన్నే సమర్థించ వలసివస్తే ఒక రిద్దరు కాదు భరతుడు మొదలు నేటివరకూ ఉన్న నాట్య సంగీతశాస్త్ర కర్తలు అనేక మంది పేర్కొన్న మార్గదేశి భేదాలతో ఉన్న నృత్య సంగీతా దుల యొక్క ఉత్పత్తి కథలను తార్కారు చెయ్యక తప్పదు. మార్గ నృత్యాదులను తొలుత బ్రహ్మ సృష్టించాడనీ ఆ తర్వాతనే దేశినృత్యాదు లను పరమేశ్వరుడు సృష్టించాడనీ నిర్ణయించకతప్పదు. ఈ రూపంగా మార్గ నృత్య సంగీతాదులు ప్రభ్రష్టాలై దేశినృత్య సంగీతాలుగా రూపొంది నాయన్న విషయం కూడా మనం ఆమోదించవలసి వస్తుంది. సంస్కృతమే భ్రష్టమై ప్రాకృతంగా అవతరించిందన్న భరతుడే ఆలంకారికులకు లాక్షణి కులకూ ప్రామాణికుడైన మహర్షి భరతుడే నృత్యనాట్య సంబంధమైన గాథా సృష్టితో "ప్రాకృతమే మొదటి భాష దాన్ని చూచే సంస్కరించే సంస్కృ తాన్ని తర్వాత సృష్టించారు" అన్న భావం కలిగించాడు. "సంస్కృతమే మాతృక ప్రాకృతమే పుత్రిక" అని పేర్కొన్న లాక్షణికు లందరూ భరతు నికి తర్వాతి వారేగాని ప్రాచీనులు మాత్రం కారు. "సంస్కృతం విపర్య స్తమై సంస్కార గుణవర్జితమై ప్రాకృతంగా రూపొందినది." అన్న భరతుని వాక్యాన్ని అనుకరిస్తూ పేర్కొన్నారేగాని రూపక పరిభాషకర్త మొదలైన వారంతా స్వతంత్రించి పేర్కొన్నవారుకారు. స్వతంత్రించి పేర్కొన్నారన డానికి భరతునించే వీరెవ్వరూ పూర్వులు కారు. అతిగా అర్వాచీనులే కాని- భరతుడు వివరించిన నాట్యోత్పత్తిగాథ ననుసరించే భరతుడు పేర్కొన్న సంస్కృత మాతృకత్వ ప్రాకృత పుత్రికత్వాలు తారుమారయి పోతుంచే

మార్గ : దేశి

అతర్వాత వారు చెప్పిన "సంస్కృతమే మాతృక ప్రాకృతం పుత్రిక" అన్న భావానికి ఆస్కారం యెక్కడ లభిస్తుంది? కాగా వాస్తవికత యెలాఉన్నా తొలి ప్రాకృతాన్ని సంస్కరించే సంస్కృతాన్ని సృష్టించారన్న భావం బలపడడం సహజం *

అందువల్ల నన్నెచోడుడు ప్రాకృతాన్నిసంస్కరించే సంస్కృతాన్ని సృష్టించారన్నకొందరు ప్రాచీనులభావంతో ఏకీభవించి తదాభావానుగుణంగానే "మార్గకు మార్గము దేశియ" అన్నపద్యం రచియించాడనిపిస్తున్నది. ప్రాకృతాన్ని అపభ్రంశం అని తిట్టిపోస్తారుకాని ఆ అపభ్రంశత్వం యెంతటి భాషకైనా తప్పలేదు. సంస్కృతంలో యెంతగా అపభ్రంశత్వం ఉందో తంత్రవార్తికంలో కుమారిలభట్టుచూపనే చూపించాడు. అసలు ప్రాకృతభాషలు అపభ్రంశాలో కావో తేల్చి నిరూపించాలంటే ఇది ఒక అగాధమైన విషయం. ఇది ఆర్య-ద్రావిడ భాషాభేదాలవరకూ వెళ్తుంది. ఈ పుట్టుపుర్వోత్తరాల గురించి "ఆర్య-ద్రావిడ భాషాభేదాలు" అన్న మరొక పరిశోధనాగ్రంథంలో మూలమట్టంగా వివరించాను.

మార్గకవితకు దారి తెన్నులు చూపించింది ప్రాకృతమే (దేశియే) అయినా మార్గ (సంస్కృత) కవిత్వాన్ని విడిచిపెట్టడానికి మనసొప్పకా దేశియ రచనను కాగనలేకా యీ రెండింటినీ కలిపి సంస్కృతాంధ్రాల

---

*అసలు ఈ మాతృక పుత్రికా భేదాలను తొంగిచూడనివ్వకుండా సంస్కృతం ప్రాకృతం అని రెండేరెండు ఫణతులున్నాయనిఅంటూ స్థానాంగ సూత్రకర్త "సక్కియా పాయియా చేవ్వభణితీయో సోంతి దోణ్ణివా" అని "ప్రాధాన్యం కలభాషలు సంస్కృత ప్రాకృతాలు రెండేరెండున్నాయి" అన్నాడు. ఇక సిద్ధర్షి సంస్కృతా ప్రాకృతా చేతి భాషే ప్రాధాన్యమర్హతః" అని పేర్కొనడం చూస్తే యీ మాతృకా పుత్రికా భేదాలు యెంత అనిశ్చితాలై ద్వైధీభావం పొందాయో తెలుస్తుంది. మరి ప్రాచీన వ్యవస్థే యీ విధంగా ఉంటే సంస్కృత విభ్రష్టం ప్రాకృతం అని దృఢంగా చెప్పడానికి ఆస్కారం యెక్కడిది?

సాంకర్యంతో. కవిత్రావాసే వారిని తలంచడానికి సుకవులు అలతిగా భావిస్తారు అని చోడుని భావం. సంస్కృతం దేశభాషా కలిపి త్రావాస్తే మణిప్రపాళమై అని బడుతుంది. ఈ మణిప్రవాళమై కేవలం యిటీవలిది కాదు అతి ప్రాచీనమైనదే.

నృత్తనాట్యాల సమ్మేళనం చేసిన భరతుడే తత్సంబంధమైన దేశ-మార్గభాషల సమ్మేళనం సైతంచేసి ఉంటాడని లోగడ ఊహించాము. శాప వశాత్తు మానవులుగా సంజనితులైన దేవతలకు అర్ధసంస్కృతాన్ని ప్రయోగింగాలని భరతుడు పేర్కొన్నాడు ప్రాకృత సంస్కృత భాషలు మిశ్రమై, యేర్పడిన యీ అర్ధ సంస్కృతమే తరువాత మణి ప్రవాళ మనబడింది. ఈ మణి ప్రవాళంకూడా ఒకే పద్ధతికి చెందింది కాదు, అనేక విధాలైనది తొలుత ప్రాకృతభాషా ఒక్కటే-ఆ ఏకైకమైన ప్రాకృతభాషే క్రమక్రమంగా విస్తృతమై మాండలికాలతో బహుభాషలుగా పిడిపోయింది. భరతుని కాలానికే ప్రాకృతం పధ్నాలుగు విధాలైనది. భరతుడు పరిగణింపకుండా ఉన్నవి మఱకొన్ని భేదాలుకూడా అనాటికే మిగిలిఉండి ఉండవచ్చును. కాగా క్రమంగా పద్దెన్మిది* విధాలుగా ప్రాకృతాలు యేర్పడ్డాయి. ఈ విధంగా ప్రాకృతం రకరకాలుగా పిడిపోయిన కొద్ది వివిధ భాషల్తో కవితా సాంకర్యం చెందినట్లు కనిపిస్తున్నది. ప్రాకృతం సంస్కృతం రెండూ కలిపి కవిత్వం త్రాయడం మొదట రూపొందిది. అది క్రమంగా యితరభాషలకూ వ్యాపించి ఉంటుంది. కేవలం రెండు భాషలే కాదు. మూడు నాలుగు భాషలు కలిపి

---

*కువలయ మాలాకథలో పేర్కొనబడిన 18 ప్రాకృతభాషలివి

1. గొల్లభాష 2. మధ్యభాష 3 మగధభాష 4. అంతర్వేదిభాష 5. కీరదేశభాష 6 ఉక్కదేశభాష 7. సింధుభాష 8. మారుయూభాష 9 ఘూర్జరిభాష 10 లాటభాష 11. మాళవభాష 12 కర్ణాటకభాష 13. డాయిభాష 14. కోసలియభాష 15. మహారాష్ట్రభాష 16. ఆంధ్రభాష 17. ఖసభాష 18. పారసీకభాష

ఇంకా బర్బరాదిభాషలు కూడా ఉన్నట్లు చెప్పబడింది

కూడా ప్రాచీనకాలంలో కొందరు కవిప్వం ప్రవాళారు. రాజశేఖరుడు కావ్య మీమాంసలో యీ విషయాన్ని చక్కగా నిరూపించాడు. ఈ క్రింది ప్రాచీన శ్లోకాన్ని ఉదాహరించడం రూపంగా

ఏకోర్థస్సంస్కృతోక్త్యాస సుకవిరచనః
ప్రాకృతేనాపరస్మిన్
అన్యోపభ్రంశగీర్భిః కిమపర మపరో
భూతభాషాక్రమేణ
ద్విత్రాభిః కోఒపివాగ్భిర్భవతి చతస్రృభిః
కించ కశ్చిద్వివేక్తుం
యన్యేత్థం ధీః ప్రసన్నా స్నపయతి సుకవే
స్తస్యకీర్తిర్జగంతి

ఇదేవిధంగా విశ్వనాధ కవిరాజు కూడా సాహిత్య దర్పణంలో,

సంస్కృతేనైవ కేఒప్యాహుః ప్రాకృతేనైవ కేచన
సాధారణ్యాదిభిః కేచిత్ కేచనమేచ్ఛ భాషయా

అన్నాడు. రాజశేఖరకవి భోజరాజు మొదలైన వారంతాకూడా

సంస్కృతేనైవ కోప్యఒర్ధః ప్రాకృతేనైవచావరః
శక్యో రచయితుం కశ్చి దవభ్రంశో నజాయతే॥

అంటూ పేర్కొన్నారు. ఒకటీ రెండూ కావు ఇటువంటి మిశ్రభాషా కలి గాలైన శ్లోకాలను ఎన్నిటినో యెందరో లాక్షణికులు ఉదాహరించారు. అయినా ఆలంకారికు లుదాహరించిన ప్రాచీన మిశ్రభాషా శ్లోకాన్ని దీన్ని పరిశీలించండి.

అకటగుమటీ చంద్రజ్యోత్స్నా
కళంకియ కోయిలో
లవయియముహుర్యామ్యో వాయు
ర్ని వారయవాయియా

అవినఖ అలారక్తాళోక
స్తవాఽపిమనోముదే
నకజనకజంమానేనా
ద్యాప్రియం ప్రతిజాహుదా

కొన్ని పాత్రలకు సంస్కృతభాషను మరికొన్ని పాత్రలకు ప్రాకృత భాషను ఉపయోగిస్తూ కాళిదాసాదులు రచియించిన శాకుంతలాది నాటకాల రచనావద్ధతినైతం కొంచెంభిన్నమైనదైనా యీ మిశ్రభాషా రచనా పద్ధతికి చెందినదే.

దాక్షిణ్యచిహ్నుడనే మారుపేరుగల ఉద్యోతనాచార్యుడు "కువలయమాల" అనే అతి చమత్కార గ్రంథాన్ని రచియించాడు. దీన్ని పాకృతం మహారాష్ట్రం మొదలైన నానావిధ ప్రాకృతాలలోనూ మధ్య మధ్య సంస్కృతంలోనూ రచియిస్తున్నానని కంఠోక్తిగా చెప్పాడు. నానావిధ ప్రాకృతాలు సంస్కృతమూ కలసి నడచిన యీ కువలయమాలా కావ్యం లోని యీ క్రింది రచనా భాగాన్ని తిలకించండి. (ఈ రచన విక్రమశకం యేడవ శతాబ్దినాటిది అంటే క్రీస్తుశకం 6వ శతాబ్దంలోని దన్నమాట.)

"రేరే ఆరోట! భణరే జావణ పమ్హుసయి, ణారాద్దన పుచ్ఛయికత్థతు ఖ్ఖేకల్ల జిమిల్లి యా (తేణభణివు) సాపిఉంజేతేత ఉత్తస్స వఱాయియేల్లయ హతణయే జిమిఅల్లయా (తేణభణివు) కింసావిసే మహిళాపళఖ్ఖిణయేల్లివ? (తేణభణివు) సాయభడారియ సంపూణా సలక్షణగాయత్తి యదుపియ (అణ్ణేణ భణియం) వణ్ణీ! కీదిశంతత్థ బోయణం వాసు యీ (పుణఅణ్ణేణ) చాయీ భట్టో! మయేభోయణం పుట్టం తఖ్ఖోహం సవానుయీ (అణ్ణేణ ఉణ) కత్తుఘడయితఉహర్ద్దయ ఉల్లావ. భోయణం భట్టం సోనావు సింఘసి? (అణ్ణేణ) అరరేవడ్డో! మహాముఖజే పాడలిపుత్తమహానయవత్థల్వేత కుత్థా సమ్మసుత్తివజ్ఝాణం! (అణ్ణేణ) అమ్హాని ణి అంముఖుత్తి) అణ్ణో) కాయింజ్ఞ? (తేణభణివు) అని ఉణని పుణతత్థుత్తిప్పజుర (తేణ భణ) భట్టో సచ్చంఉత్వం విదత్థో కింపుణు భోయణే సుత్థుపుత్థం మామకహియం? (తేణభణిఉ) అరే

మహాపుఙ్ఖవాసు యీ వయన నసా స్సంక జ్జేయి శ్రుత్వాకుమారేణ చింతితం- అహో అసంబద్ధకరాలా పత్తణం బాలదేశి ఆణం అహవాకో అణ్ణోవావారో ణమాణం. పరపిండ పుట్టం దేహాణం-విజ్జా విణ్ణాణ ణాణా వినయవిరహి యాణం చట్ట రసాయణం మోత్తుణ-"

ఈ మిశ్ర భాషా రచన కేవల కేరళ సంస్కృతభాషా మిశ్రరచనా పరమై మళయాళంలో "మణిప్రవాళ" మన్న పేరుతో ఒకశాఖగా రూపొంది నది. మళయాళంలో 14వ శతాబ్దంలో ప్రారంభమైన యీ మణిప్రవాళ రచనా రీతుల్తో కొత్త వాఙ్మయశాఖను సృష్టించు కొన్నారు కొందరు కవులు. చివరికి లీలాతిలకమనే ప్రత్యేక మణి ప్రవాళ లక్షణ గ్రంథాన్ని సృష్టించవలసినంత అవసరం కలిగేంతగా 15వ శతాబ్ది నాటికీ రచన పరివ్యాప్తి చెందింది. "భాషాసంస్కృత యోగో మణి ప్రవాళమ్" (లీలాతిలకం-ప్రథమ శిల్పం-1 సూత్రం) అని లీలాతిలక సూత్రం-దేశభాషను సంస్కృతాన్ని కలిపి మిశ్రంగా రచనచేస్తే మణిప్రవాళ మనబడుతుందని లక్షణం.

పుల్కి-కొండాళు అక్కెప్పునరపి మణివా
నల్కి-నాళ్ మెల్ల మెల్లె
క్కామకూక్కి-తిన్నణిజ్ఞాళ్ మదన పరవశా
కాంతనై మెయ్మఱన్నాళ్
వీర్తాళొట్టే వియర్తాళ్ వివశమరుతెడా
యెన్నెవీయేన్నిరన్నాళ్
యెన్మాటిల్ పోవ్నెన్ను వీణ్ణప్పురికుఱలకు మే
మాట్కి-నాళున్నివజ్ఞు

(లీలా-1 శిల్ప, 2 సూ)

కణ్కొండిందీవరాణాంకురియ శిరసిజై:
శైవలానాంముఖంకొం
డంభోజానామళీనా మళకరచనయా
కొంఃయా కోరకాణాం

ఏతేషాం కాంతిమేత్తై ర్గతిమపి భవతాం
కళ్పి తెన్నిన్నళిన్యా
మాయాంతీం నారణీతన్‌దుహితర మరయ
న్నజ్ఞ శేకండితుండో

(లీలా. 2 శిల్ప–7 సూ–వివ)

నట్టుచ్చనేరత్తుదివాకరోయ
మత్యస్త మాహా స్తతపఃకరోతి
మధ్యస్థమారాగలు మున్నతానాం
మట్టొన్న కాలం విఱియాదకోలం॥

ఇటువంటి మణిప్రవాళ కవిత్వం నన్నెచోడునికి పూర్వమే కొంత తెల్లు దేశంలో తలయెత్తినట్లు కన్పిస్తున్నది. నన్నయభట్టుకు కొద్దిగా తర్వాతివాడో నమకాలికుడో వూర్వుడో అని అనిపించుకొన్న కవిజనాశ్రయకర్త దోషాధికారంలో మణిప్రవాళ శైలిని నిరాకరించాడు.

"ఈతడు నృపవ్య నగరం
యాతి" యనంగనిన సుప్తిజంబంబులు కృ
త్వాతీర్త్వాజిత్వాయన
ప్రాతిగనీ్రయలు సొరవు భాషాకృతులన్॥

ఇందులో "ఈతడు నృపస్యనగరం యాతి" వంటి వాక్యరచనలు భాషాకృతులలో అంటే దేశభాషా కృతులలో సొరపు అని నిషేధించాడు. ఆటువంటి నిషేధాలు చేస్తున్నా మణి ప్రవాళశైలిపట్ల ఆ తరువాతి కాలంలోసైతం కొందరికి అభిమానం ఉన్నందువల్ల కాబోలు పాల్కురికి సోమనాథుడు కూడా వృషాధిప శతకంలో ఒక పద్యం వ్రాశాడు.

అనయము చేతులందు భవ
దంఘ్రి సరోజయుగం సమామి నె
మ్మనమున సంస్మరామి యను
మాటలనిన్వరివస్కరోమ్యహా

మ్మనుచు మణి ప్రవాళమున
వంకన సేయుదు భక్తలోక మ్మా
ధ్వనజ విహారలోల బస
వా! బసవా! బసవా! వృషాధిపా!

తుదకు యే భాషకూ కట్టుపడని ఈ మిశ్ర ప్రవాళశైలిపట్ల యేర్పడిన హేళనభావమే హాస్యరసోత్పాదకమైన

తండులాలు గృహమందు నసంతి
తిండికైతె పదిమంది వసంతి
కుండలెల్ల గృహమందు లుంఠతి
ముండనాకొడుకు లెల్ల హసంతి ॥
ఏకైక దుడ్డుః కులపండితానాం
దుడ్డు ద్వయం కుండల పండితానాం
పగాని పగాని కవీశ్వరాణాం
గర్వింగువోయ్ చిల్లర బ్రాహ్మణానామ్ ॥

ఇత్యాది శ్లోకాల సృష్టికి కారణమైనది.

అత్యంత ప్రాచీన కాలంలోనే యేర్పడిన యీ మిశ్రభాషా కవితా కల్పనాసక్తికి మూలం బహుభాషా జ్ఞానమే కాని వేరుకాదు. మా కిన్ని భాషలువచ్చునని గర్వించగల వారు తమకువచ్చిన ఆయా భాషలన్నిటిలోనూ విడివిడిగా కవితలనల్లి ఉంచే యెంతభాగుండేది? యెంతగా ప్రజాదరణపొందే వారు? యేయే భాషలను కలిసి కవితలల్లుతారో ఆ కవితలు ఆయా భాషలన్నీ వచ్చిన వారికే తప్ప యితరులకర్థం కావు. ఆయినప్పుడటువంటి మిశ్ర భాషా కవితలు బహుభాషా వేత్తలుకాని పండితులకు కవులకు గుతర ప్రజలకు అర్థంకావు. ఎంతటి బహుభాషావేత్తలనైనా తికమకలు పెట్టే శబ్దార్థ పరిణామానికి గురైన విభిన్న దేశభాషాగత సంస్కృత పదాలు-సద్యఃస్ఫూర్తి కాకుండా వుండేవి వుంటాయి. కాగా అవి అవరణ పాత్రం కాకపోవడం ఆశ్చర్యకరమైన విషయంకాదు. అర్థంకాక పోవడం మాట అటుంచి విభిన్నశబ్ద

స్వరూపాలుకల భాషలసుస్వరూపం చెడిపోయే అవకాశమూ ఉంది. స్వతంత్ర ప్రతిపత్తికల శబ్దజాలం నశించడానికి అవకాశం ఉన్నది. తాత్సమికమైన శబ్దాలు రూపొందడానికి అడ్డంకులూ యేర్పడతాయి. కాగా ఉన్నదనుకునే దేశీయమైన ముద్ర ప్రత్యేకంగాగోచరంకాదు. ఇన్ని కారణాలవల్లమిశ్రభాషా కవిత వెనకడుగు వేసినట్లే తెలుగులో మణిప్రవాళశైలి అడుగంటిపోయింది.

కవిజనాశ్రయ కర్తతోపాటుగా ఆంధ్రభాషా భూషణం కర్త మూలఘటికి కేతన కూడా

వృషేణ ధర్మాయపతిభిః పుత్రస్య
యను విభక్తులు దెసంగునకుజొరవు
అస్తిప్రయాతి గాయంతి భుంక్తే
సంతి నయతి స్మరతియను క్రియలు సొరవు
గత్వాహసిత్వా ప్రకాశ్వ సం
త్యజ్యనా ధనరుత్వాంతల్యబంతములు సొరవు
గంతుంపురిం రిపుం హంతుంసు
తంపాతు మనుతుమున్నంతంబులరయఁ జొరవు
అపిచతుహివైన వానసులనగ బెక్కు
లవ్యయంబులు చొరవెందు నాంధ్ర కవిత

అంటూ మణిప్రవాళ పద్ధతికి మూలమైన సంస్కృత శబ్దాల ప్రయోగం తెలుగులో కూడదన్నాడు. ఇటువంటి మణిప్రవాళ వాక్యరచనను నిరోధించాలనే ఆశయంతోనే అనుకరణ విరహితమైన సంస్కృత వాక్యం తెలుగులో ప్రయోగింప బడరాదన్న నిషేధాన్ని ప్రవేశపెట్టారు మన లాక్షణికులు. "అనుకృతేస్తి వాక్యంతు" వంటి సూత్రాలు ఈ భావాలకు ఆకరాలైనవే అయినా లోకంలో క్రమంగా యేర్పడిన సంస్కృత భాషా అతి వ్యాప్తిత్వం కారణంగా "అంటితి నమశ్శివాయ పాపాత్మ్కరాలిని" వంటి అనుకరణ విరహితాలైన ప్రయోగాలు కొన్ని రూపొందాయి.

ప్రాకృతాది భాషల్లో యేర్పడిన మిశ్రభాషా కవితాస్వరూప ప్రభావంతో తొలుత కొంత తెలుగులో సైతం మణిప్రవాళశైలి యేర్పడిందనే

విషయం సుస్పష్టం. తెలుగులో కొంగిచూచిన యీ మణిప్రవాళశైలి అనబడే సంకరకవితా స్వరూపాన్ని నన్నెచోడుడు తిరస్కరించాడు. ఈ మణిప్రవాళశైలి నిర్మాతలనే దుర్మార్గ పవవర్తులనీ మార్గవులనీ నిరసించాడు.

"మార్గకు-మార్గము" ఇత్యాది పద్యంలో నన్నెచోడుడు మణిప్రవాళశైలినే నిరసించాడని వేరొక్కంటూ శ్రీ దివాకర్ల వెంకటావధానిగారు తమ "ప్రాఙ్నన్నయయుగము"లో (ప్రథమ భాగం) పూర్వార్ధానికి మాత్రం ఒక విచిత్రమైన అర్థాన్ని ప్రతిపాదించారు.

—"మార్గకు మార్గమను మాటలో నుత్తమమైనను దుష్టమైననుమార్గ పద్ధతియేయాతనికిష్టములేనట్లుతోచుచున్నది. అందుత్తమమార్గముగాక దుర్మార్గమే కుమార్గ మనునంతయర్థము స్ఫురించుటలేదు అందుచే మార్గకుమార్గము దేశీయ మార్గమను నభిప్రాయ మతనిది కాదనియు నాతనిచే బరిహరింపబడిన మార్గవులదనియు తోచుచున్నది. ఈ మార్గవులు మణిప్రవాళ పద్ధతి నవలంబించినవారే. వీరు సంస్కృత పదములను దత్సమములుగా జేసి దేశభాషా పదములతో గలిపి చెప్పు మార్గకవిత్వమునెడగాని దేశికవిత్వము నెడగాని ప్రీతి లేదు. వీరిది తృతీయపంథా. వీరికామార్గము కుమార్గము-దేశీయ మార్గము-రెండు పద్ధతులునచ్చవు గావున మాటాడక యూరకుండుటకు వారి మన సిచ్చగింపదు. అందుచే వారొక కొత్తమార్గమును సంస్కృత పదములను సంస్కృత పదములుగానే యుంచి దేశిపదములతో గలిపి చెప్పుమార్గమును అవలంబించిరి. నన్నెచోడునకిది దుర్మార్గము".

(379–880 పుటలు)

"మార్గ కుమార్గము దేశీయ మార్గము వదలంగఁ దమకు మదివదలక దుర్మార్గ పదవర్తులు"అన్నప్పుడు,మార్గకుమార్గము + దేశీయ = మార్గకవితకు మార్గం చూపించినది దేశికవితయే అయినప్పటికి, మార్గము వదలంగ = మార్గ (సంస్కృత) కవితను విడిచిపెట్టడానికి, మది వదలక = మన సంగీకరించక, దుర్మార్గ పదవర్తులనదగు = దేశి సంస్కృతాలనుకలిపిన సంకర భాషాకవులగు మార్గవులను తలపరాదని చోడుని భావమైనట్టు తోగడ గ్రహించాము. కాని

శ్రీ దివాకర్ల వారు మార్గ+కుమార్గము, దేశి+అమార్గము అని విభజించి యీ కుమార్గ అమార్గ భావం మణిప్రవాళ శైల్యానువర్తులైన మార్గవుల కున్నదని వేరొక్కంటున్నారు. మార్గ కవిత్వాన్ని దేశి కవిత్వాన్ని నన్నె చోడు డెక్కడా దూషించలేదు. మణిప్రవాళ శైలీవాదులు నైతం మార్గ దేశి కవితలను దూషించుతారనడానికి ఆస్కారంలేదు. సంస్కృత పదాలను తత్సమ పదాలుగా రూపొందించడం ప్రవాళ శైలీ యుక్తకవితా రచయిత లకు యిష్టం లేకపోవచ్చును. కానిదేశి అమార్గ మన్నభావం వారికుండడానికి అవకాశంలేదు. వారి దృష్టిలో దేశి అమార్గమే. అయితే వారు దేశిని స్వీకరించి అతిపవిత్రభాషయైన దేవభాషతోకలిపి దానితో సమానమైన స్థాయినిచ్చి కవిత నల్లనేలేరు. దేన్ని అమార్గమన్నారో యెపరన్నారో వాకే దాన్నే స్వీకరించి సంస్కృత భాషతో కలిపి మణిప్రవాళ శైలి సృష్టించారనడంలో ఔచిత్యం కొరవడుతుంది. సంస్కృత భాషపట్ల వారికున్న ప్రత్యేకమైన విపరీతమైన అభిమానమే దేశభాషల్లో సైతం కేవల సాంస్కృతిక పద ప్రయోగ పద్ధతి వినియోగానికి వారిని ముందడుగు వేయించింది. మార్గకవిత అంటే తత్సమ భాషా యుక్తమైన తెలుగు కవిత నన్నయాదులు వ్రాసిన తెలుగు కవిత అని కొందరు వెల్లడించిన భావాన్నే శ్రీ దివాకర్ల వెంకటావధానిగారూ వెల్లడించారు. ఈ అభిప్రాయంలో కూడా వాస్తవంకాని నిర్వచనాదృష్టి కాని ఔచిత్యంకాని లేదు.

వాస్తవానికి "మణిప్రవాళ శైలి" అనబడే సంకర కవిత్వం బయలు దేరడానికి మూలకారణం సంస్కృత పదాల తత్సమీకరణత్వం పట్ల ఉన్న వైముఖ్యం కాదు. అసలు ప్రాచీనకాలంలో సంస్కృత శబ్దాల తత్సమీకరణాన్ని ఏ కొందరైనా వ్యతిరేకించారనడానికి ఆస్కారంలేదు. తత్సమీకరణం పట్ల ఉన్న వైముఖ్యం చేతనే మణిప్రవాళశైలిని కొందరు సృష్టించి ఉంటే వారు నిర్మొహమాటంగా తత్సమ శబ్దాల ప్రయోగాన్ని నిరాకరించి ఉండే వారు. ప్రాచీన మణిప్రవాళ శైలి కేరళాది కవితలలోగాని లీలాతిలకంలో గాని తత్సమ శబ్దస్వరూపాలను బహిష్కరింపనే లేదు. చివరికి పాల్కురికి సోమనాథుడు కూడా తాను ఇది మణిప్రవాళము అని వేరొక్కన్న పద్యం లోని మణిప్రవాళ భాషలో కేవల సంస్కృత దేశ్య శబ్దాలతోపాటు

"మనము" (నెమ్మనమున) అనే తత్సమపద స్వరూపాన్ని సైతం ప్రయోగించాడు. కాగా మణిప్రవాళ శైలిలో తత్సమాలకు స్థానం ఉన్నదనీ తత్సమీకరణంపట్ల ఉన్న వైముఖ్యమే మణిప్రవాళ శైలీ నిర్మాణానికి మూలకందమన్న వాదంలో పసిలేదనీ తేల్తున్నది - ప్రాచీనుల అనేక భాషాజ్ఞానం, ప్రాకృత సంస్కృతభాషల మధ్య సహజంగా దొర్వడిన సంస్కార, భ్రష్ట సంబంధాంధవ్యాల కారణంగానే వివిధప్రాకృతాల సమైక్యంతోను సంస్కృత ప్రాకృతాల సమైక్యంతోను సంకరకవిత్వం తొలుత రూపొందిందన్న విషయం లోగడ గ్రహించాము.

సంస్కృత సమ పదాలతో సంస్కృత సమాసాలతో నన్నయాదులు వెలయించినకవిత మార్గ కవిత అనీ యిట్టి తత్సమపద భూయిష్టమైన మార్గ కవితనే కుమార్గంగా మణిప్రవాళ కర్తలు నిరపించారన్న వాదంలో అసలు ఔచిత్యమే లేదు. మణిప్రవాళ శైలీవాదులు కూడా సంస్కృత సమపదాలను ప్రయోగించారు కదా! ఇంక వారు తత్సమ భాషను నిరసించవలసిన అవసరమెక్కడిది? ఉన్న భాషనున్నట్లుగా సంస్కృత భాషను దేశభాషా కవితలో మేళవించిన మణిప్రవాళ కవులు సంస్కృత సమాసాలను మాత్రం నిరాకరిస్తారని చెప్పడం యే విధంగా సాధ్యం?

ఏది యేమైనా మార్గకు మార్గము దేశీయ అన్న పర్యాయంలో నన్నెచోడుడు మణి ప్రవాళ కవితా సృష్టికర్తలను దుర్మార్గవర్తులనీ మార్గవులనీ నిరసించాడనడం మాత్రం విస్పష్టం.

అత్యధిక తత్సమ పదయుక్తమయిన సంస్కృత సమాన భూయిష్టమైన నన్నయాదుల తెలుగు కవిత మార్గ కవిత అనడంలో సామంజస్యం లేదు. వస్తుస్థితిని గుర్తించాలంటే నన్నెచోడ పాల్కురికి సోమనాథులు ప్రయోగించినంత తత్సమ పదజాలాన్ని సంస్కృత సమాసాలను నన్నయ ప్రభృతులు ప్రయోగించనేలేదు.

విషధరుడు వారియు దక్కగ
విషధరసురగరుడయక్ష విద్యాధర త
ద్విషధర పదచరులాదిగ
విషధరులై రిప్పుడమరవీరునగళ్లన్ ॥ [కు. 4 ఆ. 22 ప.]

మందారార్కాలయములు
మందారార్కారావనీజమయమయ్యెసదా
నందన వనజా వాసము
నందన వనజాకరాభినందిత మయ్యెన్ ॥ (కు. 4 ఆ. 27 ప.)

వంటి చిత్ర కవితారీతులే కాదు "రంభాచ్యప్సరసోఘలాన్య రసపూర స్ఫార నేత్రామలోజ్జృంభాంభోజనహాస్ర భోగఫల భాసిన్ (4ఆ-33ప.) వంటి సుదీర్ఘ సంస్కృత సమాసాలూఉన్నాయి నన్నెచోడుని కుమారసంభవంలో-వాస్తవంపరిశీలించితే నన్నెచోడుడుప్రయోగించిన దేశిపదాలకంటే సంస్కృత పదాలే అత్యధికంగా ఉన్నాయి. ఇంక పాల్కురికి సోమన్న సైతం యెంత అత్యధికంగా తత్సమ భాషను సంస్కృత సమాసాలను ప్రయోగించాడో చెప్పవలెము.

సకల తీర్థప్రజ జపతపోధ్యాన నికర నానావ్రత ప్రకర సంజనిత ఫలకోటి. (పం దీక్షా. 51 పుట.) తత్కర్మ భాగైక పూర్వ పశ్చాత్తర జ్ఞానభాగ వేదాంతోపపాదిత పరమశైవాత్మ కాచార్య సంసిద్ధ శుద్ధకేవలభక్తి సద్భావ సిద్ధాంత పథనోపేత వీర మాహేశ్వరాచార మార్గానుసారియై-
(పం. దీక్షా, 173 పు.)

విమలిన పిండకర వామన శుహాకోట నభమహోదర వావిర్ముఖ హేమ శంఖనఖహవ్యకర్ణ ధనంజయ పంచరథ పరివర్త కార్యక శిఖినిష్ఠురకమిత్ర కల్మషైరావతశబల కాలకౌశిక తక్షకాశేష శంఖ పాలపుత్రక ముద్గలైలా సుతాది నాగసహస్రము-- (పం. పురా. 438 పు.)

సురపనేత్రార్థ వాసుకి వదనార్థ పరిమితదళ పరిస్ఫురితాబ్జనిత సుకర నిష్యందమాన కళంక రహిత మరరంద ధారల-- (పంవాద. 618. పు.)

దివ్య వక్షస్థల దీపితా తులిత నవ్యలతా మధ్య నాయకరత్న సుకర
ప్రకృత సూకర దంష్ట్రానికర తత్కార్ష్ణినిచయ దీధితులు—
(పం. వాద. 616. పు.)

కుందేంతు చంద్రికా గోక్షీర ఫేనసుందరామల పరిస్ఫురిత సద్వర్ణ
భస్మ సమాశ్లిష్ట భావజదేహ భస్మ సాత్కరణ నిభావ సులోచనబ్రహ్మ
గీర్వాణ నాకేశవందితబ్రహ్మయోగి సదాపూజనీయ సకల నిష్కళ విల
సల్లీల నొప్పు— (పం. వాద. 659. పుట.)

గౌరవిస్ఫార పింగళ కుంకుమప్రకాశ తిలకపాండు గండస్థల ప్రతీక్షణ
భ్రూలతా విక్షేపయుత కటాక్షేక్షణోత్పలాయుత చారు కర్ణలలిత సుస్నిగ్ధ
బింబాధర పూర్ణ సోమమండల నిజస్ఫూర్తి— (పం. వాద. 659 పు.)

అసలు తత్సమ భాషా ప్రయోగంలో నన్నయ్య కంటే నన్నెచోడ పాలుకురికి సోమన్నలు ఏమాత్రమూ తీసిపోలేదు. పై ప్రయోగాలు పరిశీలిస్తే నన్నయ్య వాడిన సంస్కృత పదజాలంకంటే అత్యధికమైన జటిలమైన సమాస భూయిష్ఠమైన సంస్కృత పద సముచ్చయాన్ని నన్నెచోడ పాలుకురికి సోమన్నలు ప్రయోగించారని తేటతెల్లమవుతుంది. కాగా తెలుగు కవిత్వమే మార్గ-దేశి భేదాలతో రెండు విధాలనీ నన్నయాదుల కవిత తెలుగు మార్గకవిత అనీ నన్నెచోడాదుల కవిత తెలుగుదేశి కవిత అనీ అనడంలో ఔచిత్యం లేదని బోధపడుతుంది. తత్సమ పదభూయిష్ఠమై అత్యధిక తత్సమ పదాలతో కూడిన కవిత మార్గకవిత అనీ అత్యధిక దేశిపదయుక్తమైన కవిత దేశికవిత అనీ నిర్ణయించే సిద్ధాంతంలో అసలు బలమూలేదు ఔచిత్యములేదు. అధిక మనే మాటకు స్పష్టమైన ఒక నిర్ణీతస్వరూపములేదు. నూటికి తొంభై తొమ్మిదిపాళ్లు లేదా యెనభై పాళ్లు ఇంకా కావాలంటే యాభై ఒక్కపాళ్ళు తత్సమపదాలు వాడితక్కినపాళ్ళు దేశిపదాలు వాడితే మార్గకవితగా చెలామణీ అయినూటికి తొంభై తొమ్మిదిపాళ్ళు లేదా యెనభై పాళ్ళు యింకా కావాలంటే యాభై ఒక్కపాళ్ళు దేశిపదాలు వాడి తక్కినపాళ్ళు తత్సమ పదాలు వాడితే దేశి కవిత అపుతుందన్న మాట. నూటికి అరభై పాళ్ళు లేదా డెభ్భైపాళ్ళు దేశి పదాలే వాడి తక్కిన నలభై పాళ్లు లేదా ముప్పైపాళ్లు అతి కఠోరమైన

తత్సమ పదాలతో సంస్కృత సుదీర్ఘ సమాసాలతో కవిత్వం వ్రాశామను కోండి. అది దేశి కవితగానే లెక్క అన్నమాట. నూటికి అరవైపాళ్ళు లేదా డెభ్భైపాళ్ళు తత్సమపదాలే వాడి తక్కిన నలభై లేదా ముప్పై పాళ్ళు దేశి పదాలేవాడి కవిత్వం వ్రాశామనుకోండి అది మార్గకవిత అవుతుందన్నమాట. అసలు నూటికి ఒకటి రెండు పదాలు యెక్కువైనా యెక్కువగానే చెల్లి పదులు యిరవైలు ముప్పైలు నలభైలు యెక్కువైనా యెక్కువగానే చెల్లే ఆత్యధిక పద ప్రయోగ రూపంగా నిర్ణయింపబూనే ఈ మార్గ-దేశి కవితల స్వారూప కల్పనలో ఔచిత్యం మూలమట్టంగా కొరవడుతుంది. ఎన్నితత్సమ శబ్ద స్వరూపాలు అధికంగా ఉంటే మార్గకవిత అవుతుందో ఎన్నెన్ని దేశిశబ్ద స్వరూపాలు అధికంగా ఉంటే దేశికవిత అవుతుందో నిర్ణయించే నాథు డెవ్వడూ లేడు. అటువంటి నిర్ణయాన్ని యే మహాభావుడైనా చేసినా అనుస రించే వారుం లేరు. అత్యధిక దేశిపద ప్రయోగంతో కూడిన యీ దేశికవితా స్వరూపం నిర్ణయంలో దేశి భిన్నమైన తత్సమ వ్యతిరిక్తమైన తద్భవ పద ప్రయోగాల స్థితిగతులేమో వివరించినవారు వివరించగలవారు లేనేలేరు. సరికదా అంపరూ విస్మరించినవారే తద్భవ పదాలను గ్రహించి దేశికవితా స్వరూపం నిర్ణయించి చెప్పాలనుకుంటే భాషా విషయకంగా దేశి కవితలోని దేశి శబ్దాన్ గొడ్డలి పెట్టు పెట్టిన్నట్టవుతుంది. కాగా తెలుగులో మార్గదేశి కవితా స్వరూపాలను కల్పించడాని అవకాశంలేదు. నన్నయాదులు సృష్టించిందే అయినా నన్నెచోడ పాల్కురి సోమనాథాదులు సృష్టించిందే అయినా అంతా దేశి కవితే. దేశి భాషలన్నప్పుడు తత్సమ తద్భవ దేశ్యాల భిన్నత్వం లేకుండా సామాన్యమైన మామూలు ఆంధ్రభాషే యెట్లా పై గ్రాహ్యమై నదో అవ్వతున్నదో అదే విధంగా దేశికవిత అంటే దేశభాషా సంబంధమైన కవిత అనీ తత్సమ తద్భవ దేశ్య పదాల భిన్నత్వంలేని అంధ్రకవిత అనీ పరి గ్రాహ్యమైనది. అవుతున్నది.

ఇంక నన్నెచోడుడు చెప్పిన "దేశి మార్గంబులు దేశీయములుగా నలం కారముల దానలంటిరి" అన్న సీస పద్యపాదంలో ప్రయోగించిన దేశి-మార్గముల దేశీయమయేమో గుర్తించ వలసి ఉన్నది.

మార్గ - దేశి

సంస్కృతచ్ఛందం-దేశీయత

రెండు విధాలైన ప్రత్యేక భావాలతో దేశిమార్గాల దేశీయతను గురించి యిక్కడ నన్నె చోడుడు పేర్కొన్నట్లు కనిపిస్తున్నది. ఒకటి ఛందో విషయికమైన భావం రెండవది భాషావిషయికమైన భావం. తెలుగు కవితకు ఛందో విషయికాలైన యతిప్రాసలు కొరవి గోవరాజన్నట్లు ఆంధ్ర పుణ్యస్త్రీకి పవిత్రాలైన మంగళ సూత్రముల వంటివి పసుపు కుంకుమల వంటివి. ఈ యతిప్రాసలు తెలుగు కవితకు తద్వారా భాషకువున్న ప్రత్యేకాలంకారములు. సంస్కృత కవితలో యతిప్రాసల వైభవం తెలుగు కవితలో ఉన్నట్లుగా లేదు, నేటి సంఘ వ్యవస్థలో కొందరు సవ్యాంధ్రయువతీమణులకు పసుపు కుంకుమలు మంగళ సూత్రములు మొరటులై పోయినవి. కాగా అవి పరిత్యాజ్యములైనట్లే కొందరు కవులకు సహజాలంకారాలైన యతిప్రాసములు సైతం లేనిపోని బంధనములై మొరటు తేలిపోయి పరిత్యాజ్యాలైనవి. పసుపు కుంకుమలను మంగళ సూత్రాలను పరిత్యజించి వేసిన పుణ్యస్త్రీలు ప్రాచీన కాలంలో ఉన్నారని చెప్పలేము గాని తెలుగు కవితలో యతిప్రాసలు పరిత్యజించిన కవులు లేనిపోలేదు. యతిప్రాసలు లేని సంస్కృత కవితను ఆదర్శంగా పరిగ్రహించి యతిప్రాసలులేని కవితను అల్లేవారు కొందరున్నారని మాత్రం స్పష్టంగా చెప్పవచ్చును. అనగా దేశికవితలో ఉంచవలసిన దేశికవితా లక్షణాలను విర్జించి మార్గకవితా లక్షణానుసారంగా అక్షరమైత్రికల యతిప్రాసలులేని తెలుగు కవిత్వాన్ని కొందరు సృష్టించాలని ప్రాచీన కాలంలోనే ప్రయత్నించారన్నమాట యతిప్రాసలులేని కేవల గణబద్ధమైన పద్యముల కూర్పుతో కవిత్వం వ్రాయవచ్చుననే వారిని కాని త్రోసిపుచ్చుతూ స్పష్టంగా చక్కగా తిక్కన తన నిర్వచనోత్తర రామాయణంలో ఈ క్రింది పద్యములో అటువంటి కవిత "పులుముడు" కవిత అని పేర్కొన్నాడు

తెలుగు కవిత్వము చెప్పం
దలచిన నది యగ్గమునకుఁ దగిఁదుండెడు మా
టలు గొనివకులుం ప్రాసం
బులు నిలుపక యొగిని బులిమి పుచ్చుట చదురే

(నిర్వ. 1 అ. 7 ప.)

"అర్థ గౌరవం మాత్రం చూచుకొని ఆయా అర్థాలకు తగిన మాటలను ప్రయోగిస్తూ యతిప్రాసలను వాడకుండా తెలుగు కవిత్వాన్ని పులిమి పుచ్చడం ఒక గొప్పతనమా"? అని వైపధ్యంలో తిక్కన అక్షేపించాడు. ఈ విధంగా యతిప్రాసలు లేకుండా తెలుగు కవిత నల్లేవారు నన్నెచోడుని కాలంలోనే కొందరు బైలుదేరారన్నమాట. కొన్ని కొన్ని ప్రాచీన శాసనాల్లోడున్న పద్యకవితలలో యతులు తప్పినట్లు కనిపిస్తున్నవన్నీ కేవలం ప్రమాద భరితాలు కావనీ సంస్కృత కవితను అవగ్నంగా గ్రహించడం వల్ల తెలుగు యతిప్రాసల పట్ల యేర్పడిన ఉపేక్షా భావం చేత బుద్ధి పూర్వకంగా ప్రయుక్తాలయినవేననీ ఊహించడం సత్యసమ్మతమే అవుతుంది. తెలుగు కవితా సృష్టిలో ఛందఃపరంగా యేర్పడిన యతిప్రాసల పట్ల ఉపేక్షాభావాన్ని "దేశి మార్గంబులు దేశీయములుగా" అన్న దానిలో నన్నెచోడుడు మెత్తగా తిరస్కరించాడు. దేశీ కవితను యతిప్రాసలు కల దేశి కవిత గానే రూపొందించాలి. మార్గ కవితా లక్షణాల ననుసరించి తెలుగు ఛందస్సులో యతిప్రాస రాహిత్యాన్ని ప్రవేశ పెట్టరాదు. ఇదే విధంగా "తెలుగులో ప్రవేశించిన మార్గ ఛందస్సులో సైతం అనగా శార్దూల మత్తే భాచి వృత్తాలలో సైతం దేశీపద్ధతి ననుసరించి దేశీయ యతి ప్రాసలను సమకూర్చవలెనే కాని ఇవి మార్గ ఛందస్సులు గదా మార్గ (సంస్కృత) ఛందో లక్షణాల ననుసరించి తెలుగు దేశి యతిప్రాసలను వినియోగించకుండా స్వేచ్ఛగా కవితనల్లరాదు" అన్న భావాన్ని వ్యక్తం చేస్తూ నన్నెచోడుడు "దేశిమార్గంబులు దేశీయములుగా" అన్న పద్య భాగాన్ని రచించాడు. అక్షర మైత్రితో కూడిన యతిప్రాసలు కల దేశి ఛందస్సుతో ఉన్న కవితను అయతి ప్రాసలుకల దేశీయంగా తీర్చిదిద్దాలనీ అక్షరమైత్రితో సంబంధంలేని యతిప్రాసలున్న మార్గ ఛందోరీతులను సైతం తెలుగులో దేశీయాలుగా అంటే అక్షర మైత్రితో కూడిన యతిప్రాసలు కలవానినిగానే తీర్చిదిద్దాలనీ తాను అక్షర మైత్రికల యతిప్రాసలతో కూడిన దేశి మార్గ ఛందాలలోనే కుమార సంభవ కవితను సృష్టించు తున్నాననీ నన్నెచోడుడు పైదానిలో ఒక భావాన్ని వెలిడించాడు. ఇది ఛందఃపరమైన దేశీయతకు సంబధించిన అత్యంత వాస్తవిక మైన భావం. దుష్ట విప్లవ భావ వ్యతిరిక్తమైన భావం.

మార్గ - దేశి

సంస్కృతపదాలు-దేశీయత

ఇంక రెండవదైన భాషా విషయం. మార్గభాషయైన సంస్కృత భాషా పదాలను తెలుగులో ప్రయోగించేటప్పుడు దేశీయమైన స్వరూపంతో అనగా తత్సమ స్వరూపంగా జరిగే మార్పులతో ప్రయోగించాలి గాని మణిప్రవాళ శైలీ కవులు ప్రయోగించేట్లు యథాతథంగా ప్రయోగించ రాదని మార్గాన్ని దేశీయంగా చిత్రించాలనడంలో నన్నెచోడుడు స్పష్టంచేశాడు. మార్గభాష దేశీయంగా ఉండాలనడంలో మరొక దృష్టి కూడా నన్నెచోడుని కున్నదని చెప్పవచ్చు. వివిధ దేశ భాషల్లో వివిధార్థాలతో ఒక్కొక్క సంస్కృత భాషా శబ్ద స్వరూపం జాతీయంగా రూపొందింది. ఉపన్యాస సంసారాది శబ్దాలు అనేకం దేశభాషల్లో భిన్న భిన్న అర్థాల్లో రూపొందాయి. కొన్ని కొన్ని శబ్దాలు అగ్ర విషయకంగా సంస్కృతార్థానికి తాత్పర్య బోధకాలుగానో లాక్షణికార్థకాలుగానో మారిపోయినవి ఉన్నాయి. అద్వైత-అనుమాన-అన్యోన్య - అయోమయ -అవధి-అవసర-అవస్థ-అసహ్య-అగ్రహ-ఆభిజాత్య-ఉచిత -ఉద్యోగ - కైంకర్య - కర్మ - కుశల - గగన - గ్రహచార-గీర్వాణ-చిత్తం - ఛాందసం - జిజ్ఞాస - తద్దినం - తీర్థం - దండం - దాహం - దురంతం - దేవతార్చన - పథ్యం - ప్రారబ్ధం - ప్రియం - పూజ్యం - ఫలహారం - భ్రమ - మంగళసూత్రం - మంగళం - మధుపర్కం - మార్యాద - మృష్టి - యద్దేవా - యంబ్రహ్మ - రాద్ధాంతం - వాచక - విపరీత-సంగతి-సంతర్పణ - సంభావన - సదుపాయం - సన్యాసి - స్వయంపాకం - స్వస్తి - తువరం మొదలయిన అర్థపరిణామకలశబ్దాలు యెన్నెన్నో యిటువంటివాటికి ఉదాహరణలు - జాతీయంగా అంటే దేశీయమైన ప్రత్యేకతతో రూపొందిన సంస్కృత సమపదాలను దేశీయంగా ప్రసిద్ధమైన అర్థాలతోనే ప్రయోగించాలి గాని తద్భిన్నంగా ప్రయోగించరాదని సైతం నన్నెచోడుని భావం-జాతీయం కాని సంస్కృత సమపదాలను కూడా కొందరు కవులు నన్నెచోడుని కాలంలో ప్రయోగించేవారు. తెలుగులో భాషా శబ్ద ప్రయోగంతో యే భాషనైనా సందర్భాన్ని బట్టి పరిగ్రహించ వచ్చును భాష అంటే కేవలం దేశ భాష మాత్రమే నన్న అర్థం తెలుగులో రూపొంగ లేదు.

మార్గ - దేశి

తొట్టతొల్త సంస్కృతంలో వేదభాషకు ఛందశ్శబ్దాన్ని లౌకికమైన సంస్కృత భాషకు "భాషా" శబ్దాన్ని ప్రాచీనులు వ్యవహరించారు. "ఛందసి" అనీ "భాషాయా" మ్మని పాణిని వైదిక లౌకిక భాషల నుద్దేశించి యెన్నిసార్లో ప్రయోగించాడు. ఇంక భరతాదులు సంస్కృతాన్ని సంస్కృతం గానే పేర్కొని దేశభాషలను భాషా శబ్దంతో వ్యవహరించారు. ఈ భరతాదుల వ్యవహారాన్ననుసరించి నన్నయ్యకు పూర్వుడో సమకాలికుడో యించుక తర్వాతివాడో ననిపించుకొన్న కవి జనాశ్రయకర్త

ఈతతు నృపస్య నగరం
యాతియనం జనిన సుప్తి జంతంబులు కృ
త్వా తీర్త్వా శిత్వా యనఁ
బ్రాతిగ నీ ప్రియలు సొరపు భాషాకృతుఁన్ ॥

అన్న పద్యంలో కేవలం దేశభాషల పరంగా భాషాశబ్దాన్ని ప్రయోగించాడు. వాస్తవానికి ఆంధ్ర జాతీయమైన సంస్కృత శబ్దం కాదిది. ఇటువంటి జాతీయాలు కాని అంటే దేశీయాలు కాని సంస్కృత పదాలను ప్రాచీన కాలంలో కొందరుకవులు ప్రయోగించేవారు కాబట్టే నన్నెచోడుడు దేశీయం కాని మార్గాన్ని (సంస్కృతాన్ని) ప్రయోగించరాదన్న భావంతోనే మార్గాన్ని దేశీయంగా ప్రయోగించాలన్నాడు. జాతీయ సంస్కృత ప్రయోగ వ్యతిరిక్తమైన అంటే దేశీయ సంస్కృత ప్రయోగ వ్యతిరిక్తమైన కొన్ని భిన్న సంస్కృత శబ్ద ప్రయోగాలను కవులు చెయ్యడం చూడబట్టే లిక్కన కూడా తన నిర్వచనోత్తర రామాయణంలో "జాత్యమగామి నొప్పయిన సంస్కృత మెయ్యడఁ జొన్పను" అని వాటిని నిర్మొహమాటంగా లిక్కరించాడు. కేవలం దేశభాషా పరంగానే భరతాదులు భాషా శబ్దాన్ని ప్రయోగించి ఉండవచ్చు. ఆ ప్రయోగం ఒప్పేకావచ్చును. కాని తెలుగు జాతీయమైన పదార్థ ప్రయోగ దృష్టితో చూస్తే కేవలం దేశభాషా పరంగా భాషా శబ్దాన్ని వాడరాదు. దేశభాషా పరంగానే భాషాశబ్దాన్ని వాడితే అది జాత్యం కాదు. కాబట్టే ప్రయోగార్హమూ కాదు.

దేశీయాలైన తెలుగు పదాలకు కొన్నిటి సంస్కృత పరస్వరూపాలు కొరవడినందువల్ల అర్వాచీన కాలంలో సంస్కృత పదాలను కొన్నిటిని కృతకంగా సృష్టించారు. కొందరు మహానుభావులు ఏలూరుకు హేలాపురి గుంటూరుకు గర్తపురి - రెంట చింతల గ్రామానికి ద్వితంత్రిణి గ్రామం. ఇత్యాది శబ్దాలను కృతకంగా సృష్టించారు. ఇటువంటికృతకత్వానికి పాల్పడే గాలి నన్నయ్య లేనిపోని మెరమెచ్చులకుపోయి ప్రభంజనం అహూబిలుడంటూ తన పేరునూ యింటి పేరునూ సంస్కృతీకరించుకున్నాడు. ఇటువంటి సంస్కృతీకరణం చేసే జబ్బు అర్వాచీన కాలంలో వ్యాపించిందే కాని నన్న యాదుల కాలంలో లేనేలేదు. నారాయణభట్టుకు నందపూడి గ్రామాన్ని రాజరాజు దానంగా యిస్తూ నన్నయచేత వ్రాయించిన శాసనం సంస్కృత భాషలో రచియింప బడింది. ఈ శాసనంలో అనేకమైన దేశీయ గ్రామనామాది శబ్దాలు దేశీయాలు గానే ప్రయోగింపబడ్డాయి. కాని యే ఒక్క దేశి శబ్ద స్వరూపమూ సంస్కృతీకరింపబడలేదు. దేశీయాలైనశబ్దాలను యథాతథంగా సంస్కృతంలో ప్రయోగించడం అతి ప్రాచీన కాలం నుంచీ ఉన్నది. దేశీయమైన "పాట" శబ్దాన్ని భరతుడు తన నాట్య శాస్త్రంలో పెక్కుసార్లు ప్రయోగించాడు. పిత, నోమ, కపింజలాది దేశీయ శబ్దాలను సంస్కృత కవులు అనేక మంది ప్రయోగించారు. "హితాన్వాహోలామభి మతరసాం" అన్న చోటు కాళిదాసు దేశ భాషాపదమైన "హోలా" శబ్దాన్ని ప్రయోగించగా క్రీ॥శ॥ 750 ప్రాంతంలో ఉన్న వామనుడు తన కావ్యాలంకార సూత్ర వృత్తిలో "అతి ప్రయుక్తం దేశభాషా పదం" అన్న సూత్రం క్రింద "హోలేతి దేశ భాషా పదమప్రతీతకవిప్రయోగాత్ సాధుః" అని సాధుత్వాన్ని పేర్కొన్నాడు. ఇటువంటి దేశీయశబ్ద ప్రయోగాలను సంస్కృతంలోకి పరిగ్రహించి నప్పుడు ఆ భాషాకవులు ప్రాస్వాంత రూపాలను కొన్నింటిని దీర్ఘాంతాలుగా చేయడం మరికొన్నిటిని పుంలింగాది స్వరూపాలతో వ్యవహరించడం కూడాజరిగింది. అందువల్లనే నన్నయ్యభట్టు నందంపూడిశాసనంలో "కొక్కలి" అనే రాజును పేర్కొంటూ "కొక్కలిః" అని సుబంత రూపం చేసుకొని చివరికి "కొక్కలిష్షణాన్మనాన్" అని "ష్టునాష్టుః"అన్నపాణిని సూత్రాన్ని సైతం ప్రవర్తింప జేశాడు. ఇటువంటి ప్రయోగాల ప్రభావం చేతనే మగడు, మను

మడు మొదలైన రూపాల వలెనే బల్లిదడు అక్క - ఒడు కావలడు - వంటి రూపాలు కావసిన బలిదాసులు ఆదంత పులింగ సంస్కృత శబ్దాల వలే తొలత వ్యవహరింపబడి క్రమంగా రాముడు హరుడు మొదలైన రూపాల వలెనే ఉల్వడుజ్జులను పొంది బల్లిదుడు మొదలైన రూపాలుగా తయారైనాయి (కొమరుడు - చందురుడు మొదలైనవి యీ తెగకు చెంది నవి కావు బల్లిదాదులను గురించి చారిత్రకంగా వివరించవలసినది చాలా ఉన్నది. మరొక సందర్భంలో వివరించుతాను)మహా సమహాద్భేదం లేకుండా అర్థ సంబంధం లేకుండా సంస్కృతంలో రూపొందిన లింగ స్వరూప ప్రభావం తెలుగుకూ తగిలింది. కాగా అశ్వ వాచకాలు అమహా ద్వాచకాలూ అయిన కయిర-కత్తళ-జన్న-నీల-మొదలైన శబ్దాలన్నీకయిరడు, కత్తుడు జన్నడు-నీలడు అంటూ డువర్ణాంత రూపాలు రూపొందాయి. సహజంగా అమహాద్వాచకంగా ఉండవలసిన "ఒకటి" అమహావర్థంలో "జంబుకంబొకండు వనంబొకండు" అంటూ ప్రయోంచే స్థితిలో మహాస్వరూపంగా ఒకడుగా యేర్పడింది. ఇటువంటి దేశీయం కాని దేశీప్రయోగాలను దృష్టిలో పెట్టు కొనే నన్నెచోడుడు దేశిని దేశీయంగానే ప్రయోగించాలి కాని వేరు విధంగా ప్రయోగించరాదన్న భావంతోనే "దేశిమార్గంబులు దేశీయములుగాఉండా" లని వేరొక్కన్నాడనిపిస్తున్నది.

"దేశి మార్గంబుల దేశీయములుగా" కవితా సృష్టి చేయాలంటున్న వన్నెచోడుని దృష్టిలో కొట్టవచ్చినట్లు ప్రత్యక్ష ప్రమాణంగాకవిపించే భాషా విషయకమైన పరిశుద్ధ దేశిభావం మరొకటి కూడా లేక పోలేదు. సంస్కృతం లో అంకుర - శంఖ - భంగం - ఉల్లంఘన చంచల - ఉంఛవృత్తి - భంజన - ఝుంఝుం - ఘంట - కంఠ -భండన - డాంఢమిత - కాంత - గ్రంథ- నింద -బంధ - కంపిత - గుంఫిత - ఆండంబర - డంభ ఇత్యాది శబ్దాలను వ్రాయ వలసి వచ్చినప్పుడు" అను స్వారస్యయయి వరసవర్ణ" అన్న పాణిని సూత్రా న్ననుసరించి ఆయా పదాలలోని బిందువులకు మారుగా తత్సమమైన వర్గాక్ష రాలకు సంబంధించిన వర్గాంత్యాక్షరం ప్రయుక్త మవుతుంది. ఈ వర్గాం త్యాక్షరప్రయోగం సంస్కృతంలోనిదే కానితెలుగుజాతీయమైనది కానేకాదు.

నన్నెచోడుని కాలంలో అనేక మంది కవులు పండితులు సంస్కృత సమ పదాలలో సంస్కృతాన్ననుసరించి పూర్ణ బిందువుకు మారుగా ఆయా వర్గాంత్యాక్షరాలనే ప్రయోగించే వారు. మార్గ శబ్దాలను (సంస్కృత శబ్దాలను) దేశభాషలో తత్సమాలుగా ప్రయోగించేటప్పుడు దేశీయతతో పూర్ణబిందు యుక్తాలుగా ప్రయోగించాలెనే కాని దేశీయతకు భిన్నంగా వర్గాంత్యాక్షర ప్రయోగంతో ఉపయోగించరాదని నన్నెచోడుని భావం - వర్గాంత్యాక్షర ప్రయోగం కేవలం తత్సమ శబ్దాలలోనే కాక సంస్కృత భాషానుకరణతో దేశిశబ్దాల్లోకూడా నన్నెచోడుని కాలంలో ప్రబలింది.

వంక – నింగి – పంచు - గుంజు - పంట - బండ - వంపు - చెంబు ఇత్యాది దేశి శబ్దాలను సైతం ప్రాచీన పండిత కవులు వజ్క - నిజ్గి - పఞ్చు గుఞ్జు - పణ్ట – బణ - వమ్పు - చెమ్బు వంటిఁ పూర్ణ బిందువుకు మారుగా వర్గాంత్యాక్షర ప్రయోగాలే కొందరు చేసేవారు. ప్రాచీన పద్య శాసనాల్లో అత్యధికంగా ఇటువంటి ప్రయోగాలు గోచరిస్తాయి. ఇమ్బ - పుణ్యమ్బు లోకమ్బు - పమ్పు - కాఞ్చి - నాండ్ణు-రామణ్ణపణ్ణరంగవంటి అనునాసికాంతర ప్రయోగాలు నన్నయ్యకుపూర్వంనుంచి దాదాపు 13 వ శతాబ్దం వరకూ వెలసిన ప్రతి తెలుగు శాసనంలోను కవిపండితుల పర్యవేక్షణలో వెలసిన పద్యశాసనాల్లోను కోకొల్లలుగా కనిపిస్తాయి. తత్సమ శబ్ద ప్రయోగ దశలో సంస్కృతంలోని తత్సమ వర్గ త్యానునాసికాన్ని తొలగించి దేశీయతతో పూర్ణబిందుస్వరూపాన్నే ప్రయోగించాలి. మార్గాన్ని దేశీయంగా తీర్చి దిద్దడంలో యీ సంస్కరణం కూడా ప్రముఖమైనదే. సహజంగా ఉన్న సంస్కృతంలోని వర్గాంత్యాలనే త్రోసి పుచ్చి వాటిస్థానంలో దేశీయంగా మనం పూర్ణ బిందువును వ్యవహరించ వలసి ఉండగా దేశి శబ్దాలలోకి సైతం తెనిపోని వర్గాంత్యాలను ప్రవేశ పెట్టడం దేశి దేశీయతలను భగ్నం చేయడమే గదా! కాబట్టి అసలు దేశి శబ్దాలలో పూర్ణబిందువుకు మారుగా వర్గాంత్యాలను ఉపయోగించకుండా పూర్ణబిందువును ప్రయోగించడమే దేశీయతతో నిలబెట్టడం. ఈ దేశిలోని దేశీయతనే మార్గ భాషా సమాస రూపంలోనూ వినియోగించి మార్గ భాషా నియమాలకు భిన్నంగా

జాతీయతతో వర్గాంత్యాల స్థానంలో పూర్ణ బిందువును ప్రయోగించడమే మార్గాన్ని దేశీయం చెయ్యడం. ఇంత సంస్కరణ భావ పూరమైన దృష్టితోనే ఒక వైపు ఛందః పరంగాను సమన్వయమయ్యే రీతిగా నన్నె చోడుడు "దేశి మార్గంబులు దేశీయములుగా" నూత్న రుచిరకావ్య సృష్టి చేయవలసిన అవసరం ఉన్నదని తేట తెల్లంగా వేరొక్కాన్నాడు.

నన్నెచోడుని తర వాత మార్గ-దేశి శబ్దములు క్రీస్తుశకం 11½ లో నృప ధూర్జటి భీమయవండని శాసనంలో ప్ర యో గి ం ప బ డి నా యి. ఇది గుంటూరు జిల్లా చేబ్రోలులో లభించిన శిలా శాసనం. ఈ శాసనంలోని

తలపు సదర్థ భావమున-దగ్గత
సూక్తు లుగూడ వర్ణనల్
గొలుసు గొనంగ ప్రావడులు
గోరినభంగిన వచ్చి మట్టుగో
మలగతి దేసిమార్గములు మట్టు
పడంగటనంబులొప్పనా
ద్యులగ్రియఁ జెప్పి నేర్చి
నృపధూర్జటిభీమయపండడిమ్మహిన్ ॥

అన్న పద్యంలో దేసి-మార్గ శబ్దాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంలో ప్రయోగింప బడిన మార్గ-దేసి శబ్దాలకు మార్గ కవిత-దేశికవిత-అని అర్థాలు కావు. కోమలగతి శబ్ద ప్రయోగంచేత యివి భాషా పరాలుగా ప్రయోగింప బడినాయన్నవిషయం ద్యోతకమవుతున్నది. కోమలములైన దేశిపదాలు, కోమలములైన మార్గ (సంస్కృత) పదాలు మట్టుపడగా భీమయ పండడు లలిత కవిత్వాన్ని వ్రాయ నేర్చాడన్న విషయం ఇందులో చెప్పబడింది. అటు తత్సమ భాషా పదప్రయోగంలోనూ యిటు దేశిభాషా పదప్రయోగంలోనూ లాలిత్యాన్ని తొణికిస లాడించే సిద్ధహస్తుడు భీమయ పండడని తాత్పర్యం. భాషా పరంగా ప్రయోగింపబడిన యీ శబ్దాలనుచూచి "సంస్కృత పదాలు యెక్కువ ప్రయోగించితే మార్గకవిత" అనీ "దేశిపదాలు యెక్కువవాడితే

దేశికవిత" అనీ తెలుగు కవితలో ద్వివిధ కవితా స్వరూపాలను వీర్పరచడానికి అవకాశంలేదు. దేశి సంస్కృత భాషా పదప్రయోగాల పొచ్చు లొచ్చుల పరిమితిని సూపొందించడం సాధ్యమైన పనికాదు కాబట్టి - భీమయ వండని పద్యంలో దేశి-మార్గ శబ్దాలకు ఛందఃపరమైన సమన్వయాన్ని నైతం సమకూర్చవచ్చు. తగువోజాది దేశిచ్ఛం దస్సులు చంపక మాలాది మార్గచ్ఛంద స్సులు రెండూ భీమయ పండనికి మట్టు పడినవన్న భావం వెల్లడింపబడిం దనైనా చెప్పవచ్చును. ఆకారణంగా తెలుగులోనే మార్గ-దేశి కవితాభేదాలు తెచ్చి నన్నయాదులు మార్గకవులనీ నన్నెచోడాదులు దేశికవులనీ పేర్కొన్న వారి భావానికి ఈ భీమయ పండని శాసనంలోని దేసిమార్గ శబ్దాల ప్రయోగం కొంత వ్యాఘాతం కలిగించింది. కాబట్టి - "నన్నెచోడుని భావమునకును భీమయ పండని భావమునకును నించుక భేదము గమనింప దగియున్నది. అని శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు మొదలైన వారు పేర్కొన్నారు. నన్నెచోడుని మార్గ-దేశి వివక్షను లోతుగా పరిశీలించని లోప ఫలితం యిది.

కన్నడంలో.....

క్రీ॥శ॥ 950-1000 ప్రాంతాలలో ఉన్న కన్నడ కవులైన పంప, రన్న కవులు మార్గ-దేశి శబ్దాలు ప్రయోగించారు. వారిద్దరూ కూడా కన్నడ కవిత్వమే మార్గ-దేశి భేదాలతో రెండు విధాలని యెక్కడా చెప్పలేదు. పైగా సంస్కృత కావ్య లక్షణాలకు అనుగుణంగానే కన్నడ దేశి కబ్బాలను రచియించుతున్నట్లు పేర్కొన్నాడు రన్నకవి. ఈ రన్నకవి ప్రయోగంలో కూడా దేశికబ్బం అంటే కన్నడ కావ్యమనేఅర్థంకాని కేవల తత్సమ-తద్భవ-పదేతరమైన దేశిభాషా కావ్యమని అర్థంకాదు. అయినప్పుడు తత్సమ తద్భవ దేశిపద భేదంలేని మామూలు ఏ భాషావిభాగ వివక్షతోనూ పనిలేసి కన్నడ కావ్యాన్నే రన్నకవి సృష్టించాడనీ దాన్నే దేశికన్నడ కబ్బమన్నాడనీ స్పష్టపడుతున్నది. ప్రత్యేక పద వివక్ష లేకుండా యెక్కువ తక్కువల లెక్కలతో పనిలేకుండా సర్వసామాన్యంగా దొర్లిన విధంగా తత్సమ తద్భవ దేశ్య పదాలను రన్నకవి ప్రయోగించాడు. నన్నయాదుల భారతాది రచనల వంటివే పంప, రన్న కవుల రచనలు నైతం, వారు తమ రచనలను దేశి

కావ్యాలుగానే పేర్కొన్నారు. అంటే కన్నడంలోనే మార్గ-దేశి భేదాలతో ద్వివిధ కవిత్వం ఉన్నదన్న భావం పంప, రన్న కవులకు లేవన్నమాట పైగా "మార్గ మొడంబడె దేసికబ్బ మంబగెగోళ వింతు పేళుము" అని రన్న కవి పేర్కొన్నదాంట్లో మార్గశబ్దాన్ని స్పష్టంగా కేవల సంస్కృత పరంగానే ప్రయోగించాడుగాని సమ భాషా పరంగా ప్రయోగింపలేదు. కాగా మార్గ కవిత అంటే సంస్కృత కవిత అనీ దేశికవిత అంటే తెలుగు కవిత్వమన్న నన్నె చోడుని వలెనే తత్పూర్వులైన కన్నడ కవులు నైతం మార్గదేశి కవితలను నిర్వచించుకొన్నారని స్పష్టపడుతున్నది.

క్రీ॥ శ॥ 840 ప్రాంతంలో "కవిరాజమార్గ" మన్న కన్నడ ఛందో గ్రంథం రచియించిన నృపతుంగుడు నైతం తన ఛందస్సులో కన్నడంలోనే మార్గ-దేశి భేదాలతో రెండు విధాలైన కవిత్వం ఉన్నట్లు పేర్కొనలేదు. అయితే నృపతుంగుడు కూడా తెలుగులో నన్నెచోడాదులు మణిప్రవాళ కవిత పనికిరాదన్నట్లే కన్నడంలో తత్సమ స్వరూపం దాల్చని కేవల సంస్కృత పదప్రయోగాలను నిషేధించడం రూపంగా మణిప్రవాళ రచనా పద్ధతిని నిరాకరించాడు.

నృపతుంగుడు కేవల మణిప్రవాళ శైలీ రచనా పద్ధతినేకాదు పళ కన్నడాన్ని నైతం నిరసించాడు. ఈ పళకన్నడం పాతపడిన భాష-కాబట్టే (తిక్కన తెలుగులో పాతపడ్డ మాటలప్రయోగాన్ని తదర్శనలను కావన్నట్లే) నృపతుంగుడు ప్రాచీనమైన ప్రజల కందుబాటులో లేక వ్యవహార భ్రష్టమై పోయిన పళకన్నడాన్ని

"విరసం కరమవు దేసిగె
జరద్వధూ విషయ సురతరసరసికతెనోల్"

ఆని నిరసించాడు. దీన్నే మణిప్రవాళంగా కొందరు భావించారు గాని అది సరికాదు. వళగన్నడ నిరసనమునకు కేవల సంస్కృత పద ప్రయోగయుక్తమైన మణి ప్రవాళ శైలీ రచనా పద్ధతికి సంబంధంలేదు. పళగన్నడ నిరసనమంటే మరుగున పడిన పాతపడిన కన్నడపద నిరసనమేగాని వేరుకాదు.

కవిరాజ మార్గంలో నృపతుంగుడెక్కడా కన్నడ మార్గకవిత అంటూ కన్నడంలో మార్గకవితా భేదాన్ని పేర్కొనలేదు. "కవిరాజ మార్గము" అన్న పేరలో ఉన్న "మార్గ" శబ్దాన్ని చూచి యిది కన్నడ మార్గకవితా లక్షణగ్రంథం అని భ్రమపడి నృపతుంగుడు కన్నడంలోని మార్గ కవితాభేదాన్ని చెప్పినట్లు అపోహపడిన మహానుభావులూ ఉన్నారు. "కవి రాజ మార్గ" మంటే కవులకు రాజమార్గం వంటిదనీ– అనగా కవులంతా యీ ఛందోగ్రంథమనే రాజమార్గాన్ని అనుసరించి దీని దారిలో ముందుకు నడచిపోవాలనీ కవులకు యీ ఛందం నిష్కంటకమైన రాజమార్గం వంటిదనీ భావం– రాచబాట అన్నఅర్థంలో వాడబడిన రాజమార్గ శబ్ద లోని మార్గ శబ్దాన్ని కన్నడమార్గకవితా నిర్దేశకంగా నృపతుంగుడు ప్రయోగించాడని కొందరనుకొనడంలో ఔచిత్యంలేదు. "కన్నడమార్గ కవితాసద్ధతులను వివరించుచునే కవిరాజ మార్గము లు" రచియించినాడు అనడంలో బొత్తిగా సామంజస్యం కనపడదు కాగా ఒక్క తెలుగులోనేకాదు కన్నడంలోనైతం మార్గ కవితాభేదం అంటూ ప్రత్యేకంగా మరేదీ లేదనీ మార్గకవులు ప్రత్యేకంగా లేరనీ తేలుతున్నది. అయినప్పుడు తెలుగుభాష ఒక దేశిభాష అయినట్లే కన్నడభాష ఒక దేశిభాష అవుతుంది. తెలుగు కవులందరూ తెలుగు దేశభాషా కవులు తెలుగు దేశికవులు అయినట్లే కన్నడ కవులందరూ కన్నడ దేశభాషా కవులు కన్నడ దేశికవులు అవుతారన్నమాట. తెలుగులో దేశి విత అంటే యెట్లా నన్నయాదుల సమస్త ఆంధ్రకవితాస్వరూపాన్ని గ్రహిస్తామో కన్నడంలో దేశికవిత అంటే అట్లాగే నృపతుంగ పంప, రన్న ప్రభృతులసమస్త కన్నడ కవితా స్వరూపాన్ని గ్రహించాలి తనకు ప్రాచీనులైన కన్నడకవులు సంస్కృత కవిత్వాన్ని మార్గకవిత్వమని కన్నడ కవిత్వాన్ని దేశి కవిత్వమనీ యెట్లా పేర్కొన్నారో వారిననుసరించి నన్నెచోడుడునైతం అట్లాగే సంస్కృత కవిత్వాన్ని మార్గకవిత అనీ తెలుగు కవిత్వాన్ని దేశి కవిత అనీ పేర్కొన్నాడు.

దేశికి ప్రత్యేకమైన స్వతంత్ర వ్యవస్థ ఉన్నదా?

మామూలుగా మార్గకవిత - దేశికవిత అనీ మార్గచ్ఛందం దేశిచ్ఛందం అనీ మార్గసంగీతం-దేశిసంగీతం అనీ- ఇంకా అంతర్గతంగా చెప్పాలంటే మార్గనృత్యం దేశినృత్యం[1] అనీ ద్వివిధ భేదాలు భారతదేశం నాలుగు చెరగులా సర్వవిధ భాషాసాహిత్యాల్లోనూ ఉన్నాయి. ఇదే విధంగా మార్గ-దేశి భాషాపరంగా సంస్కృతపదజాలం-సంస్కృత సమ, ప్రాకృతసమ, సంస్కృతభవ, ప్రాకృతభవ భాషాభేద భిన్నమైన అచ్చదేశిగా భావించబడే పదజాలం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, పంజాబీ, మరాఠీ, మొదలుగా గల వివిధ దేశభాష లన్నింటిలోనూ ఉన్నది. మార్గ-దేశి పదమైన యీ వివిధ రంగాలలోని భేదాలను స్థూలదృష్టితో చూచినపుడు దేశికి మార్గ భిన్నమైన ప్రత్యేక స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నదని అనిపిస్తుంది. కాని నేను వీటన్నింటినీ అంతరాంతరాలలోనికి వెళ్లి సూక్ష్మాతిసూక్ష్మమైన దృష్టితో గనేషించి పరిశీలించినపుడు, దేశికి మార్గ భిన్నమైన విశిష్ట స్వతంత్ర ప్రతిపత్తి నెలకొనడం అసాధ్యంగానే కనిపించింది. అయినప్పుడు "దేశి, దేశి" అని ప్రత్యేక అభిమానం చూపిస్తూ సంస్కృతంపై కొందరు ద్వేషాన్ని వెళ్ళగ్రక్కడంలో వ్యాయంకాని, ధర్మంగాని, ఔచిత్యంగాని ఉన్నదనుకోలేము. ఈ దృష్ట్యా మార్గ-దేశి పదమైన విభిన్నత్వాన్ని యే రంగంలోనైనా మనం విస్మరించవలసి ఉంటుంది కాగా వివిధ రంగాలలో దేశికి మార్గభిన్నమైన సర్వస్వతంత్ర ప్రతిపత్తి లేదన్న విషయాన్ని నిరూపించవలసిన బాధ్యత నామీద ఉన్నది. నా బాధ్యతను నేను నిర్వర్తించడం నా విధ్యుక్త ధర్మంకూడా. కాగా వివిధ రంగాలలో దేశి స్వరూపానికున్న అస్వతంత్రప్రవృత్తి ప్రతిపత్తులను నేను నిరూపించవలసి ఉన్నది.

---

1. ఇక్కడ నృత్యశబ్దం విశేషార్థకంగాగాక సామాన్యార్థకంగా వ్యావహారిక దృష్టితో ప్రయోగించబడింది.

వివిధ దేశి చ్ఛందస్సులను అంతర్లీనం చేసుకోగల అనంతకోటి సంస్కృత చ్ఛందోరీతులు

ఛందస్సు మార్గ చ్ఛందం-దేశిచ్ఛందం అని రెండు విధాలుగా ఉన్నట్లు అందరూ భావిస్తున్నారు. ఇది వాస్తవంకాదు. గణవ్యవస్థకు వచ్చే సరికి దేశిగణాలను ప్రత్యేకంగా పేర్కొనే అవకాశమేలేదు. ప్రత్యేకంగా మ, య, ర, స, త, జ, భ, న గణాలనబడిన అష్ట గణాలు కాని సూర్య ఇంద్ర చంద్ర గణాలుకాని సంస్కృత గణాలకు భిన్నమైనవికావు. వాటి వ్యవస్థకు భిన్నమైనవికావు. ఏ గణమైనా గురు లఘువుల ప్రతిపత్తిపై ఆధారపడినదే కదా. సంస్కృతంలో లేని గురులఘువ్యవస్థ దేశభాషలోనూ లేదుకదా. అక్షర గణాలన్నా, మాత్రాగణాలన్నా అన్నీ సూక్ష్మ దృష్టితో చూచినపుడు ఒకేకోవకు చెందినవి, ఒకే స్వభావంకలవని స్పష్టపడుతుంది. ఏ గణం సూర్యగణమైనా భ, ర, త, గణాలు ఇంద్రగణాలైనా అష్ట గణాలలో చేరినవేకదా. అసలు వివిధ గణాలకుమూలం గురులఘు ప్రస్తారం. గురువును ప్రస్తరిస్తే లఘు వేర్పడగా తద్భిన్నంగా లఘువును ప్రస్తరిస్తే గురు వేర్పడుతుంది. గణాలేవైనా ద్వి, త్రి, చతుర్ గురువులనుగాని లఘువులను గాని సవ్యాపసవ్య పద్ధతిని ప్రస్తరిస్తేయేర్పడేవేకదా. అందువల్ల ప్రత్యేకించి దేశిగణాలంటూ ఒకటొకటి గణగణంచున్నదని పేర్కొనడానికి వీలులేదు చంద్ర గణాలైనా త్ర్యక్షర గణాలపై ఒకటి రెండు అక్షరాలు అత్యధికంగా చేరినవేకదా.

దేశీచ్ఛందం అనేసరికి పాట, పదం, అన్న మాటలూ గుర్తుకొస్తాయి. పాట తెలుగు మాట అనుకుందాము. పదం సంస్కృతంమాట అనుకుందాము. పదం అంటే మామూలుగా దేశీయమైన, జానపదమైన పాట యేదో అని చటుక్కున అనుకుంటాము. ఇది వాస్తవంకాదు. పాట అన్న శబ్దంచేత దేశంలో పచ్యభిన్నాలైన కీర్తనలు తదితర అనేక పదాలు గ్రహింపబడతాయి.

మార్గ - దేశి

ఇదేవిధంగా 'పగ'మంటే లోకంలో చాలాకాలంగా పాట అన్నఅర్థం పరివ్యాప్తమయి వున్నది ఈవృత్తాల పాటలుగావున్న భాగాన్ని పగభాగమనీ, పద్యాలుగావున్న భాగాన్ని పద్యభాగం అనికూడా అనవలసివస్తుంది వస్తు స్థితి పరికిస్తే పదపద్యాలకు భేదం కనిపించదు. పదమంటే వద్యమనీ, పద్యమంటే పదమనీ, భావించడంలో శాస్త్రీయంగా దోషంలేదు. శాస్త్రాంతర్యం పరిశోధనా దృక్పథంతో తెలిసినవారుగాని, మామూలుగా లోకంలో అత్యంత సామాన్యులయిన పామరులుగాని, పదపద్యాలకు భేదం పాటించరు. సామాన్యంగా పనిపాటలు చేసేటప్పుడు ఉత్సాహం కోసమో, పరిశ్రమమూల కమైన బడలిక వైపునుంచి మనస్సును మళ్ళించడం కోసమో, కాలక్షేపం [illegible]. ఏదైనా ఎవరైనా పాడితే బాగుంటుంది అనుకున్నప్పుడు [illegible] "ఒసేయ్ బుల్లీ! పదం [illegible] పాడుసే'—వంటి మాటలతో కోరడం జరుగుతుంది. ఇటువంటి సందర్భాలలో [illegible] యీ కోరికమీద కేవలం పాటమాత్రమే పాడటం జరుగదు, పద్యాలు పాడడం జరుగుతుంది. 'పదం అనవే' అంటే కేవలం పాటమాత్రమే పాడాలని అవతలివారు-అర్థితులు అనుకోరు. పాట- పద్యాలలో దేన్నయినా పాడవచ్చు. రెండూ పాడడం కూడా జరుగుతూవుంటుంది. అంటే పదం అంటే పాటా కావచ్చు. పద్యమూ కావచ్చు నన్నమాట పామరుల దృష్టిలో. రగడ-తరువోజ-ద్విపదలనంటివేవైనా బాగా సంగీతం మేళనం చేసి పాడారనుకోండి అప్పుడవి అసలు పాటలనే అనుకుంటారు. మామూలు మనుషులే కాదు, ప్రత్యేకించి ఛందోలక్షణాలను దృష్టిలో పెట్టుకుని పరిశీలించిన వారైతేనేమప్పు లేకపోతే అందరూ- విద్యావంతులు కూడా పాటలనే భావిస్తారు. ఈ సందర్భంలో ఒక విషయంమనకు సుస్పష్టమవుతుంది. సామాన్యంగా లోతుగా పరిశీలించి వ్రాసిన శాస్త్రాల్లో సరైన విషయాలే వుంటాయి. తరతరాలుగా శాస్త్రాలతో సంబంధం లేకపోయినా అయా శాస్త్రవిషయాలు సాంప్రదాయ బద్ధంగాగాని అనువంశికంగా గాని లేదా గురుశిష్యపరంపరంగా గాని చెప్పి కొనడంవల్ల వచ్చే విషయాలు ఆనోటా ఆనోటా పడి నోటిమాటగానే విద్యా విహీనులయిన పామరులలో నిల్చివుంటాయి. ఇక అనేకమంది శిష్టులు-అంటే ఉన్నత వర్గాలకు చెందినవారు అనబడేవారు విద్యావంతులం అనుకుంటారు.

వీరికి కాపలసినంతగా శాస్త్రజ్ఞానమూ వుండదు పామర వ్యవహారాల ఆంతర్యం తెలుసుకుంటామనీ వుండదు సరికదా బారిపట్ల ఒకానొక చులకన భావం కూడా వుంటుంది ఇవ మామూలు విద్యాసంస్కార ప్రభావంవల్ల సంఘంలో వచ్చే మార్పులకు ఆమోదనమస్కారాలు చేసుకుని, "మాది శిష్టం మాదే సరైనది" అన్న భావాన్ని యీ శిష్టు లేర్పరచుకుంటారు. ఇది ఏ రూపంలో చూచినా వాస్తవాన్ని ప్రతిబింబించదు సరికదా ఒక్కొక్కప్పుడు అసలు వాస్తవం కానుండా కూడా పోతుంది. ఇందుకు, యీ పదపద్య శబ్దార్థాలే ప్రత్యక్ష ప్రమాణాలు. పాట,పద్యం, రెండూ పామరులలో పదశబ్ద గ్రాహ్యాలవుతున్నాయి శాస్త్రీయంగా కూడా ప్రాచీనకాలంలో గ్రామ్యాలయ్యాయి విద్యావంతుల మనుకున్న శిష్ట సంఘంలో చాలాకాలంగా పద్యమంటే పాట అనీ, పద్యమంటే పాటకు భిన్నమైన వృత్తమో లేక పద్యమో అనీ భావంయేర్పడింది. లోతుగా పరిశీలన చెయ్యని కవిపండితులు కూడా యీ శిష్ట సంఘవలయంలో వారేకాబట్టి వారు పద్యమంటే పాట అనీ, పాటనే నిర్దేశిస్తూ గీతం అనీ, అర్థాలు వ్రాశారు. ఈ దృష్టితోనే ఆశబ్ద ప్రయోగం కూడా చేశారు. పరిశీలన చెయ్యకుండా చేసిన పొరపాటు పామాన్యులు చేస్తే పెద్దగా పట్టించుకోంగాని లక్షణ వేత్తలైన వారేచేస్తే వస్తుస్థితిని గుర్తించే వరకూ, మనల్ని భ్రమల పెడుతుంది

అక్షరచ్ఛందస్సులు - మాత్రాచ్ఛందస్సులు

తెలుగులో తోట్టతొలుత క్రీ. శ. 11వ శతాబ్ది ప్రారంభంలో రచించబడిందని యెంచబడిన కవిజనాశ్రయ చ్ఛందోగ్రంథంలో, కావ్యవిభాగం గురించి చెబుతూ తత్కర్త *

---

* కవిజనాశ్రయ కర్తృత్వ విషయం వివాదాస్పదం.

హృద్యానపద్య కావ్యము
గద్యము పద్యమని చెప్పగా ద్వివిధమగున్
గద్యంబపాడ పదనిక
రద్యోతిత నవరసార్థ రచనల నెగడున్

అని ఉన్నాడు. గద్య పద్య భేదాలతో కావ్యం రెండు విధాల న్నాడు. గీతికా-గేయ-(పాటల) కావ్యం అని ప్రత్యేకించి మూడవ విధా గాన్ని పేర్కొని చూపలేదు.

అసలు వృత్తాలలో తాళలయాన్వితం కాని–నడకలేని, పద్యా లెన్నో వున్నాయి. 26 చ్ఛందస్సులమ మించి అంతకంటే ఎక్కువ అక్షరా లున్న పాదాలుగల ఉద్ధురమాలావృత్తాదుల సంగతి చెప్పనక్కరలేదు. తాళ లయాన్వితతాళై కేవలం నడకగల్గి మాత్రమే కాదు, పాటలవలె పాడడా నికి కూడా వీలుగా వుండే వృత్తాదులూ వున్నాయి. రకరకాల పాటలన్నిం టికి, మాత్రాబద్ధాలవలె ప్రాతినిధ్యం వహించగల యీ సంస్కృత చ్ఛంద స్సులే మూలమవుతాయి.

నాలుగు పాదంబులతో
నాలుగు ప్రాపళ్ళు కూడినను పద్యము ప
ద్యాళియు నిటుతెరగై చను
నోలిన వృత్తములు జాతు లొనరన్ గృతులన్.

కావ్యం గద్య పద్యాత్మకంగా రెండు రకాలని నిడదీసినా, పద్యం వృత్తాలు, జాతులు అని, రెండు రకాలన్నాడు తిరిగి జాత్యధికారంలో.

జాతులు మాత్రాసమక
ఖ్యాతి గణప్రతతిం జెప్పుం గందములార్యల్
గీతులు మొదలగునవి యుప
జాతులు భూతల వినూత్నజాత యశస్కా!

అంటూ జాతి, ఉపజాతి భేదాలతో జాతులు రెండు రకాలన్నాడు. ఇంతా చెప్పి కూడా మిన్నకుండలేదు. జాతుల్లో తెలుగు జాతులు వేరు అని ప్రత్యేకంగా నిర్దేశించి సీస-తరువోజ-అక్క-ద్విపదాదుల లక్షణాలు చెప్పాడు. ఎన్నెన్ని విధాలుగా వున్న దేశీచ్ఛందస్సులయినా సమ-అర్ధసమ-విషమాది భేదాలతో వున్న అనంత కోటి సంస్కృతచ్ఛందో రీతులలో అంతర్లీనాలయిపోతా యన్న సంగతి కవిజనాశ్రయ కర్తకూడా గమనించలేదు. కాబట్టే దేశజాతులు వేరన్నాడు. సంస్కృతలక్షణంతో కూడిన రచన అయినా దేశి అనుకొనబడే లక్షణంతో కూడుకున్న రచన అయినా, పద్యమే అవుతుంది. పద్యశబ్దంచేత మాత్రాబద్ధాలయిన గేయాలు కూడా గ్రాహ్యాలే అవుతాయి.

వృత్తాలు గణసమకబద్ధాలు- జాతులు మాత్రా సమకబద్ధాలు అన్నాడు కవిజనాశ్రయకర్త. గణ సమకబద్ధత్వం అంటే అక్షరచ్ఛందస్సని, కవిజనాశ్రయకర్త అభిప్రాయం. కాని, ఈ స్తవం పరిశీలిస్తే గణ సమకత్వానికీ, అక్షర సమకత్వానికీ, సంబంధం వున్నది కాని, అది అవినాభావ సంబంధం కాదు. అక్షర సమకత్వం లేకుండా కూడా గణసమకత్వం వుండవచ్చు. "రాముడు"-"కాముడు" వంటి వాటిల్లో గురు లఘ్వక్షర సమకత్వం, గణ సమకత్వం ఉన్నవి "రాముడు"-"భర్గుడు"అన్నపుడు రెండూభగణాలుకాబట్టి గణసమకత్వం వున్నది. అయితే, గురులఘ్వక్షరాల్లో, సమకత్వం ఒక విధంగా వున్నా, అక్షరస్వరూప యథాతథవ్యవస్థలో సమకత్వంలేదు. రాముడు అన్నపుడు 'రా' సహాజంగా గురువు భర్గుడు అన్నపుడు 'భ' సహాజంగా గురువు కాకుండా, లఘువే అయి, దాని పరంలో సంయుక్తం వుండడంవల్ల గురువవుతుంది. కాగా అక్షర సమకత్వం లోపిస్తుంది.

కావ్యం గద్య పద్య భేదాలతో ద్వివిధమన్నంత సునిశితమైన దృష్టితో, వృత్తజాతి గణబద్ధత్వం గురించి, కవిజనాశ్రయకర్త పరిశీలించినట్లు కనబడదు. వృత్తాలు గణసమక బద్ధాలే! అర్ధసమ-విషమవృత్తాల కీగణసమకత్వం ఏ కొంతో తప్ప పరిపూర్ణంగా వర్తించదు. వృత్త జాత్యుపజాతి పద్యాలన్నీ అన్ని అవస్థలలోను, సమగణ మాత్రా కాలే కానవసరం లేదన్న

పంగతి కవిజనాశ్రయ కర్త గుర్తించలేదు. ఇంతాఅయితే జాతిఛేవాలని పేరు తప్ప కంఠంలోనూ మాత్రాసమకత్వానికి కూడా స్థానం వున్నది ఆర్య మూలంగా రూపొందిన గీత్యుపగీతుల్లోను మాత్రాసమకత్వానికి కూడా స్థానం వున్నది. ఆర్యలో మాత్రా సమకత్వం వుండదు. దానిని ఆర్యగా రూపొందడంలో ప్రథమ ద్వితీయ స్థాలలో తుదిగణం గురువుగా మారడంలో సమానత్వమే వున్నా, ప్రథమార్థంలో ఆరవగణం చతుర్మాత్రాత్మకమై, ద్వితీయార్థంలో ఆరవగణం కేవలం, ఏక మాత్రాకమే అవుతుంది. కాబట్టి మాత్రాసమకబద్ధం కానేరదు. దీని వ్యుత్క్రమం వల్లనే, ఉద్గీతి రూపొంది ప్రథమార్థంలో ఆరవగణం ఏకైక మాత్రాకమై, రెండవ అర్థంలో ఆరవగణం చతుర్మాత్రాకం అవుతుంది. కాబట్టి యిది కూడా మాత్రాసమకం కాదు. తెలుగు జాతులనిపించుకున్న వాటిల్లో కూడా కొన్ని సమమాత్రాబద్ధాలూ. కొన్ని అసమమాత్రా బద్ధాలూ అవుతాయి. సీసం, తరువోజ, అక్కర, రగడ, ద్విపదాది జాతులన్నీ సూర్యేంద్ర చంద్రగణాలతో కూడివుంటాయి. ఆటవెలదిలో సరిపాదాలు పసుమాత్రాకాలుగానే వుంటాయి. బేసిపాదాలుసరిపాదాలతో సమంగా వుండవు సరికదా, తమలోతాము సమమాత్రాకాలయి వీరాలన్న నియమం కూడా లేదు సమ అసమత్వాలలో ఏదైనా కావచ్చు. కేవల సూర్యగణాలు సమమాత్రాకాలే! ఇంద్ర గణాలు సమమాత్రాకాలు కావు. చంద్రగణాలు కూడా ఇంతే! నల భగణాలు చతుస్సమ మాత్రాకాలు, కాగా మిగిలిన నగ, సల, రతలు పంచసమ మాత్రాగణాలు. ఉత్సాహం, ఎత్తుగీతియవంటి వాటిలో సమమాత్రాకత్వానికి స్థానం వున్నది. ప్రత్యేకించి కావాలని పట్టుపట్టి సమమాత్రాగణాలేవాడి వ్రాయాలనుకుంటే యీ తెలుగుజాతి పద్యాలలో. చాలా పద్యాలను సమమాత్రాక పాదాలు కలవిగానే వ్రాయవచ్చు. ఉదాహరణకు సీసం తీసుకుందాం. సీస పాదానికి 6 ఇంద్ర గణాలు, 2 సూర్యగణాలూ కదా వుండేది. సమమాత్రాకత్వంలో ఇంద్రగణాలు "నల" "భ" లు రెండూ ఒక వర్గం క్రిందకు "నగ" "సల" "ర, త" లు నాలుగూ మరోవర్గం క్రిందకూ వస్తాయి కాబట్టి, వీటి మాత్రా సమకత్వాన్ని దృష్టిలో పెట్టుకుని, సమకత్వానికి భిన్నంకాని గణాలనే ఉపయోగించి సీసపాదాలు వ్రాయవచ్చు. అంటే కేవల "నల" "భ" గణాలు

మాత్రమే కాని 'నగ' 'సల' 'గ, త' లు మాత్రమేగాని ప్రయోగించి అతరు వాత సూర్యగణాలు ప్రయోగిస్తే సమమాత్రాకాలవుతాయి స, వ(గల) లు సమ మాత్రాకాలుకదా! కావాలని చేస్తే సమమాత్రాకత్వం వస్తుంది. యాదృచ్ఛికంగా, ఆప్రయత్నంగాసే జరిగితే అదివేరు మాట అంటే బుద్ధి పూర్వకంగా ప్రాయకపోయినా, సహజంగానే సమమాత్రాకాలైన గణాలు దొర్లవచ్చు నన్నమాట. ఆటవెలది వంటివి తప్ప మిగిలిన తెలుగు జాతులన్నీ ప్రయత్నపూర్వకంగా కావాలనుకుంటే సమమాత్రాక గణాలు కలవిగా మాత్రమే కాదు, సమగణాలు కలవిగా కూడా ఉండేట్లు మనంరూపొందించ వచ్చు. అది మనం చేసుకనే వీలు మీర కూడా ఆధారపడివుంటుంది. ఇంద్ర గణాలు ఆరింటిలోను ఒకే ఒక్క యింద్ర గణాన్ని ఆరుగణాలుగా ప్రయో గించి, పిదప ఒక సూర్యగణాన్ని పునరుక్తిగా రెండుగా ప్రయోగించి అన్ని పాదాలూ ఆ విధంగానే ప్రాసి పీసం ప్రాయకూడదని ఎక్కడుందీ? అన్ని పాదా-లోను, యింద్ర గణాలన్ని భగణాలే పెడతాం సూర్య గణాలన్నీ నగణాలే పెడతాం అనుకోండి అప్పుడు మాత్రా సమకత్వమౌతుంది. గణ సమత్వం కూడా రాక ఏమౌతుంది? ఇంకా చెప్పవచ్చేదేమంటే కవిజనా ప్రయుక్త జాత్యుపజాతులు సమమాత్రకాలని పేరొక్కనడం అన్ని సందర్భా లలోను వర్తించదు కొన్నింటికే, కొన్ని సందర్భాలలోనే వర్తిస్తుందని మాత్రమే.

తాళలయాన్వితాలైన "పద్యాన్నాల", "భుజంగ ప్రయాత" దివృత్తాలు గణసముక బద్ధాలే అయినా వాటిని మాత్రాసమకబద్ధాలుగా భావించినా వచ్చే విప్రతిపత్తి యేమీలేదు. వాస్తవానికి అర్ధసమ, విషమవృత్తా లను మినహాయిస్తే మిగిలిన వృత్తాలన్నీ గణసమక బద్ధాలేకాని, మాత్రాసమ కబద్ధాలు కూడా అవుతాయి అయకే గురువివక్షావ్యవస్థలో మాత్రం హ్రస్వాక్షరంమీది అర్ధమాత్రను, దీర్ఘాక్షరంమీది అర్ధమాత్రను, విశిష్టదృష్టితో చూడవలసి వస్తుంది మాత్రాదృష్టిలో హ్రస్వంమీది అర్ధమాత్ర మాత్రగా పరిగణితం కాగా, దీర్ఘం మీది అర్ధమాత్ర లెక్కలోకే రాదు. కాదుకూడ దని, యీ అర్ధమాత్రను పరిగణించే ఓట్లయితే, అప్పుడుకూడా, సమ మాత్రాకత్వం విషయమీదే ఆధారపడి ఉంటుంది అందువల్ల కేవలం మాత్రా

పరిగణనలో సంఖ్యా దృష్టితోచూస్తేనే తప్ప, లేకపోతే మాత్రాసమకత్వంలో యీ అర్ధమాత్రవల్ల వచ్చే యిబ్బంది ఏమీ వుండదు.

వృత్తాలకుండే వైశిష్ట్యం ఏమంటే ఏ పద్యానికాపద్యం ఆ యా పద్యపాదాలలో గురు, లఘువుల క్రమంలో వ్యవస్థితకు స్థానం ఉండక పోవడం. కాబట్టే గణసమకబద్ధాలు అనబడ్డాయి. ఇప్పుడసలు విషయంలోకి వద్దాం! గణసమక బద్ధాలైన వృత్తాలలో తాళలయాన్వితాలై రాగయుక్తాలు కాగల వృత్తాల విషయం అలా వుంచుదాం. తెలుగు జాతులు సమమాత్రా కాలు-అసమ మాత్రాకాలు-సమగణక బద్ధాలుగా నైతం అవతరించవచ్చు నని యింతకుముందే తెలుసుకున్నాం. ఏ విధంగా అవతరించినా అన్నీ పద్యాలేకదా! అసలు లోతుగానే పరిశీలించనక్కరలేదు పైపైన పరిశీలించినా గేయాలలో-పల్లవి అనుపల్లవులను విడిచిపెడితే-చరణాలలో యీ సమ మాత్రాకత్వ-అసమమాత్రాకత్వ -గణ సమకత్వాలలో ఏదో వొకటిగోచరం కాక తప్పదు. గణసమకత్వాలను పరిగణించినా పరిగణించకపోయినా, సమ మాత్రాకాలను, అసమమాత్రాకాలను దృష్టిలో పెట్టుకుంటే ఏ విధమైన గేయరచనాచ్ఛన్దమైనా సవిధ వృత్త జాత్యుపజాతుల్లో చక్కగా చోటుచేసు కొని ఎక్కడో ఒకచోట స్థానం సంపాదించుకుంటుంది *కాగా, గద్య భిన్న మైన రచనలన్నింటిని పద్యరచనలుగా పేరొక్కనడంలో ఔచిత్యమూ వాస్త వికతలే వున్నవి కాని, అనౌచిత్య అవాస్తవికతలులేవు.

---

* మాత్రాకలా లఘుర్లఃస్యాత్తద్గణాశ్చషచాస్తదా!
స్యుఃపట్పంచ చతుస్త్రి ద్వి సంఖ్యమాత్రాం యుతాఃక్రమాత్॥
(సంగీత రత్నాకరః)

అంటూ సంగీత శాస్త్రంలో పేరొక్కనబడిన చ, ష, చ, త, రతి, కామ, ఖాణ నామకాలైన మాత్రాగణాలతో యిక్కడ సంగీత సందర్భంగా సరిపోల్చి వ్రాయడం జరుగలేదు. ఈ దృష్ట్యా యీసంవర్భంలో విమర్శకు తావులేదు.

"కదా వా తద్వియం ముదా పాదపద్మం
సదా సేవితుం మే నిదానం దదాసి"

అంటూ పాడుతుంటే కేవలం పామరులే కాదు, యిది భుజంగ ప్రయాతవృత్తం అని గుర్తించలేని కవిపండితులు కూడా, యిదేదో తాళలయాన్వితమైన గేయం (పాట) అనే అనుకుంటారు. ఇదే విధంగా, తాళ లయాన్వితమైన పాటను అలాలు పాడకుండా తాళరహితమైనదిగా తగు విధంగా శబ్దాల విరుపుతో చదివితే అదేదో ఒకానొక ఛందోబద్ధమైన పద్యం అని (పద్యమంటే వృత్తమే కానక్కరలేదు కదా! జాత్యుపజాతుల్లో ఏదైనా కావచ్చు) కవిపండితులు కూడా భావిస్తారు. అలాగా వృత్తాలను జాత్యుపజాతి ఛందోభేదాలను మూలభూతం చేసుకొని అవతరించిన గేయాన్ని దేన్నయినా పద్యమంటే దోషంలేదు. వృత్తాలలో తాళ లయాన్వితాలున్నాయి తాళలయ రహితాలూ వున్నాయి, ఇదే విధంగా జాత్యుపజాతుల్లో కూడా తాళలయలకు లొంగేవి వున్నాయి, లొంగనివీ వున్నాయి కాబట్టే కవిజ నాశ్రయకర్త పద్య కావ్యాలు - పద్యకావ్యాలు ఇనికావ్యాలు రెండు రకాలని చెప్పాడు, *(వృత్త జాత్యుపజాతి పద్యాలు, అన్నీ అన్ని అవస్థల లోను, సమగణకాలు, సమమాత్రాకాలు మాత్రమే కానవసరం లేదన్న సంగతి కవిజనాశ్రయకర్త గుర్తించలేదన్నది వేరుమాట)

గీతం అంటే

చాలాకాలంగా గీతం అంటే పాట అనే అర్థం విస్తృత వ్యాప్తి నొందింది. ప్రాచీన వ్యవస్థను పరిశీలిస్తే, తేటగీతి-ఆటవెలది-ఎత్తుగీతి-ఉద్గీతి-

---

*కవిజనాశ్రయానికి తరువాతి కాలాలలో లక్షణ గ్రంథకర్తలు కొందరు పద్యగేయాలు భిన్న వర్గాలకు చెందినవి-అంటే -పద్య-గద్య- గేయ రచనాలుగా వేరొకన దగినట్టివి అన్న ధోరణిలో జాతి భిన్నత్వాన్ని ప్రదర్శించారు. ఈ ప్రస్తావన గురించి విషయ విస్తర భీతిచేత స్థల సంకోచం చేత యిక్కడ చర్చించటం లేదు

ఆర్యాగీతి-మొదలైనవి తెనుగు సంస్కృతాలతో భేదం లేకుండా, అన్నీ గీతాలే అయ్యాయి. ఆర్యను ఆర్యాభేదాలను, భరతాది లక్షణకారులు ఆర్యా వృత్తం చపలార్యావృత్తం అంటూ పృత్తాలుగా కూడా పేర్కొన్నారు. వృత్తమే అయినా గీతిగా కూడా రూపొంది "ఆర్యాగీతి" అని ప్రసిద్ధం కాలేదా! అసలు గానం చేయడానికి పిలైనదేదైనా గీతమే. తెలుగు పద్యాలనబడేవి కాని (అంటే దేశీయ చ్ఛందో పద్యాలన్నమాట) సంస్కృత వృత్తాలనబడేవి కాని ఏ వైనా పాడడాని కనువైనవే. రచనలో శబ్దప్రయోగంతో జరిగే విరుపులు, శబ్దాల పొందిను బట్టి పాడడానికి అనుకూలం కాపడం, కాకపోవడం ఉరుగుతూ వుంటుంది. అంచే పాడడానికి వీలులేదనుకునే సీసాలు, తేటగీతి, ఉటపెలుదుల వంటి వాటిని, "చావుశవంవలె నడత లేకుండా పడి వుంటాయి" అనిపించే అక్కరలు, మధ్యాక్షరాదులను కూడా గానం చేయడానికి వీలుగా రచియించ చ్చునన్నమాట! శబ్దజ్ఞుడైన వ్యక్తి తాళ లయల మర్మం తెలుసుకుని తదనుగుణంగా తగు విరుపులతో శబ్దప్రయోగం చేసి, రచన చెయ్యగలిగినప్పుడు అటువంటి శక్తి యుక్తులమీద ఆధారపడి యిటు వంటి రచనలు ఆవిష్కృతాలౌతాయి. శబ్దాల విరుపుల తేడాతో రాగతాళ లయలకవకాశం వుంటుందన్న పిఏడు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి దృష్టికిరానందవల్ల కాబోలు "శార్దూలము, చంపకమాల మొదలైన వృత్తాలన్నియు రాగదృష్టిని గాని తాళలయముల చూపుగాని లేక వట్టి గురులఘువుల ప్రస్తారముచే నేర్పడినవి." అని పేర్కొన్నారు. పాడడం, చదవడం అనేది శబ్దాలకు సంబంధించి తాళలయపూర్వకమై రాగానుగుణంగా నడచే విరుపులతో కూడిన రచనపై సాధారణంగా ఆధారపడి వుంటుంది. చదవడం వేరు, పాడడం వేరు పద్యాన్ని చదవడానికి రాగతాళ లయ లక్కరలేదు. పాడడానికవి వుండి తీరాలి. శ్రీ రాగంలో పద్యం పాడాలంటే పద్యానికి-పద్యగాన సమయానికి-తగినట్లుగా పాడమనే గాని, తద్భిన్నంగా పాడమని కాదు. శ్రీ రాగాన్ని ఆరోహణావరోహణాలతో పరిపూర్ణంగా ప్రస్తరించి పాడితే ఎంతకాలం పడుతుందో అంతకాలమూ, అంతగా ఆ రాగాన్ని సాగలాగి పద్యం పాడమని చెప్పడం కాదు. పద్యగాన సందర్భంగా రాగాలాపనలో పూర్ణకాలాన్ని ఉపయోగించాలనడం, ఛందఃప్రస్తారంలో

సర్వగురుత్వాది సర్వ లఘ్వంతంగా పూర్ణప్రస్తారం అయితేనే ఆప్పు పద్యాలక్షణం గురులఘువ్యవస్థ పూర్తి కాగని చెప్పడం వంటిదే కాగలదు. పాటలైనా, కేవలం పాడాలనేలేదు పద్యాన్ని చదవనూ వచ్చు పాడనూవచ్చు అన్నట్లుగా, పాటను కూడా పాడనూ వచ్చు పదవనూ వచ్చును ఈ విషయం సంకీర్తనా లక్షణ కాదులందరికీ నిత్యానుభవంలో తెలిసిందే అయినా ఎవరూ పట్టించుకున్నట్లు కనపడదు. ఇంతవరకూ పాటపాడాలనడం తప్ప, పాటచదవ వచ్చునన్న మాటను అందరూ విస్మరించారనే చెప్పవచ్చు వాల్మీకిరామాయణం, "పాఠ్యగేయేచ మధురం" కదా! ఒక్క రామాయణాన్నే కాదు దేన్నయినా పాఠ్యగేయేచ మధురంగా మనం చదవనూ వచ్చు. పాడనూ వచ్చు. పాటపాడడం సాహిత్య సంగీతాల సమ్మేళన దృష్టితోనూ. లేదా కేవల పూర్ణసంగీతదృష్టితోనూ జరగవచ్చు చదవడం సాహిత్య భావ శబ్దాది లక్షణ వివేచనాత్మకమయిన దృష్టితోను, లేదా సంగీత దృష్టితోను-అంటే రాగతాళలయ లక్షణ వివేచనాత్మక మయిన దృష్టితోను-జరుగవచ్చు

పద కవిత

పద కవిత అంటే చాలాకాలంగా కీర్తనలు, గేయాలు వంటి కవిత మాత్రమేనన్న భావం కవిపండిత విమర్శకుల్లో సాధారణంగా ఏర్పడి వున్నది. పదకవిత అనగా సరియైన అర్థంపేమిటో తెలుసుకొనేముందు, పదార్థాదులు కూడా కొంత తెలుసుకోవడం అవసరం. అలాగు "పద" శబ్దార్థం గురించి పరిశోధకులు లోతుగా మన్వయ దృక్పథంతో చూచినట్లు కనబడదు పద శబ్దానికి "చిహ్నం (గుర్తు) - వంచన-కళాస్థాభేదం- పాదం (అడుగు-కాలు) (పదన్యాసం-అడుగులో అడుగువేయడం) -వ్యాజం (నెపం) -స్థలం-రశ్మి-కిరణం-ప్రయత్నం-ఉద్యోగం-సుబంత నిజన్త శబ్దాలు-బాణం-పదార్థం (వస్తువు) -పీటకోడు-వాక్యం- కాలిఅడుగుజాడ-పాట" అని అర్థాలవున్నట్లు నిఘంటువులు పేర్కొంటున్నాయి. కవితకు సంబంధించినంతవరకూ, పద శబ్దానికి కాల-అడుగు-పాదం (అంటే పద్యభాగం - చరణభాగం) అన్న అర్థాన్నే యిప్పటి వరకూ విమర్శకులు స్వీకరించారు. పదం అంటే పాదం -కాలి అడుగు అన్న అర్థ దృష్టితో పదశబ్దాన్నే పురస్కరించుకొని నృత్య

పరమైన "అడుగు" "కాలిపిందు అన్న అర్థాన్ని మేళవించి పాటలు నృత్య సంబంధమయినవి కాబట్టి "పదము" అన్న శబ్దానికి పాట-గీతం-గేయం-కీర్తన అని అర్థం చెప్పుకున్నారు. పాదమంటే నేలమీన ఆనే కాలిఅడుగు. పేళ్ళు, మడమ, మడమకుపైగా కొంత సమానంగా ఎత్తుగా కాలి పేళ్ళ పై భాగం వరకూ వుండే ప్రదేశాన్ని పాదం అంటాం. ఈ పాదాన్ని (కాలి భాగాన్ని) పదం అని కూడా అనవచ్చును. పదమంటే శబ్దం అని ఒక అర్థం ఉన్నదని లోగడ గుర్తించాం ఇక్కడ ఒక విచిత్రం ఉన్నది పదశబ్దం పాద శబ్దానికి పర్యాయపదమే కాని, పాదశబ్దం పదశబ్దానికి పర్యాయపదంకాదు పాద శబ్దానికి ఎన్ని అర్థాలున్నాయో అన్నింటిని, పదశబ్దానికి మనం చెప్పవచ్చు. కాని పదశబ్దానికున్న అర్థాలన్నింటినీ, పాద శబ్దానికి చెప్పరాదు. ఉదాహరణకు, పద శబ్దానికి, శబ్దం (సుబంతం, తిజన్తం) అని అర్థం ఉన్నది. కాని "పాద" శబ్దానికి శబ్దం (సుబన్తం, తిజన్తం) అని అర్థం చెప్పరాదు. ఇదే యిక్కడివున్నవిచిత్రం. పదవాక్య సంబంధమైనది అంటేశబ్దవాక్యసంబంధమైనది. అన్న అర్థంలో "పాదం" అని సంబంధార్థకంగా వాడవచ్చును.

విశిష్ట దృక్పథంతో విశేషంగా పదశబ్దం ప్రయోగింపబడిన సందర్భాలను పరిశీలించగా సంస్కృతంలో ఒకటి తెలుగులో ఒకటి మొత్తం రెండుకనిపిస్తున్నాయి కేవలవాక్యాలలో ఎక్కడైనా ప్రయోగింపబడితే ప్రయోగింపబడి వుండవచ్చు. కాని యిప్పుడు పేరొక్కంటున్న రెండు ప్రయోగాలకు దక్కినంత వైశిష్ట్యం అన్నింటికీ దక్కుతుండనుకోలేము. కాళిదాసుకుమార సంభవంలో పంచమసర్గలో పార్వతి శివుణ్ని పతిగా కోరి ఫలసిద్ధికై తపస్సు చేస్తుంది ఆమె తపస్సుకు సంతుష్టుడైన శివంకరుడు బ్రహ్మచారి వేషంలో ఆమె వద్దకు వెళ్ళి సత్కారాలు స్వీకరించి చల్లగా యిలా అంటాడు.

ప్రయుక్త సత్కార విశేష మాత్మనా
నమాం వాం సంప్రతిపత్తు మర్హసి
యువాం సతాం సన్నతగాత్రి! సంగతం
మనీషిభిస్సప్తపదీన ముచ్యతే॥

ఇందులో "సంగతం మనీషిభిస్సాప్త పదీన ముచ్యతే" అన్నాడు. బ్రహ్మచారి ద్వారా కాళిదాసు-"సాప్తపదీన" మనడంలో "పద" శబ్దంచేత శబ్దం-వాక్యం- కాలి అడుగు-అన్న మూడు అర్థాలూ పరి గృహీతాలు కావాలన్న దృష్టి కాళిదాసుకున్నది. మనీషులతో ఏడడుగులు కలసి నడచినా-(అంటే ఏడడుగులు వేసినా) రెండు మాటలు మాట్లాడినా - ఏడు వాక్యాలు * మాట్లాడినా స్నేహం ఏర్పడుతుందని కాళిదాసు భావం- యీ సందర్భంలో కాళిదాసు "పద" శబ్దాన్ని మాట- వాక్యం అన్న అర్థాలతోను "కాలి అడుగు" అన్న అర్థంలోనూ ప్రయోగించాడు.

కవిజనాశ్రయకర్త సంజ్ఞాధికారంతో రెండవ పద్యాన్ని యీ క్రింది విధంగా రచించినాడు.

గురు యతి గణముల పాదాం
బురుహాంబుల కెఱిగి సుకవి బుధ నివహంబుల నా
దరమునఁ దలఁచి తదాఖ్యం
బరహిత చరితుఁడు బినేంద్రి పదభక్తి మెయిన్.

ఇందులో చివరిపాదంలో వున్న "పదభక్తి" లోని పద శబ్దం గురించి పెద్దగా పట్టించుకోవలసిందేమీలేదు. కావాలనుకుంటే యిక్కడా శ్లేషార్థం చెప్పవచ్చు. ఏదోవిధంగా సరిపెట్టుకోవచ్చు- కాని తొలిపాదంలోని "పాదాంబురుహాంబుల" అన్నప్పుడు మనం గుర్తించవలసిన విశేషం వున్నది. ఛందఃపరంగాచూస్తే గురు = ద్విమాత్రాగూపమైన గురువు. యతి-యతి = అక్షరమైత్రి -గణముల = ప్రగణాది గణముల-పాదాంబురుహాంబులకు = పద్య పాదపద్మాలకు-ఎఱిగి = నమస్కరించి అని అర్థం వస్తుంది. ఈ ఛందఃపరమైన అర్థంలోనే గురుయతిగణములతోకూడిన "పాదాంబుర హాంబులకు = శబ్ద సంబంధమైన - కోదా - వాక్య సంబంధమైన పద్మాలకు అనికూడా అర్థంవస్తుంది మామూలుగా చూస్తే గురు = విద్య నేర్పిన గురువుల యొక్కయు, యతి = మునీశ్వరుల యొక్కయు, గణముల = సమూహముల, పాదారవిందములకు = పాదపద్మాలకు (కాళ్ళకు) ఎఱిగి = నమస్కరించి అని అర్థం వస్తుంది ఇక్కడ గురుశబ్దానికి తండ్రి అని గొప్ప వారు అని కూడా అర్థం చెప్పవచ్చు.

---

* 'పద' శబ్దానికి వాక్యం అని కూడా అర్థం వున్నది.

కాళిదాసు "పద" శబ్దాన్ని మాట-వాక్యం-కాలి అడుగు అన్న మూడర్థాలతో ప్రయోగించగా కవిజనాశ్రయకర్త "పాద" శబ్దాన్ని శబ్ద సంబంధమైన-వాక్యసంబంధమైన-కాలి అడుగు-పద్యపాదం-అన్న నాలుగర్థాలలో ప్రయోగించాడు.

పాల్కురికి సోమన "బహిఃకామూష్మికద్విపద హేతువగుట ద్విపద మాబరగు" అని విశిష్టంగా పేర్కొన్నా అది కేవలం అభిమాన పురస్కృతమైనదే-ద్విపద బహిఃకామూష్మిక ద్విపద హేతువవడానికి శాస్త్రీయత కనిపించదు. ఈ దృష్ట్యా ఆలోచించినప్పుడు "త్రిపదా" దులఫలితమేమిటో పేర్కొన వలసి వస్తుంది. కాగా సోమన భావం తర్క సమంకూడా కాదు.

ఛందశ్శాస్త్ర దృష్టితో చూచినపుడు కొట్టవచ్చినట్లు మనకు పద శబ్దం కనిపించేది ద్విపద-త్రిపద-చతుష్పద-(చౌపద) షట్పదివంటి వాటిల్లో అది ప్రాచీన కాలంనుంచి కూడా అంటే క్రీ॥ శ॥ 1వ శతాబ్దం పూర్వం నుంచి కూడా ద్వి దాదులు దేశీయ ఛందస్సులన్న భావం పర్వడి ఉన్నది.

గాయత్రీ త్రిష్టుబ్ జగత్యనుష్టుప్పఙ్క్తీ క్కోష్ణీహా॥
బృహత్యుష్ణిహా కకుప్సూచీభిఃశమ్యన్తూత్వా
ద్విపదాయాశ్చతుష్పదాస్త్రిపదాయాశ్చఛట్పదాః
విచ్ఛన్దాయ-శ్చ సచ్ఛన్దాఃసూచీభిఃశమ్యన్తూత్వా॥

అంటూ యజుర్వేదం 23వ అధ్యాయ 31-34 మంత్రాలలో ఛందస్సులూ ద్వి దాదులూ వేపేర్కొనబడ్డాయి కాగా ద్విపద-త్రిపద-చతుష్పద-షట్పదులు దేశీయచ్ఛందాలనుకొనడం సరికాదన్నమాట గాయత్ర్యాది ఛందస్సులను పేర్కొన్న మంత్రాని తరువాతి మంత్రంలోనే ద్విపదాదులు పేర్కొనడం బట్టి అవన్నీ దేశ్యాలు కాని అసంగ్దంగా చెప్పవచ్చు నన్న మాట ప్రస్తుతోదాహరణలను బట్టి పద శబ్దం వేదకాలంలోనే సాంకేతిక

పదంగా పాదార్థంలో ప్రయోగింపబడింనని ఆమోదించక తప్పదు * వేద కాల నిర్ణయంలో అభిప్రాయభేదాలున్నా సంస్కృత భాషకుగాని ఆర్ష వాఙ్మయానికి గాని విశ్వాసపూర్వకంగా చూచినా-చారిత్రకంగా చూచినా వేద వాఙ్మయం తొట్ట తొలిరచన అన్న సంగతినిర్వివాదాస్పదమైన విషయం. మరి తొలి సంస్కృత రచనలోనే ద్విపదాములకు స్థానం లభిస్తే అవి సంస్కృత భిన్నమైన దేశీయ ఛందస్సులని మనం యే విధంగా భావించగలం? ఇక్కడ మనం గుర్తించవలసింది మరొక విశేషముంది ద్విపద-త్రిపద- చతుష్పదలలో 'పద' శబ్దమే మనకు లక్షణ గ్రంథాలలో కనిపిస్తుంది 'పట్పద' ను మాత్రం 'షట్పది' గా లక్షణ కారులు వ్యవహరించారు "ద్విపదాదుల్లో" పదశబ్దమే వాడినపుడు 'షట్పది' అన్నప్పుడు మాత్రం పదశబ్దంలో 'పట్పద' గా ఎందుకు వ్యవహరించకూడదు? యజుర్వేద మంత్రంలో అన్నింటిలోనూ 'పద' శబ్దమే వాడబడింది లాక్షణికులు షట్పదిగా వ్యవహరించడాన్ని అప్రామాణిక మని మనం త్రోసిపుచ్చలేము. త్రోసిపుచ్చ నవసరం లేదు కూడా. ఈ పద్ధతిలో 'అష్టపది, ని 'అష్టపద' గా వేర్కొన్నా నిర్దిష్టమే కాగలదు. అయితే యీ దృష్ట్యా ద్విపదాల్లో కూడా ఇత్వసహితమైన 'పది' శబ్దాన్ని వుపయోగించి "ద్విపద"-"త్రిపది" - "చతుష్పది" అని కూడా మనం ప్రయోగించుకోవచ్చునని ఆమోదించక తప్పదు. ఇటువంటి ప్రయోగాలు చేయడంలో వచ్చేనష్టమూలేదు. ఉండే దోషమూలేదు.

భరతుడు నాట్యశాస్త్రంలో చతుర్దశాధ్యాయంలో కవిత గురించి యీ క్రింది విధంగా వ్రాశాడు.

---

* ద్విపదాదులలో ఉపయోగించబడిన శబ్దం 'పద' శబ్దమా లేక "పథ" శబ్దమా అన్న సందేహానికి అస్కారమిస్తూ "ద్విపథ" అని కూడా కొందరు తమ రచనల్లో ప్రయోగించారు. దీన్ని గురించి మున్ముందు చర్చించడం జరుగుతుంది.

ఏభిం శబ్దవిధానై ర్విస్తార వ్యంజనార్థ సంయుక్తై:।
పదబంధా: కర్తవ్యా నిబద్ధ బంధాస్తు చూర్ణావా॥

విభక్త్యంతం పదం జ్ఞేయం నిబద్ధం చూర్ణ మేవచ।
తత్రచూర్ణ పదస్యేవా సంవిధోధత లక్షణమ్॥

అనిబద్ధపదం ఛంద: తధాచానియతాక్షరమ్।
అర్ధాపేక్ష్యక్షర స్యూతం జ్ఞేయం చూర్ణ పదంబుధై:॥

నిబద్ధాక్షర సంయుక్తం యతిచ్ఛేద సమన్వితమ్।
నిబద్ధంతు పదంజ్ఞేయం ప్రమాణ నియతాత్మకమ్॥

ఏవం నానా సంయుక్తై: పాదై ర్వర్ణ విభూషితై:।
చతుర్భి స్తు భవేద్యుక్తం ఛందోవృత్తాభిధానవత్॥

షడ్వింశతి: స్మృతాన్యేభి: పాదైశ్ఛందాంసి సంఖ్యయా।
సమమర్ధ సమంచైవ తధా విషమ మేవచ॥

ఛందోజ్ఞేయం సమాసేన త్రివిధం వృత్తమిష్యతే।
నానావృత్త వినిష్పన్నా శబ్దన్యాసాతునుస్మృతా॥
ఛందోహీనో నశబ్దోస్తి నఛందశ్శబ్ద వర్జితమ్।
ఏవంతూభయ సంయోగో నాట్యస్యోదోదకస్మృత:॥

"ఛందస్సు లేకుండా శబ్దంలేదు. శబ్దంలేకుండా ఛందస్సు లేదు" అని వున్న యదార్థాన్ని చెప్పిన భరతుడు కవితను నిబద్ధమని, చూర్ణమని రెండు విధాలుగా పేర్కొన్నాడు. నిబద్ధం ఛందోబద్ధమవుతుంది. కాబట్టి నిబద్ధ కవితను ఛందోబద్ధమనవచ్చును. అయితే భరతుడు అనిబద్ధపదయుక్తమైన అనియతాక్షర కవితను కూడా అంటే చూర్ణాన్ని లేదా గద్యాను కూడా ఛందస్సునే పేర్కొన్నాడు. ఛందశ్శబ్దాలకు అవినాభావ సంబంధమున్నదని వక్కాణించిన భరతుడు గద్యం ఛందస్సు కాదని యెలా అంటాడు? పది అక్షరాలుండ నక్కరలేదు. నాలుగు మాటలుండ నక్కరలేదు రెండుమూడక్షరాలైనా ఛందోబద్ధమే ఒకే ఒక అక్షరమైనా ఛందోబద్ధమే. అయినప్పుడు గద్యంఛందోబద్ధం కాదంటే యెలా చెల్లుతుంది? అందుకే భరతుడు గద్య

కూడా ఛందోబద్ధమేనని అభిప్రాయం వెల్లడిస్తూ అయితే అదినియతాక్షరాలు లేనిదీ అనిబద్ధ పదం కాబట్టి పద్యం కాదన్నాడన్నమాట. అందువల్లనే 'అనిబద్ధపదం ఛందఃతధాచానియతాక్షరమ్' అన్నాడు. అసలు కవిత అది పద్యరూపమైనదైనా, గేయరూపమైనదైనా పదమనబడుతుందని భరతుడే తొట్టతొలుత స్పష్టంగా చెప్పాడు. విభక్త్యంతం పదం. కవిత పద (శబ్ద) సంకలితమై ఆవిష్కృతమౌతుంది కాబట్టి 'పదసంకలితమైంది' పదం అనబడింది. పద శబ్దానికి వాక్యం అని కూడా అర్థం వున్నదని గతంలో గుర్తించాం పద సంకలితమైంది వాక్యం కాబట్టి పదమనబడింది. పదాలతో నిబద్ధమైంది-పదమయమైన పదాలతో- అంటే వాక్యాలతో నిబద్ధమైంది. 'నిబద్ధ పదం' అనబడింది అంటే సమ-అర్ధసమ- విషమవృత్తాలలో ఏదైనా కావచ్చు. గేయమైనాకావచ్చు నన్నమాట. గద్యాన్ని ఒక వంక చూర్ణ మంటూనే-కేవలం చూర్ణమనే అనలేదు- చూర్ణపగమని కూడా అన్నాడు భరతుడు- మరోవంక గద్యాన్ని అనిబద్ధపదంగా పేర్కొన్నప్పుడు నిబద్ధమైన కవితను పద్యగేయాల్లో దేనైనా నిబద్ధపదమంటే దోషమేలా ఔతుంది? ప్రమాణనియతాక్షరమై పాదాలలో కూడినది ఏదైనా నిబద్ధపదమన్నాడు భరతుడు. ఈ నిర్వచనంలో సమ - అర్ధసమ-విషమాది వృత్తాలు గేయాలన్నీ అంతర్లీనమైపోతాయి భరతుని నిర్వచనం ప్రకారం చూస్తే పద్యానైనా గేయానైనా పదమన వచ్చునని స్పష్టపడుతున్నది మరి అనేకమంది అధునికులు భావించినట్లు పదమంటే గేయమని-అదికూడా నృత్యపరంగా కాలి అడుగుకు సంబంధించి పోషింపబడిన సాంకేతిక పదంగా రూపొందిన శబ్దమని అనుకొనడం సరికాదన్న మాట. పద (శబ్ద) బద్ధమై రూపొందుతుంది కాబట్టి పదమనబడిందన్న భరతుని నిర్వచనం చాలా సార్థకంగా వున్నది.

క్రీ॥ శ॥ 18 వ శతాబ్దంలో వున్న కార్ఙ్గదేవుడు సంగీతంలో అమోఘమైన పరిశ్రమ చేశాడు. అతని పరిశ్రమకు "సంగీత రత్నాకరః" అన్న లక్షణగ్రంథం ప్రతిబింబం. భరతుడు నాట్యశాస్త్రంలో కవిత గురించి ప్రత్యేకించి పదం గురించి చెప్పిన దానిని కార్ఙ్గదేవుడు గుర్తించినట్లే తని పిస్తున్నది. కాని ఛందశ్శాస్త్ర విషయాలలో వాటి స్వరూప స్వభావాల విశ్లేషణలో యెక్కువగా కార్ఙ్గదేవునికి అనుభవం వున్నట్లు కానరాదు అంతే

కాదు ఆతని కాలంలో ఆంధ్రకవిపండిత లోకంలో సూర్గ-దేశిపరమైన అభి ప్రాయభేదాలూ-అభిమాన నిగభిమానాలూ-కాగా తలెత్తాయి-కాగా సత్కా వ్యేషణాపరతత్వం-పూర్ణమైన శాస్త్రపరిజ్ఞానం లేనందువల్ల మార్గచ్ఛందస్సు ఆనుకునే వృత్తాలను కొందరభిమానించి దేశీయాశానుకువే ఛందస్సులను చుల కనగా చూడడం జరిగింది. దేశిచ్ఛందస్సు మార్గచ్ఛందస్సుతో సమానమైన దేనని సమర్థించుకుంటూ కొందరు రచనలు కొనసాగించారు గేయాలన్నవి సామాన్యంగా దేశిపదాలవుతాయి కాబట్టి యీ మార్గ-దేశి ఘర్షణలో సంగీతజ్ఞులకత్యంతావశ్యకమైన గేయ వాఙ్మయం కూడా పోషణ పాత్రమై మార్గ-మార్గగాములచేత చిన్న చూపు చూడబడినట్లు స్పష్టపడుతున్నది. ఇటువంటి పరిస్థితుల్లోనే శార్ఙ్గదేవుడు అగాధమైన తన సంగీత శాస్త్రపరి జ్ఞానంతో యీ సంగీత రత్నాకర గ్రంథాన్ని మహాసాగరంగానే నిర్మించాడు.

తన సంగీతరత్నాకరంలో "ప్రబంధాధ్యాయ" మన్న పేరుగల నాలుగవ అధ్యాయంలో శతాధికాలైన ప్రబంధాలగురించి పేర్కొన్నాడు. భరతునివలనే ప్రబంధం గద్యపద్యాత్మకంగా రెండు విధాలన్న భావాన్నే వెల్లడించాడు. అయితే ఛందస్తాలాది నియమాలతోకూడిన రచనను "నిర్యుక్త ప్రబంధం" అనీ ఛంస్తాలాది నియమాలులేని రచనను "అనిర్యుక్త ప్రబంధ" మనీ యీ క్రింది విధంగా పేర్కొన్నాడు.

అనిర్యుక్తశ్చ నిర్యుక్తః ప్రబన్ధో ద్వివిధోమతః
చన్దస్తాలాద్య నియమా దాద్యస్సాన్యన్నియమాత్పరః॥

ఈ లక్షణం చెప్పడానికిపూర్వం గీత, గాన, ధాతు భేదాలు వివరించి ప్రబంధాంగాలు పేర్కొన్నాడు గానంకూడా "నిబద్ధం-అనిబద్ధం" అని ద్వి విధంగా స్పష్టపరచాడు. ప్రబంధాంగాలు చెప్తూ

ప్రబన్ధోఽం గానిషట్‌తస్య స్వరశ్చ బిరుదం పదమ్।
తేనకః పాట తాలౌచ ప్రబన్ధ పురుషస్యతే॥

అని "పదం" షడంగాలలో ఒకటన్నాడు. అయినా "పద" శబ్దాన్ని విన్న విన్న సందర్భాల్లో ప్రయోగించాడు. "వీర శ్రీ ప్రబంధం" గురించి చెప్తూ

పద్యైశ్చతురు ద్యైర్వృద్ధా
వీర శ్రీరితి గీయతే।

అన్నాడు-ఆ వెంటనే "మంగలాచరణ" ప్రబంధం గురించి చెప్తూ

యస్తుగద్యేన పద్యేన గద్యపద్యేన వాకృతః।
కైశిక్యా మంగలాచారః సనిస్సారుః స్వరాన్వితః।

అన్నాడు-శుద్ధ పంచమ కైశికీ రాగంలో గానం చెయ్యదగిన రచన గద్యేన పద్యేన-గద్యపద్యేన వాకృతః-గాఅవతరించాలనడంలో "పద్య" శబ్దాన్ని కేవల "వృత్త" పరంగానేకాక దేశి ఛ్ఛందస్సులనబడే పద్యాల పరంగానేకాక "పద" పరంగా - అంటే - పాటపరంగాకూడా ప్రయోగించాడని స్పష్టపడుతున్నది. వివిధ దేశభాషల్లో గానంచేయబడే "ఓవీ ప్రబంధా" ల గురించి చెప్తూ వీనికి మూడు చరణాలుంటాయని (త్రయాణాం చరణా నాంస్యుః) అంటూ

ఆదిమధ్యాన్తగైః ప్రాసైరేకాద్వ్యైశ్చ పదేపదే
ఛందోభిర్బహుభిర్గేయా ఓవ్యో జనమనోహరాః॥

అన్నాడు-"ఓవీ పదంతదన్తే" అని ఓవీని పదంగా పేర్కొంటూనే-ఆది-మధ్య-అంత్యప్రాసలు ప్రతి పాదంలోనూ వుంటాయని-అంతటితో ఆగక "ఛందోభిర్బహుభిర్గేయా" అన్నాడు. ఈ "ఓవీపద" మైనా ఏకైక ఛందో బద్ధం కావనీ బహువిధాలైన ఛందస్సులలో బద్ధమవుతున్నదనీ కార్ఙ్గదేవుడు విస్పష్టంగా వక్కాణించాడు అంటే "ఓవీపదం" యే ఛందస్సుల్లో బద్ధమైన దైనా "పద" మే నన్నమాట.

దేశి పదాలనబడిన పెక్కు పదరచనా ప్రబంధాలను, ప్రత్యేకించి మార్గకావ్యాన్ని రచనాపరంగా పేర్కొనకపోయినా మార్గరచనా ప్రబంధాలను కూడా కార్ఙ్గదేవుడు వివరించాడు. అయితే గతంలో నేను పేర్కొ

న్నట్లు సునిశితమైన ఛందశాస్త్ర పరిజ్ఞానం-ఛందశ్శాస్త్రంలో సంగీత శాస్త్రానికున్న అవినాభావ సంబంధాన్ని గుర్తించే విమర్శాపాటవం కొరవడినందువల్ల కాబోలు-"పద" నిర్వచన విషయంలోను-ప్రబంధ లక్షణాలను నిర్వచించడంలోను-క్రమమైన సూత్రబద్ధమైన అజేయమై తర్కసహమైన విషయవివేచనా రాజమార్గాన్ని యేర్పరచుకోలేక పోయిరి. పదాలన్నీ (పద్యాలు గేయాలు యేవైనా) చదవడానికి పాడడానికి వీలైనవేవన్న శాస్త్రీయ విషయాన్ని శార్ఙ్గదేవుడు పూర్తిగా గుర్తించకపోయినా లీలగా గుర్తించినట్లే కన్పిస్తున్నది. ద్విపథ ప్రబంధం గురించి చెప్తూ

ఛన్దసాద్వి పథేనస్యాద్ ద్విపథః స్వరముక్తిభిః।
తాలహీనః సతాళో వా సచఞ్చేయశ్చతుర్విధః॥

అన్నాడు. "ద్విపథ ప్రబంధం"-"తాలహీనః సతాలో వా" అవుతుందన్నాడంటే దీన్ని తాలరహితంగా చదవనూవచ్చు - తాల సహితంగా పాడనూవచ్చునని ఘంటాపథంగా ఘోషిస్తున్నాడన్నమాట. ఈ ఛందస్సు పేరు "ద్విపథ" అన్నాడు. సంస్కృతంలోవున్న అక్షరగణ సమవృత్తాల్లోని "ళోధక" (కొందరు దీన్ని దోధకం-దోదకం-ళోదకంగా కూడా వ్యవహరించారు.) వృత్తాన్నే "ద్విపథి" అన్నారని కొందరు భావించారు. మామూలుగా మనం దేశీయ ఛ్ఛందస్సుగా భావించి లక్షణం చెప్పుకుంటున్న "ద్విపద" కు మూడింద్రగణాలు ఒక సూర్యగణం వుంటుంది. మాత్రల లెక్కింపు దృష్ట్యా చూస్తే ద్విపదలో మాత్రలు యే గణాలు ప్రయోగించినా పాదానికి 15-18 సంఖ్యలమధ్య పరిమితిలో నిబద్ధమై వుంటాయి "ళోధక" వృత్త లక్షణాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రాగణన పద్ధతిలో పరిగణిస్తే పాదానికి 16 మాత్రలుంటాయి. వివిధేంద్ర సూర్యగణాలతో ద్విపదలు విభిన్నాలుగా రచించి చూస్తే ఆయా ద్విపదలో దేనికైనాసరే "త్రిష్టుప్-జగతి-అతిజగతి - శక్వ్యతిశక్వరి ఛ్ఛందాలలో దేనిలోనో ఒకదానిలో స్థానం లభించి తీరుతుంది. అంటే సునం దేశీఅనుకొనే ద్విపద మార్గచ్ఛందస్సులోదే అవుతుందన్నమాట. పూర్వ ఉత్తర పాదాలలో అక్షరమాత్రా భిన్నత్వం యేర్పడితే అవి విషమ వృత్తాలుగా రూపొంది యీ ఛ్ఛందస్సులకే సాంకర్యంతో ప్రాతినిథ్యం వహి

స్తాయని మనం గుర్తించాలి. ఏమైతేనేమి ద్విపద-ఒక్క ద్విపదేకాదు-గతంలో చేర్కొన్నట్లు ద్విపదాదులన్నీ దేశీయంతా వైశిష్టం కలవికావు. *

మరింత స్పష్టం కావడానికై ఒక పద్యం చేర్కొని వివరిస్తాను.

వీరభావ భాసపత్త్వ విద్యుజ్జారివాగహా
హార వారి జారికీర్తి హారితా సుధీరసా

(చ.ఆ-268 ప.)

ఇత్యాదిగా చంపకబంధంగా ఇందుమతీ పరిణయంలో ఒక పద్యం వున్నది-మాత్రా చ్ఛందోబద్ధంగా దేశిగా భావింపబడుతున్న ఉత్సాహాలక్షణం దీనికి సరిపోతుంది అసలు కావ్యంలో ఉత్సాహంగానే చేర్కొనబడింది. ఏడు సూర్యగణాలు ఒక గురువుండి నాల్గు గణాల తరువాత యతి ఉంచే ఉత్సాహ. ఈ లక్షణం పై పద్యానికి సరిపోతుంది. అయితే మార్గ చ్ఛందస్సు దృష్టిలో—పాదానికి 15 అక్షరాలుండె అతిశక్వరీచ్ఛందంలో ర, జ, ర, జ, ర గణాలతో ఉండే సుగంధి వృత్త లక్షణానికిది లక్ష్యం అవుతుంది-ఈ సుగంధికి శాంతి-ప్రశాంతి-చామరం అన్న వివిధ నామాలున్నాయి- దీనికి తొమ్మిదవ అక్షరం యతి-దేశిగా భావించిన ఉత్సాహ లక్షణానికి సరిపోయిన పై పద్యం సంస్కృత చ్ఛందంలో సుగంధి వృత్తలక్షణం కలదే అయితే ప్రతి ఉత్సాహామూ సుగంధి కానేరదు - ఏడు హగణాలు గురువుకలదే సుగంధికి సరిపోతుంది-నగణం మిశ్రితమైతే సుగంధి కానేరదు — అప్పుడు మరొక ఛందంలో మరోవృత్త మవుతుంది.

రెండుపాదాలు కలది కాబట్టి "ద్విపద" ను "ద్విపద" అనడమే ఉత్తమంగా ఉంటుంది. ఈ సంఖ్యాపరిమితి "ద్వి" వరకే లేదుకదా! "త్రిపద-చతుష్పద-షట్పద" లతో ఆ హద్దుమీరింది గదా! (సామాన్యంగా పద్యాలన్నీ చతుష్పదలనే విషయం వేరు) కాగా పాద సంఖ్యాపరిమితి కారణంగానే

---

* ఈ పద్ధతిలోనే త్రిపద-చతుష్పద-షట్పదులు వివిధ చ్ఛందస్సుల్లో అంతర్లీన మవుతాయి.

యిటువంటి పేర్లు యేర్పడ్డాయనుకొనడమే సముచితం. అంతే కాదు. "సతాలం-తాలహీనం" అవడంవల్ల "ద్విపథ" అన్న నామం వచ్చిందన్నట్లు కార్ఙ్గదేవుడు పేర్కొన్నాడు గాని యిందులో తర్కసహమైన యథార్థం కాని, వస్తుస్థితిని ప్రతిబింబించే యథార్థంకాని లేదు. తాల సహితంగా-తాల రహితంగా యే ఛందస్సునైనా రచనలో మలచవచ్చునని లోగడ పేర్కొన్నాను. ఈ దృష్ట్యాకూడా కార్ఙ్గదేవుని సతాల-వితాల "ద్విపథ" లో "థ" కారానికి స్థానంలేదు దీన్ని కేచిన్మతంగా భావించినా ద్విపదీ ప్రబంధంగా కార్ఙ్గదేవుడు పేర్కొన్నది మరొకటి వున్నది. 5 తగణాలు ఒక గురువు దీని పాద సామాన్యలక్షణం. మాత్రాపరిగణనం దృష్ట్యా 28 మాత్రలు ఛందఃపరంగా యేర్పడతాయి. కాగా దీనికీ దేశీద్విపదగా భావింపబడే దాని లక్షణానికీ సమన్వయం కుదురదు హాయలీలా ప్రబంధం గురించి వివరిస్తూ

హాయలీలేన తాలేన హాయ లీలాద్విధాచసా॥

గద్యజా పద్యజా చేతి పద్య జాతు చతుర్విధా
పూర్వార్ధ ముత్తరార్ధ వాద్యేవాతాలయుతం యది॥

ఆర్యాయాః స్యుస్తదాతి ప్రశ్నతుర్థి క్వాది మేదతే
స్వరైః పదైస్తు బిరుదైః సతాలై రచితామాతా॥

అని గద్య పద్య జతాలను పేర్కొని చతుర్విధ పద్యజాలు కూడా "పదా" తే (పదైస్తు-రచితా) నన్నాడు. కంద ప్రబంధ గురించి పేర్కొంటూ

కర్ణాటాది పదైః పాకైర్విరుదైస్తాల వర్జితః।
ఆర్యా గీతాగసీ పీకాకందస్యాత్ పాటముక్తికః॥

అన్నాడు. ఆర్యాగీత కందాల సంబంధాన్ని పేర్కొంటూనే చెప్పబడిన యీ లక్షణంలో "కర్ణాటాదిపదైః" అన్నమాటను చూచి కంద ప్రబంధం సంస్కృత భిన్నమైన కర్ణాటాది దేశభాషా పదాలతో నిర్మింపతగిందన్న భావం

అభివ్యక్తీకరింపబడిందని కొందరు భావించారు ఇది సరికాదు. కర్ణాటాది దేశ భాషల్లో కందం వ్రాస్తే సంస్కృత సమపదాలు ప్రయోగింపబడకుండా కేవలం అసంస్కృతపదాలే వాడాలన్న నియమం ఒక్క కన్నడ భాషలోనే కాదు యే దేశభాషలోకూడా లేదు. ఇక్కడ కూడా "పద" శబ్దానికి పద్య మనే అర్థంకాని వేరుకాదు.

గద్య ప్రబంధంగురించి చెప్తూ సంగీతరత్నాకరకర్త "గద్యంనిగద్యతే ఛందోహీనం పదకదంబకమ్। తచ్చోద్ధోత్కలికా చూర్ణంలలితం వృత్తగంధిచ। అంటూ వివిధ భేదలక్షణాలు పేర్కొని "గద్యస్యేషట్ ప్రోక్తా గతయః పూర్వసూరిభిః" అన్నాడు గద్యాన్ని "ఛందోరహితమైన పదకదంబకం" అన్నాడంటే గద్యభిన్నమైన రచనను "ఛందోరహితమైన పదకదంబకం" అనవచ్చునన్న మాటేకదా! యింతగా యెందుకు వ్రాస్తున్నానంటే "పద" మంటే కేవలం గాన నిర్దేశకంగా మాత్రమే లాక్షణికులు కేవలం సంగీత శాస్త్రకారులు కూడా వాడలేదనీ అవసరాన్నిబట్టి పద్యం, గేయం, యేదైనా గ్రాహ్యమేనన్న భావంతో నిర్విచికిత్సగానే ప్రయోగించారనీ, చెప్పడానికే. అసలు శార్ఙ్గదేవునికి ఛందశ్శాస్త్ర-సంగీత శాస్త్రాలకున్న అవినాభావ సంబంధం గురించి సమన్వయ పూర్వకమైన సమగ్రమైన అవగాహన లేదన్న విషయ సప్రమాణంగా నిరూపించి యీ చర్చ ముగిస్తాను.

> తోటకచ్ఛన్దసాన్యస్తః స్వరోఽజ్ ద్వన్ద్వనేతు తోటకః॥
> నమస్కృత్తౌ వక్ష్యమాణే పునరుక్తోఽత్ర తోటకః॥
>
> సత్యంకింతు మతాయేషాం వృత్తం వృత్తాఖ్య వృత్తతః।
> తన్మతే తోటకస్యేహనైవాస్తి పునరుక్తతా॥

వృత్తలక్షణం పునరుక్తమైతే "వృత్తాఖ్య వృత్త" మవుతుందని ప్రాచీనులు కొందరు పేర్కొన్నారు. ఈ పునరుక్తత్వం "తోటక" వృత్తానికి వర్తించదనీ- కాగా తోటకలక్షణం ద్విగుణితంగా అంటే స, స, స, స, స, స, స, స గణాలతో "వృత్తావృత్తం" వుండవచ్చుననీ వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని పున్నదాన్ని ఉన్నట్లు ప్రతిబింబించడంతోపాటు "తోటకప్రబంధా"

న్ని ప్రత్యేకించి వేరొక్కనడంలో శార్ఙ్గదేవుని పరిశీలనా పాటవం గురించి చాలా తక్కువగా అంచనాచేయక తప్పదు.

వృత్తాఖ్యా వృత్తత్వం సార్వత్రికం

అసలు వస్తుస్థితి పరిశీలిస్తే ఛందోవృత్తాలన్నీ–ఛందస్సుల పరంగా కూడిక తీసివేతలుగా రూపొందినవే. * ఉక్తాదిగా మొదలుపెడితే ప్రతిచ్ఛందమూ ఒకదానికి ఒకటిగా కలుపుకుంటే యేర్పడినదే. కాగా ఉక్తమరెట్టింపు చేస్తే–అంటే–పునరుక్తంచేస్తే అత్యుక్త రూపొందింది. అత్యుక్తను పునరుక్తం చేస్తే "ప్రతిష్ఠ" అవతరించింది రెట్టింపు చేసిన ఆమొత్తాన్ని తిరిగి రెట్టించుతూ ఆ విధంగానే రెట్టించడం పునఃపునఃచెయ్యాలి. ఛందస్సంఖ్య 26 కే పరిమితం కాబట్టి రెట్టించి కలిపితే 26 సంఖ్యను మించని సంఖ్యవచ్చే వరకే యీ కార్యం నిర్వర్తించాలి. దీనికి ఒక్కటే సూత్రం వున్నది. ఛందస్సులు 26 గదా! యీ 26 సంఖ్యల్లో సరి–బేసి సంఖ్యల్ని విడదీయాలి.

బేసి— 1–3–5–7–9–11–13–15–17–19–21–23–25

సరి— 2–4–6–8–10–12–14–16–18–20–22–24–26

ఛందస్సులన్నింటికీ మూలమైనది తొట్టతొలిది 1వ ఛందస్సుగదా! యీ ఒక్కటిని పునరుక్తంచేసి తిరిగిరెట్టించే కార్యక్రమాన్ని నిర్వర్తిస్తే పరాదిగా సరి సంఖ్యలున్న ఛందస్సులు 16 వరకూ రూపొందుతాయి

$$1+1 = 2+2 = 4+4 = 8+8 = 16+16$$

ఈ విధంగా ఉక్తాదిగా రెట్టింపు చేయడంవల్ల (2) అత్యుక్త–(4) ప్రతిష్ఠ– (8) అనుష్టుక్– (16) శక్వరి ఛందస్సులు యేర్పడతాయి.

---

* ముందునుంచి ఉక్తాదిగా అయితే కూడిక–చివరినుంచి–ఉత్కృతినుంచి–వెనక్కి వేస్తే తీసివేత–స్థల సంకోచంవల్ల యిక్కడ సవ్యమైన కూడిక పద్ధతే యివ్వడం జరుగుతున్నది.

ఏకాదిగా రెట్టించిన తరువాత–పరి సంఖ్యలుగల ఛందస్సు•ను ఉక్తకు అంటే ఒకటికి కలుపుతూ-అవకాశం వున్నంతవరకూ – పునరుక్తిగా కలుపుకుంటే సమస్త ఛందస్సులూ వస్తాయి. దీనిప్రకారం ఛందస్సుల పట్టిక యీ క్రింది విధంగా రూపొందుతుంది.

1. ఉక్త-మత్తను కలిపితే (1+1) (2) అత్యుక్త (4) ప్రతిష్ట- (8) అనుష్టుప్ (16) శక్వరి ఛందస్సులు యేర్పడతాయి.

8. -మధ్యమ-ఉక్త, అత్యుక్తలు (1+2) మేళనం అవడంవల్ల రూపొందే -'మధ్యమ'ను' (3) రెట్టింపుచేసి తత్ఫలితాల్ని రెట్టిస్తే (6) గాయత్రి- (12) జగతి–(24) సంకృతి ఛందస్సులు రూపొందుతాయి

5 వుప్రతిష్ట-ఉక్త, ప్రతిష్టలు (1+4) కలవడంవల్ల యేర్పడింది. దీని మీద (10) పంక్తి-(20) కృతిచ్ఛందస్సు లేర్పడతాయి.

7. ఉష్ణిక్-ఉక్త, గాయత్రులు-(1+6) కలవడంవల్ల తయారయ్యిందిది. దీనిపైన (14) శక్వరీచ్ఛందం రూపొందుతుంది.

9. బృహతి-ఉక్త, అనుష్టుప్‌లు (1+8) కలిస్తే యేర్పడిందేయిది. దీని వల్ల (18) ధృతిచ్ఛందం యేర్పడుతుంది.

11. త్రిష్టుప్-ఉక్త, పంక్తులు (1+10) కలవడంవల్ల యేర్పడింది. దీన్ని పునరుక్తం చేస్తే (22) ఆకృతి చ్ఛందం యేర్పడుతుంది.

18. అతిజగతి-ఉక్త, జగతులు (1+12) మేళనం చెందడంవల్ల యేర్పడిందిది. దీనిమీద చిట్టచివరి ఛందమైన (26) ఉత్కృతి రూపొందుతుంది

15. అతిశక్వరి-ఉక్త, శక్వరులు (1+14) కలవడంవల్ల రూపొందింది.

17. అత్యష్టి-ఉక్త, అష్టులు (1+16) కలిస్తే యేర్పడింది.

19. అతిధృతి-ఉక్త, ధృతుల మేళనంవల్ల (1+18) తయారైందిది.

21. ప్రకృతి-ఉక్త, కృతులు కలవడంతో (1+20) రూపొందింది.

23. వికృతి-ఉ క, ఆకృతులు సమ్మేళనం కావడంతో (1+22) అపతరించిందిది.

25. అభికృతి-ఉ క, సంకృతులు (1+24) మేళనం చెందగా అకృతిగొన్నది.

15 వ (ఆతిశక్వరి) ఛందస్సు మొదలు 25 వ (అభికృతి) ఛందస్సు వరకూ ఉన్న ఛందాలను రెట్టింపుచేసే వచ్చేసంఖ్య ఛందస్సుసంఖ్యపరిమితిని-అంటే 26 సంఖ్యను మించుతుంది కాబట్టి రెట్టింపు చేయరాదు. 26 వ ఉత్కృతి ఛందస్సును రెట్టింపు చేయవలసిన అవసరంలేదు. చేసేవచ్చే ప్రయోజనమూ లేదుకదా!- 26 అక్షరాలను మించివుండే ఉద్దిగమాలా వృత్తాదులను కావాలనుకుంటే యీ ఉత్కాదుల రెట్టింపు సంఖ్యలో చేర్చుకొనవచ్చును. ఆవిధంగా చేర్చుకొనడంవల్ల వచ్చే నష్టమేమీ వుండదు. ఇక ఇప్పుడిసలు విషయంలోకి వద్దాము.

"తోటక" వృత్తం 12 వ ఛందమైన జగతీచ్ఛందంలోనిది. తోటకాన్ని పునరుక్తం చేస్తే 24 వ ఛందమైన "సంకృతి" చ్ఛందంలోని మరొక వృత్తంగా వెలుగొందుతుంది. కాగా "తోటకం వృత్తాఖ్య వృత్తం కాద"న్న వారి సిద్ధాంతం వాస్తవ సిద్ధాంతమూ కాదు. ఛందశ్శాస్త్ర సమ్మతమూ కానేరదు-ఈ ఆంతర్యాన్ని శార్ఙ్గదేవుడు గుర్తించకపోవడం అట్లా వుండగా-శాస్త్ర విషయ సమన్వయ నైపుణ్యరాహిత్యంవల్ల అసలు ప్రబంధాధ్యాయ నిర్మాణమే సవ్యంగా చెయ్యలేదు. శార్ఙ్గదేవుడు దేశీయ ప్రబంధాలనుకుని చెప్పిన వాటివిషయం అలా వుంచుదాము. "తోటకం"అన్నది 12వ ఛందంలో సంజనితమైన ఒకానొక వృత్తంకదా! దీన్ని ఒక ప్రబంధంగా గ్రహించి "తోటక ప్రబంధం" అని పేరు పెట్టి-(యీ విధంగానే కంద ప్రబంధాలు-) లక్షణం చెప్తే వచ్చే ప్రయోజనం యేమిటి? తాల సహిత-తాల రహితత్వాలతో ప్రతివృత్తమూ -ప్రతిపద్యమూ ఒక ప్రత్యేక ప్రబంధమే ననుకున్నప్పుడు ఛందోవృత్త సంఖ్యను స్వీకరించి సూత్రపద్ధతిలో ఛందఃక్రమంలో సమస్త వృత్తాలను స్వీకరించో -అది సాధ్యంకాకపోతే-వాటిలో కొన్నింటినిమాత్రమే స్వీకరించో వివిధ ప్రబంధాలుగా-సతాల వితాలాలుగా లక్షణాలు చెప్పవచ్చు

గదా! -ఈ దృష్ట్యా 26 ఛందస్సుల్లోనూ పుట్టిన 18,42,'7,726 వృత్తాలనూ తత్ససంఖ్యాకాలైన ప్రబంధాలుగా పేర్కొవచ్చునుగదా! ఈ పద్ధతిలోనే అర్ధ సమ-విషయ-వృత్తాలనుకూడా కలిపి మొత్తం. 13510827·98,92,72,814 సంఖ్యాత్మకాలుగా ప్రబంధాల విరాట్స్వ రూపాన్నే ప్రదర్శించవచ్చును గదా! ఇంతేకాదు. 26 అక్షరాలను మించివున్న అక్షర పాదాత్మకాలైన ఉద్దురమాలా వృత్తాదుల్ని కూడా పరిగణిస్తే వచ్చే నష్టంకూడా యేమీ లేదు గదా! -ఇంతటి సంగ్రహ సూత్రాత్మకమైన-అతివిశాలమైన-సువ్యాప్తుల్యాతర మైన పద్ధతిలో సంగీతరత్నాకర ప్రబంధాధ్యాయం వినిర్మితమై వుంటే దేశీయ మనబడే పద ప్రపంచమంతా యిందులో అతిసులభంగా అంతర్లీనంమైపోయి వుండేది ప్రబంధాధ్యాయానికి అటు ఛందశ్శాస్త్ర పరంగానూ యిటు సంగీత శాస్త్ర పరంగానూ ప్రబ్రహ్మండమైన సమగ్రమైన సువిశాలమైన రాజమార్గం యేర్పడిఉండేది. సంగీత రత్నాకరం నిజంగా సంగీతరత్నాకరంగా శాశ్వతంగా ఉప్పొంగి వుండేది.

ఏమయితేనేమి? శార్ఙ్గదేవునికి సమగ్రమైన సదవగాహన ఛందస్సంగీత శాస్త్రాలలో లేకపోయినా "పద" శబ్దం కేవల గేయపరమైనదే అనిగాని "పద" మంటే కేవలం గేయమనే అర్థం చెప్పాలనిగాని అతడెక్కడా పేర్కొనలేదు. "పద" శబ్దంచేత పాట పద్యం రెండూ వ్యవహృతాలూ-పరిగృహీతాలూ-కావచ్చుననన్నదే సంగీత రత్నాకర కర్తభావం.

సంగీత చూడామణి కర్త తన గ్రంథ ప్రారంభంలోనే

ప్రథమ (మో) మాతృకాఖ్యఃస్యాత్
పంచశాలేస్వ (శ్వ) రా (ర) స్తతః।
గద్యం వృత్తం దండకస్యా
ద్యార్యా కంద స్తతః పరమ్॥

అంటూ అన్నింటినీ నిర్వివక్షగానే పేర్కొన్నాడు. ఈ చూడామణి కర్త కూడా "పద" మంటే కేవలం పాట మాత్రమేనని యెక్కడా చెప్పలేదు. వృత్తాలను యితర పద్యాలను పదాలు కావని యెక్కడా

పేర్కొనలేదు-శాక్ష్మదేవుని మార్గంలో "ద్విపథి - ద్విపది" రెండింటినీ యితడు కూడా పేర్కొన్నాడు.

తెలుగులో సంకీర్తనాచార్యుడుగా గేయకవితా రచనకు-మార్గదర్శిగా-ఆరాధించబడుతున్న శ్రీ అన్నమాచార్యులు "సంకీర్తనలక్షణ" మన్న లక్షణ గ్రంథాన్ని లక్ష్యసహితంగా రచియించాడు. ఈయన క్రీ. శ. 1410 - 1500 మధ్యకాలంలో వున్నవాడు పదం-అంటే సంకీర్తన, అని ఆధునికులనేక మంది భావించడంతోపాటు యీ భావం ప్రాచీన లాక్షణికులకు కూడా వున్నదని భావించారు. అందువల్ల లాక్షణికుడైన అన్నమాచార్యులైనా యేం చెప్పారో పరిశీలించుదాము.

ఘనత మీరంగ జయదేవ కవివరేణ్యుఁ
డందమైనట్టి గీతగోవింద మందు
అంచితాష్టపదులు పల్కె, నట్లపదము
పరగు నెనిమిది పదములు పల్లవియును.

ఇందులో అన్నమయ్య జయదేవుని అష్టపదులవిషయంచెప్పి ఆ అష్టపదులవలెనే పదంకూడా పల్లవితోపాటు యెనిమిది పదాలుకలిగి ఉంటుం దన్నాడు. "అట్లపదము"అన్నప్పుడు "పద" శబ్దంకీర్తన-పాట-గేయం అన్న అర్థాలలోను "ఎనిమిది పదములు" అన్నప్పుడు "పద" శబ్దం "చరణములు" అన్నఅర్థంలోనూ యీ సందర్భంలో ప్రయోగింపబడింది. ఇంతేగాని "పద" మంటే కేవలం "సంకీర్తన" మాత్రమే "పాట" మాత్రమే అన్నభావాన్ని అన్నమాచార్యులు వెల్లడించలేదు. అష్టపదులు అన్నదానిలో "పది" శబ్దం వున్నది.పదాలు కలది పది. యీ సందర్భంలో "పదం" అంటే చరణం అనే అందరూ అనుకొనేఅర్థం.

పాటలపరంగా పదశబ్దాన్ని ప్రయోగించినవారు అనేకమంది వున్నారు. పాల్కురికి సోమనాథాకవి ద్విపదాలను వేర్కొన్నారు. అయితే అన్నమాచార్యులు స్పష్టంగా సంకీర్తన లక్షణంలో "మహనీయం బగు సంకీర్తన నామకపద సంప్రదాయం బెట్టిదనిన" అని పదాన్ని సంకీర్తన

నామకంగా పేర్కొన్నాడు . అన్నమయ్య పేర్కొన్న పద్ధతిని బట్టిచూచినా "పదా"లు అనేక రకాలున్నాయనీ వాటిలో "సంకీర్తననామకం"గా పేర్కొనదగిన "పద" సంప్రదాయం గురించి తాను చెప్తున్నట్లు ఆయన భావంగా మనకు అనగాహన కాగలదు.

రమణీయ సంగీత రత్నాకర ప్రబం
ధాధ్యాయమున నుక్తమయ్యె పదము
సముచిత సంగీత చంద్రికాదేశ్మ
యందు మిక్కిలి తేటమయ్యె పదము
అతుల తత్సంవాదమైనట్టి సంగీత
చూడామణికి పల్కచోటు పదము
ధన్యసంగీత సుధాకర గ్రంథంబు
నందు మిక్కిలి చెలువొందు పదము

తానె యిన్నింటికిని మూలమైన భరత
మందు పంచదశాధ్యాయమందు విమల
వృత్త చూర్ణ నిబంధ కవి విధనామ
ధన్యలక్షణములకు నాస్పదము పదము।।

అని పద ప్రాచీనత గురించి అన్నమయ్య ప్రవాశాడు. గేయంగా లేదా "సంకీర్తన" గా "పదం" ప్రాచీన గ్రంథాలలో యెక్కడెక్కడ చెప్పబడివున్నదో యీ పద్యంలో పేర్కొన్నాడు. అంతేకాని "పదం" అంటే పాట మాత్రమే-"సంకీర్తన" మాత్రమే అని అర్థంవచ్చేట్లు అన్నమాచార్యులు యెక్కడా పేర్కొనలేదు.

భరతముని పదలక్షణం చెప్పాడు కాబట్టి క్రీ. పూర్వం 4వ శతాబ్దం నాటినుంచే "పద" శబ్దం సంకీర్తనానామకంగా ఉన్నదని చాలా మంది విమర్శకులు భావించారు. యిక్కడ మనం గుర్తించవలసిన అత్యంత సున్నితమైన విషయం ఒకటున్నది. "పది" మంటే కీర్తన - గేయం - అని అర్థంలేదని అనటానికి వీలులేదు. అయితే ఆ ఒక్క అర్థంమాత్రమే ఉన్న

దనుకోరాదు. ఛందశ్శాస్త్రానికి సంబంధించినంతవరకూ శార్దూలాది సంస్కృత వృత్తాలు-అర్ధసమ విషమాదివృత్తాలు-దేశిచ్ఛందస్సులను కొనబడే సీస ద్విపదాదులూ గ్రాహ్యాలవుతాయి. అంటే పద శబ్దాన్ని సంకీర్తనగా గేయం అన్నఅర్థంలోనూ వాడవచ్చు - వృత్తం-పద్యం అన్నఅర్థంలోనూ వాడవచ్చు నని తాత్పర్యం—కాగా "పద" శబ్దాన్ని యెవరైనా సంకీర్తనార్థంలో వాడితే సందర్భాన్నిబట్టి ఆ అర్థం చెప్పుకోవాలే తప్ప దాన్ని పురస్కరించుకొని వృత్తం-పద్యం అన్న అర్థంలేదనీ సంకీర్తనార్థం మాత్రమే వున్నదనీ మనం అనుకోరాదు-ఈ రహస్యాన్ని గ్రహించనందువల్లనే చెక్కమంది సంగీత-సాహిత్యవేత్తలైన విమర్శకులు "పద" మంటే కేవలం "సంకీర్తన" అన్న అయదార్థాభిప్రాయానికి లోనైపోయారు "పదమంటే కేవలం సంకీర్తనా నామకం" అని అన్నమాచార్యులెక్కడా చెప్పొకానలేదు. "పద శబ్దం సంకీర్తనా వాచకంగా వ్యవహృతం కావడం సంప్రదాయ సిద్ధమేకన్నాడు తన్నిరూపణచేశాడు. అంతమాత్రం చేత "పదమంటే పద్యాలే కావునాయనా కీర్తన-గేయాలు కూడా గ్రాహ్యాలే అవుతాయి" అని అన్నమయ్య చెప్పినట్లు అవుతుందిగాని తద్భిన్నం కాదు. అన్నమాచార్యుల దృష్టిలో "పద" శబ్దంచేత సంకీర్తనలే పరిగ్రాహ్యాలై శార్దూలాది వృత్తాలు అపరిగ్రాహ్యాలై తే భరతముని నాట్యశాస్త్రాన్ని సమ్యంగా అవగాహన చేసుకుని ఆమహర్షి అడుగుజాడలలోనే నడచి యీ క్రింది పద్యాలెందుకు రచియిస్తాడు?

పదము సంస్కృతమున ప్రాకృతమున దేశ
భాషనైన పొసంగ పలుకవలయు
ప్రాసములును యతులు పద్యభంగినెచెల్లు
ననిరి భరత దత్తిలాదిమునులు॥

బంధుర వృత్తపదంబు ని
బంధపదము చూర్ణపదము భరతాగమ సం
బంధంబున పదవిజ్ఞా
నాంధులకును తాళ్లపాక అన్నయ్య తెలిపెన్॥

అందములై షడ్వింశ
చ్ఛందోగణయుక్త వృత్తజాతుల పదముల్
కుందనమునకుంబరిమళ
మందిన క్రియవృత్త పదము లమరుచునుండున్ ॥

పదం సంస్కృత ప్రాకృతాలలోనేకాదు దేశభాషల్లోనైనా వ్రాయవచ్చు-పద్యాల్లో ఉన్నట్లే పదాల్లోకూడా యతులు ప్రాసలు చెల్లుతాయని భరతాదులు పేర్కొన్నట్లు తొలిపద్యంలో చెప్పాడు. పదవిజ్ఞానం లేని అంధులకు భరతాగమ సంబంధంలో వృత్తపద-నిబంధపద-చూర్ణపదాల గురించి తెలియజెప్పినట్లు స్పష్టంగా పేర్కొన్నాడు. రెండవపద్యంలో-పదాలంటే -అన్నీ పదాలే పొమ్మన్నాడు. వృత్తపదాలంటే యేమిటని సందేహిస్తారేమోనని 28 ఛందస్సు (ఉక్తాది) ల్లోనూ పుట్టిగణయుక్తాలైన వృత్తాలు ఇతర జాతులపద్యాలూ అన్నీ వృత్తాలుగా-వృత్తపదాలుగా-బంగారానికి పరిమళం అబ్బినట్లు అమరుతాయి అని మూడవ పద్యంలో వివరించి నిజంగానే పదవిజ్ఞానాంధులైనవారు కళ్లుతెరిచేట్లు చేసి వెలుగుబాటలు చూపించాడు.

పదవిజ్ఞానాంధులు

పాల్కురికి సోమనాథునికి పూర్వం నుంచీ కూడా కేవల సంస్కృతాభిమానులైన వారు సమగ్రమైన దూరదృష్టి - సమాలోకనా దృష్టి లేక దేశీయాలైన వివిధపదాలను-పద్యాలుగా-చెలామణి కాగల ద్విపదలతో సహా అన్నింటినీ తిరస్కారభావంతో చూచేవారు సంస్కృతమే భాష- మార్గ చందమే ఛందము అన్నంత తీవ్రభావాలు కలిగివుండేవారు. ఈ నిరసన భావం కేవలం యేదో అజ్ఞాన భావంతో యేర్పడిందే తప్ప పరిశోధనా దృక్పథంతోనూ సత్యాన్వేషణా దృష్టితోనూ యేర్పడింది కాదు.

కూర్చెద ద్విపదలు కోర్కెతో వార
తెలుగు మాటలనంగ వలదు వేదముల

కొలదియ కాఁజూడుఁడిల నెట్టులనిన

.....

తప్పకుండగ ద్విపదలు రచింతు

నొప్పదు ద్విపద కావ్యోక్తి నావలన

చారూఢ గద్యపద్యాది ప్రబంధ

పూరిత సంస్కృత భూయిష్ఠరచన

మానుగా సర్వసామాన్యంబు గామి

జానుతెనుంగు విశేషను ప్రసన్నతకు

నెట్టన రచియింప నేర్చిన జాలు

నుపమింప గద్య పద్యోదాత్త కృతులు

ద్విపదయు సమమ కావింప నెట్లనిన

సరళత సరణి ప్రసన్నత నెన్ను

పరిణతి గణపద పద్ధతి శబ్ద

... ...

అంటూ ద్విపదను నిరసించే వారి భావాలను ప్రోసివుచ్చుతూ ద్విపదను సమర్థించుకున్నాడు. సోమన-శైవమత ప్రచారంలో దేశీచ్ఛందో రీతులనబడిన వన్నీ ప్రముఖ పాత్ర వహించాయి. యెన్నెనో విధాలైన గేయాలు (పదాలు) శివభక్తులు శివరాత్ర్యుత్సవాదుల్లో పాడేవారని సోమన తెలియజేశాడు. దేశిచందస్సుకు జానపదత్వం వుంటుదన్న కారణంగాను శైవమత ద్వేషం కారణంగాను నాటి పండితకవులు శిష్టులు దేశీయాలనబడిన ఛందస్సులను-చాలా చులకనగా హేళనా పాత్రాలుగా తిరస్కారభావంతో చూచేవారు. అదేమంటే అవైదికం- అప్రామాణికం అనేవారు- అయితే దేశిచ్ఛందస్సు లన్నీ అనంతకోటి సంస్కృతచ్ఛందో రీతుల్లో అంతర్లీన మవు తాయనిగాని ద్విపదాదులకు వేదాలలోనే స్థానం ఉన్నదని గాని వీరికి తెలి యదు. అందువల్లనే దేశిచ్ఛందస్సు లనబడిన వాటిని తిరస్కరించారు.

"పాలకురికి సోమపతితుఁడి నడుమను
బెనిచె ప్రాసవళ్ళు పెట్టి ద్విపద
యప్రమాణమిది యనాద్యంబు పదము"

అని పిడుపర్తి సోమన తన బసవపురాణంలో "ఓరుగంటిలో బసవ పురాణాన్ని కొందరు చదువుతుంటే ప్రతాపరుద్రుడాచారి వెంటవెళ్తూ 'వారు చదివేదేమిటి? అని ప్రశ్నిస్తే ఒక దూర్త బ్రాహ్మణుడన్నమాటలుగా "పై మాటలు రచించాడు. ద్విపద వేదబద్ధమైన ఛందమేనన్న విషయం తెలిస్తే అధూర్తుని బుద్ధితో ఇటువంటి భావానికి రావుండేది కాదుగదా.

ఏమైనా పాల్కురికి సోమనకు పూర్వకాలంలోనే బైలుదేరిన మాత్రా చ్ఛందస్సుల నిరసన భావం వివిధ గేయాలన్నిటిపట్లా - చివరికి అవి యేమతభక్తి ప్రబోధకాలు అయినా సరే - వ్యాపించిందని అన్నమాచార్యులు "పద" ప్రమాణికతా విరూపణ కోసం అంత ప్రయత్నం చెయ్యడం చెప్పకుండానే చెపుతున్నది ఎంతో భక్తుడు ఎంతో సౌజన్యమూర్తి అయిన అన్నమాచార్యులు "పదవిజ్ఞానాంధులకు" భరతాగమ సంబంధంగా తెలిపినట్లు పేర్కొన్నాడంటే యీ "పద" నిరసనా పూర్వకమైన అజ్ఞానం మూర్ఖత్వం నాడు దేశంలో యెంత స్థాయిలో వున్నదో మనం వూహించవచ్చు. ఈఅజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞానజ్యోతిని చూపించడానికే "పద" మంటే యేమిటో భరతముని చెప్పిన పరమ ప్రామాణిక లక్షణ స్వరూపం యేమిటో అన్నమాచార్యులు 'సంకీర్తన లక్షణం' లో విస్పష్టంగా విరచించాడు. భరతాదుల దృష్టిలోను-చివరికి అన్నమయ్య దృష్టిలోనూ "పద" మంటే కేవలం గేయం మాత్రమే కాదనీ వృత్తాదులన్నీ పరిగ్రాహ్యాలేననీ మనం విస్పష్టంగా గ్రహించాము. యింక యిప్పుడు గేయార్థకంగా పదమంటే యేమిటో తెలుసుకుందాము.

పదమంటే శృంగార పదం మాత్రమేనా?

పదమంటే కేవలం పాట మాత్రమేనని కొందరభిప్రాయపడగా ఆ శబ్దంచేత యేపాటైనా గ్రాహ్యమవుతుంది అని తెలిసిన పెద్దలు కూడా యే

కారణం వల్లనో 'పదమంచే కేవలం శృంగారపద మేనన్న భావం' వెల్లడించారు. ఈ భావాన్ని తమ వరకే పరిమితంగా ఉంచుకున్నా సమంజసంగా ఉండేది. కాని ఇది ప్రాచీనులైన పదకర్తలలో కూడా వున్నట్లు అభిప్రాయపడి యీ క్రింది విధంగా వేరొక్కన్నారు

"కాని యీవల శృంగార" రసమయమై రాగతాళ నిబద్ధమైనరచనకు పదము అను సంకేతనామము వాడుట సంగీత రసికుల సంప్రదాయమైనది. శ్రీత్రయ్య కాలమునకే యీ వాడుక వచ్చినట్లున్నది. ఒక నాయిక మువ్వగోపాలుని "పదము పాడగా వినేవోచదరంగమే చూచేవో" అని ప్రలోభము చేసినది. '(ఏమనే వానతీరా' అను పదము) శృంగారమయమైన రచనకాక పోయినచో మువ్వగోపాలుడు మొగమిచ్చి వినువాడేనా? కాని నేనిక్కడ పాట అను సామాన్యార్థము నందే పదము అను మాటను వాడుచున్నాను.*

పదమంచే పాట మాత్రమే కాదు అని గతంలో గుర్తించాము. శ్రీత్రయ్య దృష్టిలో కూడా 'పద' మంచే కేవలం శృంగారపదం మాత్రమే నన్న భావం లేదు. "గోపాలుడు గానలోలుడు" కాబట్టి పదాలకై ప్రలోభపడవచ్చు. ఆ ప్రలోభత్వం గానపరమైనది కాని నవరసాల్లో ఒకేఒక శృంగార రసపరమైనది మాత్రమే కాదు. ఏ రసమయమైన పదానికైనా గోపాలుడు ప్రలోభుడవుతాడు. నవరస పదాలలో శృంగారేతర పదాలకంచే శృంగార పదాలకు యెవరైనా మరింతగా ప్రలోభులవుతారంచే అది వేరుమాట. ఒకవేళ శ్రీత్రయ్య 'ఏమనే వానతీరా' అన్న పదంలో 'పదము పాడగా వినేవో' అనడంలో కేవల శృంగార పదాన్ని ఉద్దేశించి 'పద' శబ్దమే (శృంగార పదానైనా పదమనవచ్చును కాబట్టి) వాడినా అప్పుడది విశేష నిర్దిష్టమైన శృంగారపదాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రయోగితమైనదే అవుతుంది గాని 'పద, మంచే కేవల "శృంగార పద మే" నన్న భావానికి తావీ

---

* సాహిత్యోపన్యాసములు 8. శ్రీత్రయ్య పదకవిత్వము (12 వపుట) శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి రచన. ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ ప్రచురణ.

యదు. శృంగారపదాన్ని పదమని పేర్కొనడం వేరు-శృంగార పదంమాత్రమే పద మనడం వేరుగదా!

పాటల పరంగా "పద" శబ్దంచేత అనేక విధాలైన పాటలు-ఛందో పరంగా రసాలపరంగా—భావాలపరంగా- రాగతాళాలపరంగా యెన్నివిధా లైన పాటలున్నా యో అన్నీ గ్రాహ్యాలేఅవుతాయి. ఈ రకరకాలపదాలలో సంసారపదాలు, మాయాపదాలు, స్తవపదాలు, తుమ్మెదపదాలు, ప్రకృతి పదాలు, పర్వతపదాలు, ఆనందపదాలు, శంకరపదాలు, నారాయణపదాలు, బ్రహ్మపదాలు, శూన్యపదాలు, తత్వపదాలు, కస్తూరిరంగపాటలు, నివాళి పదాలు, వాశేళు పదాలు, గొబ్బిపదాలు, వెన్నెలపదాలు, సంజవర్ణ పదాలు గణవర్ణన పదాలు, శృంగారపదాలు, వీరపదాలు, కరుణపదాలు, అద్భుత పదాలు, హాస్యపదాలు. భీభత్సపదాలు, భయానకపదాలు, రౌద్రపదాలు, శాంతపదాలు, నామపదాలు, (త్రిత్రయ్య పదాలు—విజయరాఘవ పదాలు వంటివి) కథాపదాలు - సమపదాలు - జాళపదాలు - సారంగపదాలు-పాళి పదాలు -గొల్లపదాలు -చెంచుపదాలు - మొక్కుబడి పదాలు - పోలేరమ్మ పదాలు - కూనలమ్మపదాలు - సాంగత్యపదాలు - చానపదాలు - అనువు పదాలు -అలుకపాటలు -అప్పగింతపాటలు -చెండ్లాటపాటలు -అల్లోనేరళ్ళ పదాలు -కోతిఆటపదం -తలంటుపాట - తిల్లానపాట - గండెఆడింపు పాట- నలుగుపాట - బంతులాటపాట - చెండులాట పదాలు - సంవాదపదాలు - కదురుపదాలు - దూకేకుపదాలు - ఊయెల పాటలు -జోలపాటలు - లాలి పాటలు — మేలుకొలుపులు - మంగళహారతులు - పెళ్ళిపాటలు - తలుపు దగ్గరపాటలు - గర్భాదానపు పాటలు - వివిధ క్రీడా దాలు -రోకటిపాటలు -ఊడుపుపాటలు - కోలాటపుపాటలు - భజనపదాలు- గొడుగీతాలు-జాజర పాటలు -బండిపాటలు - ఊతపదాలు (కష్టమైన పనులు చేసేటప్పుడు పాడే పాటలు) ఏలపదాలు —ఈలపాటలు -చిలుకపదాలు -గోరువంక పదాలు - సువ్వి (సువ్వాల) పాటలు - ధవళాలు - దరువులు - బ్రతుకమ్మ పాటలు - చందమామపాటలు - లేలేపాటలు - నీతిపదాలు - బూతుపదాలు - వేదాం తపదాలు - మొదలైన పదాలు రకరకాలు గ్రాహ్యాలవుతాయి - కోట్లాది దేవతలున్నారు. ఆయా దేవతలందరిపైనా విడివిడిగా పాడబడే పాటలు -

శంకరపదాలు-నారాయణపదాలవలె వేరువేరుగా ఆయా దేవనామాలతోటి పదాలుగా వ్యవహృతాలవుతాయి - ఇంద్రపదాలు - కుమారపదాలు - వీర భద్రపదాలు ఇత్యాదిగా పదాల పేర్లు రూపొందుతాయి. యీ విధంగానే వివిధ వర్ణనలకు సంబంధించిన పదాలు ఆయావర్ణన నామక పదాలుగా చేర్కొన బడతాయి ఎన్నెనో విధాలుగా ఉన్న ఈ పదాలలో కొన్నిటిని పాలకురికి సోమనాథుడే పండితారాధ్యచరిత్రలో పేర్కొన్నాడు. ప్రజల్లో ప్రత్యేకించి-పాటక జనుల్లోనూ-కష్టజీవుల్లోనూ-వివిధ ప్రాంతాల్లో యేఁ పాటలో చెప్ప లేని-పేర్లు తెలియని పాటలు యింకా అనేకం వున్నాయి- అయితే యెన్నెన్ని పాటలు వున్నా యెో వన్నింటికీ మాత్రాఛందస్సులే వున్నా అన్నీ ఏకైక ఛందోబద్ధాలుకావు వీటిని ఛందఃపరంగా వివిధ వర్గాలుగా విభజించడానికి వీలున్నా పాడే వరుసలల్లో తాళపద్ధతుల్లో భిన్నభిన్నాలుగా వుంటాయి. మరీ విచిత్రమేమిటంటే మాత్రలు సమానంగా వున్న పాటలుకూడా పదబంధాలకూర్పులో-విరుపులలో -రాగతాళాలలో మార్పుచెందుతాయి. మాత్రా ఛందాలలోవున్న ప్రత్యేకతే యిది. చివరికి ప్రథమాక్షరం దీర్ఘమై సాగే పాటకు-ద్వితీయాక్షరం దీర్ఘమై సాగేపాటకు-మాత్రాసమకత్వంవున్నా రాగ తాళలయల్లో భిన్నత్వం వుంటుంది. అనంతమైన భేదనాదాలతో విలసిల్లే యీ పదాలన్నీ ''పద'' శబ్దవాచ్యాలే- కాగా ''పద'' మంటే కేవలం శృంగార పదంమాత్రమేనన్న భావం పరివ్యాప్తి చెందడం విస్తృతార్థంకల పదశబ్దానికి అవ్యాప్తిదోషార్థాన్ని రూపొందించడమే కాగలదు. ఒక్క క్షేత్రయ్య కాలం లోనే కాదు-ఆ తరువాతి తంజావూరు రాజులకాలంలో అవతరించిన పద సాహిత్యంకూడా కేవల శృంగారపరమై మాత్రమేలేదు. త్యాగేశపదాలు-వెంకటేశపదాలు - నానావిధవదాలు - నీతిపదాలు - హాస్యపదాలు - మొదలైన భేదాలతోనే అవతరించంది. కాగా తంజావూరునేలిన మహారాష్ట్ర రాజుల కాలంలోకూడా ''పద'' మంటే కేవలం శృగారపదం మాత్రమేనన్న భావం పర్వడినట్లు కనపడదు.

అయితే "పద" మంటే ''శృంగారపదమే" నన్నభావం సంఘంలో ఒకవిధంగా కొంతకు కొంతైనా కలిగినమాట కాదనలేము. యీ భావో త్పత్తి అకారణంగా జరిగింది కాదు. యేదో ఒక విశిష్టకారణం లేకుండా

యే భావమూ ఉత్పన్నంకాదు ఏదైనా పొరపాటు జరిగితే అది జరగడం అకారణంగా యెప్పుడూ జరుగదు-భ్రమో-ప్రమాదమో-అలసత్వమో-అభిమాన-నిరభిమానాలో ఇత్యాదిగా యేదో ఒకటి కారణం మూలమై జరుగుతుంది.

లోకంలో అందరూ మనుషులుగానే పరిగణన-అందరూ మనుషులే అయినా ''అసలైన మనిషిగా-సరైన మనిషిగా'' ఒక్కక్కప్పుడు ఒక్కొక్కరిని పరిగణించడమో-కనీసం కొన్ని సంఘటనలను పురస్కరించుకుని ఆ విధంగా ప్రశంసించడమో జరుగుతుంది. ఎవరైనా ఒకవ్యక్తి-పట్టుదలగా కార్యాన్ని నిర్వర్తించినా-సామాన్యంగా యితరులు చెయ్యలేని పని చేసినా-ఒకమాట అని ఆమాట నెరవేర్చినా-అటువంటి సందర్భాలను పునస్కరించుకుని ''వాడురా మనిషంటే-ఇలే పనిచేశాడు'' ''అది అట్లా చెయ్యాలి-వాడు మనిషంటే'' అన్న పద్ధతిలో సంఘంలో ప్రశంసించడం జరుగుతుంది. అయితే యిటువంటి ప్రశంసలవల్ల అతని విశిష్టత వ్యక్త మవుతుందిగాని అతడొక్కడే మనిషనీ తక్కినవారు మనుషులు కారనీ అర్థం చెప్పుకుంటామా?

యిదే పద్ధతిలో "పది" మంటే "శృంగారపద" మన్న అర్థంవచ్చి పుంటుంది. రసాలు తొమ్మిది. "శృంగార- వీర- కరుణ- అద్భుత- హాస్య- భీభత్స -భయానక - రౌద్ర- శాంత" రసాలు- ఈతొమ్మిదీ ఒకదాని కొకటి తీసిపోనివి సమాన ప్రతిపత్తికలవి కాబట్టే ''నవరసా'' లుగా పేర్కొన బడ్డాయి. అయినా ప్రాచీనకాలంలోనే ప్రముఖ సాహిత్య శాస్త్రజ్ఞులు ''శృంగారం రసరాజం'' అన్నారు వారిమాట అంత తేలిగ్గా త్రోసిరాజనడానికి వీల్లేదికాదు, రసాలన్నీ ఒక్కటే నన్నప్పుడు రసరాజంగా ఒక రసానికి విశిష్టస్థానం యే విధంగా యిస్తాము? అయితే అటువంటి స్థానం శృంగార రసానికి యివ్వడానికి కారణం లేకపోలేదు.

రసాలన్నిటికీ మానవుని జీవితంతో సంబంధం వున్నది. శృంగారేతర రసాలకంటే శృంగారానికి ఒక్క మానవజీవితాలతోనే కాదు ప్రాణికోటి మొత్తం బ్రతుకులలోనే- అసలు సృష్టిలోనే ప్రత్యేకమైన-అసాధారణ

మైన అఖండమైన స్థానంవున్నది. "వీర- కరుణ- అద్భుత - హాస్య - భీభత్స - భయానక - రౌద్ర - శాంత" రసాలలో యేరసం లేకపోయినా యీ అష్టరసాలూ లేకపోయినా సృష్టిలోవచ్చే వైపరీత్యం యేమీవుండదు. అయితే శృంగారమే లేకపోతే సామాన్యంగా మానవుని బ్రతుకేకాదు అసలు సృష్టికే- ప్రత్యేకించి ప్రాణికోటి సృష్టికే వైపరీత్యం యేర్పడుతుంది. శృంగారపరమైన భావంమీద తద్రసోత్పత్తి మీద ఆధారపడేకదా మిధునకార్యం-సృష్టికార్యం అంతా జరుగుతున్నది ఇది కొరవడినప్పుడు ప్రాణి సృష్టికే స్తంభన యేర్పడుతుంది. శృగారం ప్రాణి సృష్టిస్వభావానికి ప్రతిబింబం. అది కేవల ప్రకృతి స్వభావం - అటువంటిదాన్ని మనం ఆపాలని ప్రయత్నిస్తే మనమే ఓటమి నంగీకరించక తప్పదు ప్రకృతి సిద్ధమైన దాంపత్యజీవితాలకు బౌద్ధం స్వస్తి చెప్పినందువల్లనే క్రమంగా - అసలు బౌద్ధారామాల్లోనే పతనస్థితికి స్థానం యేర్పడి- చివరకి బౌద్ధమే దెబ్బతిన్నది. ఎక్కడో యెవరో "తురీయాశ్రమ స్వీకరణ" తో యే ఒకరో యిద్దరో పదుగురో సృష్టికార్యాన్ని దీటుగా ఆటంటి నంత మాత్రంచేత వచ్చేనష్టం వుండదు కాని అదే ఒక ఉన్మత్త రూపందాల్చి కనపడిన ప్రతివ్యక్తికీ - సన్యాసాశ్రమం ప్రసాదించే పరిస్థితివస్తే సంఘం - ప్రకృతి సిద్ధమైన - స్వభావ బద్ధమైన - శృంగారానికి లోబడకా తప్పదు. సన్యాసం కళంకాంకితంకాకా తప్పదు. కాగా ప్రకృతిసిద్ధమై శృంగార పరమైన శక్తిని ఆపడం సృష్టికే విరుద్ధం - సృష్టిస్వభావానికే విరుద్ధం- అది పూర్ణంగా ఆగిననాడు సృష్టికే స్తంభవంయేర్పడుతుది. సృష్టివ్యవస్థతోనే శృంగారానికి అవినాభావ సంబంధం- అఖండమైన సంబంధం వున్నది. అందువల్లనే మనపూర్వులు "శృగారంరసరాజం" అన్నారు. వాస్తవానికి అది రసరాజం మాత్రమేకాదు-రసనైజం-నైజరసం-శృగారరసానికున్న యీ వైశిష్ట్యాన్ని దృష్టిలో పెట్టుకునే శృంగారేతర రసాలు చిప్పిలేపదాలు యెన్నెన్నివున్నా "శృంగారపదాల "కున్న ప్రత్యేకత ఇతరపదాల కుండదు కాబట్టి "శృంగార పదమేపదం" అన్నభావం తలయెత్తి వుంటుంది. తత్ఫలితంగానే "పద" మంటే శృంగారం చటుక్కున గుర్తుకు రావడం - క్రమంగా "శృంగారపదమే పదం" అని చెప్పుకోవాలన్న దృష్టి శృంగార ప్రియులకు కలగడం జరిగి వుంటుంది కాగా "పదశబ్దానికి "శృంగార పదం మాత్రమే" నన్న అర్థం

లోకంలో వ్యాప్తిచెందడంనిష్కారణంగా జరగలేదని గుర్తించక తప్పదు. అయితే "పద" మంటే శృంగారపదం మాత్రమేకాదు. ఇతర అనేక పదాలు కూడా శృంగార పదాలతోపాటు పదాలే—

పాదం-చరణం

పదం అంటే పాదం అడుగు అని అర్థాలున్నాయని గతంలో గుర్తించాము-చరణం అంటే కూడా ఆడుగు - పాదం అని అర్థాలున్నాయి. చరణం అన్న పదాన్ని పాటల్లో పల్లవికి తరువాత గాని అనుపల్లవి వుంటే దానికి తరువాత గాని వుండే పాటభాగాలకు వాడతారు అయితే పద్యాల్లో వుండే పాదాలను కూడా చరణాలని కొందరనడం కద్దు పాదానికి చరణం పర్యాయపదం కాబట్టి పద్యపాదాన్ని చరణంగా "ఆ పద్యంలో రెండవపాదం చదువు-మూడవపాదం చదువు" అన్నట్లుగానే "రెండవ చరణం చదువు-మూడవ చరణం చదువు" అని అనడంకూడా కద్దు-పాదం చరణం పర్యాయ పదమే కాని చరణంలోకూడా పాదాలుంటాయి ఇది ఒక విశేషం-పద్యానికి సామాన్యంగా నాలుగు పాదాలు ఉంటాయి అని అన్నట్లే చరణానికి కూడా నాలుగు పాదాలుంటాయని చెప్పవచ్చు. రెండు పాదాల పద్యాలు-మూడు పాదాల పద్యాలు -ప్రత్యేక పరిస్థితులల్లో అయిదు-ఆరు - ఏడు పాదాల పద్యాలు వున్నట్లే రెండు పాదాల చరణాలు-మూడు-అయిదు ఆరు-ఏడు పాదాల చరణాలు కూడా వుండవచ్చు. చరణానికి పద్యానికి వాస్తవంలో పోలిక లేదు పాదాల విషయంలోనైనా నామ మాత్ర సామ్యమే గాని వేరే సామ్యం లేదు. పోల్చాలంటే పాటను పద్యాన్ని పోల్చిచూడాలి పద్యం పూర్తి స్వరూపం-పాట పూర్తి స్వరూపం. పద్యానికి పాదాలుంటాయి. పాటకు చరణాలుంటాయి. పద్యానికి ఎన్ని పాదాలైనా ఉండవచ్చు అనేకాలు-అంటే రెండు మూడు మొదలుగా పాదాలుండ వచ్చు. ఏకపాద పద్యాలు కూడా ప్రత్యేక వ్యవస్థల్లో వుంటాయి. ఏకైక చరణం కల పాటలున్నా పల్లవి గాని అనుపల్లవితో కూడిన పల్లవిగాని ఉంటాయి. పల్లవిలేని మాత్రాచ్ఛందాలతో కూడిన పాటలు కూడావుంటాయి. పాటల్లో పల్లవి లేకుండా అనుపల్లవి ఉండనేరదు. అయితే పల్లవితో పాటు

అనుపల్లవి ఉండాలన్న నియమం పూర్వకాలికం కాదు. అనుపల్లవి ఉంటే పల్లవి ఉన్నదన్నమాటే. కొన్ని పాదాలతో పద్యం పూర్తిరూపం దాల్చుతుంది. కొన్ని పాదాలతో పాట పూర్తిరూపం దాల్చుకుందా? కాల్చితే కాల్చనూవచ్చు. కాల్చక పోవనూ వచ్చు - పర్యాయంగా యీ వ్యవస్థ నిలా పేర్కొనడానికి కారణం పాట స్వరూపం ఏక - ద్వి - త్ర్యాది చరణాలపై ఆధారపడి ఉండడం - ఒక్క చరణం కలపాటయితే పద్యం వలె రెండు -మూడు- నాల్గు-అయిదు ఇత్యాదిగాగల పాదాలతో (చరణానికి ఎన్ని పాదాలైనా ఉండవచ్చు గదా)! పూర్తవుతుంది. ద్వి - త్ర్యాది చరణాలు గల పాటయితే కొన్ని పాదాలతో ఒక చరణం పూర్తవుతుంది కాబట్టి అటువంటి చరణాలు కొన్ని వుంటేనే తప్ప పాట పూర్తికాదు. అంటే పాట-పద్యం-పూర్ణ స్వరూపం దాల్చడంలో ఉన్న పాదాలపాత్ర-పాదశబ్ద నిర్దేశితాలయ్యే వాటి పాత్ర ఏకైక స్వరూపం కలది కాదన్నమాట. పద్యంలో "పాద" శబ్దనిర్దేశితాలు తమకై తాము స్వయంగా నేరుగా పద్య భాగాలై అవిరూపు దాల్చడంలో పాత్ర వహించలేవు. పద్యంలో పాదం భాగం-పాటలో చరణం భాగం. ఆచరణంలో పాదం ఒక భాగం-పాటలో పాదాలపల్లచరణం రూపొంది చరణం వల్ల -లేదా చరణాలవల్ల పాట రూపొందుతుంది అంటే పద్యంలో పాదాల స్వభావాలకు పాటలలో పాదాల స్వభావాలకు భిన్నత్వం వున్నదని విస్పష్టమవుతున్నది. విభిన్న స్వరూప స్వభావాలుగల పద్యాల పాటల పాదాలను రెంటినీ "పాద" శబ్దంచేతనే యెలావ్యవహరించారు? పాటల చరణంలో భాగాన్ని తెలిపే పాదశబ్దానికి-పద్యంలో భాగాన్ని తెలిపే పాదశబ్దానికి ఒకే అర్థమా? భిన్నార్థాలున్నాయా? ఒకటే అర్థమైతే పద్యంలో స్వయంగా నేరుగా భాగమైన పాద నిర్దేశిత్వానికి- పాటలో శ్వయంగా నేరుగా భాగం కాకుండా చరణభాగమై దానిద్వారా భాగమైన పాదనిర్దేశిత్వానికి - ఏక నామక అర్థసమన్వయత్వాలు ఏ విధంగా సమకూరతాయి? ఒకవేళ భిన్నార్థాలుంటే అవి యేమిటి? ఏకార్థకాలు కానప్పుడు పద్యం-పాటలలో వుండే పాదాల స్వరూప స్వభావాలు విభిన్నమైనవే నని ఆమోదించక తప్పదు.

కాగా పద్యం-పాటల పరంగా "పాద" శబ్దార్థ విచారణ మరికొంత చేయవలసి వుంటుందన్నమాట.

"పద" శబ్దార్థలేమో పాదమంటే యేమిటో గతంలో కొంత గుర్తించాము. అయితే పద్యానికి నాలుగు పాదాలుంటాయని ప్రాచీన లక్షణకారులు వేరొక్కన్నారు నాలుగు పాదాలుంటాయని వారు చెప్పారే తప్ప నాలుగుపాదాలెందువల్ల వుండాలో అందుకుగలకారణాన్ని యెక్కడా వేరొక్కనలేదు. ప్రాచీనలాక్షణికుడైన కవిజనాశ్రయకర్త

నాలుగు పాదంబులలో

నాలుగు పావళ్ళు గూడినను పద్యము.....

అంటూ చెప్పిన విధంగానే వెలుక్కురు లాక్షణికులు వేరొక్కన్నారు.

ఆధునిక సాహిత్యవేత్తలలో విమర్శక ప్రముఖులలో ఒకరైన శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు

"కాని పదము అనగా పాదము-కాలు అన్నదే మూలార్థమని చెప్పవచ్చును. కాత్పర్యవృత్తిచేత రెండింటి, లేక నాల్గింటి, ఒక భాగమును అను నర్థము రావచ్చును. సంస్కృత భాషయందు పదశబ్దమునకు ఎన్నో అర్థములు అట్లు కాత్పర్యసిద్ధములైనవి కలవు ఈ భాగము అనునర్థము గలపదశబ్దము పద్యము అను పేరిలోనే అంతర్గామిగా నున్నది పద్యం చతుష్పదం అన్నారు. లాక్షణికులు కాని ద్విపదలో రెండవ భాగమని షట్పదిలో ఆరవభాగమని అర్థమును ఈ పదశబ్దమిచ్చుచున్నది. కాని ప్రాయికముగా అన్ని భాష లందును పద్యమునకు నాలుగు భాగములే యుండును. నాలుగుమూలల చౌకమందే - చతురశ్రమందే-మనదృష్టికి అందము సహజముగా స్పష్టముగా అనుభవమునకు వచ్చును గదా! జయదేవుని గీతగోవిందమునకు "అష్టపది" అను పేరుండుట సుప్రసిద్ధమే-దానిలో ఒక్కొక్కపాటకు ఎనిమిది పదములు నడుగులు, కలుగుట అందుకు కారణము. కాని తెలుగునందును కన్నడము

నందును భా॰ ము అనునర్థముపోయి "పదము" అనగా నిందాపాట అనియే అర్థము నిలిచినది. *

అని పేర్కొన్నారు. పదశబ్దానికి ఎన్నో అర్థాలుండవచ్చు. పద్య భాగాన్ని, పాదం లేదా పదం అని యెందువల్ల అన్నారు? పద్యానికి నాలుగు పాదాలుంటాయన్న భావం యెందువల్ల వచ్చింది? పద్య పాద సంఖ్యకూ— పాదశబ్దానికి ఉన్న సంబంధం యేమిటి? యీ సంబంధంలో అర్థానికి వున్న పాత్ర లేదా ప్రాధాన్యం యెటువంటిది? అని ఆలోచించి ఒక సమన్వయాన్ని సమకూర్చవలసి వున్నది. "పాద" మనగా 'కాలు' అన్న అర్థముతో ప్రారంభమై "భాగము" ను చేపట్టి-నాలుగు మూలల చౌకమును చూచి అష్టపదివరకూ వెళ్ళడంలో కాళ్ళెన్ని? భాగవిభజన సంఖ్యాపరిమితి యెంత? అన్న ప్రశ్నలు దృష్టికి రానందువల్ల ఏక వాక్యత సమన్వయాలు లోపించ డంతో పాటు శాఖా చంక్రమణ క్రియ కవకాశం లభించినట్లయింది. పాదం అంటే కాలు అని అర్థం వున్నది-కాలుకు చరణానికి పర్యాయపదమైన అడుగుశబ్దాన్ని కూడా "పాదం" అన్న అర్థంలో ప్రాచీన లాక్షణికులు తర చుగా ప్రయోగించారు. "రెండవ అడుగున-మూడవ అడుగున - నాల్గవ అడుగున" ఇత్యాది ప్రయోగాలు ఆయా పద్యపాదాలను నిర్దేశిస్తూ వివిధ సందర్భాలలో చేశారు. "భాగ" మన్న భావం పద్యపాదాల విషయంలో ప్రాచీనుల కున్నట్లే కనపడదు కాలు అన్న అర్థాన్ని దృష్టిలో పెట్టుకుని పద్యపాదాల సంఖ్య గురించి ఆలోచిస్తే కాళ్ళు ఎన్ని అన్న ప్రశ్నను పురస్క రించుకుని మానవ పాదాలను స్వీకరిస్తే రెండే అవుతాయి. డార్విన్ సిద్ధాంత రీత్యా నరుడు తొలుత వానరుడుగా నాలుగు పాదాలు కలవాడు కాబట్టి నాల్గుకాళ్ళను గ్రహించుదామా-అంటే-డార్విన్ సిద్ధాంతం వాస్తవిక సత్య ప్రతిబింబకంగా ఆమోదించడానికి తార్కికం గాను-సృష్టి స్వరూప స్వభావ వ్యవస్థా పరిణామపరంగానూ-భగోళశాస్త్రపరంగానూ- అవకాశాలు సన్న

*. సాహిత్యోపన్యాసములు (క) శ్రీ త్రియ్యా పదసాహిత్యము. పుట-11

మార్గ - దేశి

త్తుగానైనా కనిపించడంలేదు మానవ పక్షిపక్ష్యాదుల పాదాలను దృష్టిలో పెట్టుకుని పాదసంఖ్య పర్వాచారా అని ఆలోచిస్తే-రెండుకాళ్ళుగల మానవులు ఏడుపులు-నాలుగు కాళ్లుగల పశువులు ఇతరజంతువులు దృగ్గోచరమనడం జరుగుతుంది. ఈపద్ధతిలో ద్విపద చతుష్పగణ (నాల్గుపాదాలున్న వృత్తాల) వ్యవస్థ రూపొందిందని చెప్పనచ్చు. కాని త్రిపద-పట్పది-సప్తపద - అష్టపది వంటి వాటి పాద వ్యవస్థలకు మూలంగా పేర్కొనడానికి అన్ని పాదాలున్న (కాళ్ళుగల) ప్రాణులున్నాయని భావించగలమా? అలాంటెందుకు? ఒక జాతి ప్రాణి పాదాలను దృష్టిలో పెట్టుకుని కొన్ని పద్య పాదాలు-మరొక జాతి ప్రాణిపాదాలను దృష్టిలో పెట్టుకుని వేరొక కొన్ని పద్యపాదాలు నిర్ణయించి వుంటారనడంలో సామంజస్యంగాని ఔచిత్యం గాని ఉన్నదనుకోగలమా? వేదవాఙ్మయంలోనే చతుష్పదులతో పాటు ద్విపదులకు త్రిపదులకు తదితరాలకు కూడా నిస్సంశయమైన స్థానం వుండనే వున్నది-కాగా ప్రాణిగోటి పాదావయవ సంఖ్యను దృష్టిలో పెట్టుకొని పాద నిర్ణయం చేశారని చెప్పలేము

చౌకం-చతురశ్రం సౌందర్య ప్రధానమనుకుంటే వేదకాలంనుంచీ ప్రయోగితాలై ప్రసిద్ధాలైన ద్విపద త్రిపద-పట్పదాదికాలైన ఛందాలలో సౌందర్యానికి లోపం వున్నానగలమా? చౌకానికి స్థానం ఉన్నదనగలమా? నాలుగు పాదాలున్న పద్యంలో గణ క్రమ సమత్వమే గాని పై నుంచి క్రిందికి సమత్వం లేదుగదా!- చతురశ్ర గృష్టి పాదసంఖ్యకే కాక నిలువు అడ్డాలలో, అంటే వామం నుంచి దక్షిణానికి-ఉపరితలం నుంచి అధోగతికి అక్షర సంఖ్యలో కూడా ఉండాలిగదా!- ఈ దృష్ట్యా ఎన్నవ ఛందంలో పద్యం వస్తే అంటే పాదానికి యెన్ని అక్షరాలుంచి (పద్యం) వ్రాస్తామో అన్నిపాదాలుండవలసివస్తుంది ఉదాహరణకు ఉత్పలమాల తీసుకుందాం-దీనికి పాదానికి యిరవై అక్షరాలుంటాయి. చతురశ్ర దృష్టితో యీ పద్యం పూర్ణంగా ఉండాలంటే యిరవై పదాలు ఖచ్చితంగా వుండితీరాలి. అప్పుడు చౌక-చతురశ్ర సౌందర్యం రూపొందుతుంది.

చౌకం దృష్టితో పద్యాలోకనం చేస్తే "ఉక్త" ఛందస్సులో పుట్టే రెండు వృత్తాలకు నాలుగు పాదాలుండడానికే వీలులేదు. ఒకే ఒక పాదం

ఉండితీరాలి. రెండవ ఛందమైన "అత్యుక్త" లో పుట్టిన నాలుగు వృత్తాలకూ నాలుగు పాదాలు వంతున కాకుండా రెండు పాదాల వంతున వుంటేనే చతురశ్రం యేర్పడుతుంది మూడవ ఛందమైన "మధ్యమ" లో పుట్టిన ఎనిమిదివృత్తాలకు నాలుగుపాదాలుకాకుండా మూడేమూడుపాదాలు మాత్రమే వుండవలసివస్తుంది. కేవలం నాలుగు పాదాలతో చతురశ్రం యేర్పడే వృత్తాలు ప్రతిష్టాఛందంలో పుట్టిన పదహారు వృత్తాలు మాత్రమే - అయిదవదైన సుప్రతిష్టాఛందం మొదలు మిగిలిన ఛందాలన్నింటికి ఏకోత్తరాధికంగా పాదాలు రూపొందినప్పుడే చతురశ్రం యేర్పడుతుంది-అప్పుడే చౌకంలో చూడాలనుకునే సౌందర్యం కనిపిస్తుంది. ఈ పద్ధతివల్ల పద్యచతుష్పాద స్వరూపానికి-నిర్ణయానికి-పూర్తిగా భంగం యేర్పడుతుంది. కాగా చతురశ్ర సౌందర్యదృష్టితో పద్యాలకు నాలుగుపాదాలు నిర్ణీతాలయ్యాయనడంతోవాస్తవికత గోచరంకాదు-

కృత త్రేతద్వాపర కలినామకాలైన చతుర్యుగాలున్నాయి. ఈ యుగాలకు నాలుగేసి పాదాలున్నాయి. కలికి నాలుగు రెట్లయితే కృతయుగం ప్రాచీనులు పెట్టిన కొన్ని అధ్యాయాలలో నాలుగు దాపాలున్నాయి - నక్షత్రాలకు నాలుగేసిపాదాలున్నాయి. చివరికి ఓంకారాన్ని కూడా నాలుగుపాదాలుగా విభజించారు. ఖగోళశాస్త్రపరంగా చతుష్పాద్యోక విశిష్టత ఉన్నట్లు కనిపిస్తున్నది అనలు "పాద" మంటే భాగం-అంశ అని మాత్రమేకాక నాల్గవ భాగమన్న అర్థంకూడా వున్నట్లు కనిపిస్తున్నది-ఈ చతుర్భాగమన్న అర్థాన్ని దృష్టితో పెట్టుకునే "పాద" శబ్దంలోనుంచి నాల్గవవంతు అన్న అర్థకల పాదిక (పాదిక) శబ్దం విస్తృతిగా అవతరించి నిత్యన్యవహారంలో నిలచినట్లు కనిపిస్తున్నది. ఈ దృష్ట్యా చూచినా నాలుగవభాగమన్న అర్థంతో చూచినా "పాది" శబ్దం పద్యాలలో అన్నిచోట్లా చెల్లనేరదు-అర్థ సమాపికమాది పద్యాలలో అసలే చెల్లనేరదు.

పాదం అంటే ప్రాణికాలు-అడుగు అని మాత్రమే అర్థం కాక మనం కూర్చొనడానికి - వస్తువులు పెట్టడానికి కొన్ని పదార్థాలు చెయ్యడానికి సామాన్యంగా చెక్కతో రకరకాల పీటలు తయారుచేస్తారే ఈ పీటల

కుండే కాలును కూడా పాదం అని అంటారు-పీటకు కాళ్లు (కోళ్లు) రెండు గాని మూడుగాని నాల్గు-అయిదు-ఆరు-ఏడు-ఎనిమిది ఎన్నైనా వుండ వచ్చును. పీటకు మూడు కాళ్ళంటారేమిటా అని చటుక్కున సందేహించ నక్కరలేదు మూడుకాళ్ళపీట వుంటుంది. దీన్నే ముక్కాలపీట అంటాం. సంస్కృతంలో దీన్ని త్రిపాదిక అంటారు. "త్రిపాద" అని అన్నా అన వచ్చు. నాలుగు కోళ్లున్న పీటలెలాగో వుంటాయి గదా !- పీటల పొడవు వెడల్పులనుబట్టి - అవసరంకొలదీ - నాలుగుకుమించి రెన్ని కోళ్ళయినా అమర్చవచ్చుగదా ! పద్యాన్ని ఒక పదార్థ భావాధికమయినైన పీఠంగా భావించినప్పుడు ఆ పీఠానికన్న కాళ్ళుగా (కోళ్ళుగా) పాదాలను భావించ వచ్చు-ఈ గాయత్ర్యాద్యిపద-త్రిపద-చతుష్పద-పంచపద - షట్పద - సప్తపదాదు లన్నీ (వృత్తాలన్నీ) పాదార్థ దృష్టితో సంఖ్యాపరిమితితో ఏకవాక్యత-సమ న్వయాలకు లోనవుతాయి

పదం (పాదం-కాలు-అడుగు) కలది పద్యం లేదా పదంకావచ్చును గదా ! పదమంటే అడుగు-ఆడుగు అన్నప్పుడు కేవల పాదనామకమైన అడుగు చరణం అని మాత్రమే మనం అనుకోనక్కరలేదు. పదం అంటే పాద నిక్షేపం-చరణ నిక్షేపం-అనగా పాదన్యాసం-విన్యాసం-అడుగుతీసి అడుగు వేయడం-అడుగు ఉంచడం అన్న అర్థంకూడా చెప్పవచ్చు-కాగా ఎన్ని పాద విన్యాసాలుంటే అన్నింటికే ఆ సంఖ్య పరిమితమవుతుంది కాబట్టి వివిధ సంఖ్యాత్మకాలైన పాదాలుగల పద్యాలన్నీ పరిగ్రాహ్యాలవుతాయి-పల్లవి చరణ రహితాలైన మాత్రాచ్ఛందస్సులు గల పాటలుకూడా పరిగ్రాహ్యా లవుతాయి. ఎన్ని అడుగులువేస్తే (పాదన్యాసాలు చేస్తే) అన్ని పాదాలు లెక్క కాబట్టి అన్ని పాదాలతో ఉద్దిష్ట పద్యం పూర్తి అవుతుంది

పాద విన్యాసాన్ని దృష్టిలో పెట్టుకునే వృత్తాదుల పాదవ్యవస్థను ప్రాచీనకాలంలో సంస్కృత లక్షణకారులు-వేగర్షులు – యేర్పరచారనిపిస్తు న్నది-ఈ దృష్టి ఉండబట్టే పద్యంలో అంటే సంస్కృత శ్లోకంలో ఏపాదానికి ఆ పాదం పడిచ్చేదంతో తెగిపోవాలని నియమం పెట్టి దీనికి పాదాంతం అని పేరు పెట్టారు. ప్రాణి నడుస్తున్నప్పుడు అడుగు తీసి అడుగు వెయ్యడంలో-ఒకదాని తరువాత ఒకటిగా అడుగు వెయ్యబడుతున్నా-అడు

గులు వెయ్యడంలో అనున్యాతత వుంటున్నా అడుగుల మధ్య-స్థలావకాశం పూర్తిగా వుంటుంది. పదన్యాస విచ్ఛేదం తప్పక దేనికదిగా జరుగుతుంది. కాగా యీ అడుగల వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని పాదాంత పదవిచ్ఛేదంతోపాటు పాద భాగాన్ని సంస్కృత భాషాచ్ఛందో రహస్యజ్ఞులైన మహర్షులు యేర్పరచినట్లు కనిపిస్తున్నది.

తెలుగులో పాదవిభాగం ఉన్నా నిత్యంగా పాదాంత పద విచ్ఛేద పూర్వకమైన నియమం-పద్యపాదాంతం పదాంతమై "తరువాతి పాదంతో లంకెలేకుండా విచ్ఛేదాన్ని పొందితీరా" లన్న నియమం లేకపోవడంవల్ల-పదవిన్యాస క్రమ వ్యవస్థకు భిన్నతరం యేర్పడినప్పుడు యే రూపంగానూ సార్థకత లభించదు పాదాంతంలో పదం విచ్ఛేదంకాకుండా శబ్దం తొలు తనో మధ్యనో పాదం ముగిసి ఆ ముగింపు పదాక్షరాలు-ఒకటి రెండుగాని అంతకు మించిగాని యెన్నైనా -తరువాతి పాదంలోకి వెళ్ళాయంటే-అది-ప్రాణి అడుగు వేసి-తీసి-తిరిగి తరువాత వేసే అడుగు తగు దూరంలో కాకుండా - అంతకుముందు వేసిన అడుగును వెన్నంటి - అంటిపెట్టుకుని వెయ్యటం వంటిది కాగలదు. మామూలుగా కాలుతీసి కాలువేసి నడవ వలసిన ప్రాణి తన అడుగులతో ఒక స్థలాన్ని కొలుస్తున్నప్పు డేవిధంగా అడుగుకూ అడుగుకూ మధ్య భాగీ వుంచకుండా-అడుగుసంటి అడుగులువేస్తే ఆ అడుగుల కెటువంటి అనున్యాతమైన విశిష్టమైన అసహజమైన సంబంధం వుంటుందో అటువంటి సంబంధమే పాదాంత పదవిచ్ఛేదం జరుగని పద్యపాదా లలో కనిపిస్తుంది. స్థలాన్ని కొలిచేటప్పుడు అవయవాన్నిబట్టి విశిష్టంగా వేసే అడుగుల కొలతల పాదవిన్యాసం మానవునికి సహజసిద్ధమైనదీ - స్వాభావిక మైనదీ సౌందర్యకారకమైనదీ కానేకాదుగదా! కాగా తెలుగు కవులు ప్రవేశపెట్టిన పాదాంత పదవిచ్ఛేద రాహిత్య సమ్మోహనమతం భావవ్యవస్థకు భిన్నమైనదని తేలుతున్నది. పాదభ్రమాత్మకమైన అపాద వ్యవస్థకు ఆకర మని స్పష్టపడుతున్నది.

పద్యాల్లో పాదాన్ని పాదం అన్నా చరణం అన్నా ఒకటేనని ఆ రెండు పదాలు వ్యవహారార్థంలో ప్రయోగింపబడుతున్నాయని యింతకు

పూర్వమే గుర్తించాం. అయితే పాటల్లో కొన్ని పాదాలు కలిపి చరణం అనబడుతుంది- కొన్ని చరణాలతో పాట రూపొందుతుంది కాబట్టి పద్య సంబంధంగా పాదపరమై యిచ్చిన యీ అర్థసమన్వయం చరణాలు గల పాటల పాదాలకు వర్తించదు. కొన్ని పాదవిన్యాసాలవలె చరణగత పాదాలను గ్రహించినా - యీ పాదాలతో చరణం పూర్తిరూపం దాల్చుతుంది గాని పాట పూర్తి రూపం దాల్చనేరదుగదా !- పదాలతో పద్యం అయినట్లు పాదాలతో (పదం) పాట రూపొందదు - పాదాలుగల చరణంతో పాట రూపొందుతుంది. పాదం అంచేనే చరణంకదా ! చరణమంచే పాదం (అడుగు) అని అర్థంకదా ! మరి పాదాలు కలది చరణం అనడంలో ఔచిత్యమేముంది ? చరణంలో పాదాలుంటాయనడంలో అర్థమేమిటి ? ఆని యెవరైనా ఆక్షేపించగలరు. అందువల్లనే పద్య పాదాలపరమైన "పాద" శబ్దానికి - పాటలలోని చరణాలలోని పాదాల పరమైన పాద శబ్దానికి అర్థస్వరూప సందర్భాలలో సంబంధం సమన్వయం కుదురదని గతంలోనే వేర్కొనడం జరిగింది.

అయినప్పుడు చరణగతమైన భాగాలనుకూడా పద్యభాగాలను పాదాలన్నట్లే పాదాలుగా వ్యవహరించడానికి కారణం యేమిటన్న ప్రశ్న ఉదయిస్తుంది. "పద" శబ్దం పాదశబ్దానికి పర్యాయపదమని లోగడ వ్రాయడమేకాక పదములు కలది-పదసంబంధమైనది పాదం కావచ్చునని కూడా వేర్కొనడం జరిగింది. "పద" శబ్దానికి సంగీత శాస్త్రపరంగా "కళాస్థానభేదం" అన్న అర్థం వున్నది. విశిష్టకాళ పరమైన యీ కళాస్థాన భేదాన్ని ఆర్ష సంగీత తత్వజ్ఞులు "పదం" అని అంటారు. తత్పద సంబంధమైనది - అంటే తత్కళాస్థానానికి సంబంధించింది కాబట్టి "పాదం" గా వేర్కొనబడింది. పాదనామకాలైన కళాస్థానాలు చరణానికి - రెండుగాని మూడుగాని నాల్గుగాని అంతకెక్కువగాగాని వుండవచ్చు-చరణానికి పాదాలుంటాయి. అని అంటే "కళాస్థానా" లుంటాయి అని అర్థం. కాగా శబ్దం ఒక్కటే అయినా పద్యభాగ నామకమైన పాదశబ్దానికి - పాటలోని చరణభాగనామకమైన పాద శబ్దానికి అర్థవ్యవస్థల్లోనే భిన్నత్వం వున్నదన్న మాట. అయినప్పుడు పద్య పాదాల వ్యవస్థకూ పాటల్లో చరణాంతర్గత

మధ్యే పాదాల వ్యవస్థకూ సమన్వయంతో గాని ఏక వాక్యతతో గాని అనన్యతతో లేనేలేదని చెప్పవచ్చు-మరొక విశేషం పద్యపాదాల విషయంలో మనం గుర్తించవలసి వున్నది. కొన్ని పద్యాలు రాగాలకు-శ్రవణపేయమైన రాగాలకు—లొంగక పోవచ్చు. లొంగిన పద్యాల పాదాలకు -పాడడానికి పాటల వలె రాగతాళ లయయుక్తంగా పాడడానికి వీలైన పద్యాల పాదాలకు కూడా కళాస్థానం వుంటుంది. ఈ దృష్ట్యా పాట్లలోని చరణాల స్థానాలను కళాస్థానార్థక పాదశబ్దవాచ్యాలుగా పేర్కొన్నట్లే పాడడానికి వీల్లైన పద్యపాదాలను సైతం తత్కళాస్థానార్థక పాదశబ్దనామ నిర్దేశితాలుగా పేర్కొనవచ్చు.

జయదేవుని గీతగోవింద గత 'అష్టపదు' ల్లోని పదశబ్దనిర్దేశితాలు పాదాలూకావు— చరణాలూకావు. అష్టపదాలు (పాదాలు) ఉన్నాయి కాబట్టి అష్టపది అనబడిందని పేర్కొందామా అంటే వాటిల్లో చరణలక్షణం వున్నట్లు కళాస్థానాత్మకమైన తాళ లయాన్వితమైన పాదవ్యవస్థ వున్నట్లు కనిపిస్తున్నది. పోనీ పాదాత్మకాలైనచరణాలే యెనిమిది ఉన్నాయందామా అంటే "పద" శబ్దానికి చరణం అని అర్థం చెప్పి "అష్టపది" యెనిమిది చరణాలు కలది అని అర్థం చెప్పాలి-ఎనిమిది పాదాలు కలది అని అర్థం చెప్పనేరాదు. అయినప్పుడు త్రిపది, షట్పదుల వంటిది "అష్టపది" కానేరదు. పద్యాత్మకాలైన అష్టపదులు — గీతాత్మకాలైన అష్టపదులు విభిన్నాలనుకుంటే యే యిబ్బందీ ఉండదు.

మాహేశ్వర వరప్రసాదంగా అవతరించిన సంస్కృత ఛందస్సు ముచ్చయం మహా సముద్రం వంటిది. అనంతమైన ఆ సంస్కృతఛందో రీతులనుగురించి సంపూర్ణంగా చర్చించాలనుకొనడం, అయా సమస్తఛందో రీతుల్లోని సౌందర్యాన్ని తనివితీర, తుదముట్ట అనుభవించి ఆనందించాలనుకొనడం అతి సామాన్య శక్తివంతుడైన మానవమాత్రుడికి అసాధ్యమైన విషయం.

మార్గ - దీ

ఛందోజ్ఞాన మిదం పురా త్రిణయనా
ల్లేభేభుభం నందిరాట్
తస్మాత్ప్రాప సనత్కుమారక తతో౨
గస్త్యస్తతో వాక్పతిః
తస్మాద్దేవపతిః తతః ఫణిపతిః
స్తస్యానుజః పింగళ
స్తచ్ఛాస్త్ర్యార్యమనిర్మమోత్మ భిదం
భూమౌ ప్రతిష్ఠాపితమ్ ॥

అన్న సాహిత్య రత్నాకర వచనాన్ని బట్టి యీ ఛందశ్శాస్త్రాన్ని మొట్టమొదట శంకరుని వద్దనంది, నందివద్ద సనత్కుమారుడు, సనత్కుమారుని వద్ద అగస్త్యుడు అగస్త్యునివద్ద బ్రహ్మ, బ్రహ్మవద్ద దేవేంద్రుడు, దేవేంద్రుని వద్ద ఫణిపతి (శేషుడు), ఫణిపతి వద్ద పింగళుడు నేర్చుకొన్నట్లు తెలుస్తున్నది. పింగళునికే పింగలనాగుడని పింగలాచార్యుడని నామాంతరాలున్నాయి. ఆ పింగళనాగుని వద్ద అనేకమంది శిష్యులై ఛందశ్శాస్త్రాన్ని అధ్యయనం చేసి లోక వ్యాపితం చేశారు. ఆ పింగళుడు సంస్కృతంలో మొట్టమొలుత ఛందశ్శాస్త్రం రచించాడు. ఈ శాస్త్రానికి "మృతసంజీవని" అనే పేరుతో భట్టహలాయుధుడు వృత్తి వ్రాశాడు. అనంతరం యెన్నెన్ని ఛందో గ్రంథాలు వెలసినా అవన్నీ యీ పింగళుని ఛందశ్శాస్త్రాన్ని ఆదర్శంగా, ప్రమాణంగా తీసుకుని వెలసినవే గాని వేరుకాదు.

మాత్రా ఛందస్సులను ఉక్తాది యిరవై యారు ఛందస్సులనుమించి ఉన్న ఉద్ధురమాలా ఛందస్సులను మినహాయించి యిరవై యారు వర్ణాలకు మించని పాదనియమం కల ఉక్తాది ఉత్కృత్యంతమైన యిరవై యారు ఛందస్సులలోను సంజ్ఞనిశాలైన వృత్తాలు మొత్తం పదమూడు కోట్లనలభై రెండు లక్షల పదిహేడువేల యేడువందల యిరవై యారు. (18,42,17,726) ఇంకా అనంతంగా ఉన్న అర్ధసమ వృత్తాలు, విషమవృత్తాలు, సర్వపరస్థాన విషమవృత్తాలు ఈ 18,42,17,726 వృత్తాలలో చేరనేలేదు. అర్ధసమ

వృత్తాలు స్వస్థానార్థ సమాలని, పరస్థానార్థ సమవృత్తాలని ద్వివిధాలున్నాయి. వీటిల్లో వృత్తసంఖ్య విషయకంగా స్వస్థానాల, పరస్థానాల ప్రత్యేక పరిగణన వల్ల ప్రయోజనంలేదు. విషమ వృత్తాలు స్వస్థాన విషమ, పరస్థాన విషమ, సర్వపరస్థాన విషమ వృత్తాలని మూడుభేదాలుగా రూపొందాయి. అర్థ సమ వృత్తాల్లోవలెనే విషమ వృత్తాల్లోకూడా వృత్తసంఖ్య విషయకంగా స్వస్థాన పరస్థానాల ప్రత్యేక పరిగణనవల్ల ప్రయోజనం లేదు. కాని విషమ వృత్తాల్లో ప్రత్యేకంగా మూడవభేదంగా రూపొందిన సర్వపరస్థాన విషమ వృత్తాలకు మాత్రం వృత్తసంఖ్యాపరంగా ప్రత్యేక పరిగణనవల్ల అత్యంత ప్రయోజనం ఉన్నది. ఉక్తాది యిరవైయారు ఛందాల వృత్తసంఖ్యా పరిగణన ఫలితంగా వాటి మొత్తం 18,43,17,728 గా పెద్దలు సులభంగానే తేల్చిచెప్పారు. కాని అర్థసమ విషమ వృత్తాల సంపూర్ణ వృత్తసంఖ్యా పరిగణనం భ్రమాకలితమని కాలోలు వాటిజోలికి పోయే సంస్కృత ప్రాకృత ఛందో గ్రంథకర్తా పోలేదు.

విషమ వృత్తాల లక్షణ నిర్వచనంలో కొంత సమగ్రత్వం చూపించిన యెంతో మంది ఛందో గ్రంథకర్తలు అర్థసమవృత్తాల లక్షణనిర్వచనంలో అసమగ్రత్వం నెలకొల్పారు. ఈ పక్షపాతానికి కారణం బోధపడదు.

విషమ వృత్తాలు

వృత్తం నాలుగు పాదాలలోను ఏదో ఒక పాదం ఒక వృత్తలక్షణయుక్తమై వుండి, తక్కిన మూడు పాదాలూ వేరొక వృత్త లక్షణయుక్తమై వుంటే అది విషమ వృత్తం అనబడుతుంది. అనగా పద్యంలో నాలుగు పాదాలలోను మూడు పాదా లేవైనా సరే ఒకరకమైన గణాలతోను, యతిస్థానాలతోను, తక్కిన ఒక్క పాదం మరొకరకమైన గణాలతోను (యతి ఆ వృత్తానికి నియమింపబడిన రీతిననుసరించే ఉంటుంది.) ఉండాలన్నమాట.

వృత్తలక్షణంలో సమానత్వం లేకుండా విషమం యేర్పడడంవల్ల వీటికి విషమ వృత్తాలని సార్థకనామం యేర్పడింది పరిగృహీతాలైన ద్వివిధ

వృత్తాలు ఒకే ఛందస్సులోవైతే (ఉక్తాది చందాలు) స్వస్థాన విషమ వృత్తాలని, భిన్న ఛందస్సులోవైతే పరస్థాన విషమ వృత్తాలని వ్యవహరిస్తారు. వృత్తంలో నాలుగు పాదాలు దేనికదే విడివిడిగా- అనగా- ఒక్కొక్క పాదం ఒక్కొక్క (వేరువేరు) ఛందస్సులోదైతే (మొదటిపాదం ఒక ఛందస్సులోది, రెండవపాదం మరొక ఛందస్సులోది, మూడవపాదం వేరొక ఛందస్సులోది, నాలుగవ పాదం యింకొక ఛందస్సులోది అయివుండాలి.) అది స్వపరస్థాన వృత్తం అనబడుతుందని ప్రాచీనులు పేర్కొన్నారు. విషమ వృత్తాలను స్వస్థాన పరస్థానాలుగా పేర్కొని మూడవ భేదంగా పేర్కొన్న వృత్తాలకు "సర్వపరస్థాన విషమవృత్తా" లని పేరు పెట్టకుండా "సర్వవిషమ స్థానవృత్తా" లని నామకరణం చేసిఉంటే ఛందస్సులకు మన ప్రాచీనులు కాలాన్యాయం చేసినవారయ్యేవారు. పద్యంలో నాలుగు పాదాలను ఒకే ఛందస్సులో వున్న నాలుగు భిన్న భిన్న వృత్తాల లక్షణాల కనుగుణంగా నిర్మించినపుడు ఆ వృత్తాలను ఏమని పిలవాలనే విషయం మన వారు చెప్పలేదు. ఉదాహరణకు ఒక విషయం చెప్తాను. ఉక్తాది ఛందాల్లో పథ్యాల్లవవైన శక్వరీచ్ఛందం వున్నది. ఈ ఛందంలో సంజనికాలైనవే వన మయూరవృత్తం, వసంత తిలకవృత్తం, ప్రహారణకలిత వృత్తం, అపరాజిత వృత్తం- అనే నాల్గు వృత్తాలూ ఉన్నాయనుకోండి 1వ పాదం వనమయూరం, 2వ పాదం వసంతతిలకం, 3వపాదం ప్రహరణకలితం, 4వ పాదం అపరాజితం లక్షణాలతో పద్యం సమకూర్చినపుడు యిదియే సంకరజాతి వృత్త మౌతుందనే విషయం మన ప్రాచీనులు చెప్పలేదు. విషమ వృత్తాల్లో మూడవ భేదంగా పేర్కొన్న వృత్తాలకు స్వస్థాన పరస్థాన భేదాలులేకుండా (పూర్వులు పదస్థానాన్నే పేర్కొన్నారు) ఆ రెండింటికి అన్వయించే విధంగా "సర్వ విషమ స్థానవృత్తా" లని పేర్కొని ఉంటే అటు స్వస్థానాలు, ఇటు పరస్థా నాలు రెండూ గ్రాహ్యాలయ్యేవి. అనగా సామాన్యంగా స్వస్థాన విషమ వృత్తాలనీ, పరస్థాన విషమ వృత్తాలనీ రెండు విధాలుగా పేర్కొన్నట్లే, సర్వస్వస్థాన విషమ వృత్తాలని సర్వపరస్థాన విషమ వృత్తాలని (యీ రెండిం టికీ కలిపి "సర్వస్థాన విషమవృత్తాలు" అని పేరు పెట్టినా సరిపోయేది)

రెండు విధాలుగా వేరొకనడం జరిగివుంచే విషమవృత్త సాంకర్యం సమగ్ర రూపం ధరించేదని తాత్పర్యం.

మామూలుగా ఉక్తాది 26 ఛందస్సులలోను పుట్టిన వృత్తాలమొత్తం సంఖ్య 18,42,17,726 వీటినే సమవృత్తాలంటారు.

ఈ 18,42, 7,723 సమవృత్తాల్లో ఏవృత్తాన్ని తీసుకున్నా దానితో తక్కిన 18,42,17,72ఎ వృత్తాలూ ఆరు విధాలుగా కలిసి ఒకొక్క విధానికి 18,42,17,725 రకాలు తయారవుతాయి. అనగా దాని వివరం యీ క్రింది విధంగా ఉంటుంది. (అ) 1-2 పాదాలుమారి 3-4 పాదాలు సహజంగానే ఉన్న వృత్తాలు 18,42,17,725- (ఆ) 3-4 పాదాలు మారి 1-2 పాదాలు సహజంగానే ఉన్న వృత్తాలు 18,42,17,725- [ఇ] 1-3 పాదాలు మారి 2-4 పాదాలు సహజంగానే ఉన్న వృత్తాలు 18,42,17,725- (ఈ) 1-4 పాదాలుమారి 2-3 పాదాలు సహజంగానే ఉన్న వృత్తాలు 14,42,17,725- [ఉ] 3-4 పాదాలుమారి 1-3 పాదాలు సహజంగానే ఉన్న వృత్తాలు 18, 42,17,725- (ఊ) 3-2 పాదాలుమారి 1-4 పాదాలు సహజంగానే ఉన్న వృత్తాలు 13,42,17,725. అంచే మామూలుగా సమవృత్తాలైన 18,42, 17,728 వృత్తాలలో యేవృత్తం అర్ధ సమవృత్తంగా మారాలన్నా ప్రతి వృత్తమూ 80,58,0 ,350 రకాలుగా మారుతుందన్నమాట. ఈ 80,58, 08,350 సంఖ్యను 18,42,17,728 సమవృత్త సంఖ్యతో గుణించితే వచ్చే సంఖ్యలో పునరుక్తాలయ్యే సగం వృత్తాలను తొలగించితే నికరమైన అర్ధసమ వృత్తాలసంఖ్య 54048·4?5.5160050 గా రూపొందుతుంది. *

---

* సరిపాదాలు ఒక వత్తలక్షణం కలిగి బేసి పాదాలు వేరొక వృత్త లక్షణం కలిగిఉంచే అర్ధసమ వృత్తాలనబడతాయని ప్రాచీనులు చెప్పారు. ఇది పాతిక లక్షణమే అవుతుంది. సగం సగం సమానంగా ఉన్న వృత్తాలకే అర్ధసమంఅన్న పేరు సార్థకమవుతుంది. ఆ సగంసగం సమానంగా ఉండడమనేది బేసి సరి పాదాలకే ఉండాలనడం ఫమంజసమైన లక్షణంకాదు. సమగ్రమైనదీకాదు. 1,2 పాదాలు సమాన లక్షణ

మామూలుగాఉన్న 13,42,17, 726 సమవృత్తాల్లో యేవృత్తాన్ని పరిగ్రహించినా అది ప్రతివృత్తంలోను నాల్గురకాలుగా మేళవించిఒక్కొక్క వృత్తమూ, 53, 63, 70, 900 విషమ వృత్తాలుగా ఏర్పడుతుంది. పాట వివరం యిది. ఏ వృత్తాన్ని గ్రహించినా దాని (అ) 1-2-3 పాదాలు మారి 4 వ పాదం సహజంగానే ఉన్న విషమవృత్తాలు 13, 42, 17, 725 - (ఆ) 2-3-4 పాదాలు మారి 1 వ పాదం సహజంగానే ఉన్న విషమ వృత్తాలు 13, 42, 17, 725 - (ఇ) 1-3-4 పాదాలు మారి 2 వ పాదం సహజంగానే ఉన్న విషమవృత్తాలు 13, 42, 17, 725 - (ఈ) 1-2-4అ పాదాలు మారి 3 వ పాదం సహజంగానే ఉన్న విషమవృత్తాలు 13, 42, 17, 725 – కాగా ఒక్కొక్క వృత్తానికి స్వస్థాన పరస్థాన విషమ వృత్తాలు 53, 63, 70, 900 సంజనితాలవుతాయి ఈ 53, 63, 70, 900 సంఖ్యను

యుక్తాలుగా ఉండి, 3,4 పాదాలు సమాన లక్షణయుక్తాలు అయినా అర్థసమమే అవుతుంది. 1,4 పాదాలు సమాన లక్షణయుక్తాలు అయి 2,4 పాదాలు సమానలక్షణ యుక్తాలు అయినా అర్థనమమే అవుతుంది. ఉదాహరణకు. రెండు వత్తాల అర్థసమత్వాలను చూడండి.

బేసిపదాలు వాలినీ వృత్తంగాను, సరిపాదాలు ఇంద్ర వజ్రంగాను ఉంటే "నారీప్లుత" మనే అర్ధసమవృత్త మవుతుంది నరి పాదాలు వాలినీ వృత్తంగాను, బేసి పాదాలు ఇంద్ర వజ్రవృత్తంగాను, ఉంటే అది వేరొక వృత్తమవుతుంది. 1-2పాదాలు వాలినిగా, 3-4 పాదాలు ఇంద్రవజ్రగా సమకూడితే మరొక వృత్తమవుతుంది 1-2 పాదాలు ఇంద్రవజ్రంగా 3-4 పాదాలు వాలినిగా ఉంటే అది మరొక సరికొత్త వృత్త మవుతుంది. 1-4 పాదాలు వాలినిగా 2-3 పాదాలు ఇంద్ర వజ్రంగా రూపొందుతే అది మరోవృత్త మవుతుంది. 1-4 పాదాలు ఇంద్రవజ్రంగా 2-3 పాదాలు వాలినిగా యేర్పడితే అది వేరొక వృత్తమవుతుంది. ఈ పీరుగా ఉక్తాది 26 ఛందాలలోను ఉద్భవించిన 13,42,17,726 వృత్తాలలో ప్రతి ఒక్క వృత్తంలోను తదితర వృత్తా లన్నీ అర్థ సమాలుగా వివిధ రూపాలలో కలుస్తాయి.

మార్గ – దీ

సమవృత్త సంఖ్య 18, 42, 17, 726 పెట్టిగుణించితే 720, 671, 918, 585, 78, 400 సంఖ్య వస్తుంది. ఈ సంఖ్య స్వస్థాన పరస్థానాలైన విషమ వృత్తాలను తెల్పుతుంది *

ఖంక - సర్వస్వస్థాన విషమ వృత్తాలు స్వరపరస్థాన విషమ వృత్తాలు తేలాలి మామూలు సమవృత్త సంఖ్య అయిన 18, 42, 17, 726 ను తిరిగి 18, 42, 17, 726 తో గుణించితే 160 140 779726802276 వస్తుంది వీటిల్లో ప్రతివృత్తమూ ఆటుదిటూ ఇటుదటూ మేళనం కావ

---

* ఉదాహరణగా ఛందో గ్రంథకర్తలిచ్చిన ఒక ప్రసిద్ధ విషమవృత్తాన్ని వేరొకని ఇన్ని స్వస్థాన పరస్థాన విషమవృత్తాలు యెలా రూపొందు తాయోసూచించుతాను.

సరిత్పదాబ్జాజతజల్ గగల్ బల
ధురంబగున్ రెంట జతుర్థ కాంఘ్రిన్
రాగమ్ములో తాజగగల్ వరాంగిన్
హారార్పితా మూడవ యంఘ్రి వొప్పున్.

ఇది " వరాంగి " అనే పేరుగల విషమవృత్తం. ఇందులో 3 వపాదం ఇంద్రవజ్ర వృత్త పాదం. 1, 2, 4 పాదాలు ఉపేంద్రవజ్ర లక్షణం పట్టినప్పుడే " వరాంగి " వృత్త మనబడుతుంది. అదే ఇంద్ర వజ్ర పాదం ఒకటవదిగా మారి మిగిలిన 3 పాదాలు (2, 3, 4 పాదాలు) ఉపేంద్రవజ్ర అయితే అది మరొక వృత్తమవుతుంది. 2 వ పాదం ఇంద్రవజ్ర అయి 1, 3, 4 పాదాలు ఉపేంద్ర వజ్ర అయితే అది యింకొక వృత్తమవుతుంది. ఇంద్ర వజ్ర 4 వ దిగా నిలిచి ఉపేంద్ర వజ్ర తక్కిన 1, 2, 3 పాదాలుగానిలిస్తే అది వేరింకో వృత్తంగా రూపొందుతుంది. ఇదే పద్ధతిలో ఇంద్ర, ఉపేంద్ర వజ్రలు కార్మాలైతే - అనగా - 1 వ పాదం ఉపేంద్ర వజ్ర అయి 1, 2, 4 పాదాలు ఇంద్ర వజ్ర అయితే అది మరో నూత్న వృత్తం అవు

డంతో పునరుక్తాలయ్యే సగం సఖ్యను తీసివేస్తే నికరంగా సర్వస్వస్థాన, సర్వ పరస్థాన విషమ వృక్తాల సంఖ్య యేర్పడుతుంది. ఆ సంఖ్య యిది 90070 88986801134.*

(1) మామూలు ఉక్తాది 26 ఛందస్సులలోను పుట్టిన సమవృక్తాల సంఖ్య 13, 42, 17, 726 - (2) పునరుక్తాలు తొలిగించివేయగా రూపొందిన అర్ధ సమవృక్తాల నికరమైనసంఖ్య 64043246551518 050 - (3) స్వస్థాన

తుంది. 2 వ పాదం ఉపేంద్ర వజ్ర అయి 1, 3, 4 పాదాలు ఇంద్ర వజ్ర అయితే అది ఇంకో వృత్త మౌతుంది. 1 వ పాదం ఉపేంద్ర వజ్ర అయి 2, 3, 4 పాదాలు ఇంద్రవజ్ర అయితే అదొక పరిక్రొత్త వృత్త మౌతుంది. 4 వ పాదం ఉపేంద్ర వజ్ర అయి 1, 2, 3 పాదాలు ఇంద్రవజ్రంగా రూపొందితే అది వేరొక నూత్న వృత్తం కాగలదన్నమాట - ఉక్తాది ఛందస్సుల్లోని 13, 42, 17, 726 వృక్తాల్లో ప్రతీవృత్తం తక్కిన వృక్తాలతో ఈవిధంగా విపమంగా సమ్మేళనం పొందుతుంది.

* ఉక్తాది ఛందస్సుల్లోని ఏ వృత్త పాదమైనా ఒకటి తక్కిన 13, 42, 17, 725 వృత్తాలలో ప్రతి మూడింటిని కలువుకొని క్రొత్త వృక్తాలుగా రూపొందుతాయి. ఉదాహరణకు లోగడ వేరొక్కన్నవాటినే గ్రహించుదాం. వన మయూర వృత్తపాదం ఇతర వృత్త పాదాలను (స్వస్థానాలే కానక్కరలేదు) మూడింటిని కలుపుకొని క్రొత్త వృత్త మవుతుంది. 1 వ పాదం వనమయూరం, 2 వ పాదం వసంత తిలకం, 3 వ పాదం ప్రహరణకలితం, 4 వ పాదం అపరాజితం అయితే ఒక వృత్త మవుతుంది. 2 వ పాదం వనమయూరం, 1 వ పాదం వసంత తిలకం, 3 వ పాదం ప్రహరణ కలితం, 4 వ పాదం అపరాజితం అయితే అది వేరొక వృత్తమవుతుంది. 3 వ పాదం వనమయూరం, 1 వ పాదం ప్రహరణ కలితం, 2 వ పాదం వసంత తిలకం, 4 వ పాదం అపరాజితం అయితే అది మరింకో వృత్త

పరస్థాన విషమవృత్తాలు మొత్తం 72057991855857400 - (4) పునరుక్తాలు తొలిగించిన సర్వస్వస్థాన సర్వపరస్థాన విషమ వృత్తాల సంఖ్య 900708859868801183 - ఈ చతుర్విధాలైన వృత్తాల సంఖ్యను కూడితే మొతం సమకూరే సమవృత్తాల, అర్ధ సమవృత్తాల, స్వస్థాన పరస్థాన విషమవృత్తాల, సర్వస్వస్థాన సర్వపరస్థాన విషమ వృత్తాల సంఖ్య 1, 8, 5, 1, 0, 8, 2, 7, 8, 9, 8, 9, 2, 7, 2, 8, 1, 4 - అనగా సూర్యసిద్ధాంతాది జ్యోతిషగ్రంథాల గణితాన్నుసరించి "ఒక పరార్ధ్యం, మూడు మథ్యాల, అయిదు అంత్యాల, ఒక సాగరం, యెనిమిది శంఖాల, రెండు నిఖర్వాల, యేడు ఖర్వాల, మూడు వృందాల. తొమ్మిది అర్బుదాల, యెనిమిదికోట్ల, తొంభై రెండు లక్షల, డెభ్భై రెండువేల, మూడు వందల పధ్నాలుగు వృత్తాలన్నమాట. వీటిలో పాదానికి 26 అక్షరాలకు మించిన ఉద్ధురమాలావృత్తాలు ఇతర మాత్రాచ్ఛందో వృత్తాలు ఇంకా చేర లేదని మనవిచేస్తున్నాను.

పాదానికి ఒక అక్షరం రెండక్షరాలు మొదలుకొని 21 అక్షరాల వరకూ ఉన్న యీ అనంతకోటి సంస్కృత ఛందో వృత్తాలలో అంతర్లీనమై లక్షణం పట్టని దేశిఛందస్సును ఒక్కదానినైనా యెత్తి చూపించగల్గిన వారుండనే ఉండరనడం ఆశ్చర్యకరమైన విషయంకాదు. దేశి ఛందస్సులని మనం అనుకుంటున్నపద్ని యే అర్ధసమాలో యే విషమ వృత్తాలో సర్వస్వస్థాన పరస్థాన వృత్తాలో అయితీరతాయనడం నిస్సంశయమయిన విషయం. ఈనాడు మన రచయితలు కొందరు నూతన సృష్టి చేస్తున్నట్లుగా దూపొం

మవుతుంది. 4 వ పాదం వనమయూరం, 1 వ పాదం అపరాజితం, 2 వ పాదం వసంత తిలక, 3 వ పాదం ప్రహరణకలిత అయితే అది ఇంకో వృత్తమవుతుంది ఇదే పద్ధతిలో 1, 2, 3, 4 స్థానాల లోకి వసంత తిలక, ప్రహరణకలిత, అపరాజితలను ప్రతి దాన్ని విడి విడిగా మార్చుతూ తక్కిన పాదాలలో మిగిలిన మూడిటినీ ఉంచుతూ వుంటే మరి మూడు రెట్ల వృత్తాలు జనిస్తాయి.

దించుతున్న గద్యగేయాలు వచనగేయాలు - వచన పద్యాలు అన్నీ యతి ప్రాస నియమాలను పాటించకుండా చూస్తే ఈ సంస్కృత ఛందో మహా సముద్రంనుంచి జన్మించిన రత్నాలుగానో, నవ్వతగుల్లలుగానో తోస్తాయనడం సత్యదూరమయిన విషయంకాదు. ఎటువంటి దేశి ఛందమయినా అది సంస్కృతంలో ఉన్న అర్ధసమవృత్తాల్లోనో స్వపరస్థాన వివమవృత్తాలలోనో సర్వస్వపరస్థాన విషమవృత్తాల్లోనో సలక్షణంగా అంతర్లీనమయి పోతుంది.* కాగా దేశిచ్ఛందస్సుకు ప్రత్యేకమయిన స్వతంత్రవ్యవస్థ లేనేలేదన్న సంగతి తేటతెల్లమవుతున్నది.

---

* ఈ అనంతకోటి వృత్తాలనుంచి సంస్కృతకవులు గాని, ఆంధ్రకవులు గాని, కావ్యాలలో వాడిన వృత్తాలు కతమాత్రమయినా లేవు. వృత్త లక్షణాదులు వక్కాణించే ఛందోగ్రంథాలలో పేర్కొనబడ్డ వృత్తాల సంఖ్య 800 వరకూ దేకలేనప్పుడు యితర కవులమాట యేంచెప్పాలి ? తెలుగులో అందరికంటే వృత్తలక్షణాలు (లభించినంత వరకూ) యెక్కువ చెప్పినవాడు లక్షణసారసంగ్రహకర్త చిత్రకవి పెద్దన. పెద్దన సుమారు 268 వృత్తాలకు లక్షణం చెప్పాడు. అప్పకవి సుమారు 227 వృత్తాలు చెప్పాడు. కవిజనాశ్రయకర్త సుమారు 129 వృత్తాలు చెప్పాడు. అనంతుడు 116 మాత్రం పేర్కొన్నాడు. ఇక కస్తూరిరంగకవి పేర్కొన్నవి 98 మాత్రమే. సంస్కృతంలో వృత్తరత్నాకరంలోకంటే అత్యధికంగా వృత్తలక్షణాలు చెప్పిన గ్రంథం పింగళచ్ఛందం, పింగళుడు దాదాపు 640 వృత్తాలకు లక్షణం వక్కాణించాడు. కోట్లకొలదిగావున్న వృత్తాలలోని మన ఛందోగ్రంథకర్తలు చెప్పిన వృత్తాలు యే కొలిక్కి సరిపోయేట్లు ? యెన్నెన్నో అందచందాలను విరజిమ్ముతూ ఉన్న కోట్లకొలది వృత్తాలలో మన కవులు కొన్నింటినే గ్రహించడానికి కారణమేమై ఉంటుందని ఆలోచిస్తే దొరికే సమాధానాలు రెండేరెండు. లయ జ్ఞానం, కవిత్వం వ్రాయగల ప్రతివాడికీ ఉండదు. కొత్త వృత్తాన్ని రచించడంలో దాని నడకను చక్కగా తీర్చిదిద్ది శ్రవణ

పేయంగా లయానుగుణంగా యతిస్థానాలను నిర్ణయించుకోగలిగి ఉండాలి. ఇటువంటిశక్తి యేకొద్దిమందికో తప్ప అందరికీ వుండదు. క్రొత్త వృత్తాలు వ్రాయకపోవడానికి ఇదొక కారణం. ఇంతకంటే బలీయమయిన కారణం యేమంటే ప్రస్తరించి యే కవి యేక్రొత్త వృత్తం వ్రాసి దానికేమి నామకరణం చేశాడో తెలియకపోవడం. ఈ నాడు మనకు ముద్రణయంత్రాలు వచ్చినందువల్ల యెక్కడ యే గ్రంథం రచియింపబడినా వేలకొలది ప్రతులు ముద్రణ అయి ప్రజలకు తక్కిన రచయితలకు అందుబాటులో ఉంటున్నాయి. ప్రాచీన కాలంలో యెవరైనా ఒక కవి కావ్యంవ్రాస్తే అతని శిష్యులైనా నాలుగైదు కాపీలు వ్రాయాలి లేదా యే మహారాజో ఆదరించి కొన్ని కాపీలు తీయించి ప్రచారార్థం పంచిపెట్టాలి. ఎంతమంది కావ్యాల కంత మహోదక పట్టిందని చెప్పుకోగలం. ప్రతి కవికీ ఏ కొన్ని గ్రంథాలో తప్ప అన్ని గ్రంథాలూ చూచే అవకాశం చాలా తక్కువ. అందువల్ల యెవరెవరు ఏయే కొత్తవృత్తాలు వ్రాశారో తెలుసుకోవడం కష్టమయిన పని అందువల్ల యెవరికి వారే కొత్త వృత్తాలు వ్రాయకుండా సామాన్యంగా పాతవృత్తాలను ప్రసిద్ధాలను మాత్రమే వ్రాస్తూ వచ్చారు. కాగా అలవాటై నలిగిన వృత్తాలలో రచన చేయడం కష్టమయిన పనికాదు. సులభతరమయిన పని కూడా. నలగని వృత్తాలకోసం తంటాలుపడి అని వ్రాయడానికి తమకవితాధార నెందుకు కుంటుపరచుకోవాలనే భావంకూడా కొంత కారణం కావచ్చు. లేనీ పనీసం ఛందోగ్రంథాలు బొడ్డుకోసి పేరు పెట్టినట్లుగా లక్షణం చెప్పి పేర్లు పెట్టిన వృత్తాలనన్నింటిని వాడాగా అంటే అదీ కనపడదు. యే కొన్నింటిని వాడారో లెండి అలా ఉపయోగించకపోవడానికి ముఖ్య కారణం కాగా రచనకు అలవాటు పడ్డ నలిగిన వృత్తాలుండగా కొత్తవాటికోసం శ్రమపడటం యెందుకనే అలసత్వమేనేమో ననిపిస్తుంది.

ప్రస్తరించని కొత్త వృత్తాలు సృష్టించినవారు కూడా కొందరు అంతకు పూర్వం ఆ వృత్తాలకు లక్షణం యెవరైనా చెప్పారా? ఆ

వృత్తాల కేమని నామకరణం చేశారు అని ఆలోచించకుండా కొత్త వృత్తాలు బ్రహ్మ తమకు తోచిన పేర్లేమో పెడ్తూ వచ్చారు. ఈ అపరిశీలనాస్థితి (పరిశీలించడానికి అవకాశాల తక్కువైన కారణంగా) ఈ విధంగా ఛందో గ్రంథకర్తల దాక పాకినప్పుడు ఇంకా మామూలు కవుల మాట యేమని చెప్పాలి? ఒక వృత్తానికి ఉపస్థితం అని ఒకరు నామకరణంచేస్తే, శిఖండి విరుతం అని మరొకరు, (శ్రీ వృత్తమని వేరొకరు స్త్రీవృత్తమని మరోమహానుభావుడు పేర్లు పెట్టేశారు. ఇలాగే ఉమవృత్తానికి ఉపావృత్తమని చంద్రికావృత్త మని పేర్లు పెట్టారు. సింహోద్ధతానికి సింహోన్నతం, మత్తవాసినికి మత్తమాంసిని, కోకిలకాకానికి పదకోకిలకాకం, భోగవిలసితానికి విలసితం, రదోద్ధతానికి పరాంతికం) కలితాంతానికి గీతాలంబనం, సుగంధికి శాలిని. చామర, ప్రశాంతులనీ, వర్కటానికి కోకిలకాకం, నర్దకం అనీ ఒక్కొక్క వృత్తానికి రక రకాల పేర్లు యేర్పడ్డాయి. ఇంకా ఒకటి రెండు అక్షరాల తేడాతో యేర్పడ్డ "శుద్ధవిరాటి, శుద్ధ వరాటి" "తోదకం, దోదకం, దోధకం, తోధకం, తామరసం" "శ్యేని, శ్యేని" వంటి నామాంతరాలు సామాన్యాలు. ఇటువంటి పరిస్థితి యేర్పడింది ఒక్క తెలుగు సాహిత్యంలోనే అని భావించనక్కరలేదు. సంస్కృతంలోనూ, ప్రాకృతంలోనూ యేర్పడింది. బహుశా యీ రెంటినుంచే తెలుగుకీపట్టి వుంటుంది యీ దోషం. "ఛందఃకౌస్తుభం, వృత్తప్రత్యయ కౌముది, వృత్త మణికోశం, మంజీరమరందం ఛందోమంజరి, వృత్తరత్నాకరం, కృషీయచ్ఛందం, కవికంఠపాశం, ఛందశ్శాస్త్రం, ప్రాకృత (పింగళ) సూత్రములు ఇత్యాది సంస్కృత ప్రాకృత ఛందో గ్రంథాలకన్నిటికీ ఈ దోషం పట్టకుండా ఉండలేదు.

పింగళుడు వసంత తిలకం (తెలుగులోనూ వసంత తిలకం అని వుంది) అని పేరుపెట్టిన వృత్తానికే శ్వేతవుడు తన ఛందంలో "ఉద్ధర్షిణి" అని, గోమానసుడు "మధుమాధవి" అని రామకీర్తి "చేతో

హిత " అని కాళ్యపుడు " సింహోన్నత " అని మందార మరందక ర్త "సింహోద్ధతం " అనీ పేర్లు పెట్టారు. అలాగే మంజు భాషిణికి కల హంస, ప్రబోధిత, సింహనాద, నందినీ ఇత్యాది నామాలుంచారు. రుక్మవతి అని ఒక వృత్తానికి (సంస్కృతంలో) పింగళుడు పేరుపెడితే (దీన్నే తెలుగువారు రుగ్మవతి అన్నారు.) దీన్నే " రూపవతి " అని ఛందో మంఁరి, " చంపకమాల " అని ప్రాకృత పింగళగ్రంధం పేర్కొంటున్నాయి (అయితే తెలుగులోఉన్న చంపకమాల ప్రాకృత ఛ్ఛందంలో పేర్కొనబడిన చంపకమాల ఒక్కటికాదు.)

సంస్కృతంలోనూ, తెలుగులోనూ కూడా యీవిధంగా ఒక వృత్తానికే భిన్నమైన పేర్లు పెట్టడం కారణంగా లక్షణం ఒక్కటే అయి ఉండి, పేర్లు తేడాగా ఉండడంతో పేర్లుమాత్రం చూచి, భిన్న వృత్తా లని భ్రమపడి, చెప్పిన వృత్తాలకే లక్షణం మళ్ళీ వళ్ళీ చెప్పిన ఛందో గ్రంధ కర్తలూ ఉన్నారు. లక్షణసారసంగ్రహకర్త చిత్రకవి పెద్దన చూడండి " కుంచివక్ర జగ్వయంబగున్ రమున్ ప్రశాంతికిన్ " అని (గిశి వ పుట) ప్రశాంతి వృత్తానికి లక్షణం చెప్పాడు. ర, జ, ర, జ, ర గణాలు - యెనిమిది అక్షరాల తరువాత యతి - ఉండాలి ప్రశాంతికి. ఈ లక్షణమే చెప్పాడు పైన. కాని ఒక వృత్తం తరువాత "ఏడు హంబులున్ గమున్ వడెన్మిదిన్ సుగంధికిన్ " అని సుగంధి యేదో " ప్రశాంతి " కి భిన్నమైన వృత్తమైనట్లు ప్రత్యేక లక్షణం చెప్పి మీదు మిక్కిలి " దీని పేరె చామరంబు ధీరవంద్య మారుతి " అని మరో పాదం వ్రాసి రెండవ పేరుకూడా చెప్పాడు. ర, జ, ర, జ. ర గణా లన్నా ఏడు వగణాలు ఒక్క గురువు అని చెప్పినా అది ఒక్క వృత్త లక్షణమే అవుతుంది ఇలాగే "యతిపదిలో నిఁశ్జగ లౌను మేది నిన్ ఁన్ " అని మేదినికి (న, జ, భ, జ, ర, గ) లక్షణం చెప్పి, "న, జ, భ, జ, ర ల్ గమున్ తనరి 'వాణి' నింపొసంగున్ " అని అవే గణాలలో కొత్త వృత్తంగా 'వాణి' ని పేర్కొన్నాడు.

(లక్ష. సా సంగ్రహం 34 పుట) అప్పకవిమాత్రం తక్కువ తినాడా? (2) గిడుగు వారు చేర్కొన్నట్లు (పుట్‌నోట్‌లో) నామ భేదం తప్ప రూపభేదంలేని ప్రవర్తక - పరాంతిక - చారుహాసినీ వృత్తాలకు వేరు వేరుగానే లక్షణం చెప్పాడు. యతి స్థానాలు తేడాగా చెప్పినా రుగ్మ వతికి, చంపకమాలిని, భద్రకానికి చంద్రికను పునరుక్తాలుగా లక్షణాలు చెప్పాడు. ప్రాచీన ఛందో గ్రంథకర్తలు ఒకరికి తెలియకుండా ఒకరు ఒకే వృత్తానికి వేరు వేరు పేర్లుపెట్టి యెవరికి తోచినట్లు వారు యతి స్థానాలు నిర్ణయించుకొనే వారనడానికి ఇది చక్కని ఉదాహరణ, జ్ఞానోదయ వృత్తానికి 10 అక్షరాల తరువాత యతి అని లక్షణసార సంగ్రహకర్త చెప్పాడు. అదే వృత్తానికి అప్పకవి తొమ్మిదేసి అక్ష రాల తరువాత రెండు యతులున్నట్లు చెప్పాడు. మానినికి ఆరేసి అక్షరాల తరువాత మూడు యతులుగా లక్షణసార సంగ్రహకర్త చెప్పాడు. ఈ మానినికే అప్పకవి పన్నెండు అక్షరాల తరువాత యతి చెప్పాడు. ఈ మానినికే కవిజనాశ్రయకర్త పన్నెండు తరువాతనే ఒక్క యతిగా పేర్కొన్నాడు. అతను ప్రాసిన వృత్తంలోనే ఆరు అక్షరాల తరువాత మూడు యతులు కనిపిస్తున్నాయి.

మన కవులు చెప్పిన వృత్తాలు అన్నీ కలిపి మూడువందలు కాక పోయినా ఎవరికి వారుగా స్వాతంత్ర్యం స్వీకరించడంతో గణలక్షణం ఒక్కటయినా యతుల తేడాతో బహునామాలతో కొన్ని వృత్తాలు పునరుక్తా లయిపోయాయి. ఇటువంటి పునరుక్తవిషయం కాదుగాని ఒకచిన్న విషయం ప్రస్తావిస్తాను.

చంపకమాల అని ఒక వృత్తం మనకు ప్రసిద్ధంగా ఉన్నది. చంపక మాల అని దీన్ని కవిజనాశ్రయ కర్త - మొదలైనవారు పేర్కొ న్నారు దీన్నే చంపకమాలికగా పేర్కొన్నారు లక్షణసార సంగ్రహ కర్త మొదలైనవారు కొందరు. ఇది నిజానికి సంస్కృతంనుంచే తెలు గులోకి వచ్చినా దీని లక్షణంతో సంస్కృతంలో ఎవరూ శ్లోకాలు

వ్రాసినట్లు కనవడదు. ప్రాకృత పింగళచ్ఛందంలో రుక్మవతి (రుగ్మవతి తెలుగులో) రూపవతి, విలాస అనే పేర్లతో వున్న వృత్తానికే " చంపకమాల అని పేరుపెట్టబడింది. ఆ చంపకమాల లక్షణం (రుగ్మవతి లక్షణమే నన్నమాట) ప్రాకృత పింగళ చ్ఛందంలో ఈ క్రింది విధంగా పేర్కొనబడింది.

హారథపిఢే కాహాల దుజ్జే
కుంతి అపుత్తా ఏగురుజుత్తా
హత్థకరిఢే హారథపిఢే
చంపకమాలా చందకహిఢే

(ప్రా. 2. 93)

చంపకమాల అని స్పష్టంగా ఈ రచయిత దీన్ని పేర్కొన్నా అప్పకవి (రుగ్మవతి లక్షణం చెప్పినా) " చంపకమాలి " అని మార్చడానికి కారణం తెలుగులో 'చంపకమాల' అనే వృత్తం మరొకటి ప్రచురంగా ఉండడమే ననిపిస్తుంది.

మామూలుగా మనకు మత్తేభ వృత్తం ఉన్నది. దీని పూర్తి పేరు మత్తేభ విక్రీడితం. సులభాపేక్షతో విక్రీడిత శబ్దాన్ని విడిచివుచ్చి 'మత్తేభం' అని వ్యవహరిస్తున్నాము. ఈ వ్యవహారం దాదాపు 500 సంవత్సరాలనాటిది. కవిజనాశ్రయాదుల్లో మత్తేభ విక్రీడితమనే పేర్కొనబడినా చిత్రకవి పెద్దన సులభాపేక్షతో మత్తేభమనే పేర్కొన్నాడు. ఇతని మార్గాన్నే కస్తూరిరంగకవి అనుసరించాడు. మనకు ప్రత్యేకంగా 'మత్తేభ' మనే పేరుగల వృత్తం లేనందువల్ల-అంటే తెలుగులో ఎవ్వరూ ఆ పేరుపెట్టి మత్తేభ విక్రీడితానికి భిన్నమైన వృత్తం చెప్పకపోవడంవల్ల 'మత్తేభ విక్రీడిత' వృత్తం 'మత్తేభం' గా పిలవబడినా వచ్చే తికమకలు లేవుగాబట్టి " విక్రీడిత" శబ్దాన్ని విడిచిపెట్టారు సంస్కృతంలో 'మత్తేభ వృత్తం'

'మత్తేభవిక్రీడిత వృత్తం' రెండూ వున్నాయి. "మత్తేభాఖ్యాంత భయజసగ నగయుక్తం స్వరాగ్వ ఫణిభిర్నమ్" అని మందార మరందకర్త మత్తేభ వృత్తలక్షణం చెప్పాడు. "సప్తరానప్ల్యగితి (తయో దళ యతిర్మత్తేభ విక్రీడితమ్" అని మత్తేభ విక్రీడితానికి (తెలుగులో ఉన్న మత్తేభ విక్రీడితలక్షణం యిదే) లక్షణం చెప్పాడు వృత్తరత్నాకరకర్త.

"సుమనస్సద్మనికేచిదాహురమృతం
కేచిత్సుశాలింగనే"

ఇత్యాది శ్లోకాన్ని వ్యాఖ్యాత లక్ష్యంగా ఇవ్వనూ ఇచ్చాడు. మరి మిత్రులు శ్రీ దాశరథిగారు ఆంధ్రప్రభలో (1960-జూన్) తెలుగు మత్తేభానికి సంస్కృత మత్తేభానికి నడకలో పోలిక లేదు ... సంస్కృత మత్తేభం పూర్తిగా భిన్నం అని వ్రాసి "కందర్పదర్ప హర సౌందర్య శాలిన మమన్ద ప్రతాపయశసం" ఇత్యాది శ్లోకాన్ని ఉదాహరించారు. ఇది మత్తేభ వృత్తమన్నమాట నిజమేకాని తెలుగు మత్తేభ విక్రీడితంవంటి వృత్తం సంస్కృతంలో లక్షణకర్త (పోక్తమై వేరే ఒకటి ఉన్నదని మనవిచేస్తున్నాను. కాబట్టి తెలుగు మత్తేభ విక్రీడితానికి, సంస్కృత మత్తేభ విక్రీడితానికి భేదం లేదని తేలడంలేదూ!

మనకు వాడుకలోవున్న వృత్తాలు స్వల్పమే అయినా ఆ స్వల్పంలోను తడబాట్లు, పొరపాట్లు. పునరుక్తులు బహునామాలు, భిన్న భిన్న యతులు రాకుండా చూసుకొనడం అవసరం. అనంతంగావున్న సంస్కృత చ్ఛందో మహాసముద్రంలో మునగని దేశిచ్ఛందోకల్పం అంటూ యేదీలేదు. అటువంటి మహాసముద్రాన్ని కొంతవరకైనా పుక్కిటపట్టకుండా దాన్ని ఆశ్రేపించాలంటే నా కలం వెనుకడుగు వేస్తుంది. అంతూ పంతూలేని లక్షణ కారులు చెప్పని వృత్తాలకు కొన్ని వేల వరకైనా లక్ష్యాలు లక్షణాలు చెప్పుకుంటే యెంత

భాషాపరంగా 'దేశి' కి స్వతంత్ర వ్యవస్థ ఉన్నదా?

"వాగాత్మకోభవేచ్ఛందః సవాపి ద్వివిధస్మృతః" అనీ "ఛందోహీనో నశబ్దోఽస్తి న శబ్దచ్ఛందవర్జితః" అని భాషకు ఛంధస్సుతో అవినాభావ సంబంధమున్నదని భరతుడు పేర్కొన్న విషయం వాస్తవం - "దేశి" చ్ఛందస్సుకు స్వతంత్రప్రతిపత్తి లేనప్పుడు దానితో అవినాభావ సంబంధం కల భాషకు "దేశి" పేరుతో స్వతంత్రప్రతిపత్తి ఉంటుందనుకొనడం పొరపాటే కాగలదు. అయినా యెందువల్లనో "తల్లి సంస్కృతంబె యెల్ల భాషలకును" అని దేశ భాషలన్నింటికీ సంస్కృతభాషామాతృత్వాన్ని యెలుగెత్తి చాటినా "కొంత తా నెఱిగె" అన్న పద్ధతిలో స్వయం భవమయిన 'దేశి' పదజాలం స్వతంత్ర ప్రతిపత్తితో కొంతవున్నట్లు ప్రాచీనులుద్ఘోషించారు. ప్రాకృతభాషల అత్యంత ప్రాచీన వ్యవస్థకుపూర్వం నుంచీకూడా, ప్రాకృత భాషలు సంస్కృతభాషా భవాలా? ప్రాకృతాన్ని సంస్కరిస్తే సంస్కృతభాష యేర్పడిందా?" అని ఉన్న వివిధాభిప్రాయాల విషయమై మావాదమే సరైనది అంచే మావాదమే సరైనది అని మొరకు పట్టుదలలతో వాదించుకున్నారన్న విషయం గతంలో గుర్తించాము. అతి ప్రాచీన కాలంనుంచీ ఉన్న ఈ వాదప్రతివాదాలు ఆధునికయుగంలో ఆర్య ద్రావిడభాషాకుటుంబ వివాదాలుగా పరిశోధనారంగంలో నైతం ప్రముఖ స్థానం వహించాయి. దాదాపు పదిహేనుసంవత్సరాలక్రిందటి వరకూ నేనుకూడా ఆర్య ద్రావిడభాషాకుటుంబాలు విభిన్నాలని దృఢంగా భావించినవ్యక్తినే ఈ వివాదానికి సంబంధించి గతంలో కాల్డ్‌వెల్, చిలుకూరి నారాయణరావు, కోరాడ రామకృష్ణయ్య, గంటిజోగి సోమయాజులు, వజ్ఝుల చిన సీతా

భాగుంటుంది! ఛందోగ్రంథ సంహితా సర్వస్వం కంటె "సర్వవృత్త సర్వస్వం" (దీనిరచనకు పూర్ణాయుర్దాయం కల జన్మలు నాలుగెత్తినా చాలవనుకోండి) అని యే వందమంది పండితులో కూర్చొని తయారు చేస్తే యెంత బాగుంటుంది. ఏరీ వందమంది కాదు పట్టుమని పది మంది పండితులైనా లేరు మరి మనకు చందశ్శాస్త్రప్రవీణులు.

రామస్వామి శాస్త్రి మొదలైనవారు తమ తమ దృక్పథాలతో తమ పరిధుల్లో కృషిచేసి గ్రంథాలు వ్రాశారు. ఇటీవల డా. భద్రిరాజు కృష్ణమూర్తి డా. తూమాటి దొణప్పప్రభృతులు ఆధునిక భాషాశాస్త్ర దృక్పథంతో కొంత పరిశోధన సాగించారు.

పదమూడు కారణాలుగా ఆర్య ద్రావిడ భాషాకుటుంబాలు విభిన్నాలని కాల్డ్‌వెల్ అభిప్రాయపడ్డారు. "దైనందిన వ్యవహారాల్లో అత్యావశ్యకాలైన ఒకటి, రెండు, మూడు, మొదలైన సంఖ్యావాచకాలు – వాడు – వీడు – అది – ఇది – ఆ – ఈ – ఊ – ఏ – నీ – నా – తా – మన మొదలైన సర్వనామాల్లోనూ, ముక్కు – కన్ను – చెవి – కాలు – చేయి – నోరు – తల్లి – తండ్రి మొదలైన నిత్యావ్యవహార ఉపయోగకరాలైన దేశ్య పదాల్లోను, వచ్చు – పోవు – కను – తిను – వినుమొదలైన అత్యావశ్యక వ్యవహారోపయోగకరాలైన దేశ్య క్రియల్లోను, కారకాలు విభక్తి ప్రత్యయాలు, వాక్యరచనాపద్ధతులు, ఇత్యాది ముఖ్యవ్యాకరణ కార్యాలలోను, వేటి వేటికి పరస్పర సామ్యాలుంటాయో అటువంటివాటికే ఏకకుటుంబిత "అంగీకార్యమనే విషయం సమస్తభాషాచరిత్ర శాస్త్రజ్ఞుల సిద్ధాంతమైయున్నది". ఇటువంటి విషయాలలో ద్రావిడ భాషలకు, ఆర్యభాషలకు సామ్యంలేవని ద్రావిడభాషలు ఆర్యభాషా కుటుంబంలోనివి కానే కావని కొందరభిప్రాయపడ్డారు. ఇటువంటి సూక్ష్మదృష్టితోనే ద్రావిడ భాషల స్వరూపస్వభావాలను కొంతవరకు గుర్తించి కాల్డ్‌వెల్ పదమూడు ఉక్తులను పేర్కొనడంద్వారా ఆర్యద్రావిడభాషాకుటుంబాలు విభిన్నాలని పేర్కొన్నారు. అనంతరం డా. చిలుకూరి నారాయణరావుగారు ద్రావిడ భాషలు ఆర్యభాషా కుటుంబకాలే అన్న దృష్టితో ఆంధ్రభాషా చరిత్ర రూపంగా రెండు బృహద్గ్రంథాలను రచించారు. ద్రావిడ భాషలు ఆర్య భాషా కుటుంబాలలోనివేనని నిరూపించడానికి యెంతో శ్రమపడి భాషా చరిత్రమనే పేరుతో చరిత్రకాని చరిత్రను ముడిసరుకుగా తయారుచేశారు. శ్రీ నారాయణరావుగారు కాల్డ్‌వెల్ పేర్కొన్న పదమూడు యుక్తులలోను "సంఖ్యావాచకాలూ దైనందిన వ్యవహార అత్యావశ్యక శబ్దాలూ

ముఖ్య వ్యాకరణ సంబంధాలూ మొదలైనవి ద్రావిడభాషల ప్రత్యేకతను నిర్ణయిస్తా" యని పేర్కొన్న ప్రధానమైన రెండో యుక్తికి సమాధానం ద్రాయలేక తేల్చివేసి "వీనిని గూర్చిన ప్రశంస మరియొకచోట చేయబడును" అని చల్లగా జారవదిలారు. వాటి ప్రశంస మరొక చోట చేయనేలేదు.

కాల్డ్‌వెల్ - అప్పటి ఉన్న పరిస్థితుల్లో తనకు లభించినగవేషణా దూరదృష్టిపరిధిలో - కార్యక బుద్ధితో సోపపత్తికంగా ప్రతిపాదించి ద్రావిడ భాషావాదాన్ని చాలామంది పండితులు ఆమోదించారు. మరింత సునిశిత మై, మౌలికమైన బుద్ధితో ఆంతరాంతరాలలో పరిశీలించినపుడు కాల్డ్‌వెల్ చూపించిన పదమూడు ఉపపత్తులు నిలవలేకపోవచ్చు. ఇది వేరుమాట.

కాల్డ్‌వెల్ ప్రతిపాదించిన ప్రత్యేక ద్రావిడ భాషా కుటుంబ సిద్ధాంతాన్ని త్రోసిపుచ్చాలన్న కాపత్రయంతో చిలుకూరి వారు యెంత ప్రయత్నించినా ఆయన తన ప్రయత్నంలో కృతార్థులు కాలేకపోయారు. చిలుకూరివారి లక్ష్యశుద్ధికి, వారు అనుసరించినమార్గం కృతార్థతను సంపాదించిపెట్టగలిగేది యెప్పుడూ కాదు. దాదాపు గ్రంథమంతటా తెలుగుభాషలోవున్న శబ్దాలను యెంత యెక్కువగా వివిధ ప్రాకృత సంస్కృతభాషాపదాలుగా నిరూపిస్తే అంత యెక్కువగా ఆర్యభాషావాదం బలపడుతుందన్న అభిప్రాయం చిలుకూరి వారిలో ఉన్నట్లు ద్యోతకమవుతుంది వాస్తవానికిది విజయంచేకూర్చేపద్ధతి కానేకాదు. ఎన్ని శబ్దాలకు ప్రకృతి వికృతి తత్వాన్ని ఆపాదించినా "ఇవిగో వీటికి చూపించండి" అని యెవరుపడితేవారు అడగడానికి ఇంకా ఇంకా యెన్నెన్నో పదాలు మిగిలిపోతూనే వుంటాయి. ఇంతకు ముందున్న ప్రకృతులు వికృతులకే "అవును - కాదు" అన్న వాదాలు రెండూ పొడచూపాయి. తక్కినవాటివిషయంలో ఈ వివాదం పొడచూపడనటానికి ఆస్కారం యెక్కడిది? అందువల్ల చిలుకూరివారు అనుసరించినమార్గం అనుసరణీయంకానేకాదు.

ఇంతెందుకు? తెలుగుకు వైకృతచందిక అన్న పేరుతో క్రీ. శ. 17 వ శతాబ్దంలో సంస్కృతభాషలో వ్యాకరణం రచించిన మహానుభావుడు

అనేక దేశిపదాలను సంస్కృత ప్రాకృత భవాలుగా నిరూపించాడు. (దీని కర్త మంచెళ్ల వాసుదేవకవి అని పేర్కొనబడుతున్నది కాని సూత్రవృత్తి కర్తృత్వం మాత్రమే యీతనికి దక్కి సూత్రనిర్మాత తత్పూర్వ డెవరో మృగ్యుడుగా కనిపిస్తున్నాడు. దీని తాళపత్ర ప్రతి నావద్ద వున్నది.*) ఈ వ్యాకరణకర్త తద్భవప్రకరణంలో అనేక దేశిపదాలను సంస్కృత భవాలుగా - ప్రాకృతభవాలుగా - ప్రాకృతాలలో వివిధ ప్రాకృతాలైన - శౌరసేని - మాగధి - పైశాచి - చూళికా పైశాచి - అపభ్రంశ ప్రాకృత భాషాభవాలుగా నిరూపించాడు. ఇందులో చూపిన ప్రకృతి వికృతి పద స్వరూపసాధనం చూస్తే-పచ్చి దేశి పదాలుగా మనం భావిస్తున్న పదాలు దేశీయాలు కాకుండా పోవడం చూస్తే యెంతో నివ్వెరపోతాము. మరుగున పడిన అనేక దేశిపదాలకు వివిధ ప్రాకృతాలలో మూల భూతంగా శబ్దజాలం వుండి తీరుతుందనే అభిప్రాయం దృఢపడుతుంది.

విభక్తి ప్రత్యయాలలో 'యొక్క' ప్రత్యయానికి మూలమేమిటన్నది ఆధునిక భాషాశాస్త్రజ్ఞులకు ఒక సమస్య అయినది. తెలుగులో యకారాది పదాలు లేవనుకున్నా 'యొక్క' యకారాదిగానే నిలిచిందని దీనికి మూలం 'ఒక్క' శబ్దం కావచ్చుననీ నేటి పరిశోధకులవూహ. అయితే 17 వ శతాబ్దిలోనే వైకృత చంద్రికకర్త తన వ్యాకరణం సమాస ప్రకరణంలో "ఒక్కశేషే" (3. సూ) "షష్ఠి శేషే ఇతి విహితాయాషష్ఠ్యాస్థానే ఒక్క ఇతి స్యాత్. " "దొరయొక్క మానిసి సుబ్లోపే దొరమానిసి" "ఒక్కస్యదువేత్యేకే (4. సూ) "యుష్మదస్మదోః స్వస్యచ శేషషష్ఠ్యాః స్థానే దువర్ణకోవా. " నీదుకొడుకు, నాదుకొడుకు, తనదుకొడుకు

(వైకృత చంద్రికా. 86 పుట)

* ఈ వైకృతచంద్రికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ అండ్ రిసర్చ్ ఇనిస్టిట్యూట్ పక్షాన ప్రకటించడం జరిగింది. ప్రధాన సంపాదకుడు. వాఙ్మయమహోధ్యాయ డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య "కళాప్రపూర్ణ."

అని షష్ఠీ విభక్తి ప్రత్యయమైన 'యొక్క' కు మూలం 'ఒక్క' అని విస్పష్టంగా పేర్కొన్నాడు.

కోరాడ రామకృష్ణయ్యగారు కాల్డ్‌వెల్ అడుగుజాడలలో మౌలికమైన కృషిచేస్తూ భాషోత్పత్తిక్రమము, భాషా చరితము - సంధివంటి గ్రంథాలు రచించారు. కోరాడవారు విశేషించి సంధిపరంగా అనుచ్ఛిష్టమైన మౌలికమైన పరిశోధన చేశారు. అయితే యీ పరిశోధన ద్రావిడ భాషలలో సంధుల సామ్యపరిశీలనకు అత్యధికంగా వినియోగించబడింది. సంస్కృత సంధులతో వివిధ ద్రావిడ భాషాసంధుల సామ్యపరిశీలన చేయాలన్న దృష్టితో భాషాస్వరూపస్వభావ అంతరాంతరాల్లోకి శ్రీ కోరాడవారు సునిశితమైన దృష్టితో చొచ్చుకొని వెళ్ళివుంటే వారి 'సంధి' గ్రంథ రచన మరొక రూపం దాల్చివుండేది. వారి లక్ష్యం లక్షణశుద్ధితో మరొకవైపు ప్రైత్రయాత్ర చేసివుండేది

ఆర్య ద్రావిడభాషా కుటుంబాలు విభిన్న కుటుంబాలన్న దృష్టితో శ్రీ వజ్ఝుల చిన సీతారామస్వామి శాస్త్రిగారు ద్రావిడభాషా పరిశీలనము అన్న బృహద్గ్రంథం గచించారు. తమిళ కన్నడ భాషల విషయంలో వ్యావహారికభాషను ప్రామాణికంగా తీసుకొన్న కాల్డ్‌వెల్‌ను ఈగ్రంథంలో వజ్ఝుల వారు త్రోసి రాజన్నారు. తమిళాది వ్యావహారిక భాషలు ప్రామాణికాలవుతాయో కాదో పరిశీలించుకొందామని ఆ దృష్టితో - అంతర్గత సమన్వయ దృష్టితో నేను కొంత కృషిచేశాను. తత్ఫలితంగా తమిళాది వ్యావహారిక భాషలు ప్రామాణికములేనని నిరూపితాలయ్యాయి. అంతే కాదు. యీ పరిశోధనా ఫలితానికి ఆస్కారమైన సామగ్రినే మరో కోణంలోనుంచి చూస్తే ద్రావిడ భాషలుకూడా ఆర్యభాషా కుటుంబంలోనివేనని నిరూపితమైంది. అంచే తమిళాది వ్యావహారిక భాషలు ప్రామాణికాలుగా నిరూపించడం రూపంగా కాల్డ్‌వెల్‌ను సమర్థించడం జరిగినా ద్రావిడభాషలు ఆర్యభాషలు ఏక కుటుంబకాలు కావనడంలో కాల్డ్‌వెల్‌ను సమర్థించలేమన్నమాట.

చిల్లరమల్లర విషయాలలో వజ్ఝులవారు కాల్డ్‌వెల్‌ను ఖండించినా (ఈ ఖండనలు సరైనవి కావని కొన్ని ఉదాహరణలిచ్చి లోగడే నేను త్రోసి

పుచ్చాను) ఆర్యభాషలు వేరు ద్రావిడ భాషలు వేరు అన్న కాల్డ్‌వెల్ మూలసిద్ధాంతంతో యేకీభవించాను. ఈ విషయంలోమాత్రం కాల్డ్‌వెల్ వాదాన్ని వడ్డులవారు గ్లాసులో పోసుకొని గడగడా త్రాగారన్నమాట అక్షరాలా వాస్తవం. ఈమాట నేనెందుకంటున్నానంటే "ద్రావిడ భాషలు ఆర్యభాషలు యేకైక కుటుంబాలు కావు" అనడానికి - భిన్నకుటుంబ సిద్ధాంతాన్ని ధ్రువపరచడానికి కాల్డ్‌వెల్ చెప్పినవికాక - ఇంత బృహద్గ్రంథంలోనూ క్రొత్త కారణాలేవీ వడ్డులవారేమీ ప్రతిపాదించలేదు. ద్రావిడ భాషాపరిశీలనం రెండు పెద్ద సంపుటాలుకాబట్టి గొప్పగ్రంథమని, గొప్ప వ్యాకరణమని కొందరనుకున్నారేమో కాని అది తేజోరహితమైన భాషా చరిత్ర చండాంశువన్న సంగతి గుర్తించి ఉండరు.

"వడ్డులవారు ద్రావిడ ఆర్య భాషలగురించి గ్రంథం వ్రాయడమా? అయనకు తెలిసిన తెలుగు సంస్కృత వ్యాకరణవిషయాలలోనే తన వాదానికి వ్యాఘాతం లేకుండా వ్రాయడం అయనకు చేతకాదు. ఈ భాషా చరిత్రరంగంలో అయనకేం తెలుసు? ఒకప్పుడు కాల్డ్‌వెల్ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించిపెట్టవలసిందిగా మమ్మల్ని బాధించారు. కొంత నేనూ మరికొంత యితరులూ వ్రాసియిచ్చాము. వెంకటరాజులురెడ్డిగారివద్దా, మరికొందరివద్దరా "తొల్కాప్పియమ్" మొదలైన కొన్ని వ్యాకరణాలకు అయన తెలుగులో అర్థం వ్రాసుకున్నారు. ప్రత్యేకంగా అధ్యయనం యేమీ చేయలేదు. ఇంతకుమించి ఆయనకేమీ తెలియదు."

ఇవి వడ్డులవారి "ద్రావిడ భాషాపరిశీలనం" చూచిన తరువాత (1957 ఫిబ్రవరి) నాతో మద్రాసులో శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారన్న మాటలు. తొల్కాప్పియం - ననూలు మొదలైన వ్యాకరణాలను తాము అధ్యయనం చేసినట్లు (ద్రావిడ భాషాపరిశీలనం - 5 పుట) వడ్డుల వారు వ్రాసినా "తెల్లున టీకయు వ్రాసికొంటిని" అని వారే వ్రాయడం చూస్తే కోరాడవారి మాటల్లో వాస్తవం వున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రేతర ద్రావిడ భాషలవిషయంలో అనేక సందర్భాలలో కేవలం శ్రీ వెంకటరాజులు రెడ్డి గారి లేఖల్నే పరమప్రమాణంగా గ్రహించడం చూస్తే యీ విషయం

సుదృఢమవడం సహజం. కాల్డ్‌వెల్ గ్రంథాన్ని తెలుగులోకి యెవరెవరనువదించిపెట్టారో ద్రావిడభాషా పరిశీలనం 4 - 5 పుటలలోనే వున్నది. వెయ్యి పుటలు పరిమితిగల ద్రావిడభాషా పరిశీలనం కేవలం ఆర్య ద్రావిడ భాషల సంబంధబాంధవ్యాల పరిశీలనా సంతంత్ర గ్రంథమని కొందరు పొరపాటుగా భావిస్తున్నట్లుగా వున్నది. కాల్డ్‌వెల్ గ్రంథమంతా తెలుగు రూపంలో వరుసనే కాకపోయినా మొత్తంమీద యెక్కడో ఒకచోట వేరాల వారిగా యిందులోనే వున్నది. అయితే విశేషమేమిటంటే అనేకచోట్ల కాల్డ్‌వెల్ చెప్పినవే సమంజసమైనవనిపించుకోగలవన్న విషయాల్లోనే వష్ఠులవారి అపసవ్యమైన ఖండనలున్నాయి. అసలీ ద్రావిడ భాషా పరిశీలన గ్రంథం భాషా చరిత్ర గంథం కానేకాదు. పేరునుబట్టి ఆవిధంగా భ్రమపడవలసిందే కాని గ్రంథంలో చారిత్రకమైన పరిశీలన యేమీ లేదు. వష్ఠులవారి దృష్టి కేవలం ద్రావిడభాషల ప్రాచీన వ్యాకరణాలను సరిపోల్చిచూడడం వైననే వున్నది. కాగా తొల్కాప్పియం నన్నూలువంటి వ్యాకరణాల్లో చారిత్రకంగా భాషావ్యవస్థను ప్రామాణికంగా వూహించి చెప్పదగిన అవకాశాలున్నవాటిని కూడా వష్ఠులవారు ఉపయోగించుకోలేక పోయారు వైగా వ్యాకరణ పరంగా రూపసాధన అయినా తిన్నగా చేశారా అంటే అదీ శూన్యమే. అసలు వ్యాకరణ సూత్రాలతో ప్రక్రియద్వారా రూపాలను సాధించడం భాషాచరిత్ర కానేరదుకదా. అందువల్లనే నేను " ఆటు వ్యాకరణాల వివరణ గ్రంథంగానూ కాక-ఇటు భాషాచరిత్రగానూ కాక మధ్యరకంగా వెలసిన యీ బృహద్గ్రంథం శ్రమపడి చదివి టిపికతో తప్పొప్పులను యెన్నుకొని కృషిచేసేభావి పరిశోధకులైన భాషాచరిత్రకారులకు మడిసరుకుగా మాత్రం కొంతవరకు వుపయోగపడగలదనడంలో సందేహంలేదు. " అని 1957 ఫిబ్రవరి 8 వ తేదీ ఆంధ్రప్రభ దినపత్రికలో వేరొక్కచోట నేను.

• ఆర్య ద్రావిడ భాషాకుటుంబాలు విభిన్నాలని అత్యంత ఆవేశంతో సుదృఢమైన అభిప్రాయంతో వున్న ఒక విమర్శకులు " సంస్కృత కద్రువకు ఊడిగం చేస్తున్న తెలుగు వినతకు దాస్యవిమోచనం చేసినవాళ్ళే ద్రావిడ భాషావాదులు " అని వ్రాయడంతో తమ అభిప్రాయానికికామే వ్యాఘాతం కలిగించుకొన్నారు. సంస్కృతాంధ్రాలను కద్రూవినతలతో పోల్చారు గాని,

వాస్తవానికి సంస్కృతాంధ్రాలే కావు అసలు ఆర్య ద్రావిడభాషలే కద్రూ వినతలవంటివని నేను భావిస్తున్నాను. కద్రూవినతలు ఒక తల్లి బిడ్డలైనట్లు ఆర్య ద్రావిడ భాషలు ఏకైక మాతృభాషాజనితాలే. ఆ తల్లి భాష వేద భాష లేదా దానికి మూలమైన తొలిభాష కావచ్చును. ఈ విషయాన్ని సమంజసమైన ఉదాహరణలతో తులనాత్మకమై, మౌలికమమైన విమర్శతో సత్య సన్నిహితంగా నిరూపించడానికి పూర్తిగా అవకాశాలున్నాయి. సంస్కృతానికి ఊడిగంచేస్తున్న తెలుగుకు దాస్యవిమోచనం కేసినవారే ద్రావిడభాషావాదులని కొందరంటారు. ఇది యెడంచెయ్యిసి పురచెయ్యి పెట్టమనే తత్వంవంటిది. తెలుగన్నది ఏ భాషకూ సంబంధించినది కాకుండా ప్రత్యేకంగా స్వతంత్రంగా యేమైనా వున్నదని వీరు భావిస్తున్నారేమో తెలియదు. తల్లి - అక్క, చెల్లి - ఇల్లు - ఊరు, పేరు వంటి దేశీ పదాలన్నీ తమిళ కన్నడ మళయాల భాషలనుండి (ముఖ్యంగా తమిళంనుంచే ననుకోండి) వచ్చిన పదాలన్న సంగతి - ద్రావిడ భాషా వాదానికి అదే మూలమన్న సంగతి మర్చిపోయారా? ఒక భాషలో యితర భాషాపదాలను చేర్చుకొనడమే దాస్యమైతే - ఇతర భాషాపదాన్ని వాడడమే దాస్యమైతే తెలుగు సర్వస్వతంత్రంగా పుట్టిన భాషకాదు కాబట్టి అసలు పుట్టుకే దాస్య భావంతో ఉన్నదనవలసి వస్తుంది. సంస్కృత భాషాపదాలను పరిగ్రహిస్తే అది దాస్యభావమైతే ద్రావిడ భాషాపదాల నెన్నిటినో కొన్ని వందల సంవత్సరాలుగా వాడుకుంటూ వాటినే దేశిగా భావించి విలువకట్టుకొనడం జరుగ లేదా? ఇది దాస్యంకాదా? దేశి ఒక విశిష్ట స్వరూపం దాల్చిందనుకుంటున్నారే. ఈ స్వరూపం దాల్చిందంటే యిది ప్రాచీనకాలంలో ద్రావిడ భాష పెట్టిన భిక్షకదా! ద్రావిడభాషా పదాల రవాణా ప్రాచీనకాలంలో జరిగితే యే కొద్ది మార్పులతోనో వాటిని గ్రహించి మనం దేశిగా భావించడం జరిగింది. ఆ తరువాత కొంతకాలానికి ద్రావిడ భాషా పదజాలం దిగుమతి దాదాపు ఆగిపోయిన పరిస్థితిలో సంస్కృత ప్రాకృతాలనుంచి పదజాలం దిగుమతికావడం అభివృద్ధి చెందింది. ఒకవంక చిరకాలంగా ద్రావిడభాషా ప్రభావాన్ని ఆమోదించి దాన్ని దాస్యంగా భావించక సంస్కృత భాషా ప్రభావాన్నే యెందుకు భావించాలి? మనం వాడుకొనే ప్రతి పదమూ

కేవలం మన జాతముక్తాతలు సృష్టించిందికాక యేదో కొద్ది మార్పుతో ఒక యితర భాషాపదాన్నే స్వీకరించి రూపొందించుకున్నదైనప్పుడు యీ దాస్య భావానికి అవకాశమెక్కడిది? అసలు ప్రతిభాషా యేదో ఒక యితరభాషా ప్రభావానికి లోనవుతూనే వుంటుంది, అంతకుముందున్న భాషా పదజాలం కొంత పోవడం కొత్తది రావడం అన్నది సర్వేసర్వత్రా ప్రపంచభాషలన్నిటా సహజమని గత చరిత్ర నిరూపిస్తున్నది "నేటి శిష్ట వ్యావహారిక భాష సర్కారు జిల్లాల భాష దాన్ని తెలంగాణా, రాయలసీమల భాషలమీద రుద్దు తున్నారు." అని అనడంలో యెంత ఔచిత్యం వుంటుందో యీ దాస్యభావం లోనూ అంతేవుంటుంది. సంస్కృతపదాల ప్రభావానికి లోబడడమే దాస్య మయితే దీన్ని ఒక్క ద్రావిడభాషావాదులే కాదు మరెవ్వరూ తప్పించలేరు " సంస్కృతంలోనుంచి లేదా ఆర్యభాషలలో నుంచి తెలుగు పుట్టలేదు. ద్రావిడ భాషల్లోనుంచి పుట్టింది" అని ఊరికే ఒక సిద్ధాంతాన్ని ద్రావిడభాషావాదులు ప్రవేశపెట్టారేకానిసంస్కృత భాషాప్రభావాన్ని నిరోధించి అరికట్టలేదుకదా! అసలు అటువంటి ప్రయత్నం వారు చేయనేలేదు. ఒకవేళ చేసినా అది సాధ్యం కాదు, మరి దాస్యవిముక్తి చేసిందెక్కడ? ఇప్పుడున్న విద్యావ్యాప్తి వ్యవస్థలో విజ్ఞానసముపార్జనాభ్యుదయాభిముఖంగా వున్న సంఘవ్యవస్థలో సంస్కృత భాషాపదాలు సర్వజన సామాన్యాలు అవుతున్నాయి. ఇంకా ఇంకా అవు తాయి. అయితీరుతాయి. మరి యిది దాస్యమే అయితే యీ దాస్యం నుంచి విముక్తి మనకిప్పుడప్పుడే లేదనీ - ఎంతమంది ద్రావిడ భాషావాదులు ప్రయత్నించినా యీ దాస్యంనుంచి తప్పించలేరనీ గుర్తించడం మంచిది.

ద్రావిడ భాషావాదాన్ని బలపరచడంలో తిరుగులేనిదిగా భాసించే ప్రశ్న ఒక్కటున్నది. సంస్కృత సమతద్భవాలను తొలిగిస్తే విశేషంగా దేశిపదజాలం వుందిగదా! అదేమవుతుంది? అనేదే యీ ప్రశ్న. ఇదే ప్రశ్నను అనేమంది ద్రావిడభాషావాదులు వేశారిప్పటికి కొందరువిమర్శకులు భావించినట్లు ఆర్య భాషావాదుల నోటి కీప్రశ్న తాళమేననీ - ఇది యెదురు లేని ప్రశ్న అనీ లోగడ అందరూ అనుకున్నారు. ఇప్పుడు కాదు దాదాపు ఇరవై సంవత్సరాల క్రిందట నేను ద్రావిడ భాషావాదిగా వుండగానే యిదే ప్రశ్నను అనేకసార్లు వేసుకున్నాను. దివ్య ప్రభావివరణసహితమైన ఆంధ్ర

భాషా భూషణానికి నేను వ్రాసిన పీఠికలో యిదే ప్రశ్నను సుదృఢంగా వేసుకొని ద్రావిడ భాషా కుటుంబ భిన్నత్వ దృష్టిని వెల్లడించాను. కాని తరువాత కొంతకాలానికి " యీ ప్రశ్నవల్ల ద్రావిడభాషావాదం యెంతగా బలపడుతుందనుకుంటున్నా మో యిదే ప్రశ్నవల్లనే మరోకోణంలోనుంచిచూస్తే ద్రావిడ భాషావాదం మళ్లీ తలయెత్తుకోకుండా కూలిపోయే ప్రమాదం కూడా వున్నదని గ్రహించాను యీ గ్రహింపు కలిగినతరువాత మళ్ళీ యీ ప్రశ్న నేను వేసుకోలేదు. సంస్కృత సమతద్భవాలకు భిన్నమైన "దేశి" ఉడ డంవల్ల నేగదా యిది ద్రావిడభాషా కుటుంబంలోని దనుకోవడంజరుగుతున్నది. ఒక్క విషయం ఆలోచించండి! భాషాశాస్త్రజ్ఞులైనా యీ ద్రావిడ భాషావాదు లందరూ ఆర్యభాషాకుటుంబభాష లంటూ కొన్నిటిని పృథక్కరించి చూపించారు. హిందీ మొదలైన భాషలు ఆర్యభాషాకుటుంబంలోవే. ఈ ఆర్య భాషా కుటుంబంలోచేరిన ప్రతిభాషలోనూ ప్రాకృతాలు కొన్నిటిని మినహాయిస్తే కూడా కేవలం సంస్కృత సమాలు తద్భవాలు మాత్రమే ఉన్నాయా? ' దేశి " పదాలు లేవా? ఉన్నప్పుడు యీ " దేశి " పదాలన్నీ ద్రావిడ భాషాపదాలేనంటారా యేమిటి? ఒక్క దేశి పదజాలం వుండడమే ద్రావిడ భాషా కుటుంబ సభ్యత్వవాదానికి మూలమైతే ఆర్యభాషా కుటుంబ భాషలుగా వేటిని ద్రావిడ భాషావాదులు సైతం పేర్కొంటున్నారో వాటిని - వాటిల్లోకూడా " దేశి " నామ విభాగ పదజాలం వున్నదికాబట్టి - ద్రావిడ భాషాకుటుంబంలోనివి గానే పేర్కొనవలసి వస్తుంది కాబట్టి ఆర్యభాషా కుటుంబంలోని వనబడే భాషలు పైకుక్కలు ఆ కుటుంబంలోనివి కాదనవలసి వస్తుంది. ఇది సాధ్యపడే విషయంకాదు. సంస్కృత సమభవపద స్వరూప జ్ఞానమే నశించిన స్థితిలో దేశి విభాగం యేర్పడినట్లు కనిపిస్తున్నది. అందుకే మూల ఘటిక కేతన " దేశి " ని అచ్చ తెలుగు " దేశి " అని రెండుగా చీల్చినట్లు కనిపిస్తున్నది వాస్తవానికి అతడు ఉదాహరించిన పదాలన్నీ దేశి పదాలే. అయితే బాగామరుగునపడిపోయి వ్యవహార భ్రష్టమైన వాటిని దేశిపదాలుగాను తేటతెల్లంగా తెలిసే పదాలను అచ్చతెనుగు పదాలుగానుపేర్కొన్నాడు. కాగా సంస్కృత సమభవ రూప జ్ఞానరహి

తమై అన్యదేశ్యాలు కానటువంటి వాటిని దేశిగా వేరొక్కన్నారని నేను భావించి తిరిగి ఆప్రశ్న వేసుకొనడం మానుకొన్నాను.

తమిళ, మళయాల కర్ణాటక వ్యాకరణాలైన తొల్కాప్పియం, నన్నూలు, లీలాతిలకం, కర్ణాటక భాషా భూషణం, కర్ణాటక శబ్దానుశాసనం మొదలైన వ్యాకరణాలకు శ్రీ వెంకటరాజులు రెడ్డి, శేషయ్యగార్లు చెప్పగా వచ్చినవారు గ్రహించుకొన్న టీకాయుక్తమయిన భావాలు మూలంతో సహా అవసరమైనంతవరకూ ద్రావిడ భాషా పరిశీలనంలోకే యెక్కాయి. వీటి నన్నింటినీ పరిశీలించి వినూత్నమయిన దృక్పథంతో ఆర్ష విజ్ఞానం దృష్ట్యా సృష్ట్యాదిగా అనేక విషయాలను అవలోకించి భాషాపరంగా విభిన్నకుటుంబాల వ్యవస్థకు ఆస్కారంలేదని తర్కసహమై సత్యసమ్మతమయిన పరిశోధనా ఫలితాన్ని రూపొందించుకున్నాను.

ఈ నా ఆర్య – ద్రావిడజాతి - భాషల సంబంధబాంధవ్యాల పరిశీలన పరంగా ఋగ్వేదాదిగాగల గ్రంథాల పరిశీలనంతో (1) మానవోత్పత్తి, (2) భాషోత్పత్తి, (3) భాషాస్వరూపస్వభావవివేచనం, (4) ఆర్యులు - తొలి ఆర్యుల నివాసం వగైరాలు, (5) ఆర్య-అనార్య భేదాలు, (6) మానవ సంఘాభివృద్ధి క్రమ విభాగం, (7) తొలిభాష, (8) భాషాభివృద్ధి - క్రమ పరిణామం, (9) చీలికలు - జాతిభిన్నత్వం - వృద్ధి - భాషా భిన్నత్వం – ప్రాంతీయతలు, (10) ప్రత్యేకజాతి భాషాప్రతిపత్తి - తత్తద్వ్యవస్థలు, (11) ఆర్య ద్రావిడజాతులు - భాషాభేదాలు, (12) సర్వ భాషాసామాన్యమయిన ముఖయంత్రగత ఏకైక శబ్ద పరిణామ స్వభావ స్వరూప నిరూపణం - సంధి నిరూపణం ఇత్యాదిగాగల తులనాత్మకమయి విషయ పరిశీలనా ఫలితమయిన ఆర్య ద్రావిడుల ఏక కుటుంబకత్వనిరూపణం. ఈ నిరూపణ వల్ల తెలుగు, ఒక్క తెలుగేకాదు తమిళకర్ణాటకాది భాషలుకూడా దేనికది భిన్నగా సంస్కృతభాషా మాతృత్వాన్ని సంపాదించుకోలేదు. అంటే తెలుగు భిన్నగా సంస్కృతంలోనుంచివచ్చిందని నిరూపితం కాదు అని అర్థం ప్రాచీన ద్రావిడం, సంస్కృతం ఒకే ఒక మాతృకకలవి. తెలుగుకు మాతృక ప్రాచీన తమిళం, ప్రాచీన తమిళానికి మాతృక మూల ద్రావిడం. ఆ ప్రాచీన

ద్రావిడానికి మాతృక తొలిసంస్కృతం. కాగా సంస్కృత• తెలుగులు తల్లీబిడ్డలుగా కాక ముత్తవతల్లి మనుమరాళ్లుగా వరుస యే•్పడగలదు.

ప్రాచీనకాలంలో భాషకు యెంత ప్రాధాన్యం యిచ్చినా ఏకత్వంలో భిన్నత్వం - భిన్నత్వంలో ఏకత్వంగా, ఏకతకే ప్రముఖస్థానం ఉన్నట్లు కనిపిస్తున్నది. భరతుడు నాట్యశాస్త్రంలో భాషాఛందస్సులకున్న అవినాభావ సంబంధాన్ని సుదృఢంగా పేరొక్కన్నా వాక్కు అన్నింటికీ కారణమని వాక్కుకు మించింది మరొకటి లేదని ఈ క్రిందిశ్లోకాల్లో వక్కాణించాడు.

" వాచియత్నస్తు కర్తవ్యో నాట్యస్యేయం తనుఃస్మృతా
అంగ నేపథ్య తశ్చాని వాశ్యార్థం వ్యంజయంతి హి
వాఙ్మయానీ హశాస్త్రాణి వాఙ్నిస్థానితధైవచ
తస్మాదాచఃపరంనాస్తి వాక్ హిసర్వస్య కారణం.
(నాట్యశాస్త్రం - 221 పుట)

భరతముని తన నాట్యశాస్త్రంలో

" ద్వివిధంహ్యృతం పాఠ్యం
సంస్కృతం ప్రాకృతం తధా।
తయోర్విభాగం వక్ష్యామి
యధావదనుపూర్వశః " ॥
(నాట్యశాస్త్రం - 8 పుట)

అని పేరొక్కన్నా 'దేశీగతం దేశీ' అని కూడా ఉల్లేఖించాడు అయితే ప్రాకృతాలలో మాగధి మొదలైన భాషలు శుద్ధ దేశభాషలనీ శకారాభీరాదిభాషలు విభాషలనీ ఈ క్రిందిశ్లోకాల్లో పేరొక్కన్నాడు.

" మాగధ్యవంతిజా ప్రాచ్యశౌరసేన్యర్ధ మాగధీ।
బాహ్లికా దాక్షిణాత్యాచ సప్తభాషాఃప్రకీర్తితా॥
శకారాభీర చండాల శ్రమిలాంధ్రజాఃా।
హీనావనే చరాణాంచ విభాషా నాటకేస్మృతా॥

ప్రాకృతాలకు "భాష" లనీ వీటికి అపభ్రంశరూపాలైన ఇతర భాషలకు విభాషలనీ పేరుపెట్టిన భరతునికి పూర్వమే ఈ భాషలు సాంకర్యం చెందినట్లు కనిపిస్తున్నది రాజుల అంతఃపురాలలో వసించే రకరకాల ఉద్యోగులకు రకరకాల భాషావిభాషాభేదాలు సంభాషణల్లో వినియోగింపబడాలని నియతంగా పేర్కొనబడింది. ఎవరికి నియతమయిన భాషను వారు వినియోగించుతున్నప్పుడు వాటినన్నింటినీ అర్థంచేసుకొనగలిగిన వారుండాలి గదా. కాగా వివిధభాషలు వచ్చినవారు వుండితీరాలి. ఏ ప్రాకృతమయినా యితర ప్రాకృతంతో పదసాజాత్యం లేకుండా వుండలేదు గదా. చివరికి ధ్రువలతోకి వెళ్ళితే సామాన్యవిశేష నియమాలుకూడా యేర్పరచాడు. ధ్రువలలో సామాన్యంగా శౌరసేనిని, నర్కుటంలో మాగధిని వాడమన్నాడు. ఈ సందర్భంలోనే దివ్యులకు సంస్కృతాన్ని ఉపయోగించమన్నా, మనుష్యులుగా అవతరించిన దివ్యులకు అర్థసంస్కృతాన్ని ఉపయోగించమన్నాడు.

"భాషాది సౌరసానాం (సేనీ తు ధ్రువాయోం సంప్రయోజయేత్
యదాపి మాగధీయత్ర కర్తవ్యం నర్కుటం తథా ॥
దివ్యానాం సంస్కృతాం గానాం ప్రమాణై స్తు విధీయతే
అర్థ సంస్కృతమేవంతు మానుషాణాం ప్రయోజయేత్ ॥"

అంటే సంస్కృతప్రాకృతాలు రెండుకూడా అర్థసంస్కృతం పేరుతో సాంకర్యం చెందినట్లేకదా. కాగా ఒకప్పుడు ఏకైకభాషగా వున్న భాష భ్రష్టమై వివిధభాషలుగాను - ప్రభ్రష్టమై మరిన్ని విభాషలుగాను మారిపోవడం జరిగినా ఇవి ఆయా భాషాపదాలు కలగాపులగమయి అవినాభావ సంబంధంకలవై ఒకగాటనే కట్టివేయవలసినవిగా రూపొందినాయన్నమాట.

• అసలు సంస్కృతంలోనే భాషాపరంగా కూడా పరికల్పితమైన భాష సహజసిద్ధమైన భాష అని రెండువర్గాలుగా ద్వివిధ భావాలు మహర్షుల కాలంనుంచీ వున్నట్లు కనపడుతున్నాయి సంస్కృతభాషను నియతం చేసిన దివ్యవ్యక్తుల సంప్రదాయాలోను భిన్నత్వమున్నదనిపించినా అంతర్గతంగా పరిశీలిస్తే అభిన్నత్వంగోచరిస్తున్నది ప్రాచీన సంస్కృత వ్యాకరణాలలో

ఐంద్ర సాంప్రదాయ వ్యాకరణాలు, మాహేశ్వర సాంప్రదాయ న్యాకరణాలు వున్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. లోక తెగిన నక్కనుచూచి నక్కకానినక్కవంటి జంతువొక టున్నదను కొన్నట్లుగా ప్రాచీనకాలంలోనే ఐంద్రవ్యాకరణ సంప్రదాయమని ఒక పేరు పెట్టుకున్నట్లు కనపిస్తున్నది. బ్రహ్మ మాహేశ్వర నిశ్శ్వాసాలై నాట్య నృత్తాలు ఏర్పడినట్లు భాషాపరమైన వ్యాకరణాలుకూడా బ్రహ్మ మాహేశ్వర పరాలైనట్లు కనిపిస్తున్నది. "బ్రహ్మ బృహస్పతయే ప్రోవాచ, బృహస్పతిరింద్రాయ ఇంద్రో భరద్వాజాయ భరద్వాజ ఋషిభ్యః ఋషయో బ్రాహ్మణేభ్యః" అని ఋక్తంత్రం పేర్కొన్న వైయాకరణ ప్రవచన పద్ధతిని చూస్తే తొలి వ్యాకరణకర్త బ్రహ్మకాని ఇంద్రుడు కాడు. ఇందుకు భిన్నంగా మాహేశ్వర వ్యాకరణం ఒకటున్నదని ఇది అన్నింటికంటే ప్రాచీనమయినదని భావించినవారు కూడా వున్నారు. వాస్తవానికి "అ ఇ ఉ ణ్, ఋ ఌ క్, " ఇత్యాదిగాగల మాహేశ్వర సూత్రాలకు వున్నంత ప్రసిద్ధి సంస్కృతంలో ఏ సూత్రాలకూ, ఏ వ్యాకరణాలకూ లేదు.

మాహేశ్వర సంప్రదాయాన్ననుసరించిన ఆపిశలి ప్రభృతులు అడుగున పడిపోలేదు, బ్రహ్మ మహేశ్వరుడు మొదలు మహా విప్లవకారులైన శాకల్యాదులతో సహా పాణినివరకూవున్న సంస్కృత వ్యాకరణ కర్తలందరూ ముందువెనుకలుగా భాషా స్వభావాన్ని - తత్స్వభావానుగుణమయిన స్వరూప పరిణామాన్ని గుర్తించినవారే. కొన్ని సందర్భాలలో గుడ్డెద్దు చేలోపడినట్లు సంప్రదాయసిద్ధమని కాని, సంప్రదాయోచ్ఛేదమనిగాని కొందరు నాలుకలు పీక్కున్నా ఏకైక ముఖయంత్రగత అతిరస్థాన ప్రయత్నమైత్రీ పరిణామాన్ని త్రోసిపుచ్చలేకపోయారు. కాగా మానవజాతి వివిధఅవయవాల రూపంగా సాజాత్యాన్ని పొంది మానవులని పిలువబడుతున్నట్లు-వివిధభాషా విభాగాలలో సాజాత్యాన్నిపొంది విభిన్నభాషలన్నీ ఏకైకభాషాజాతిగా నిలిచితీరుతాయి. అందువల్ల విభిన్న భాషలే స్వభావ స్వరూప పరిణామంలో ఏకత్వాన్ని పొందుతున్నప్పుడు ఒకేభాషలోవున్న భిన్న సాంప్రదాయాలు యేదాడంటే కోదాడన్నట్లు ఉత్తరదక్షిణ ధ్రువాలవంటివవుతా యనుకొనడం పొరపాటు స్థాన ప్రయత్నమైత్రీపూర్వకమైన భాషాపరిణామాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు

వివిధభాషల భిన్నకుటుంబతత్వాలకు స్థానంపుండదు అందువల్ల స్థానప్రయత్న మైత్రీపూర్వకంగా శబ్దాలలో మార్పులు సూచించబడిన సంస్కృత భాషా పరిణామ స్వభావ నిర్దేశకత్వానికి మూలపీఠమయిన సంస్కృతానికి మాతృక అనబడిన తొట్టతొలి సంస్కృతమే భాషావనవ్యాప్తికి మూలబీజంకాగలదు.

విశాల హృదయంతో సత్యాన్వేషణా పరతత్వంతో ఆలోచించే ప్రాజ్ఞులకు మానవజాతి వసుధైక కుటుంబమని తెలియకపోదు. మానవుని దేహాయష్టికి నలుపు, తెలుపు, పసుపు వంటి వర్ణములు ఆయా దేశకాల శీతోష్ణపరిస్థితులు కారణంగా యేర్పడినవనే విషయం బుద్ధికందనిదికాదు, వీతద్విషయ సత్యాన్వేషణలో నిరూపణలో సాధన భూతాలుగా నిలిచేవి సామాన్యంగా భూగర్భ పరిశోధనలు. ఆ పరిశోధనలో బయలుపడ్డ ఆదిమ మానవ నివాసోపయోగకరాలైన పురా, పట్టణ, గృహ, వస్తు వరికరాదులు సంస్కృతీ చిహ్నాలు. ఇంకా విశేషప్రాధాన్యంకలవి మానవమాత్రుడైన ప్రతివానికీ పరస్పరభావప్రకటనలో అత్యంత ఆవశ్యకాలైన శబ్దరూపాలైన భాషలు. ఈ భాషల పరస్పర సంబంధాలను తరచి గుర్తించడంద్వారా గోచరించే మానవజాతి అభివృద్ధి కారణంగా తెగలు తెలుగా విడివడిన వారి వారి భాషామతల్లుల పూర్వాపర ప్రభవజ్ఞానం తన్మూలంగా స్పష్టపడే ఆయా తెగల పుట్టుపూర్వోత్తరాలు. ఈ దృష్టితో చూచినపుడు మానవ జాతి ఒకే ఒక కుటుంబానికి చెందినదని ఆమోదించక తప్పదు. కాగా మన మానవజాతికి భావప్రకటన సాధనంగా విభిన్నరూపాలలోవున్న ప్రపంచ భాష లన్నీ అజ్ఞాతమై, రూపరివున్న యేదో ఒకే ఒక భాషనుంచి పాదుర్భవించా యని అంగీకరించడం తప్పనిసరి కాగలదు. అతిప్రాచీనమయిన ఆ భాష వేద సంస్కృతం కాని, దానికి మూలమయివ తొలి సంస్కృతం కాని కాక తప్పదు. కాగా " దేశి " కి యే భాషలోనైనా స్వతంత్రప్రతిపత్తి దక్కడం స్థిరంగానూ, వాస్తవంగానూ జరిగే పని కాదు. " దేశే కాలే నిమిత్తేచ యోధర్మో భవతి స ఏవ దేశకాల నిమిత్తాంతరేషు అధర్మో భవతి " అని శంకరాచార్యులన్నారు. ఇక్కడ దేశి శబ్దంచేత భారత దేశం, అమెరికా, జర్మనీ, జపాను, రష్యా వంటి దేశాలుమాత్రమే పరిగృహీతాలు కానక్కర లేదు. ఒకేఒక దేశంలోని వివిధభాషాప్రాంతాలైన రాష్ట్రాలే కానక్కరలేదు.

ఒకే ఒక భాషారాష్ట్రంలోవున్న వివిధప్రాంతాలన్నీ వివిధదేశాలుగానే పరిగణనకు వస్తాయి. ఒకే రాష్ట్రంలో ఒక ప్రాంతంలో వున్న ఆచారం మరొక ప్రాంతంలో వుండకపోవచ్చును. కాగా ఒక ప్రాంతంలో ధర్మంగావున్నది న్యాయంగా వున్నది సభ్యతగా వున్నది మరొక ప్రాంతంలో అధర్మం కావచ్చును. అన్యాయం కావచ్చును. అనభ్యతకావచ్చును. అందువల్ల ప్రాంతీయమైనదానికి " దేశీయ " మనీ " దేశి " అని పేరు యేర్పడడంలో దోషం లేదు. ఒకే భాషారాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వాడబడే పదాలు సంస్కృత ప్రాకృత సమభవాలుగా అన్యదేశ్యాలుగా నిరూపితంకాని అవస్థలో " దేశి " పదాలు అని పేర్కొనడం జరిగింది. దేశమంటే ప్రదేశం, ప్రాంతం అని కూడా అర్థం వున్నది కదా. ఈ దృష్ట్యా సంస్కృత భాషా పరిణామ స్వభావ స్వరూపాలతో దేశి భాషాపదజాల స్వభావ స్వరూపాలను సైతం పరిశీలించినప్పుడు దేశికి స్వతంత్ర వ్యవస్థ నిలువనేరదు. ఇంతకుముందు నేను పేర్కొన్న ఆర్య ద్రావిడ భాషల సంబంధ బాంధవ్యాలపై నేను చేసిన పరిశోధనా స్వరూపమయిన బృహద్గ్రంథ విషయసముచ్చయాన్ని యిక్కడ ఉల్లేఖించడం సాధ్యంకాదు. వెయ్యిపుటలు పైగా పరిమితిగల యీపరిశోధన గ్రంథంలో - భవిష్యత్తులో ముద్రితంకానున్న యీ గ్రంథంలో - నేను నిరూపించింది భాషాపరంగా దేశికి స్వతంత్రప్రతిపత్తి లేదనిమాత్రమే. అజేయమయిన ధ్వని - లిపి - పరిణామ పద్ధతిలో నిరూపిత మయిన యీ ఏకకుటుంబకత్వసాధనం తిరుగులేని సిద్ధాంతంగా భాషాచరిత్రలో నిలుపగలదు.

సంగీతపరంగా ' దేశి ' కి
స్వతంత్ర ప్రతిపత్తికలదా ?

మార్గ కవిత సంస్కృత కవిత అనుకున్నట్లు, మార్గ చ్ఛందస్సు సంస్కృతంలోని ఉక్తాది చ్ఛందస్సులు అనుకున్నటు, మార్గ సంగీతం సంస్కృత సంగీతమని మనం భావించవలసి వుంటుంది. భాషాపరంగా " దేశి " చ్ఛందస్సు పరంగా " దేశి " యెటువంటి స్థానం పొందివున్నదనుకుంటున్నామో, ఇదే విధంగా సంగీతపరంగా సైతం " దేశి " కి ఒక స్థానం వుంటుంది. అందు

వల్లనే భరతాదులందరూ స్థూల సృష్టిలో " మార్గ - దేశి " భేదాన్ని ఆమోదించినట్లు కనిపిస్తున్నది. ఈ విషయాన్ని గతంలో వివిధ సందర్భాల్లో గుర్తించాము.

బ్రహ్మ సంకల్పంతో రూపొంది పరమళివుని సమక్షంలో భరత ముని ప్రభృతులచే ప్రదర్శింపబడినదీ, మోక్ష ప్రదమయినదీ మార్గ సంగీతమని ప్రాచీనులు భావించారు. ప్రాచీన సంగీత లక్షణకారులు యేర్పరచిన లక్ష్య లక్షణ రాగ వచనావళిని గానం చేయడం మార్గసంగీతమని కూడా కొందరు భావించారు.

డెబ్భై రెండు మేళకర్తలలో ఆరోహణ, అవరోహణ పరమైన ప్రస్తార పద్ధతిలో అనేక వేల స్వరాంతర రాగాలు యేర్పడతాయి. స, రి, గ, మ, ప, ద, ని అన్న సప్త స్వరాల ఆరోహణ, అవరోహణలతో కూడిన సంశ్లేష విశ్లేషణలకు ప్రస్తారమని పేరు. ఈ ఆరోహణ, అపరోహణాలు క్రమ - వక్ర గతిరకాలతో యేర్పడతాయి. సంపూర్ణ, షాడవ, ఔడవ మేళత్రయంతో డెబ్భైరెండు మేళకర్తలకు మొత్తంనాలుగువందల యెనభై నాలుగు రాగాలు రూపొందుతాయి. ఏకాదిగా డెబ్భైరెండు వరకూ ఉన్న సంగీత మేళకర్తలకు అన్నింటికీ ఒక్కొక్కదానికి నాలుగువందల యెనభై నాలుగు వంతున ఈ క్రింది విధంగా భేదాలేర్పడుతాయి.

ఒకటవ మేళకర్త

సంపూర్ణ	-	సంపూర్ణ భేదం	-	1
సంపూర్ణ	-	షాడవ భేదాలు	-	6
సంపూర్ణ	-	ఔడవ భేదాలు	-	15
షాడవ	-	సంపూర్ణ భేదాలు	-	6
షాడవ	-	షాడవ భేదాలు	-	36
షాడవ	-	ఔడవ భేదాలు	-	90
ఔడవ	-	సంపూర్ణ భేదాలు	-	15
ఔడవ	-	షాడవ భేదాలు	-	90
ఔడవ	-	ఔడవ భేదాలు	-	225
పై విధంగా యేర్పడిన రాగాలు మొత్తం				484

ఈ పద్ధతిలో ఒక్కొక్క మేళానికి 484 రాగాలుగా 72 మేళాలకు $72 \times 484 = 34845$ రాగాలు ఉద్భవిస్తాయి. ఇవి మాత్రమే కాక స్వరాంతర రాగాలని 20 రాగాలు ప్రతి మేళకర్తకూ ఉన్నాయి. ఈ 20 రాగాలకు తిరిగి సంపూర్ణ షాడవ, ఔడవ భేదాలతో 1280 రాగాలు ఏర్పడగలవు.

వీటి వివరం ఇది :

స్వరాంతర	-	సంపూర్ణ భేదాలు	-	20
స్వరాంతర	-	షాడవ భేదాలు	-	120
స్వరాంతర	-	ఔడవ భేదాలు	-	800
సంపూర్ణ	-	స్వరాంతర భేదాలు	-	20
షాడవ	-	స్వరాంతర భేదాలు	-	120
ఔడవ	-	స్వరాంతర భేదాలు	-	800
స్వరాంతర	-	స్వరాంతర భేదాలు	-	400
				1280

ఒక్కొక్క మేళకర్తకు 1280 స్వరాంతర రాగాలు రూపొందినపుడు 72 మేళకర్తలకు $72 \times 1280 = 92160$ రాగాలు ఏర్పడగలవు. మామూలుగా సంపూర్ణ షాడవ, ఔడవ భేదాలతో రూపొందిన 72మేళకర్తల రాగసంఖ్య 84845. వీటి స్వరాంతర రాగసంఖ్య 92160. మొత్తం కలుపగా 1,27,008 రాగాలేర్పడగలవు. ఇవన్నీ 72 మేళకర్తలకు క్రమగతి గల రాగాలు మాత్రమే. వీటన్నింటికీ వక్రగతి రాగాలను రూపొందించితే లక్షలాది రాగాలు అవతరించగలవు. ఈ క్రమగతి వక్రగతి రాగాల వ్యవస్థను చూస్తే ఛందస్సులో సమ - అర్ధసమ - విషమ - వృత్తాలు రూపొందిన పద్ధతి మన స్మృగణకు రాగలదు.

సుప్రసిద్ధంగా డెబ్భైరెండు మేళకర్త లున్నందువల్ల ఈ సంఖ్యనే ముందు పేర్కొన్నాను గాని అంతరాంతరాలలోకి తమ దృక్కోణాన్ని ప్రసరింపజేసిన ఆర్ష సంగీత విజ్ఞానతత్త్వజ్ఞులు ఈ మేళకర్తల సంఖ్యలను 4624 వరకు తీసుకొని వెళ్లారు. శ్రుతులను, పూర్వాంగశ్రుతులు ఉత్తరాంగ శ్రుతులు అని విభజించి ఒక ప్రాచీన సంగీత తత్త్వజ్ఞుడు 24 శ్రుతులుగా ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు.

పూర్వాంగ శ్రుతులు

1. షడ్జం
2. ప్రతి శుద్ధరిషభం
3. శుద్ధ రిషభం
4. ప్రతి చతుశ్రుతి రిషభం
   (ప్రతి శుద్ధ గాంధారం)
5. చతుశ్రుతి రిషభం
   (శుద్ధ గాంధారం)
6. ప్రతి సాధారణ గాంధారం
   (ప్రతిషట్ శ్రుతిరిషభం)
7. సాధారణ గాంధారం
   (షట్ శ్రుతిరిషభం)
8. ప్రతి అంతర గాంధారం
   (ప్రతిఅంతర రిషభం)
9. అంతర గాంధారం.
10. చ్యుతమధ్యమ గాంధారం.
11. శుద్ధ మధ్యమం.
12. అప్రమధ్యమం
13. ప్రతి మధ్యమం
14. చ్యుతపంచమ మధ్యమం.

ఉత్తరాంగ శ్రుతులు

15. పంచమం.

16. ప్రతి శుద్ధ ధైవతం,

17. శుద్ధ ధైవతం.

18. ప్రతి చతుశ్రుతి ధైవతం

(ప్రతిశుద్ధ నిషాదం)

19. చతుశ్రుతి ధైవతం

(శుద్ధ నిషాదం)

20. ప్రతికైశికీ నిషాదం

(ప్రతిషట్ శ్రుతిధైవతం)

21. కైశికీ నిషాదం

(షట్ శ్రుతి ధైవతం;

22. ప్రతికాకలీ నిషాదం)

(ప్రతికాకలీ ధైవతం)

23. కాకలీ నిషాదం

24. చ్యుతషడ్జ నిషాదం

ఈ 24శ్రుతులుగల 24స్వరస్థానాలతో మేళకర్తలు 4, 624 యేర్పడుతాయి. ఒక్కొక్క చక్రంలో 84 మేళకర్తల వంతున 186 చక్రాలలో (186 × 3 = 4624) మొత్తం మేళకర్తలసంఖ్య యేర్పడుతుంది ఒక్కొక్క మేళకర్తకు 1764 రాగాలు యేర్పడినట్లు ఈ 4,624 మేళకర్తలకు రాగమాలికగా ఏర్పడితే మొత్తం 4624 × 1764 = 81,56736 రాగాలు రూపొందగలవు. వీటిల్లో స్వరాంతరాల సంఖ్యకూడా మిళితమై ఉన్నదని మనం గుర్తించాలి. అయితే ఇవి వక్రగతి పొందడంవల్ల రూపొందే రాగాల సంఖ్య— ఛందోవృత్తాలలో అర్ధసమ, విషమ, వృత్తాలవలె కోట్లాది రాగాలు ఏర్పడగలవు ఈ రాగాలన్నీ మార్గ సంగీతానికి చెందినవే కోట్లాదిగా ఉన్న ఈ రాగాలలో అంతర్భాషాంకాని దేశీ రాగమంటూ ఏదీ ఉండదు. అయితే ఈ అపంతరాగావళిలో మార్గశబ్ద యుక్తమై కొన్ని రాగాలు కనిపిస్తున్నాయి.

మార్గ - దేశీ

మార్గ హిందోళరాగం-

20 వ మేళకర్త అయిన నరభైరవి జన్యరాగం త్యాగరాజకృతి అయిన "చల మేలరా" అన్నది ఈరాగం లోనిదే.

ఆరోహణం - స రి గ మ ప ధ ని స.

అవరోహణం - స ని ధ ప మ గ స

మార్గ భద్రరాగం—

ఇది 27 వ మేళకర్తయైన సవసాంగి నుంచి జనితమైన రాగం.

ఆరోహణం - స గ మ, ప ని స.

అవరోహణం - స ధ ప గ రి స.

దేశీ భిన్నమైన దనబడే మార్గసంగీతంలో రాగ తాళ క్రియాదులకు మార్గశబ్దం ప్రయుక్తం కావడంలో వై చిత్రి ఉండదు. దేశీ భిన్నమైనదనుకునే ఈ మార్గసంగీతంలో 15 వ మేళకర్త అయిన మాయామాళవ గౌళజన్యంగా 'మార్గదేశి' అన్న ఉభయపదయుక్త నామకమై ఔడవ – వక్రషాడవ రాగ సంబంధిగా ఒకరాగం యేర్పడింది. దీనికి

ఆరోహణం- స రి గ ప ధ స.

అవరోహణం- స ధ మ ప గ రి స.

ఇంకా విచిత్రమైన విషయమేమంటే మార్గ సంగీతంలో వివిధ మేళకర్తలలో భిన్న రాగాలకు దేశశబ్దం లేదా దేశిశబ్దం ప్రయోగించ బడడం. దేశీ సంగీతమని, దేశీ ప్రబంధమని దేశి అని దేశి సంబంధ నృత్య, సంగీత, సాహిత్యములను యెంత ప్రత్యేకతతో ప్రాచీనశాస్త్రకారులు చూపినా అది మార్గ భిన్నమైన ప్రత్యేక స్థానాన్ని యేర్పరచుకున్నట్లు కనపడదు. ఉత్తర దేశానికి సంబంధించిన కొన్ని ఇతర రాగకళలతో స్ఫురించే మిశ్రరాగాలకు గాని ఇతర దేశీ రాగాలకుగాని దేశీరాగం అని పేరు పెట్టడంలో విచిత్రం లేదు. భావభట్టు పేర్కొన్న 20 దాట్-జనక రాగాలలో ఒక రాగానికి దేశకార్ అని పేరు పెట్టాడు. ఒకానొక స్త్రీ రాగానికి దేశకారి అని ఒక శాస్త్రకర్త పేర్కొడగా "సంగీత సమయసారం" లో ఒకానొక ఔడవ రాగానికి

"దేశల గౌడ" అని పేరు పెట్టడం జరిగింది. హంసవిలాస కర్త ఒక రాగానికి "దేశఖ" అని పేరు పెట్టాడు. "దేశఖ్య" అన్న పేరుతో సంగీత రత్నాకరంలోనూ సంగీత సమయసారంలోనూ ఒక రాగం పేర్కొనబడింది. దీనిని నాలుగు రాగాంగ పాడవ రాగాలలో ఒకటిగా సంగీత సమయసారకర్త ఉల్లేఖించాడు.

ర్వ మేళకర్త అయిన "మానవతి" జన్యరాగాలలో "దేశ్య గౌళి" ఒకటి.

ఆరోహణం – స రి గ మ ప ధ ప ని స

అవరోహణం - స ధ ని ప మ గ రి స

రి వ మేళకర్త అయిస "తానరూపి" జన్యరాగంగా "దేశ్య నారాయణి" నామకరాగం ఉన్నది.

ఆరోహణం - స రి గ మ ప ని స

అవరోహణం - స ని ధ ని ప మ గ రి స.

గ వ మేళకర్త అయిన "తానరూపి" జన్యరాగం "దేశ్యసురటి"

ఆరోహణం - స మ రి గ మ ప ధ ని

అవరోహణం - ప మ గ రి స ని.

ఆ వ మేళకర్త అయిన హనుమతోడి నుంచి జనితమైన రాగం "దేశిక బంగాళ" రాగం.

ఆరోహణం - స రి గ ప మ ధ ని స

అవరోహణం - స ధ ప మ గ రి స.

ఈ వ మేళకర్తఅయిన హనుమతోడి జన్యరాగంగా "దేశ్యబంగాళ" రాగం ఉన్నది.

ఆరోహణం - స రి గ మ ప మ ధ ని స.

అవరోహణం – స ధ ప మ గ రి స.

8వ మేళకర్తఅయిన హనుమతోడి జన్యాలలో "దేశ్యతోడి" ఉన్నది. ని, ధ, ప, గా, మ, ప, మ, గ రి స లు విశేష సంచారం కల ఈ రాగానికి

ఆరోహణం - స గ మ ప ధ ని స.

అవరోహణం - స ని ధ ప మ గ రి స,

8వ మేళకర్త అయిన "ధేనుక" జన్యరాగం "దేశికరుద్రి"

ఆరోహణం - స మ రి గ మ ప ని స.

అవరోహణం - స ని ప ధ మ గ రి స.

8వ మేళకర్త అయిన ధేనుక జన్యరాగాలలో "దేశ్య అంధాళి" ఒకటి.

ఆరోహణం - స రి గ మ ప ని ధ స.

అవరోణం - స ధ ప మ గ రి స.

15వ మేళకర్త అయిన హనుమతోడి జన్యాలలో "దేశ్యతోడి" ఉన్నది. ని ధ ప గామ ప మ గ రి స లు విశేష సంచారంకల ఈరాగానికి

ఆరోహణం - స గ మ ప ధ ని స.

అవరోహణం - స ని ధ ప మ గ రి స.

15వ మేళకర్త అయిన మాయామాళవగౌళ జన్యరాగమై "దేశ్యరేగుప్తి" "దేశ్యరేవగుప్తి" అన్న పేరులతో కొద్ది తేడాతో రెండు రాగాలున్నాయి. దేశ్యరేవగుప్తికి

ఆరోహణం - స రి గ రి మ ప ధ ని స.

అవరోహణం - స ధ ని ధ ప మ గ స.

19వ మేళకర్తఅయిన "ఝంకారధ్వని" జనితమైనరాగం "దేశ్య వ్యాగడ."

ఆరోహణం - స రి గ మ ప స.

అవరోహణం - స ని ధ మ గ రి స.

"దేశ్యబేగడ" అన్న పేరుతో ఇదే మేళకర్తలో వేరొక జన్య రాగం ఉన్నది. దీనికి

ఆరోహణం - స గ మ ప ని.

అవరోణం - స ని ధ ప మ గ రి స.

22వ మేళకర్త అయిన ఖరహరిప్రియనుంచి "దేశ్యకానడ" రాగం జనించింది. స, ని, ప, ని, స అనీ ప, ధ, ని, ధ ప, గా మరిస అనీ విశేష సంచారాలున్న ఈ రాగానికి.

ఆరోహణం - స రి గ మ ధ ని స.

అవరోహణం - స ని ప గా మ రి స.

ఈ 22వ మేళకర్తలోనే ఖరహరిప్రియ జన్యరాగమనీ, హిందూస్థానీ కాపీ రాగానికి సన్నిహితమై దేశ్యకాపి అన్న పేరుగల రాగం ఒకటున్నది. దీనికి

ఆరోహణం - స రి మ ప ని స.

అవరోహణం - స ని ధ ని స మ గ రి స.

"దేశ్యమనోహరి" రాగమన్న పేరుతో ఈ 22వ మేళకర్తయైన ఖరహరిప్రియ జన్యరాగంగానే మరొక రాగం పుట్టింది.

ఆరోహణం - స రి గ మ ప ధ స.

అవరోహణం - స ని ప మ గ రి స.

25వ మేళకర్తయైన "మారరంజని" జన్య రాగాలలో "దేశ్య ముఖారి" ఒకటి.

ఆరోహణం - స రి గ రి గ మ ని ధ ని స.

అవరోహణం - స ని ధ మ ప గ రి స.

29వ మేళకర్తయైన ధీరశంకరాభరణ జన్యరాగం "దేశాక్షి".

ఆరోహణం - స రి గ ప ధ స.

అవరోహణం - స ని ధ ప మ గ రి స.

ఇది నారదుని సంగీతమకరందాది గ్రంథాలలో కూడా పేర్కొన బడింది. బిలహరి రాగానికి కొంత సన్నిహితంగా ఉండే ఈ రాగం అతి ప్రాచీనమైనరాగం.

81 వ మేళకర్తయైన యాగప్రియ జన్యరాగాలలో దేశరంజని రాగం ఒకటున్నది.

ఆరోహణం - స రి మ ప ధ ని స.

అవరోహణం - స ని ధ ప మ రి స.

54 వమేళకర్తయైన విశ్వంభరి జన్యరాగంగా దేశ్యమారువరాగం అవతరించింది.

ఆరోహణం - స రి గ మ ని స.

అవరోహణం - స ని ప మ గ రి స.

దేశ్యనాటకురంజి అన్న పేరుతో 55 వ మేళకర్తయైన శ్యామలాంగి రాగాలలో ఒక జన్యరాగం ఉన్నది.

ఆరోహణం - స రి గ మ ప ధ ప ని స.

అవరోహణం - స ని ప ద ప మ గ రి స.

ఈ 55 వ మేళకర్తలోనే శ్యామలాంగి జన్యంగా దేశావాళిరాగం రూపొందింది.

ఆరోహణం - స రి గ మ ధ ని ధ స.

అవరోహణం - స ని ధ మ గ రి స.

58 వ మేళకర్తయైన హేమవతి జన్యరాగంగా దేశ్యశ్రీరాగం రూపొందింది.

ఆరోహణం - స రి గ మ ధ ని ధ స.

అవరోహణం - స ని ధ మ గ రి స.

60 వ మేళకర్తయైన నీతిమతి జన్యరాగాలలో "దేశ్యగాన వారిధి" అన్నవారిధి వంటి రాగం ఉన్నది. దీనికి

ఆరోహణం - స రి గ మ ప ధ ని ప స.

అవరోహణం - స ని స ప మ గ రి స.

65వ మేళకర్తయైన మేచకళ్యాణి జన్యరాగాలలో "దేశ్య కళ్యాణి" నామకం ఒకటి.

ఆరోహణం - స రి గ మ ప ధ ప ని స.

అవరోహణం - స ధ ప మ రి స.

"జడరంజని"కి ఈ "దేశ్యకళ్యాణి" రాగానికి ప్రతి మధ్యమ భేదం ఉన్నది.

సంగీతరత్నాకరంలో శార్ఙ్గదేవుడు గౌడరాగానికి సంబంధించిన ఒక ఉపాంగరాగం పేరు "దేశవాళ"

పురందర దాసాదులు వాడిన సుప్రసిద్ధమైన "దేశికతోడిరాగం" జన్యరాగమే. దేశముఖారి - దేశ్యముఖారి - దేశిముఖారి అన్న మూడు పేర్లతోనూ ఒక జన్యరాగం ఉన్నది

నారదుని సంగీతమకరందంలోని జన్యరాగాలలో "దేశిని" అన్న పేరుతో ఒక స్త్రీ జాతి రాగం పేర్కొనబడింది.

ప్రాచీనశుద్ధమిశ్రమేళాలలో 2044వ ధీర హరిమేళజన్యరాగం "దేష్" రాగం. ఇది కేదారగౌళ రాగానికి కొంతసన్నిహితంగా ఉంటుంది

ఆరోహణం - స రి మ ప ని స.

అవరోహణం - స ని ధ ప మ గ రి స.

ప్రాచీనగ్రంథాలలోఉన్న అముఖ్యరాగాలలో ప్రసిద్ధమైన రాగం దేశా(షా) నం. ఇన్నిరాగాలు దేశ, దేశ్య, దేశి, దేశిక అంటూ దేశి శబ్దనామకాలై "మార్గ"సంగీతంలో ఉన్నాయంటే దేశరాగాలు మార్గరాగావళిలో అంతర్భూతాలు కావని చెప్పగలమా? 17వ శతాబ్దానికి చెందిన "భరతసాట్టియశాస్త్రం" అన్న తమిళగ్రంథంలో "దేశికదేవగాన" రాగం అన్న పేరుతో

ఒకరాగం ఉదాహరించబడడంలో వింతలేదనుకుంటే "అరబత్తనావలర్" రచించిన "భరతశాస్త్రం" గ్రంథంలో "దేశాఖరి" రాగం పేర్కొనబడడంలో అంతకంటే వింతలేదు. ఇంతెందుకు? మార్గపద్ధతిలో అవతరించిన వివిధమేళాలలో అసంపూర్ణమేళపద్ధతిలోని 58 వ మేళానికి "దేశీసింహారవం" అని దేశిశబ్దయుక్తమైన పేరే ఉన్నది. జన్యరాగాలకు దేశిశబ్దాన్ని ఉపయోగించడంలో జన్యపూర్వకమైన వికృతత్వాన్ని ఆపాదించి దేశీయతను సమర్థించుకునే అవకాశం కొద్దిగా ఉన్నది. అయితే అసంపూర్ణమేళపద్ధతిలోని 58 వ మేళానికున్న పేరే దేశిసింహారవం గా వెలసినపుడు మార్గమేళాలలో ఒక మేళంపేరే దేశిశబ్దయుక్తమైనప్పుడు ఈమేళజన్యాలైన రాగాలన్నీ దేశినామక రాగ జన్యాలే అయిపోతాయి. మార్గమేళాలలో ఒక మేళమే దేశినామకమైనపుడు వివిధ దేశిరాగాలన్నీ మార్గసంగీతరాగజన్యాలు కావడంలో మనం ఆశ్చర్యపడవలసినది యేమీలేదు.

కాలాది విశేషాలలోకూడా "మార్గ-దేశి" భేదాలను ప్రాచీనులు పేర్కొన్నా "మార్గం"లో కాని "దేశి"లో కాని లఘు గురు వ్యవస్థకు కాల వ్యవస్థకు విభిన్నత్వాన్ని సృష్టించడం యెవ్వరితరమూకాదు. "దేశి" లో కాని "మార్గం" లో కాని కాలం కాలమే! పంచభూతాలవంటి కాలానికి భిన్నత్వాలులేవు. "కాలస్వరూపాలైన తాళాదులకు "దేశి" పరమైన విశిష్టతను అమార్గత్వాన్ని సృష్టించడం అసాధ్యమే కాగలదు. అయినా ప్రాచీనులు "మార్గ-దేశి" శబ్దాలనుపయోగించి వివిధ నామాలనుంచారు.

మధ్యమ గ్రామంలోని ఏడు మూర్ఛనలలో నిషాద స్వరంతో ప్రారంభమయ్యే ఐదవ మూర్ఛనకు "మార్గి" అని పేరు పెట్టారు.

శ్లో॥ ధ్రువశ్చామ్యా తథాతాలః సన్నిపాత ఇతీరితాః।
పాతః కాలాచ సాజ్ఞేయా తాసాం లక్ష్మాభిలభ్యతే॥.

అని మార్గక్రియలలోని ధ్రువ, శమ్య, తాళ, సన్నిపాతా లనబడే నాలుగు సశబ్దక్రియలను వివరించారు. ఈ మార్గక్రియలలోని అవాప, విక్షేప, నిష్క్రామ, ప్రవేశము లన్న పేరుగల నిశ్శబ్దక్రియలను సహితం వక్కాణించారు.

మార్గ - దేశి

తాళ దశప్రాణాలైన పదింటిలోను రెండవదానికి "మార్గం" అని పేరు ఉన్నది. దక్షిణ, వార్తిక, చిత్ర భేదాలతో ఈ "మార్గం" మూడు విధాలు. ప్రథమ, ద్వితీయ, తృతీయ అనీ, త్రికాలమనీ విళంబ, మధ్య ధృత కాలాలనీ పేర్కొంటారు. వీటిని శార్ఙదేవుడు నాలుగు విధాలుగా విభజిస్తే మరికొందరు ఆరు విధాలుగా పేర్కొనగా కల్లినాథుడు తొమ్మిది రకాలని వర్ణించాడు. అష్టోత్తర శత తాళాలకు "మార్గ తాళములు" అని సామాన్యనామం ఉండనే ఉన్నది. ఈ అస్టోత్తర శత తాళాలలో చచ్చత్పుట, చాచపుట, షట్పితా పుత్రిక, సంప ద్వేష్టిక, ఉద్ఘట్ట అనే ఐదు తొలి తాళాలకు మార్గతాళములు, మార్గి తాళములు అనికూడా ప్రత్యేక నామాలు న్నాయి. వీటికి "మార్గ శుద్ధములు" అనికూడా పేరున్నది.

ఏక కళ, ద్వికళ, చతుష్కళ, అన్న మూడింటికి మార్గ తాళ కళలు అన్న పేరున్నది చివరికి ఒక తాళంలో సంగీతాన్ని నడపడంలోకల క్రమానికి "మార్గం" అని పేరున్నది. రెండేసి తాళాలుకూడి యేర్పడే తాళాలకు "మార్గ సాలగం" అని పేరున్నది. అనగా మిశ్రిత తాళాలకు కూడా "మార్గ" శబ్దం ఉపయోగించబడిందని అర్థం. వివిధ తాళాలతో మిశ్రితమైపోయిన సింహనందన వంటి తాళాలకు "మార్గ సంకీర్ణ" మనే పేరుకూడా యేర్పడింది. మార్గ తాళం- సంకీర్ణ తాళాలు కలిస్తే "ఉద్ఘట" తాళం అవుతుంది.

ఆదితాళం అభంగ, వాయు విక్రమ తాళాలు కలిసి వినాయక తాళం యేర్పడుతుంది. ఈ విధంగా అనేక సందర్భాలలో మార్గ శబ్ద ముప యోగించబడింది.

నృత్యపరంగా 'మార్గ-దేశి' భేదాలున్నా "దేశి" మార్గంలో ఱంత ర్భూతమే. అయితే "దేశి, వడుగు, సింగళం," అని పేరుగల త్రివిధ నృత్యా లలో "దేశి" కి ఒక భాగత్వాన్ని మాత్రమే సూచించారు. "దేశి" మధ్యమ తరగతికి చెందినదనీ, వడుగు సుందర తరమైనదనీ సింగళం శ్రేష్టతరమైనదనీ పేర్కొనబడింది.

మార్గ - దేశి

శబ్ద రహితమైన అభినయం కలిగి శాఖాంగాలతు చెందిన ఎనిమిది రకాలైన క్రియలకు దేశ్యక్రియలని పేరున్నది శార్ఙ్గదేవాదులు పేర్కొన్న 120 దేశిశాళములకు దేశిశాళములని పేరున్నది. ధ్రువాది సప్త శాళములకు దేశి శాళములని పేరున్నది ఒక విసర్జితం మూడుగాతలు వేస్తూ నడక నెమ్మదిగా ఉండే ఒక విశేషమైన శాళం ఉన్నది. దీనికి "దేశాది శాళం" అని పేరు. చతురశ్రజాతి ధ్రువ శాళమునకు సరిపోయే శాళంపేరు "దేశి శుద్ధం"

- దీనికి 1011 అంగములు మూడున్నరమాత్రలు 14 అక్షర కాలములు ఉన్నాయి. 101101 అంగములు కలిగి, 5 మాత్రలతో 20 అక్షర కాలముల ఆవర్తంతో ఉన్న ఒక శాళానికి 'దేశి సాలగం' అన్న పేరున్నది. ఇది ధ్రువ రూపకశాళం వంటిది. ఖండజాతి లఘువుకి "దేశ్యలం" అని పేరు ఉన్నది. ఒక అంగం 5 అక్షర కాలాలు ఉన్న దీనికి ఒక గాత 4 వేళ్ళు లెక్క పెట్టవలసి ఉన్నది ఒక్క అంగం 16 అక్షరకాలాలు ఉన్న కర్ణాటక లఘువు దేశ్యశుద్ధ సంకీర్ణ లఘువుగా ప్రసిద్ధి చెందింది. దీనికి ఒక గాతవేసి 15 వేళ్లు లెక్క పెట్టాలి ఒక అగం 10 అక్షరకాలాలు ఉన్న ఒకరకపు జాతి లఘువుకు దేశ్య సంకీర్ణ లఘువు అని పేరున్నది. ఎన్నెన్ని అక్షరకాల వ్యత్యాసాలున్నా అది దేశిగా పేర్కొనబడినా మార్గకాల వ్యత్యాసాలలో అంతర్భాగంకాక తప్పదు.

సంగీతం లేదా శృతి లేదా లయలకు సంబంధించిన ధ్వని విశేషాలను పలికించే సాధనమును దేనినైనా వాద్యం అని పేర్కొంటాము. ఇది తంత్రీవాద్యం— తంత్రవాద్యం - లేదా వాయువాద్యం - చర్మవాద్యం - లోహవాద్యం అని నాలుగు విధాలుగా ఉన్నది. అడవి జాతులవారేకాక పామరులూ, పౌర, నాగరక మహా విద్యావేత్తలందరూ ఉపయోగించే వాద్యాలన్నీ "మార్గ-దేశి" భేదాలు లేనివే పామరులు వాడే వాద్యాలను దేశీవాద్యాలని కొందరు పేర్కొన్నా అవి మార్గ వాద్యాలకు భిన్నమైనవి కావు. దేవతలలో ఒక భేదమైన కిన్నరులు - కిన్నరకన్యలు వాడే ఒకానొక తంత్రీవాద్య విశేషమైన "కిన్నరి" కి "దేశికిన్నరి" అన్న పేరును సంగీత రత్నాకరంలో శార్ఙ్గదేవుడు ఉపయోగించాడు. వీణవలె మెట్లుగల ఈ తంత్రీవాద్యానికి పెట్టిన పేరులోనే "దేశి" శబ్దం ప్రయుక్తమైనపుడు దేశి

మార్గాంతర్గతమేకాని, తద్భినంకాదు కదా. కాగా బహుముఖమైన సంగీత స్వరూపంలో దేశికి ప్రత్యేకత లేదనీ, అది మార్గాంతర్భూతమేననీ మనం గుర్తించక తప్పదు.

రసాలంకారాదులలో
దేశీయతకు స్థానం ఉన్నదా ?

మార్గభాష- దేశభాష, మార్గకవిత- దేశికవిత, మార్గచ్ఛందం— దేశిచ్ఛందం, మార్గసంగీతం - దేశిసంగీతం, అన్నట్లుగా నవరసాలలో మార్గ రసాలు - దేశిరసాలు అన్న భేదం కనిపించడంలేదు. అలంకారాల్లో అవి యెటు వంటివైనా వాటిల్లోకూడా మార్గ-దేశి భేదాల కాస్కారంలేదు. వాస్తవానికి ఆటవిక, గ్రామీణ పామర, పౌర, నాగరక ప్రజల శృంగారాది రసభావ చేష్టాదులలో విచక్షణారహితమైన భిన్నత్వం కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నా పీటిల్లో "మార్గ-దేశి" భేదాలు లేవు. ప్రాచీన శాస్త్రకారులలో ఎవరెవరు ఎన్నెన్ని అలంకారాల లక్షణ లక్ష్యాలు చెప్పినా ఒక్కరుకూడా మార్గ-దేశి భేదాల గురించి ఆలోచించినట్లే కనపడదు.

ఒక్క అలంకారాల విషయంలోనేకాదు రస, రీతి, ధ్వని, ఔచి త్యాదులలో ప్రాచీనులందరూ "మార్గ-దేశి" విషయాలమ అసలు దృష్టిలోకే తెచ్చుకున్నట్లు కనపడదు. భామహ, ఉద్భట, రుద్రటాదులకు లోల్లట, శంకుక, భట్టనాయకాదులకు, అగ్ని పురాణకర్తకు దండి, వామనాదులకు, ధ్వనికార, ఆనంద వర్ధనాదులకు, ఈ "మార్గ-దేశి" విభేదజ్ఞానం కాని, యీ శబ్ద భేదజ్ఞానంకాని లేదనగలమా?

1968 లో డా. అడుసుమల్లి నారాయణరావుగారి "నారాయణీ యము" అన్న అలంకారప్రకరణ గ్రంథానికి నేను వ్రాసిన పీఠికలో అలం కార శాస్త్రవిషయకంగా పెక్కు మౌలికమైన విషయాలు తెలియజేశాను.

ఈ విషయాలలో అతిముఖ్యమైన వాటిని ఇక్కడ ప్రస్తుత భాషాశైలిలో తెలియజేస్తున్నాను. *

లక్షణం ద్వివిధంగా దైవం సృజిస్తే దానిని సహజమూ, కృతకమూ అని వేదజ్ఞుడు గుర్తిస్తాడు. సహజ లక్షణంలో దైవీయశాశ్వత ప్రకృతి ప్రతిబింబితంకాగా, కృతకంలో తదశాశ్వత ప్రకృతి ప్రతిబింబితం మవుతుంది. ఇది అన్ని లక్షణాలకు వర్తించే ప్రాకృతతత్త్వం. విశ్వంలో సందర్శనీయమై బుద్ధితో, దివ్య చక్షువుతో చూడదగినది సహజలక్షణం. ఈ విశ్వంభరలో బుద్ధితో ఒక క్రమంలో ఊహించి కల్పించి చూడతగినది కృతకలక్షణం. వీటి రహస్యాన్ని గుర్తించే శక్తిమంతుడు ఎప్పుడెక్కడ జన్మించాడో చెప్పలేము. అనలు వస్తుస్థితిని గుర్తిస్తే జగం, లక్షణం. లక్ష్యం రెండూ అవుతుది. లక్షణమే లక్ష్యమై వెలగడం దీని విశిష్ట లక్షణం. ఇది దివాకరునికి దివాకరుడు దివాకరుడే అవడం వంటిది. ఈ మహత్తర శక్తి వాఙ్మయ సహితమేకాదు, దిఙ్మహితమేకాదు, భగణ విహితంకూడా అవుతుంది. ఇటువంటి శక్తిని గుర్తించలేని పండితుడు లక్షణ లక్షణాలను తడవ లేడు. అక్షరాక్షరాలను, అక్షరాక్షర మయాలైన పద వాక్యాలను, అక్షరాక్షర పద వాక్యమయాలైన సూత్రాలను, తత్సూత్రాల గుహ్య బాహిర తత్త్వాన్ని అవలోకించవలసి ఉన్నది. ఈ సత్యాన్ని అందరూ గ్రహించలేరు. "సౌందర్య మలంకారః" వంటివి అలంకారాలా? "అలంక్రియతేనేనేత్య లంకారః" వంటివి అలంకారాలా? అని శంకించే వారికివి గోచరింపవు. నిత్య సత్యమైన అలంకారం లంకకానిదని నఞ్ సమాసాన్ని, తదాంతర్యాన్ని జీర్ణించుకొనగలవారే గ్రహించగలరు. "నాన్ ఋషిః కురుతే కావ్యం" అను సూక్తి ఆంతర్యాన్ని గుర్తించి క్రాంతదర్శిగా వాచామగోచరమైన దానిని సైతం వాడే దర్శించి దృగ్గోచరం కూడా చేయగలడు. అటువంటి ధీమంతుడే కన్యారూపమైన అపార కావ్యసంసార పారావారాన్ని ముట్ట

---

* వారాయణీయమునకు నేను వ్రాసిన పీఠిక డా. నారాయణరావు గారి కోరికపై గ్రాంథిక భాషలో రచించాను.

గలడు. అంతటి సుసామర్థ్యాన్ని అలవలరచుకొనగలవారెవరు? బహుముఖమైన భగవంతుని కృబింబ స్వరూప జాయా ప్రతిబింబమాసాన్విత వార్ధ దివ్య రూపాన్ని దర్శింపగలవాడు దీన్ని గుర్తించగలడు. ఈ గుర్తింపు దండి, మమ్మటాదులకు సాధ్యంకాలేదు. తన్వార్థక ప్రాణదశక బ్రహ్మలుగా అవతరించి అంతర్హితులైన సహస్రాక్ష - ఉక్తిగర్భ - స్వర్ణనాభ - ప్రచేతాయన-చిత్రాంగద - శేష, పులస్త్య - కపిలాయన-పారాశర - ఉపస్య-వామదేవ-భరత-నందికేశ్వర-భీపణ-ఉపమన్య-కూచిమారాదులకే లభ్యంకానిది కాశ్యప-మాహేశ్వర-బ్రహ్మదత్తాదులకు ఈ దృష్టి హస్తగతమైవదని చెప్పగలమా? మనీషులుగా మహర్షిశక్తియుక్తులు కాసివారు రచించిన అవైదిక అశాస్త్ర శాస్త్రాలు మనకు శాస్త్రాలైనాయి. ఈ అశాస్త్రశాస్త్రాలే పరమశిరోధార్యాలుగా శిలవేయబడినాయి. విభిన్నాలైన అలంకార, రస, రీతి, ధ్వని సంప్రదాయాలు ఒకటొకటి అభిన్నాలన్న అజ్ఞానానికి కావేర్పడింది. కోటికోట్యలంకారారీరుచిలోకానికి కనుమరుగైపోయింది. సహజా సహజమై ఉదయించిన అలంకారాల ఆంతర్యాన్నే జారవిడిచాము.

అక్షరపదవాక్యాన్ని విరించి మహేశ్వరులనుంచి మొదట హరించిన మహర్షిపుంగవుడు ఎవరోకదా! "బాణోచ్ఛిష్టం జగత్ సర్వమ్"గా చిరంతర కీర్తివహించిన బాణుడు కూడా చోరకవికాకపోడు. ఎంతోమంది ఋషి, కవి, నగ, ఋషభులే చోరకవులయ్యారుకదా! ఏదియేమైనా అమరభాష ఒక మహా పవిత్రలక్షణవంతం, లక్ష్యవంతంకూడా. దానికదే అమేయమూ, అపారమూ అయినలక్షణం, లక్ష్యంకూడా ఆ మహాపదాను భూతికి పిపాసమాత్రమే-గ్రంథపరిశోధనమాత్రమే చాలదు. వేదజ్ఞుడుగా బ్రహ్మజ్ఞుడుగా నామమాత్రంగా కాక అనుభూతి పూర్వకంగా ప్రత్యక్షశక్తి మత్త్వాన్ని పొందవలసిఉన్నది. అటువంటి శక్తి ఒక వ్యక్తికి అలవడవలెనంటే వైదికమైన ముడివిడివడవలసిఉన్నది. ఈ సందర్భంలోని వైదికపదం అద్య తన సామాన్య బ్రాహ్మణ బ్రువులకు సంబంధించిన వైదికవృత్తి వాచకపదం కాదు. ఇది సమస్తమతధర్మగాత్రియైన దివ్యదేవ వేద పరమైనది. ఇందులో రసంసరమై అబ్రమై, ధ్వని అధ్వమై, రీతి తీరి అలంకారమై వెలుగొందుతుంది. ఈ నిగూఢరహస్యాన్ని అన్వేషించడానికి యే ఒక కొందరో తప్ప

అందరూ సమర్థులు కాలేరు. అనేక వేదాంగోపాంగాలలో ఒకటి అయిన ఈ సాహిత్య శాస్త్రమూలతత్వం తెలిసినా తెలియకపోయినా, ఆయా శాస్త్ర కర్తలందరూ లక్ష్యలక్షణ శిక్షితులని చెప్పలేము లక్ష్యంకోసం లక్షణాన్ని విరచిస్తాడా? లక్షణంకోసం లక్ష్యాన్ని విరచిస్తాడా? అని అలోచించడం చంద్రి కనుచూచి చంద్రుణ్ణి గుర్తించుదామా! చంద్రుణ్ణిచూచి చంద్రికను గుర్తించుదామా అని ఆలోచించడం వంటిది. ఒకడు ఒకదానిని చూచి అది ఒక లక్షణం అనుకుంటాడు. ఇంకొకడు దానినే తన మౌలికతతో చూచి అది ఆ లక్షణమేకాక అది మరొక లక్షణమని కూడా అనుకుంటాడు. ఇదే విధంగా ఒకడు ఒకదానిని చూచి అదిఒకదానికి లక్ష్యమనుకుంటాడు. మరొకడు దానినే మౌలికతతో చూచి అది దానికేకాక మరొక దానికి కూడా లక్ష్యమనుకుంటాడు. దీన్నిలక్షణ దోషమని అనలేము. లక్ష్యదోషమనీ అనలేము. దృష్టిదోషమని అసలే అనలేము. దీనినే లక్షణ లక్షణమనీ, లక్ష్యలక్ష్యమనీ, లక్షణలక్ష్యమనీ, లక్ష్యలక్షణమనీ తత్త్వజ్ఞులు భావించుకారు. కాబట్టే శాస్త్రీయత అనేదానికి శాస్త్రీయతలేదు. శాస్త్రమన్నది ఏదైనా పలుబాటలకూడలివంటిది. అయినప్పుడు ఎవ్వడో ఒకడు ఒక పుంతనుబట్టి ఇదే రాచబాట, ఇదేశాస్త్రం అనుకొనడం అజ్ఞాన లక్షణం కుండలినిబట్టి కొండలను పట్టగలిగినట్లు, పలుబాటల కూడలినిపట్టుకొని శాస్త్రాన్ని సృష్టించే విజ్ఞులు శాస్త్రీయపథాలగురించి సాధికారంగా మాట్లాడ గలరు. ఒకపుంతను పట్టుకొని ఇదేపుంత మరొకపుంత లేనేలేదనేవాడు శాస్త్రంసంగతి అలాఉండగా వివిధ పథాలగురించి మాట్లాడనేలేడు. ఈ నిగూఢశాస్త్రరహస్యాలను గుర్తించలేనపుడు తనకు దృగ్గోచరమైన పథాలనన్నిటినీ తనపథంవలెనే మలచాలనుకుంటాడు. అప్పుడు భిన్న పథాలననుసరించి అయ్యవారు తీర్చిందికొయ్య అయి, అమ్మవారు తీర్చింది బొమ్మ అయినట్లు అవ్వతుంది. ఈ కొయ్య ఆ బొమ్మ ఆ మానునుండి వచ్చిన వేసుమా! అన్నసత్యం ఆ అయ్యవారికీ, అమ్మవారికీ కాక తదన్వేషకులకు మిగులుతుంది. భిన్నపథాలు గోచరమేకాకపోతే అసలు సమస్యే లేదుకదా! అందువల్ల ఆర్ష లక్షణలక్ష్యవైభాలగురించి సాధికారంగా చెప్పగలిగిన వైదికులు శతశతాబ్దాలుగా కరువయ్యారు.

శబ్దప్రాధాన్యమాశ్రిత్య తత్ర శాస్త్రం పృథగ్ విదుః
అర్థతత్త్వేన యుక్తంతు వదం శాస్త్యేన యేతయోః
ద్వయోర్గుణత్వే వ్యాపార ప్రాధాన్యే కావ్య ధీర్భవేత్।.

అని శాస్త్రీశాస్త్ర, కావ్యా కావ్య హృదయ దర్పణం. ప్రాచీన సాహిత్యశాస్త్రగ్రంథాలన్నీ ఏకపక్ష "అహంబ్రహ్మాస్మి"గా అవతరించినవే.

ఆర్షదృష్టితో పదవాక్యధ్వని అని, పదవాక్య మూలక అలంకారధ్వని అని అసలు ధ్వనే రెండు విధాలు. కొన్ని సందర్భాలలో ధ్వనికే అలంకారం మూలమవుతుంటే ధ్వనివట్టాయలో అలంకారాలు నిలుస్తాయనుకొనడం గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించడం వంటిది. అదికాకపోతే పురంవెళ్లి అంతఃపురంలో దూరడంవంటిది. సహజ అసహజాలంకారాలు స్త్రీ పురుషసామాన్యాలైనవే అయినా, కావ్యదృష్టిలో కన్యామాత్ర పరాలు. ఈ మాట అన్నంతమాత్రంచేత ఇవి కేవల కన్యామాత్ర పరాలని అనలేము. ఇక్కడే ఒక వైచిత్రి ఉన్నది. "అంగాదంగాత్ సంభవసి" వంటిదిది. "ఆత్మావై పుత్రనామాసి" వంటిదిది. యోగివేమన చెప్పినట్లు "తల్లికి తనయుడు పతి అవడం" వంటిదిది. "పతికిసతి మాతఅవడం" వంటిది. అలంకారాలు కావ్యకన్యాపరాలే అయిన వయిగా అవి తదంతర్గతాలైన నాయికాపరాలు మాత్రమేకావు. నాయికోపయోగలక్షితాలుకూడా అవుతాయి. విధ రత్నమాణిక్యసువర్ణ అలంకారాలు పంచేంద్రియాలను ఆకట్టి నిర్దుష్టంచేసి దైహికకాంతి నిస్తాయి. వాక్శుద్ధినిస్తాయి. జ్ఞాపకశక్తినిస్తాయి. బుద్ధిని పెంచుతాయి. దేహాన్ని దోషరహిత మొనగిస్తాయి. తారా, నక్షత్ర, నవగ్రహాల దుష్టత్వాన్ని శాంతింపచేసి సానుగ్రహితను సంపాదించి పెడతాయి. సౌభాగ్యాన్ని యిస్తాయి. కన్యాకాయాపకి బాహిరాలంకారాలు అయిన వివిధ రత్నమాణిక్యాలంకారాలు ఎటువంటివో కావ్యకన్యాలంకారాలు అటువంటివే అవుతాయి. మానుషకసువర్ణాద్యలంకారాలు, మౌఖిక పదవాక్యధ్వన్యంతర్గతాలు కానట్లే, కావ్యకన్యాసువర్ణాద్యలంకారాలు సైతం ధ్వన్యంతర్గతాలు కానేకావు. వివిధ రత్నమాణిక్యసువర్ణాలు ప్రాకృత

సభాజాదిభేదాలు పొందినా దోషరహితాలైనప్పుడే శుభప్రదాలవుతాయి. కావ్యకన్యాసువర్ణాద్యలంకారాలు కూడా నిర్దుష్టాలైకన్యాశుభగత్వాన్ని బహు ముఖాల పెంపొందించవలసి ఉన్నది.

వాస్తవం పేర్కొనాలంటే అలంకారాలు వందలూ వేలూ లక్షలూ కావు. కోట్లకొలదిగా ఉన్నాయి. వీటిల్లో పెక్కింటిని వేదం ప్రతిబింబించింది వేదవాఙ్మయగతాలంకారాలు అందరికీ దృగ్గోచరం కాక పోవచ్చు. అందువల్ల వేదవాఙ్మయంలో మూడునాలుగలంకారాలున్నాయని కొందరన్నమాట ప్రామాణికం కాబోదు. ఏమైనా అలంకారాలసంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చినట్లు కొందరు పేర్కొన్నారు. భరతుడు ఒకటి వామనుడు రెండు. మమ్మటుడు ఆరు శబ్దాలంకారాలను చెప్పారు. భరతుడు మూడు అర్థాలంకారాలు చెప్పితే, దండి సంకీర్ణం కాక ముప్పైనాలుగు చెప్పాడు. మమ్మటుడు సంకర సంసృష్టులు కాక యాభైతొమ్మిది చెప్పాడు. ప్రతాపరుద్రీయంలో విద్యానాథుడు అరవైఐదు, చంద్రాలోకంలో జయదేవుడు నూరు, కువలయానందకారుడైన అప్పయ్య దీక్షితులు నూటపదిహేను అర్థాలంకారాలు చెప్పినట్లు కొందరు విమర్శకులు భావించారు. "పాత్రకొద్ది నీరన్నట్లు" వేదాలంకారసముద్రంనుంచి ఎవరికి తోచిన అలంకారాలు వారు గ్రహించారేకాని, అవి మూడు మొదలు మూడువందలవరకైనా లేవు అలంకారకోటి నంతటినీ గుర్తించి వివరించడం అగస్త్యులవంటి వారికైనా సాధ్యంకాదు అగస్త్యభ్రాతలకు సాధ్యమవుతుందనుకుంటామా! ఎన్నోశాస్త్రగ్రంథాలను, ఆర్షగ్రంథాలను శక్తికొద్దీ సూచించిన దండి ముప్పైఅయిదు అలంకారాలు మాత్రమే చూపించినా - "బహువిధాలుగా ఉన్న అలంకార విభాగాల సన్నింటినీ చెప్పటం శక్యం కాలేదు" అని దండి పేర్కొన్నాడు.

"నపర్యంతో వికల్పానాం రూపకోపమయోరపి
దిఙ్మాత్రం దర్శితం ధీరై రనురక్త మనుమీయతామ్"

అని దండికాలానికి అలంకారాలు అసంఖ్యాకాలుగా ఉన్నట్లు పేర్కొన్నాడు. ఎన్నెన్ని అలంకారాలున్నా అన్నింటికీ ఒక్క ఉపమాలం

కారమే మూలమని ప్రాచీనాలంకారికులనేకమంది పేర్కొన్నారు. రాజ శేఖరుడు ఒక్క అలంకారాలకేకాదు ఉపమ కవి వంశానికే మూత అన్నాడు.

అలంకారశిరోరత్నం సర్వస్వం కావ్యసంపదామ్।
ఉపమా కవివంశస్య మాతై వేతి మతిర్మమ॥

భామహుడు ఉపమాలంకారాన్ని ఊరికి అవతల ఉంచమన్నట్లు అతిశయోక్త్యలంకారమే అన్నింటికీ మూలమని ఈ క్రిందివిధంగా వక్కాణించాడు.

వాచాం వక్రార్థశబ్దోరలంకారాయ కల్పతే
సైషా సర్వత్ర వక్రోక్తి రనయార్థో విభావ్యతే
యత్నోఽస్మాం వినా కార్యఃకోఽలంకారోఽనయావినా.

"ఏవంవిధే చ సర్వత్రవిషయేఽతిశయోక్తి రేవ ప్రాణత్వేనా వతిష్ఠతే తాంవినాప్రాయేణాలంకరణశ్యా యోగా దితి.

నసామాన్య మిలితై కావపీని దర్శనావిశేషాద్యలంకారోపన్యాసః శ్రేయాన్

"సర్వత్రయేవం విధవిషయేఽతిశయోక్తి రేవ
పాణత్వేన ఆవశిష్టతే-తాంవినాప్రాయేణాలంకార యోగశ్వాత్."

అని హేమచంద్రమమ్మటాదులు పేర్కొన్నారు. మరియింత మాత్రంతో అలంకారాలన్నింటికీ అతిశయోక్తే మూలమంటామా? అయితే 'ఉపమ' అలంకార రాజమనీ అదే తొలిఅలంకారమనీ ప్రాచీను లెందు కద్ఘోషించినట్లు? వాస్తవంపరిశీలిస్తే ఉపమ-అతిశయోక్తులు రెండూ కూడా తొలి అలంకారస్థానం పొందగలవని చెప్పవలసి ఉంటుంది. ఇది రెండూర్ల మధ్య ఉండేదూరంవంటిది. ఆవూరు కీ వూరెంతదూరమో, ఈ వూరికి ఆ వూరూ అంతేదూరం! అనడం వంటిది. అతిశయోక్తి మూలమన్నా-ఉపమ మూలమన్నా ఇటువంటిదే. ఇందులో ఆధ్యంశాలున్నాయంటే ఉన్నాయి. లేవంటేలేవు. ఇవి గురులఘుప్రస్తారాలవంటివి. గురువులతో ప్రారంభమైన ప్రస్తారం లఘువులతో ముగియగా, లఘువులతో ప్రారంభమైన

ప్రస్తారం గురువులతో ముగుస్తుంది, గురుప్రారంభ ప్రస్తారంలో గురువు తొలిదికాగా, లఘు ప్రారంభ ప్రస్తారంలో లఘువు తొలిదవుతుంది.

ᐯᐯᐯ	।।।
।ᐯᐯ	ᐯ।।
ᐯ।ᐯ	।ᐯ।
।।ᐯ	ᐯᐯ।
ᐯᐯ।	।।ᐯ
।ᐯ।	ᐯ।ᐯ
ᐯ।।	।ᐯᐯ
।।।	ᐯᐯᐯ

ఇటువంటిదే అలంకార ఉత్పత్తికి సంబంధించిన శాస్త్ర విషయం. ఉపమ తొలిదైనపుడు అలంకారరాజమై అతిశయోక్తి తుదిది అవుతుంది. అతిశయోక్తి తొలిది అయినపుడు ఇదే అలంకారరాజమై, ఉపమ తుదిదవు తుంది. లఘువులేనిదే గురువులేదని తెలిసికూడా గురువుకు గురుత్వాన్ని ఇచ్చారు ప్రాచీనులు. అతిశయోక్తి లేకుండా అలంకారమేదీ లేదని తెలిసి కూడా ఉపమ అలంకారాలమాత అన్నారు ప్రాచీనులు. లఘువులేనిదే గురువులేదు. అయినా గురువులో లఘువు అంతర్భూతంకాకతప్పదు. అతిశయోక్తిలేనిదే ఉపమలేదు. ఉపమలో అతిశయోక్తి అంతర్లీనం కాక తప్పదు. గురులఘువులులేకుండా గణాదులు లేనట్లు, ఉపమాతిశయోక్తులు లేకుండా యే అలంకారమూ రూపొందదు. ప్రాచీనలాక్షణికులు ఎవరికి తోచినట్లు వారు ప్రత్యేకాలంకార విమర్శచేశారు కాని, స్పష్టమైన రాజ మార్గంలో అలంకార వర్గ విభజన జరుగనందువల్ల ప్రాచీనకాలంలోనే దాని ఉత్పత్తి వ్యవస్థకకాలికలైనది. ఆర్షవిజ్ఞానం దృష్ట్యా అలంకారవర్గవిభ జనతిరిగి చేయవలసి ఉన్నది. ఉపమ చిత్రాది భేదాలతో పన్నెండుభేదాలు ఈ పన్నెండూ కూడా పూర్ణలుప్తల పేరుతో రెండు విధాలు. వీటిల్లో తిరిగి అనేక భేదాలున్నాయి. సామాన్యదృష్టిని 360 భేదాలు కాగా, విశేష దృష్టిని 1440 గా రూపొందగలవు ఈ పద్ధతిని అనేక కాలైన అలం కారాలను క్రమ, అతిక్రమాలంకారాలను గుర్తించవలసి ఉన్నది సంకీర్ణా లంకారాలుఅనంతాలు.

మార్గ–దేశి

కవితలో, ఛందస్సులో, భాషలో, సంగీతంలో, మార్గ-దేశి భేదాలున్నట్లు "రసాలంకారాదులలో" మార్గ - దేశి" భేదాలున్నాయని మనం భావించవచ్చు. రసాలంకారాదులలో ప్రాచీనులెవరూ ఈ భిన్నత్వాన్ని గురించి స్మరించనైనా స్మరించలేదు. అయితే దేశిచ్ఛందస్సు మార్గచ్ఛంద స్సులో అంతర్భూతమైనట్లు దేశిభాష మార్గభాషకు మారురూపమైనట్లు దేశిసంగీతం మార్గసంగీతాంతర్గతమైపోయినట్లు-ఒకవేళ దేశిరసాలంకారాదు లంటూవుంటే అవికూడా మార్గరసాలంకారాదులలో అంతర్భూతాలు కాక తప్పదు. మరి దేశీయాలైన, లేదా గ్రామీణాలైన జానపదాలైన రస భావాలంకారాదులులేవా! అని ప్రశ్నిస్తే ఉన్నవి అని చెప్పవలసి ఉంటుంది. అయితే ఇవి మార్గరసభావాలంకారాదులకు అతీతంగానో-వ్యతిరేకంగానో రూపొందేవిమాత్రం కానేరవు. అందువల్ల రసభావాలంకారాదులలో "మార్గ-దేశి" భేదాన్ని పేర్కొనాలన్న దృష్టి ప్రాచీనులకు కలగక పోవ డానికి అంతర్గర్భితమైన మూలకారణం ఈ దేశీయతకు స్వతంత్రప్రతిపత్తి లేదన్నభావముండడమే. రసాదులలో బీజమాత్రంగానైనా తలయెత్తలేని ఈ దేశీయభావం ఛందస్సు-భాష-నృత్య-సంగీతాదులలో మొలకెత్తి పెరిగి పెద్దదై చిలువలు పలువలుగా వ్యాపించింది. అయినా ఆ బీజం-అది యేబీజమైనా మార్గగతబీజమేననీ-మార్గమహావృక్షబీజాలలో ఒకబీజమేననీ మనం గుర్తించకతప్పదు.

నిర్వచనం

కాగా ఈ పరిశోధనారచనలో ముఖ్యంగా రెండు విషయాలు మనంసత్యసమ్మతంగా గుర్తించగలిగాము. మార్గకవితఅంటే సంస్కృత కవిత అని-దేశికవితఅంటే తెలుగు-తమిళం-కన్నడం-మలయాళం-హిందీ-బెంగాళీ-ఒరియా-కాశ్మీరీ, మొదలైన దేశభాషల కవితఅని, కవితాపరంగా "మార్గ-దేశి" భేదాలు స్పష్టపడ్డాయి. ఛందస్సులో-భాషలో-నృత్య-సంగీ తాదులలో-రసరీత్యలంకారాదులలో "మార్గ-దేశి" భేదాలు ఉన్నా లేక పోయినా దేశీయతకు స్వతంత్రప్రతిపత్తిలేదనీ, అది బహుముఖమైన మార్గాం తర్గతమేననీ తేటతెల్లమైనది.

సమాప్తం

మార్గ-దేశి

ముఖ్యమైన ఉదాహృత గ్రంథాలు

1. అగ్నిపురాణం
2. అప్పకవీయం
3. అభినయ దర్పణం
4. ఆంధ్రభాషా చరిత్ర
5. ఆంధ్రప్రభ (దినపత్రిక)
6. ఆంధ్రభాషా భూషణం
7. ఆంధ్రభాషా వికాసం
8 ఆనంద రంగరాట్ఛందం
9. ఇందుమతీ పరిణయం
10. కందర్పబంధం
11. కర్ణాటక భాషాభూషణం
12. కర్ణాటక శబ్దానుశాసనం
13. కవిజనాశ్రయం
14 కవిరాజమార్గం
15. కావ్యమీమాంస
16. కావ్యధర్మం
17. కావ్యాలంకార సూత్రవృత్తి
18. కుమార సంభవం
19. కళంయ మాలా కథ
20 కువలయానందం
21. క్షేత్రయ్యపదసాహిత్యం
22 గీతగోవిందం
23. గౌడవధకావ్యం
24. చంద్రాలోకం
25. జాను తెనుగు
26 తంత్ర వార్తికం
27. తొలాక్కాప్పియం
28. దశరూపకం
29 దశరూప వాఖ్యానం
30. ద్రావిడభాషా పరిశీలనం
31. నందంపూడి శాసనం
32. నన్నూలు
33. నాట్యశాస్త్రం (తెలుగు)
34. నాట్యశాస్త్రం (సంస్కృతం)
35. పండితారాధ్య చరిత్ర
36. పింగళచ్ఛందం
37. ప్రతాపరుద్రీయం
38. ప్రాఙ్నన్నయ యుగం
39. బసవపురాణం
40. బృహద్దేశి
41. భరతనాట్యశాస్త్రం
42. భరతభాష్యం
43 భరతశాస్త్రం
44. భీమయ పండనిశాసనం
45. మందార మరందం
46. మృచ్ఛకటిక సంజీవనీ వ్యాఖ్య
47. యజుర్వేదం
48 లక్షణసార సంగ్రహం
49 లీలా తిలకం
50. వృత్తరత్నాకరం
51. వృషాధిక్షేపశతకం
52 వైకృత చంద్రిక
53 వ్యాకరణ మహాభాష్యం
54. సంకీర్తన లక్షణం
55 సంగీతచంద్రం
56. సంగీత చూడామణి
57. సంగీత దర్పణం
58. సంగీతమకరందం
59 సంగీత రత్నాకరం
60. సంగీత సమయసారం
61. సంధి
62. సాహిత్యదర్పణం
63. సాహిత్యోపన్యాసములు
64 స్థానాంశసూత్రం
65. హంసవిలాసం

అఖిలాంధ్ర ప్రజాపక్షాన

శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారికి జరిగిన

సువర్ణాభిషేకాది సమ్మాన మహోత్సవముల సందర్భముగా

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠము పక్షమున

నొసఁగిన

అభినందనము

శ్రీ వడ్లమూడి కుల సం

భావిత ! గోపాలకృష్ణ ! వాఙ్మయ నిపుణా !

నీవొందెడు సమ్మానపుఁ

దావుల కమ్మందనమ్ము తనియించె మమున్ .

నన్నయ తిక్కనాది కవినాథు లొనర్చిన సృష్టి దక్క సం

పన్నముగాదు వేఱయిన మార్గమటంచుఁ దలంచువారికిన్

గన్నులు విప్పిచూపితివి " కాంచుఁడువారల యందె కొల్లగా

నున్నది వ్యావహారిక పదోన్నతి" యంచు; నుతింపరే నినున్ .

రావుసాహెబు గిడ్డు రామమూర్తియశస్వి

తన జన్మదాతగాఁ దనరుచుండ

శ్రీపాదకుల కళా శ్రీవర్ధనునిచేతఁ

బాద విన్యాసంపుఁ బ్రౌఢిగాంచి

ఆంధ్రప్రభాది మహోదిన పత్రికల్

నేర్వంగ భాషించు నియతి నెటోఁగి

అభ్యుదయాకాంక్ష నలరారు కవివర్య

లలమి తారాపథంబంటఁజేయ

నాంధ్ర వాఙ్మయ రంగ మందడ్డు లేక
నృత్య విహరణ మొనరించు నెలఁ తమిన్న
వ్యావహారిక భారతి చేవనెటిఁగి
అర్హా గౌరవమిచ్చు నీ కరుదె యశము !

వ్యావహారకాంధ్రోక్తిమయ ప్రపంచ
మునకు శ్రీనాథుఁడ వటంచు వినుతులొంది
నీవు సమ్మాన మొందుట నిజముదలఁప
మాకె సమ్మాన మనుచు సమ్మదముగలిగె.

ఆపూర్ణంబుగ నాంధ్రదేశగత విద్యావేత్తలెల్లన్ గడున్
నీపాండిత్యము మెచ్చినార లిది యెంతే నీకు భావ్యున్నతుల్
ప్రాపింపన్ శుభసూచకఁబగును నేబాస్ ! ఆంధ్ర గీర్వాణ వి
ద్యాపీఠంబిడు నాశిషంబు లివె గొమ్మా ! నిత్యవర్ధిష్ణువై.

కొవ్వూరు
(ప. గోదావరి జిల్లా)
4-11-55

— కే. వే. న్న. అప్పారావు
కళాశాలాధ్యక్షుఁడు.

పుత్రాదిచ్ఛత్పరాజయమ్

శ్లో. శ్రీ వడ్లమూడ్యభిఖ్యా శోభిత వంశోత్థ మౌక్తి కస్యాలవ
గోపాలకృష్ణనామ్నో గోపాలశ్శ్రేయసేఽస్తు సర్వనైర్మ ॥

కం. అచ్చపు టంతేవాసిని
నిచ్చిన విద్దియ గురుస్ గుఱేడ్యునిఁ జేయున్
పెచ్చుగను ననెడి సూక్తిన్
దెచ్చితివి యశమ్మ మాఁడ, దీర్ఘాయు వగున్.

కం. ఈడిత మద్విద్యాన్వయ
చూడామణివగుట నిన్ను స్తుతియింపఁగ నో
రాడక కట్టువడియె నా
వ్రేడిత శుభ మిడెడుఁ దాల్పుఁ దీవనలన్ ॥

కం. కాదనినన్, లేదనినన్
బోదీవిద్యాన్వవాయపుంజుట్టఁకం
బే దెటులయిన నౌ నీ
మోదము నామోదమగుట పోఁడిగ మను మీ ॥

కం. ప్రకటించితి నామోదము
నకలుషమిట వ్యంగ్యలేశమంటదు నీవిం
తకు, వేమడుఁగులు, వర్ధిలఁ
ద్రికరణ శుద్ధిగను నిండెడు దీవన గొనుమా ॥

ఆర్య శిరోభూషణులారా? — నాకు నితరులును, శిష్యులు పెక్కండ్రు గలరు - కొన్ని కారణములంబట్టి, ససూనపుగా నెత్తి వచ్చువారు, మువ్వురు - 1. కీర్తిశేషులు, డి. పి. డబ్ల్యు. ఇంజనీయర్, పోలిసెట్టి రంగనాయకులునాయఁడు గారు - (ఇప్పటి ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రారు వారగు, చిరంజీవులు వేణు గోపాలస్వామినాయఁడుగారి మామగారు). 2. కీర్తిశేషులు కాట్రావులపల్లి (జగ్గంపేట యెస్టేటు) జమీందారు వారగు దామెర వేంకట సీతారామయ్య బహదర్ గారు - 3. వడ్లమూడి గోపాం కృష్ణయ్యయను నీ చిరంజీవి - వీరలోఁ గనిష్ఠుఁ డగుటం జేసియుం గావలయును, మదీయాప్రాకృత ధనమందలి, వేలిభి మట్టువాటా

యీ చిరంజీవికే వచ్చినదని నే ననుకొందును. నాకు వచ్చిన ప్రతి ఫలమున్ను ఇట్టిదేయగుచున్నది. ఇప్పటి యీతనికి వచ్చు లౌకిక ఫలములోని వాటా (గురుదక్షిణ) రాకపోయినను అలౌకిక ఫలమునను, ఆనందమునను వాటా రాకపోదు - విస్తరమున కవకాశము లేదు (సమయము గాదు) "అన్యత్ర త్వాయమన్విచ్ఛేత్పుత్రాదిచ్ఛేత్పరాజయమ్ - అని ఆర్యోక్తి యుండగా - "అహమేవ పండితః, అహమపి పండితః, అహం న పండితః అను మూడవస్థలలోఁ దృతీయావస్థకు వచ్చిననే నద్దాని సభిలషింపకుండుఁ ఇట్లు సంభవించును - ఒకింత మర్యాద కొఱవడుటం జేసి విద్యాకుటుంబ స్ఖాలిత్య వైమనస్యము గలుగుటం జేసి ఇట్లు మనవి సేయుటయు, దూర దూరముగా నుండుటయు గలిగినది-అయిన నేమి - అది అకించిత్కరము - "స్థానేష్వశిష్యనివహేష్వనియుజ్యమానా విద్యా గురుం హి గుణవత్తరమాతనోతి। ఆదాయ శుక్తిషు బలాహక విప్రకీర్ణై రత్నాకరో భవతి వారిభి రంబురాశిః" అను మురార్యార్యోక్తిని సారె సారెకు విజ్ఞులకు జ్ఞప్తికిఁ దెచ్చి, శిష్యుఁడు నంతేవాసియు నగు చిరంజీవిపట్ల నింతకు విస్తరము చెల్లదని మనవిచేయుచుంటిని.

కొవ్వూరు, —వేదుల రామశాస్త్రి

4-10-55 ఆంధ్రగీర్వాణ విద్యాపీఠకాలేజీపండిట్

[శ్రీ వేదుల రామశాస్త్రిగారు కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంద్వారా శ్రీ గోపాలకృష్ణయ్యగారికి గురువులు. శ్రీ వేదులవారు పరవించిన "అప్పకవీయ వివరణము" పై గోపాలకృష్ణయ్యగారు 1950 లో అనేక విమర్శ వ్యాసములు రచించారు. తదాదిగా గురుశిష్యులకు అయిదున్నర సంవత్సరములపాటు పూర్తివైముఖ్యం ఏర్పడింది. శ్రీ గోపాలకృష్ణయ్యగారిని సమ్మానించే నిమిత్తం యేర్పడిన సంఘంవారికి తొలిసారిగా శ్రీ వేదులవారు స్వహస్తంతో వ్రాసిన లేఖ యిది. 1955 నవంబరులో గురుశిష్యులు తిరిగి సన్నిహితులయ్యారు.]

భవిష్యద్వాణి

రచన: శ్రీ వేదుల రామశాస్త్రిగారు

శ్లో. పరంధామ్నః ప్రేమ్ణాంజయతు విశదమ్నాచ్చ మనసో
గరిమ్ణా విద్యానాం సునీత మహిమ్నాచసుధియః ।
ద్రఢిమ్నాసుశ్రీణాం పయ వినయభాభాసితరుచా
మయంకృష్ణోవతోన్న ముఖకలిత గోపాలసుపదః ॥

శ్లో. జీయాద్గోపాలకృష్ణోభువి శతశరదం చాత్ర మూడామణిర్నో
ధీమాన్ శ్రీ వడ్లమూడిప్రథిత సులసియోరాశి రాకాశశాంకః
అంతర్వత్న్యాచపత్న్యా మహిత గుణరుచాశీలసౌభాగ్యవత్యా
సాకంపుత్ర్యాచలభ్యా సకల శుభచయాంశ్చక్రపాణేః
కటాక్షాత్ ॥

శ్లో. క్షీరాంభోరాశి హర్మ్యోపణిమణి లలితేదివ్య పర్యంకమధ్యే
దేవ్యాలక్ష్మ్యాశయానోహరిరఖిల జగద్రక్షణేజాగరూకః ।
పాయాదేతాన్ సదస్యాన్ సుచరిత మహితాన్ శ్రీమతోలబ్ధవర్ణా
నస్మిన్భవ్యానుభావేమహసి సువిహితే తీరపూర్ణ ప్రయత్నాన్ ॥

సీ. వాణీవిహృతికెల్ల కాచాచులగు మోము
లొప్పువేలుపు చిరాయుష్యమొసగ
మూర్తిత్రయము రూపు ముప్రొద్దుధరియించు
వేలు పారోగ్యమ్మ్ము కీలుకొలుప
చదలేటి ముత్యాల సరము నొదలదాల్చు
వేలుపైశ్వర్యముల్ పాలువెట్ట
చిలుకచేడియతోడ జెలువొప్పునెలనాగ
యెల్ల విద్దెలదేజరిల్ల వేయు

గీ. ఒప్పు మీఱగ నాశీస్సులొసగుచుంటి
పుత్ర వాత్సల్యమెంతేని శక్తి కలప
టుంచు నెంచుచుం గైకొనుమబ్జ భక్తి
వంశవర్ధన తృష్ణ! గోపాలకృష్ణ! ॥

సీ. ఉపమానమునకుం బేరొందిన కవిమేటి
నీటుకబ్బపుధాటి పాటవమ్మ
అర్థ గౌరవమున నఖిల సహృదయుల్
లతకరించిన దంట కృతిప్రసంట

తళుకుముత్తెపు జాలుబెళుకు లీనెడి నయ
గారంపునుడి వానికడిఁది చెడఁగు
ఇన్నిటికిఁదగె నీతని రీతి నా
భాగ్యాన్ని వానిని$ భాగ్యగరిమ
అయనయోన్నతిఁ గవిత్రయమునాఁ బరఁగిన
వారి గౌరవవై భవోరు రేఖఁ

గీ. జెంది దీర్ఘాయువగుచు సుశ్రీలతోడఁ
గులమునకు వన్నెవాసియుఁగూర్చి మాఁఁ
బేరును బ్రతిష్ఠయును బంచిపెట్టు చుర్వి
నింతకన్నను ఘనత వర్ధిల్లఁ బవని
పుత్రపౌత్రాది సంపదల్ పొందుపడఁగ ॥

సీ. చిఱుగంటల నగల చెలువ సీనెడు తోడఁ
బుట్టు కబ్బపుగాండ్ర పోటుదనము
పచ్చలపతకాల ముచ్చటల్ దీరఁగ
మెడదాల్చుకవిమౌళి మేల్మిమిసిమి
ముత్యాలపల్లకీ ముద్దుఱిన యల్ల
కవితాపితామహు నంతి సొబఁగు
దీనారటుంగాల తానమాడిన నాటి
కవిసార్వభౌముని కళల నిగ్గు

గీ. లిప్పుడే యబ్బెనాకసి యింతయేని
గరువపుంబాక మెదలోనఁ బొరఁగనీక
ఓ చిరంజీవి, మేలిమిగాచుకొనుచు
నెల్లవిధముల వర్ధిల్లుమింతకన్న
నెక్కుడగు లీల గోపాలకృష్ణ చూఖ్య ॥

$ వాసిగాంచినవాని (పాఠాంతరము)

$ తోడఁబుట్టుకబ్బపు వేటిపోటుఁదనము. (పాఠాంతరము)

సీ. క్షితి విక్రమార్క భూపతి యేలుబడి
నిట్లు కవుల సన్మానముల్ గలుగలేదు
ధరభోజ భూపాలు దొరతనమున నిట్లు
కవి బహుమానముల్ గలుగలేదు
భువి రాజరాజభూధపు రాజ్యమున నిట్లు
కవివరవరివస్య గలుగలేదు
ఇల కృష్ణదేవరాయల రాచటీకమందు
నిట్లు సత్కవిపూజలెసగలేదు

గీ. సాటి సేయంగ మిమేల్మిసాటిగలదె?
అప్పదానందదాయి సౌహార్దులార!
ఏదదుత్సవాచారణ భూతులార!
పుణ్యచరితంపు టాదర్శమూర్తులార!
ఆయురారోగ్య సంపర్దులందుగొనుడు ॥

క. ఉత్తమగుణములు గలిగిన
సత్తువ నుతియింపకుండ జాలరు ధరలో
నెత్తునధనమ్మునిడబే
రెత్తరు సత్కవులు గుణవిహీనుండయినన్ ॥

తే. ఉడుగరలీయకయున్నన్
మడులీయకయున్నమణులు మాన్యములీయన్
దొడరకయున్నన్, గుణవం
తుడు ధాత్రికి నెల్ల మేల్మితోడవనఁ దెల్లున్ ॥

చం. నవముగ భారతీయుల కనగ్రణరాజ్యమహోన్నతోరు వై
భవమొకఁ డాంధ్రరాష్ట్రవసుభాగపుభాగ్యమొకండునిట్లు స
త్కవిఘనగౌరవోన్నతులు గల్గుటయొక్కఁడులేక్కసేయఁగా
శివములపై శివమ్మలవి చెందుట దీనికిఁగూర్చుమిమ్మ సం
స్తవమొనరింపఁ బెల్లదె విశాలయశఃప్రభతోడ వర్ధిలన్ ॥$

[పంచముఖాంజనేయోపాసకులైన శ్రీరామశాస్త్రిగారు తమ ఉపాసనా శక్తితో రచించి 8-1-1956 కనకాభిషేకమహోత్సవ సందర్భమున స్వయముగాఁ జదివిన పద్యరత్నములు]

$ గాంచుడుర్వరన్ (పాఠాంతరము).

శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారి
యితర రచనలు

* గాంధీ శతకము (కంద పద్యములు)

* మానవుడు (పసితనము - పద్యకృతి)

† ఆంధ్రభాషా భూషణము (కేతనకృతము) - రు. 3-50
(శ్రీ గోపాలకృష్ణయ్యగారి పీఠికతో)

† ప్రాచీన వాఙ్మయంలో వ్యావహారిక భాష
లేక
ధ్వని — లిపి — పరిణామం రు. 4-00

• స్థిరని రుణం (నాటిక)

• బాలన్యాయ దర్శనం (ఆంధ్ర సూత్రాత్మక తర్కశాస్త్రం)

• వ్యావహారిక భాషా వ్యాకరణం

* జయదేవ కృతి (పద్యకావ్యము)

† జాను తెనుగు — రు. 7-00

---

* ప్రతులు అయిపోయినవి.

• ప్రచురణ : అద్దేపల్లి అండ్ కో. రాజమండ్రి.

† ఈ పుస్తకాలకు :

Kala Krishnulu and Projeny.
C/o. Sree V. Ch. D. Prasad M. SC.
C - 155. S. D. P. Colony
Hyderabad. A. P.

"మార్గ - దేశి" ప్రచురణ నిమిత్తమై ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు రెండువేల రూపాయలు విరాళంగా ఇచ్చి ఆదుకున్నారు. అందుకు వారికి కృతజ్ఞతలు.

—రచయిత.

కలావిలసితః కృష్ణో గోపాలో గుణశోభితః
గోపాలకృష్ణ కృపయా శతంవర్షాణి జీవతు.

*

గోసేవా నిపుణోదేవో గోసేవా నిరతోహ్యసౌ
ధేనవో హి యథా సేవ్యాస్తథావాచోఒపిసర్వథా.

*

గవేషణే కృతాఒర్థోసి తథా గోపాలనే భవ
గోపాల సార్థకాఖ్యస్య అన్వేషో పాలనా యహి.

*

శుద్ధిర్విశాలహృత్వంచ ద్వయ మేతన్మహత్వదం
మానవస్యచ భాషాయా స్తత్తే భూయో భవేత్సదా.

*

ఆస్తికోఒసి గుణజ్ఞోఒసి దోషజ్ఞో వినయాన్వితః
సర్వేషాం గుణలుబ్ధానా మాశీః పాత్రం సతాం సదా.

*

—జటావల్లభుల పురుషోత్తం

1956-1-8

Title Printed at Vijayasree Printing Works, Bashir Bagh, Hyderabad-500029.

Check List

Book Number	MBOIN301	Date	22/12/21
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CI, 216, 226, 227		
Missing Pages	NO		
Prepared By	Mounika	Cutting By	Mounika
Scanned By	Shameera	Pages	231